సమాలోచన
గతి నాలుగుమూలల పై విశ్లేషణ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
PUBLISHED FROM VISAKHAPATNAM ,VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
17-10-2023 మంగళవారం సంపుటి : 29 సంచిక : 258, పేజీలు : 10+6 వెల : 6.50

నిఠారీ వరుస హత్యల కేసు: ఆ ఇద్దరూ నిర్దోషులే

హమాస్ అగ్రనేత సిన్‌వార్ పైనే ఇజ్రాయెల్ గురి

5లో

## ఆ 'గుండె చప్పుడు ఆపలేం'



### 26 వారాల గర్భిణి అబార్షన్‌కు నిరాకరించిన సుప్రీం కోర్టు

**న్యూఢిల్లీ, అక్టోబరు16:** తన 26వారాల గర్భాన్ని తొలగించేందుకు అనుమతించాలని కోరుతూ ఓ మహిళ చేసిన విజ్ఞప్తిని భారత సర్వోన్న త న్యాయస్థానం తిరస్కరించింది. ఈకేసులో తల్లికి ఎటువంటి ముప్పు లేదని, గర్భస్థ శిశువుకు కూడా ఎటువంటి అసాధారణ పరిస్థితి లేదని ఎయిమ్స్ వైద్యులు ఇచ్చిన నివేదిక ఆధారంగా గర్భవిచ్ఛిత్తికి అంగీకరించడంలేదని పేర్కొంటూ సుప్రీంకోర్టు తీర్పు వెలువరించింది. 'గర్భిణికి ఇప్పటికే 26 వారాల,5 రోజులు పూర్తయ్యాయి. ప్రస్తుతం తల్లికి ఎటువంటి ముప్పులేదు. గర్భస్థ శిశువు అసాధారణతకు సంబంధించి కేసుకూడాకాదు. ఈ క్రమంలో విచ్ఛిత్తికి అనుమతిస్తే.. మెడికల్ టెర్మినేషన్ ఆఫ్ ప్రెగ్నెన్సీ యాక్టు (ఎమ్‌టిపి ఆక్ట్)లోని సెక్షన్ 5 ఉల్లంఘనే అవుతుంది' అని సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్‌పేర్కొన్నారు. 'ఆ గుండె చప్పుడ్ను ఆపేందుకు కోర్టు సుము ఖంగా లేదన్నారు. ప్రస్తుతానికి ఆమహిళ ఎయిమ్స్‌లో చికిత్స తీసుకుంటున్నారని.. ఆ ఖర్చుని ప్రభుత్వమే భరిస్తుందనిచెప్పారు. చిన్నారి పుట్టిన తర్వాత స్వయంగా పెంచుకోవడమూ లేదా దత్తత ఇచ్చే అంశంపై తల్లిదండ్రులు తర్వాత నిర్ణయం తీసుకోవచ్చన్నారు. తనకు ఇప్పటికే ఇద్దరు పిల్లలు ఉన్నారని, ప్రసవానంతర కుంగుబాటుతో ఇబ్బంది పడుతున్నానని ..తాను మూడోబిడ్డను కనిపెంచే పరిస్థితుల్లో లేనందున గర్భవిచ్ఛిత్తికి అనుమతివ్వాలంటూ ఓమహిళ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. దీనిపై ఎయిమ్స్ వైద్యుల నివేదికఆధారంగా అక్టోబర్ 9న ఆమహిళ 26వారాల గర్భాన్ని వైద్య పరంగా విచ్ఛిత్తి చేయడానికి సుప్రీంకోర్టు అనుమతించింది. దీనిని సవాల్‌చేస్తూ కేంద్రం సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలుచేసింది.దీనిపై ద్విసభ్యధర్మాసనం భిన్నాభిప్రాయాన్ని వ్యక్తం చేయడంతో ఈ కేసు ప్రధానన్యాయమూర్తి ధర్మాసనం ముందుకు చేరింది. దీనిపై తాజాగా విచారణజరిపిన విస్తృతధర్మాసనం ఆతల్లి విజ్ఞప్తిని నిరాకరించింది.

# డిసెంబర్ నుంచి విశాఖకు మకాం

### ● దానిని కలల నగరంగా అభివృద్ధి చేస్తా ● ఐటి హిల్స్‌లో ఇన్ఫోసిస్, పరవాడలో సెజ్ ఫార్మా ప్రారంభం: సిఎం జగన్



సోమవారం విశాఖ ఇన్ఫోసిస్ కార్యాలయం ప్రారంభ కార్యక్రమంలో మాట్లాడుతున్న సిఎం జగన్

**విశాఖపట్నం, అక్టోబరు 16, ప్రభాతవార్త ప్రతినిధి:** విశాఖ ప్రముఖ ఐటీ హబ్‌గా మారబోతోందని ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి అన్నారు.హైదరాబాద్, బెంగుళూరు తరహాలో విశాఖ నగరం ఐటి హబ్‌గా మారనున్నదన్నారు. ఇక్కడ ఎనిమిది యూనివర్శిటీలు, నాలుగు మెడికల్ కాలేజీలు, 14 ఇంజనీరింగ్, 12 డిగ్రీ కళాశాలలు, వీటితోపాటు ఐఐఎం, నేషనల్ లా యూనివర్శిటీ వంటి ప్రతిష్టా త్మకమైన సంస్థలు ఉన్నాయని, ప్రతీ ఏడాది 15వేల మంది ఇంజనీర్లను విశాఖ అందిస్తోందన్నారు. సోమవారం విశాఖ, అనకాపల్లి జిల్లాలో సిఎం పర్యటించారు. ముందుగా రుషికొండ ప్రాంతంలో ఐటీ సెజ్‌లో ఇన్ఫోసిస్ డవలప్‌మెంట్ సెంటర్‌ను, బీచ్ క్లీనింగ్ యంత్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాఖ నగరానికి విశేషమైన సామర్థ్యం ఉందని, హైదరాబాద్,చైన్నె, బెంగుళూరు మాదిరిగా విశాఖలో అపారమైన అవకాశాలు ఉన్నాయన్నారు. ఇవాళ 1000 మందితో ప్రారంభమైన ఇన్ఫోసిస్ రానున్న రోజుల్లో మరింత విస్తరించాలని ఆకాంక్షిస్తున్నానన్నారు.
విశాఖ కలలను సాకారం చేసేలక్ష్యంగా నిలుస్తుందన్నారు.భవిష్యత్తులో ప్రభుత్వం సహకారంతో , ఇన్ఫోసిస్‌తో కలిసి విశాఖ ఐటీ రంగంలో బహుముఖ ప్రగతిని సాధిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తంచేశారు. రాష్ట్ర విభజన తర్వాత హైదరాబాద్ తరహా మెట్రో నగరం రాష్ట్రంలో లేదన్నారు. రాష్ట్రంలో అతి పెద్ద నగరమని, పొడవైన సముద్రతీర ప్రాంతం, అంతర్జాతీయ ఎయిర్‌పోర్టు వంటి సౌకర్యాలు ఉన్నాయన్నారు. అయినా, ఐటీ, ఐటీసేవలకు సంబంధించిన విశాఖలో ఏర్పాటు కాలేదన్నారు. వాస్తవానికి ఐటీ కంపెనీలు ఏర్పాటుకు కావాల్సిన సామర్థ్యం విశాఖకు ఉన్నప్పటికీ కంపెనీలన్నీ అప్పటి రాజధాని హైదరాబాద్ నగరంలోనే ఏర్పాటు అయ్యాయన్నారు. ప్రస్తుతం ప్రముఖసంస్థలు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తున్నాయన్నాయన్నారు.టయర్ వన్ సిటీగా ఎదగడానికి కావాల్సిన అన్ని అర్హతలు, సామర్థ్యం ఈ నగరానికి ఉన్నాయన్నారు.
కంపెనీలు ఫోన్ కాల్ చేస్తే, వారికి కావాల్సిన సదుపాయాలన్ని కల్పిస్తామన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టే కంపెనీలు కూడా అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పిస్తామని ఆయన ప్రకటించారు. ఇన్ఫోసిస్‌కు అన్ని విధాలుగా సహకరిస్తానన్నారు. విశాఖకు రావడం ఖాయమని, డిసెంబర్‌లోగా రావడానికి పనులు వేగవంతంగా జరుగుతున్నాయన్నారు.డిసెంబర్‌నుంచి తాను విశాఖలోనే ఉంటానని ఆయన వెల్లడించారు.తనతోపాటు సిఎంఒ కార్యాలయం అధికార్లు, ఇతర సిబ్బంది అంతా ఇక్కడికే వస్తారన్నారు. ఈ విషయంపై అధికార్లు కార్యాలయాలలు, ఇతర అంశాలకు సంబంధించిన ఏర్పాట్లులో ఉన్నారన్నారు. పరిపాలనా విభాగమంతా ఇక్కడకి వస్తుందన్నారు. విశాఖకు ఉజ్వల భవిష్యత్తు ఉందని, కలల నగరంగా అభివృద్ధి చెందుతోందన్నారు.ఇండియన్ అయిల్ కార్పోరేషన్, హెచ్‌పిసిఎల్ ఉన్నాయని, 20 వేల మంది నేవల్ అధికార్లు కుటుంబాలతో కూడిన ఈస్టర్న్ నేవల్ కమాండ్ వంటి సెక్టార్ సంస్థలు, రెండు బలమైన పోర్టులు ఉన్నాయన్నారు. మరోపోర్టు శ్రీకాకుళంలో ఏర్పాటు చేస్తామన్నారు. మరో రెండేళ్లలో అత్యంత అందమైన అంతర్జాతీయ ≫2

# కోట్ల నోట్ల గుట్టు రట్టు

### తెలంగాణలో ఒక్కరోజునే రూ. 15.75 కోట్లు జప్తు



**హైదరాబాద్, అక్టోబరు 16, ప్రభాతవార్త:** రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల వేళ పోలీసుల దాడుల్లో భారీగా నగదు పట్టుబడడం కొనసాగుతూనే వుంది. ఆదివారం రాత్రి నుంచి సోమవారం సాయంత్రం వరకు రాష్ట్ర వ్యాప్తంగా పలుచోట్ల పోలీసుల తనిఖీలో 15 కోట్ల 75లక్షల 80వేల రూపాయల నగదు జప్తు అయ్యింది. ఇందులో హైదరాబాద్‌లో రెండు కోట్ల తొమ్మిది లక్షల రూపాయలు, కరీంనగర్‌లో రెండు కోట్ల 36 లక్షల రూపాయల నగదు వుంది. పట్టుబడ్డ నగదును ఆదాయపు పన్ను శాఖకు అ ప్పగించారు. నగరంలోని కవాడిగూడ ఎన్‌టిపిసి టవర్స్ వద్ద ఆదివారం రాత్రి ఓ కారులో ఎలాంటి పత్రాలు లేకుండా తరలిస్తున్న రెండు కోట్ల తొమ్మిది లక్షల రూపాయల నగదును టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు. ఈ సందర్భంగా ఆరుగురు వ్యక్తులను అరెస్టు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను టాస్క్‌ఫోర్స్ డిసిపి రా ధాకిషన్ రావు సోమవారం మీడియాకు వె ల్లడించారు. ఎన్‌టిపిసి టవర్స్ వద్ద ఆదివారం రాత్రి ఎనిమిది గంటల సమయంలో కియా కారు (నంబర్ టిఎస్09ఎఫ్‌క్యు 8507) అనుమానాస్పదంగా వెళుతుండగా అదే సమయంలో అక్కడ విధులు నిర్వహిస్తున్న టాస్క్‌ఫోర్స్, గాంధీనగర్ పోలీసులు ఆ కారును బలవంతంగా ఆపి తనిఖీ చేయగా అందులో ఎలాంటి పత్రాలు లేకుం డా వున్న వున్న రెండు కోట్ల తొమ్మిది లక్షల రూపాయల నగదును జప్తు చేశారు. ఈ నగదు ఎక్కడి నుంచి తరలిస్తున్నదనే విషయాన్ని కారులో వున్న దినేష్ కుమార్ పటేల్, సచిన్ కుమార్, జితేందర్ పటేల్, శివరాజ్ నవీన్ భాయి, మీట్ రాకేష్ పటేల్, ఠాగూర్ నాగ్జి చతుర్జీ అలియాస్ నాగ్జి వెల్లడించలేక పోయారు. దీంతో ఈ నగదు హవాలాదిగా పోలీసులు తేల్చారు. పట్టుబడ్డ నగదును ఆదాయపు పన్ను శాఖకు అప్పగించారు. ఈ దాడుల్లో గాంధీనగర్ పోలీసులతో పాటు ఉత్తర మండల టాస్క్‌ఫోర్స్ పోలీసులు పాల్గొన్నారు.

**కరీంనగర్ టౌన్‌లో రూ.2.36 కోట్ల నగదు పట్టివేత**

మరోవైపు కరీంనగర్ పట్టణంలోని సర్క్యూట్ రెస్ట్ హౌస్ వద్ద సోమవారం ఉదయం పోలీసులు వాహనాలను తనిఖీ చేస్తుండగా ఒక కారులో రెండు కోట్ల 36 లక్షల 48 వేల 494 రూపాయల నగదు లభ్యమయ్యింది. ఈ సందర్భంగా కారులో వున్న వ్యక్తులను పోలీసులు అరెస్టు చేశారు. ఈ నగదుకు సంబంధించి ఎలాంటి లెక్కలు లేకపోవడంతో ఇది హవాలాదిగా పోలీసులు నిర్ధారించి ఈ డబ్బులను ఆదాయపు పన్ను శాఖకు అప్పగించినట్లు కరీంనగర్ కమిషనర్ సుబ్బారాయుడు తెలిపారు.

**మహబూబ్‌నగర్‌లో రెండు చోట్ల, 64.23 లక్షలు, మేడ్చల్‌లో రూ4.95 లక్షల స్వాధీనం**

మరోవైపు సోమవారం నాడు మహబూబ్‌నగర్‌లో రెండు వేరు వేరు చోట్ల పోలీసుల తనిఖీలో 64.23 లక్షల రూపాయల నగదును పోలీసులు జప్తు చేశారు. మొదటి ఘటనలో పట్టణంలోని క్లాక్ టవర్ చౌరస్తా వద్ద పోలీసులు తనిఖీ చేస్తుండగా ద్విచక్ర వాహనంపై ఉదయ్‌కుమార్, రవికుమార్ అనే వ్యక్తులు ఎలాంటి పత్రాలు లేకుండా 28.73 లక్షల రూపాయలు తరలిస్తుండగా దానిని జప్తు చేశారు. ఇంకో ఘటనలో కర్నాటకలోని రాయచూర్ నుంచి మహబూబ్ నగర్‌కు నలుగురు వ్యక్తులు కారులో వస్తుండగా పోలీసులు తనిఖీ చేయగా అక్రమంగాతరలిస్తున్న 35.50 లక్షలరూపాయలు పట్టుబ ≫2

## ఐఆర్‌ఆర్ కేసు చంద్రబాబు ముందస్తు బెయిలుపై విచారణ రేపటికి వాయిదా

**విజయవాడ,అక్టోబరు16,ప్రభాతవార్త ప్రతినిధి:** అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డు కేసు వ్యవహారంలో టిడిపి అదినేత చంద్రబాబు పిటిషన్‌పై విచారణనే, నిర్ణయాన్ని ఈ నెల18 బుధవారానికి వాయిదా వేసింది.సోమవారం అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డు కేసులో చంద్రబాబు ముందస్తు బెయిల్‌పై విచారణ జరిగింది. విచారణను హైకోర్టు బుధవారానికి వాయిదా వేస్తున్నట్లు ఉన్నత న్యాయస్థానం వెల్లడించింది.రాజధాని మాస్టర్ ప్లాన్, ఇన్నర్ రింగ్ రోడ్డు ఎలైన్‌మెంట్ నిర్ణయం వ్యవహారంలో అక్రమాలక చోటు చేసుకున్నాయని అందిన ఫిర్యాదు ఆధారంగా ఎపి సిఐడి తనపై నమోదు చేసిన కేసులో బెయిల్ మంజూరుచేయాలని చంద్రబాబు పిటిషన్ వేసారు. ఈ కేసులో బాబు ముందస్తు బెయిల్ పిటిషన్‌పై విచారణ వాయిదా వెయడానికి ముందు సిఐడి 500ల పేజీల కౌంటర్‌ను దాఖలుచేసింది.ఈ కేసులో చంద్రబాబుతోసహా మరో నలుగురు నిందితులపై స్పష్టమైన ఆధారాలున్నట్లు స్పష్టం చేసింది. చంద్రబాబు న్యాయవాదులు ఇది ఆధారాలు లేని కేసు అని వాధించారు. ఆధారాలున్నప్పుడు కచ్చితంగా విచారించాలి కదా అని న్యాయస్దానం వ్యాఖ్యానించింది. నేపథ్యంలో చంద్రబాబు బెయిల్ పిటిషన్‌పై బుధవారానికి హైకోర్టు వాయిదా వేసింది.ఇదే కేసులో నిందితురాలిగా ఉన్న మాజీ మంత్రి భార్య భార్య,కుటుంబ సభ్యుల పిటిషన్‌పై వాయిద వేసారు.మంత్రి నారాయణ పిటిషన్‌ను నవంబరు1కి వాయిదా వేస్తూ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది.



కుప్పకూలిన భవనాల శిథిలాలను తొలగిస్తున్న దృశ్యం

# కుప్పకూలుతున్న గాజా

### శిథిలాల కింద వందల మృతదేహాలు

**జెరూసలెం, అక్టోబరు 16:** ఇజ్రాయెల్, హమాస్‌ల మధ్య జరుగుతోన్న పోరు పదో రోజుకు చేరుకున్నప్పటికీ, దీనికి బ్రేక్ పడే సూచనలు కనిపించడం లేదు. ముఖ్యంగా ఇజ్రాయెల్ సైన్యం చేస్తోన్న భీకర దాడులతో గాజా కుప్పకూలుతోంది. ఇప్పటికే వందల సంఖ్యలో భవనాలు నేలమట్టం కాగా వేల సంఖ్యలో ఇళ్లు దెబ్బతిన్నాయి. ఈ దుర్ఘటనలో వందల మందిప్రాణాలు కోల్పోయినట్లు తెలుస్తోంది. ఆ శిథిలాల కిందే వెయ్యికిపైగా పాలస్తీనియన్ల మృతదేహాలు చిక్కుకుపోయి ఉన్నట్లు గాజా అధికారులు అంచనా వేస్తున్నారు. గాజా స్ట్రిప్‌పై ఇజ్రాయెల్ జరుపుతోన్న దాడుల్లో ఇప్పటివరకు 2750 మంది ప్రాణాలు కోల్పోయినట్లు అక్కడి ఆరోగ్యశాఖ వెల్లడించింది. మరో 9700 మంది గాయాలపాలైనట్లు తెలిపింది. మరోవైపు దాడులతో కుప్పకూలుతోన్న భవనాల నుంచి కొందరిని కాపాడామని పాలస్తీనా పౌరరక్షణ బృందం ప్రకటించింది. అదే సమయంలో శిథిలాల కింద వెయ్యి మందికి పైగా ప్రజలు చిక్కుకుపోయినట్లు తెలిపింది. వరుస దాడులతో శిథిలాల్లో చిక్కుకున్న వారిని బయటకు తీయడం ఇబ్బందిగా మారిందని పేర్కొంది. మృత దేహాలను కూడా అలాగే వదిలేస్తే అవి కుళ్లిపోయే ప్రమాదం ఉందని హమాస్ అంతర్గత వ్యవహారాల శాఖ పేర్కొంది. వీటివల్ల మానవతా, పర్యావరణ ముప్పు పొంచి ఉందని ఆందోళన వ్యక్తం చేసింది. ఇజ్రాయెల్‌పై మెరుపు దాడి చేసిన హమాస్ మిలిటెంట్లు దాదాపు 200 మందిని బందీలుగా చేసుకున్నారు. ఈ విషయాన్ని ఇజ్రాయెల్ అధికారులు వెల్లడించినప్పటికీ అందులోవిదేశీయులు ఎంతమంది ఉన్నా ≫2

# ఇక దసరా ప్రత్యేక రైళ్లు

### పండుగ రద్దీ నేపథ్యంలో పలు అదనపు సర్వీసులు

**గుంతకల్లు రైల్వే, అక్టోబరు 16 ప్రభాతవార్త :** దసరా పండుగను పురస్కరించుకుని ప్రయాణికుల సౌకర్యార్థం రైల్వే శాఖ తాజాగా మరికొన్ని ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైళ్లను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి.

**నర్సాపూర్-వికారాబాద్-నర్సాపూర్ ప్రత్యేక రైళ్లు :**

నర్సా పూర్ నుంచి వికారాబాద్ వెళ్లే నెంబర్07453 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 18న, బుధవారం సాయంత్రం 6:00 గంటలకు బయల్దేరి, మరుసటి రోజు ఉదయం 6:30 గంటలకు వికారాబాద్ చేరుకుటుంది. తిరుగుప్రయాణంలో వికారాబాద్ నుంచి నర్సాపూర్‌కు బయల్దేరే నెంబర్ 07454 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 19, గురువారం సాయంత్రం 5:15 గంటలకు బయల్దేరి మరుసటి రోజు ఉదయం 5:10 గంటలకు నర్సాపూర్ చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గ మధ్యంలో పాలకొల్లు, భీమవరం జంక్షన్, భీమవరం టౌన్, ఆకివీడు, కైకలూరు, గుడివాడ, విజయవాడ, గుంటూరు, సత్తెనపల్లి, పిడుగురాళ్ల, మిర్యాల గూడ, నల్గొండ, సికింద్రాబాద్, బేగంపేట, లింగంపల్లి స్టేషన్లలో నిలుస్తాయి.

**సికింద్రాబాద్-తిరుపతి-సికింద్రాబాద్ ప్రత్యేక రైళ్లు :**

సికింద్రాబాబాద్ నుంచి తిరుపతికి బయల్దేరే నెంబర్ 07489 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 21న, వనివారం రాత్రి 10:05 గంటలకు బయల్దేరి మరుసటి రోజు ఉదయం 9:30 గంటలకు తిరుపతి చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో తిరుపతి నుంచి సికింద్రాబాద్‌కు బయల్దేరే నెంబర్ 07490 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈనెల 22న, ఆదివారం సాయంత్రం 4:35 గంటలకు తిరుపతి నుంచి బయల్దేరి, మరుసటి రోజు ఉదయం 4:50 గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గ మధ్యంలో కాచిగూడ, ఉందానగర్, షాద్ నగర్, జడ్చర్ల, మహబూబ్ నగర్, వనపర్తి రోడ్, గద్వాల, రాయచూరు, మంత్రాలయంరోడ్, ఆధోని, గుంతకల్లు, గుత్తి, తాడిపత్రి, ఎర్రగుంట్ల, కడప, రాజంపేట, రేణిగుంట స్టేషన్లలో నిలుస్తాయి.

**గోరఖ్‌పూర్-మహబూబ్ నగర్-గోరఖ్‌పూర్‌ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ :**

గోరఖ్‌పూర్ నుంచి మహబూబ్ నగర్ వెళ్లే నెంబర్ 05303 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 21 నుంచి నవంబర్ 25 వరకు ప్రతి శనివారాల్లో ఉదయం 8:30 గంటలకు బయల్దేరి మరుసటి రోజు సాయంత్రం 7:30 గంటలకు మహబూబ్ నగర్ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో మహబూబ్ నగర్ నుంచి గోరఖ్‌పూర్ వెళ్లే నెంబర్ 05304 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 23 నుంచి నవంబర్ 27 వరకు ప్రతి సోమవారాల్లో సాయంత్రం 6:00 గంటలకు బయల్దేరి, బుధవారం ఉదయం 9:00 గంటలకు గోరఖ్‌పూర్ చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గ మధ్యంలో ఖలీలాబాద్, బస్తీ, గోండా, ఆశీషాబాద్, కాన్పూర్, సెంట్రల్, ఒరాయ్, ఝాన్సీ, బోపాల్, ఇటార్సీ, నాగ్‌పూర్, బల్హార్షా, సిర్పూర్ కాగజ్‌నగర్; బెల్లంపల్లి, రామగుండం ఖాజీపేట, మల్కాజిగిరి, కాచిగూడ, షాద్ నగర్, జడ్చర్లలో నిలుస్తాయి.

## ప్రతి పార్లమెంటు నియోజకవర్గంలో నైపుణ్యాభివృద్ధి కళాశాలలు

### మహిళా సాధికారత, గ్రామీణ యువతకు ఉద్యోగాల కల్పనకు అవకాశం

### మానవ వనరులను సద్వినియోగం చేస్తాం: సిఎం జగన్



**విజయవాడ,అక్టోబరు16, పభాతవార్త ప్రతినిధి:** గ్రామీణ యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాల కల్పనలో ప్రాధాన్యత కల్పించే దిశలో ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంటుంది.గ్రామాల్లో యువత పనులు లేకుండా ఉండేందుకు వీలుగా వ్యవసాయం,ఆ రంగ ఆధారిత అనుబంధ పరిశ్రమలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తోంది.ఇందుకు అనుగుణంగా ప్రభుత్వం ప్రణాళికయుతంగా సిఎం జగన్మోహన రెడ్డి ఆదేశాలకు అనుగుణంగా నిర్ణయం తీసుకుంది. సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశాలకు అనుగుణంగా గ్రామీణ యువతకు వ్యవసాయ ఆధారిత రంగాల్లో పనిచేసేందుకు వీలుగా విద్యా కోర్సులను అందుబాటులోకి తీసుకుని వచ్చింది. దాంతో పాటుగా గ్రామీణ యువతకు ఐటిరంగంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేదిశలో చర్యలు చేపట్టింది. గ్రామాలన్నింటికి పూర్తి స్థాయిలో ఇంటర్నెట్ సదుపాయం అందుబాటు, డిజిటల్ లైబ్రరీల ఏర్పాటు,వర్క్ ఫ్రం హోమ్ నిర్వహణకు అవసరమైన సాంకేతికతను ఏర్పాటు చేస్తోంది.
ఇందుకు సంబంధించి రాష్ట్రంలో ఉపాధి, ఉద్యోగ రంగాల్లో అవసరతలకు అనుగుణంగా మానవ వనరులను సద్వినియోగంపై సిఎం వైఎస్ జగన్మోహన రెడ్డి అధికారులకు మార్గదర్శకాలను జారీ చేసారు. పార్లమెంటు నియోజకవర్గంలో ఒక నైపుణ్యాభివృద్ధి, కళాశాల ఉండే విధంగా రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేయదలిచిన 30కి పైగా కళాశాలల నిర్మాణం సత్వరం జరగాలి.అనుకున్న సమయానికి ఇవి అందుబాటులోకి రావాలన్నారు.ఇందుకు అనుగుణంగా పాఠ్యప్రణాళికను రూపకల్పనను పూర్తి చేయాలన్నారు.కళాశాల విద్యను పూర్తి చేసుకునివచ్చే ప్రతి విద్యార్థికి ఆ వెనువెంటనే ఉద్యోగమో, ఉపాధిఅవకాశమో కల్పించాలన్నది ప్రభుత్వ కీలక ఉద్దేశమన్నారు. ఇందుకు అనుగుణంగా నైపుణ్యాభివృద్ధి కళాశాలల నిర్మాణం కోసం స్థలాల గుర్తింపు ప్రక్రియను సత్వరం పూర్తిచేయాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులను ఆదేశించారు. భవనాలనిర్మాణంఅత్యంత నాణ్యంగా ఉండాలన్నారు. ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలన్నారు. నైపుణ్యాభివృద్ధి కళాశాలల ఏర్పాటు, వాటిని నిర్మాణానికి అవసరమైన స్థలసేకరణ తదితర అంశాల ప్రగతిపై సిఎం జగన్ సంబంధింత అధికార యంత్రాంగం నుంచి సమాచారాన్ని తెలుసుకున్నారు. రాష్ట్రంలో నూతనంగా ఏర్పాటు చేసే పరిశ్రమల్లో 75శాతం ఉద్యోగాలకు స్థానికులకే ఇచ్చేలా అసెంబ్లీ మొదటి సమావేశాల్లో ≫2

## సిఐడి విచారణలో లోకేష్ సన్నిహితుడు కిలారు రాజేష్

2లో



మీడియా పాయింట్లో మాట్లాడుతున్న దేవస్థానం ఇఒ, ఛైర్మన్‌లు

## ఇంద్రకీలాద్రికి భక్తుల 'క్యూ'లు

### వారి సౌకర్యాలకు పూర్తి ఏర్పాట్లు : ఇఒ

**ఇంద్రకీలాద్రి, అక్టోబరు 16, ప్రభాతవార్త :** ఈ ఏడాది బెజవాడ దుర్గమ్మను దర్శించుకోడానికి దసరా ఉత్సవాల్లో రెండవరోజు పెద్దఎత్తున భక్తులు తరలి వస్తున్నట్లు శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థాన ఇఒ కెఎస్ రామారావు వెల్లడించారు. సోమవారం సాయంత్రం ఆయన ఆలయ చైర్మన్ కర్నాటి రాంబాబుతో కలిసి మాట్లాడుతూ దసరా ఉత్సవాల్లో మొదటి రోజున దుర్గమ్మను 95 వేల మంది భక్తులు దర్శించుకున్నారన్నారు. ఈ సందర్భంగా ఆదివారం ఆర్జిత సేవలు, లడ్డూ ప్రసాదాల విక్రయాలు తదితరాల ద్వారా రు.41లక్షల 60వేల 675ల ఆదాయం లభించిందన్నారు.
అలాగే సోమవారం శ్రీ గాయత్రి మాతగా భక్తులను అనుగ్రహిస్తున్న దుర్గమ్మను దర్శించుకోటానికి పెద్దఎత్తున భక్తులు వస్తున్నారన్నారు. సోమవారం సాయంత్రం 5గంటల వరకు రు.500లు, రు.1400 టికెట్ల ద్వారా రు.7లక్షలు, రు.300 టికెట్లు, రు.950 టికెట్ల ద్వారా ≫2

17-10Pg2exHMNWJQE:Layout 1 1/1/02 6:55 AM Page 1





సోమవారం విశాఖలో ప్రారంభమైన ఇన్ఫోసిస్ సిబ్బందితో సిఎం జగన్, మంత్రులు

# విశాఖకు మకాం

≫ విమానాశ్రయం అందుబాటులోకి రాబోతుందన్నారు. ఇన్ఫోసిస్ రాకతో విశాఖ మరింతవేగంగా అభివృద్ధి చెందుతున్నారు. ఇన్ఫోసిస్ ప్రతినిధులు నిలంజన్ రాయ్, నీలాద్రిప్రసాద్ మిశ్రా, ఇతర ఇన్ఫోసిస్ ప్రతినిధులను, మంత్రి వర్గ సహచరులను ఆయన అభినందించారు.

ఇది ఇలా ఉండగా, అచ్యుతాపురంలో లారస్ యూనిట్-2ను సిఎం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 460 కోట్ల రూపాయలతో నెలకొల్పుతున్నారన్నారు. ఈ పరిశ్రమ ఏర్పాటు చేయడం వల్ల 1200 మందికి ఉద్యోగావకాశాలు లభిస్తాయన్నారు. మరో రెండు యూనిట్లుకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ రెండు యూనిట్లుకు 650 కోట్లతో నిర్మించనున్నారన్నారు. ఈ రెండు యూనిట్లు వల్ల 1200 మందికి ఉపాధి లభిస్తుందన్నారు.

అనంతరం పరవాడ ఫార్మా సెజ్‌లో ఫార్మా యూనిట్‌ను సిఎం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్, రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మంత్రి విడదల రజని, మేయర్ గొలగాని హరి వెంకటకుమారి, మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు, తితిదే మాజీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లిఖార్జున, జీవిఎంసీ కమిషనర్ సిఎం సాయి కాంత్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

## మరో 28 మందికి బీ-ఫారాలు అందజేసిన

# తెలంగాణ సిఎం కెసిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్, అక్టోబరు 16:** బిఆర్ఎస్ అధినేత,ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు చేతుల మీదుగా మరికొంతమంది బీ-ఫారాలు అందుకున్నారు. సోమవారంనాడు 28 మందికి బీ-పారాలు ఇచ్చారు. కాగా ఇప్పటి వరకు మొత్తం బీ-ఫారాలు అందుకున్న వవారి సంఖ్య 97కు చేరింది. సోమవారంనాడు సిఎం చేతుల మీదుగా బీ-ఫారాలు తీసుకున్నవారిలో మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, కొప్పుల ఈశ్వర్, నేతలు,సిట్టింగ్ ఎమ్మెల్యేలు సంజయ్ కల్వకుంట్ల, ఎన్.సంజయ్ కుమార్, కోరుకంటి చందర్, పుట్టమధు, చింత ప్రభాకర్, మంత్రి చామకూర మల్లారెడ్డి, డిప్యూటీ స్పీకర్ టి.పద్మారావు, కెపి వివేకానంద్, మాధవరం కృష్ణారావు, మంచిరెడ్డి కిషన్‌రెడ్డి, టి.ప్రకాశ్‌గౌడ్, కాలె యాదయ్య, కొప్పుల మహేశ్‌రెడ్డి, మెతుకు ఆనంద్, ముఠా గోపాల్, కాలేరు వెంకటేశ్, దానం నాగేందర్, మాగంటి గోపినాథ్, లాస్య నందిత, శానంపూడి సైదిరెడ్డి, డిఎస్ రెడ్యానాయక్, బానోత్ శంకర్ నాయక్, చల్లా ధర్మారెడ్డి, ఆరూరి రమేశ్, గండ్ర వెంకట రమణారెడ్డి బీ-ఫారాలు తీసుకున్నారు. సోమవారం మధ్యాహ్నం మొత్తం 28 మంది అభ్యర్థులు తీసుకున్నారు. దీంతో నేటి వరకు మొత్తం 97 మంది బిఆర్ఎస్ అభ్యర్థులకు అందాయి. ఇంకా 18 మంది అభ్యర్థులకు బీ-ఫారాలు ఇవ్వాల్సి ఉంది.

# కుప్పకూలుతున్న గాజా

≫ రనే విషయాన్ని పేర్కొనలేదు. ఈ క్రమంలో గాజాపై ఇజ్రాయెల్ చేస్తున్న భీకర దాడులను ఆపేస్తే బందీలను విడుదల చేసేందుకు హమాస్ మిలిటెంట్లు సిద్ధంగా ఉన్నారని ఇరాన్ విదేశాంగశాఖ వెల్లడించింది. ఈ విషయాన్ని హమాస్ మిలిటెంట్లు మాత్రం ధృవీకరించలేదు.

**పౌరుల తరలింపు**

లెబనాన్ సరిహద్దు సమీపంలోని పౌరులను సురక్షితంగా తరలించేందుకు ఇజ్రాయెల్ ప్రభుత్వం సిద్ధమైంది. ఒకవైపు హమాస్ మిలిటెంట్లతో పోరాడుతోన్న ఇజ్రాయెల్ సైన్యాలకు.. లెబనాన్‌లోని హిజ్బుల్లా సంస్థ నుంచీ ముప్పు పొంచి ఉంది. హిజ్బుల్లా బలగాలు ఇప్పటికే ఇజ్రాయెల్‌పై పులుమార్లు రాకెట్ దాడులకు పాల్పడ్డాయి. ఈ నేపథ్యంలోనే .. లెబనాన్ సరిహద్దు నుంచి తమ పౌరులను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ఇజ్రాయెల్ సిద్ధమైంది. ఉత్తర ఇజ్రాయెల్‌లో లెబనాన్ సరిహద్దుకు రెండు కిలోమీటర్ల దూరం పరిధిలోని నివాసితులను ఖాళీ చేయిచేందుకు ఓ ప్రణాళికను అమలు చేస్తున్నట్లు రెండు కిలోమీటర్ల దూరం పరిధిలోని నివాసితులను తరలించనున్నట్లు ఓ ప్రకటన విడుదల చేసింది. ఉత్తర ఇజ్రాయెల్‌లో లెబనాన్ సరిహద్దు నుంచి తరలించనున్న పౌరులకు ప్రభుత్వ వసతి గృహాల్లో ఆశ్రయం కల్పిస్తామని ఇజ్రాయెల్ సైన్యం తెలిపింది. రక్షణశాఖ మంత్రి యోవ్ గాలంట్ ఈ ప్లాన్‌ను ఆమోదించినట్లు వెల్లడించింది. స్థానిక అధికార యంత్రాంగం, అతర్గత వ్యవహారాల మంత్రిత్వ శాఖ, నేషనల్ ఎమర్జెన్సీ మేనేజ్‌మెంటన ఆథారిటీ ఆధ్వర్యలో తరలింపు ప్రక్రియ కొనసాగుతుందని చెప్పింది. ఇదిలా ఉండగా.. హమాస్ దాడుల అనంతరం లెబనాన్ నుంచి కూడా హిజ్బుల్లా ఆధ్వర్యంలో ఇజ్రాయెల్ భూభాగంపై దాడులు జరిగాయి. ఇటీవల జరిపిన ఓ క్షిపిణి దాడిలో ఒకరు మృతి చెందారు. ఇజ్రాయెల్ సైతం లెబనాన్‌లోని హిజ్బుల్లా మిలిటరీ స్థావరాపై దాడులు చేపడుతోంది. హమాస్, ఇతర పాలసీనతనా మిలిటెంట్ల చేతుల్లో 199 మంది బందీలుగా ఉన్నారని ఇజ్రాయెల్ సైన్యానికి చెందిన రేర్‌అడ్మిరల్ డానియెల్ హగారీ తెలిపారు. అయితే, బందీలుగా ఉన్నవారిలో విదేశీయులూ ఉన్నారా? అనే విషయాన్ని స్పష్టంగా చెప్పలేదు. దాదాపు 10 రోజుల క్రితం ఇజ్రాయెల్‌పై మెరుపు దాడులకు పాల్పడిన హమాస్ మిలిటెంట్లు వందమందికి పైగా ఇజ్రాయెల్ దిగ్బంధం చేసింది. మరోవైపు బందీలను తక్షణమే బేషరతుగా విడిచిపెట్టాని ఐరాస చీఫ్ ఆంటోనియా గుటెరస్ కోరారు.

# కోట్ల నోట్ల గుట్టు రట్టు

≫ డింది. ఈ నగదును ఆదాయపు పన్ను శాఖకు అప్పగించినట్లు పోలీసులు తెలిపారు. స్థానిక చింతకుంట లాల్‌కోట వద్ద ఈ ఘటన వెలుగు చూసిం ది. మేడ్చల్ పరిధిలోని దుండిగల్ వద్ద గాగిల్లాపూర్ వద్ద కారులో తరలిస్తున్న నాలుగు లక్షల 95 వేల రూపాయలను పోలీసులు జప్తు చేశారు.

**వనస్థలిపురంలో రూ.29.40 లక్షల జప్తు**

ఇదిలావుండగా విజయవాడ జాతీయ రహదారిపై వనస్థలిపురం పరిధిలో రాచకొండ ఎస్ఓటి పోలీసులు వాహ నాలను తనిఖీ చేస్తుండగా ఒక కారులో ఎలాంటి ఆధారాలు లేకుండా తరలిస్తున్న 29.40 లక్షల రూపాయలు పట్టుబడ్డాయి. దీంతో పాటు మాదాపూర్ అయ్యప్ప సొసైటీలో వాహనాల తనిఖీలో పోలీసులు 32 లక్షల రూపాయలను పోలీసులు జప్తు చేశారు. గచ్చిబౌలిలో నిర్వహించిన తనిఖీలో పది లక్షల రూపాయలు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 17 లక్షల రూపాయలు పట్టుబడ్డాయి. ఇల్లందు సుదిమల వద్ద ఓ వ్యాపారి నుంచి ఈ నగదును పోలీసులు జప్తు చేశారు.

# ఇంద్రకీలాద్రికి భక్తుల 'క్యూ'లు

≫ రు.2,85,00, అలాగే వంద రూపాయల టికెట్లు ద్వారా రు.2లక్షల ఆదాయం, పరోక్ష ప్రత్యేక కుంకుమార్చన ద్వారా రు.33వేలు, వెరసి రు.20,20,223ల ఆదాయం లభించిందన్నారు.

**అధిక సంఖ్యలో వచ్చే భక్తులకు ఏర్పాట్లు: చైర్మన్ కర్నాటి రాంబాబు**

ఈ ఏడాది దసరా ఉత్స వాలకు అధిక సంఖ్యలో భక్తులకు వచ్చే అవకాశముందని ముందుగా తాము ఊహించి ఆ మేరకు పెద్దఎత్తున ఏర్పాట్లు చేశామన్నారు. ఈరెండు రోజుల్లో జరిగిన ఏర్పాట్లు సమీక్షించుకుని ఎక్కడన్నా లోపాలుంటే వాటిని సరిదిద్దేలా అధికారులకు, సిబ్బందికి ఆదేశాలిచ్చామన్నారు. అలాగే తొలిరోజు ఆదివారం కావడంతో దుర్గమ్మను దర్శించుకోడానికి వచ్చిన భక్తులందరికీ దర్శన ఏర్పాట్లు చేశామన్నారు.



ముంబై-గోవా హైవే మార్గంలో కుప్పకూలిన ఫ్లైఓవర్

# మహారాష్ట్రలో తప్పిన ప్రమాదం

## కుప్పకూలిన నిర్మాణంలో ఉన్న ఫ్లైఓవర్

**ముంబై, అక్టోబరు 16:** మహారాష్ట్రలో నిర్మాణంలో ఉన్న ఫ్లైఓవర్ కుప్పకూలింది. ముంబయి, గోవా హైవే మార్గంలోని రత్నగిరి జిల్లాలో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. అయితే ఈ ప్రమాదంలో ఎవరికీ గాయాలు కాలేదని సమాచారం. నిర్మాణంలో ఉన్న ఈ ఫ్లైఓవర్‌కు పగుళ్ల రావడంతోనే ఈ ఘటన చోటుచేసుకున్నట్లు అధికారులు పేర్కొన్నారు. ముంబయి, గోవా జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా మహా రాష్ట్ర రత్నగిరి జిల్లాలోని చిప్లణ్ నగరంలో ఫ్లైఓవర్‌ను నిర్మిస్తున్నారు. ఈ క్రమంలో బ్రిడ్జికి ఓ చోట పగుళ్ల వచ్చినట్లు సోమవారం ఉదయం గుర్తించారు. దాంతో చుట్టుపక్కల ప్రాంతాన్ని బారికేడ్లతో మూసివేసిన అధికారులు అటువైపు ఎవరూ వెళ్లకుండా పోలీసు సిబ్బందిని మోహరించారు.

ఈ క్రమంలో సోమవారం మధ్యాహ్నం బ్రిడ్జి ఒక్కసారిగా కుప్పకూలింది. దాంతో చుట్టుపక్కల రోడ్లపై ఉన్న ప్రజలు పరుగులు పెట్టారు. ఈ ప్రమాదంతో ఎవరికీ గాయాలు కాకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. బ్రిడ్జి కుప్పకూలుతున్న దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి.

# సిఐడి విచారణలో లోకేష్ సన్నిహితుడు కిలారు రాజేష్

**విజయవాడ.అక్టోబరు16, ప్రభాతవార్తప్రతినిధి:** స్కిల్ స్కామ్ కేసులో నారా లోకేష్ సన్నిహితుడు తాడేపల్లిలో సిటక్ష్(సిఐడి) కార్యాలయానికి బుధవారం హాజరయ్యారు.ఈ కేసులో రాజేష్‌పై పలు ఆరోపణలు వచ్చాయి,ఆయన ఒక రకంగా అజ్ఞాతంలోకి వెళ్లారు.ఈ క్రమంలో తనను అరెస్ట్ చేస్తారనే ఆందోళనతో ముందస్తు బెయిల్ కోరుతూ ఆయన ఇటీవల హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసారు. నిధుల మళ్లింపులో తన ప్రమేయం ఉన్నట్లు సిఐడి ఎడిజి మీడియా వద్ద వ్యాఖ్యానించారని కిలారు తన ముందస్తు బెయిల్ పిటిషన్‌లో కోరారు. ఈ సందర్భంగా సిఐడి తరపు న్యాయవాదులు తమ వాదనలు వినిపించారు. కిలారు రాజేష్‌ను నిందితునిగా చేర్చలేదని స్పష్టం చేసారు. ఆయన అనుమానాలు ఉన్నాయన్నారు. అందుకు ఆధారాలు లభించి,ఆయనను నిందితుని చేర్చాల్సిన పరిస్తితి ఉంటే 41 సీఆర్పీసీ పరిధిలో నోటీసు ఇస్తామన్నారు. సిఐడి వాదనలు విన్న తరువాత ఈ కేసులో అరెస్ట్ లేనప్పుడు ముందస్తు బెయిల్ ఏమిటీ అని ప్రశ్నించింది.ఈ పిటిషన్‌పై ఎలాంటి ఉత్తర్వులు ఇవ్వాల్సిన అవసరం లేదని కేసు మూసివేసింది.కిలారు రాజేష్ ప్రస్తుతం సీఐడీ విచారణలో ఉన్నారు.

### SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:16/10/23

DAY - SINGAM SERIES Dr No:209
1st Prize Rs.100000/- 198950
2nd Prize Rs.7000/- 03005
3rd Prize Rs.3500/-
04929 16625 25985 27437 30172
56421 65500 86907 88451 99937
4th Prize Rs.200/-
0695 1664 1939 2302 2460 5436 5471
6662 6772 9641
5th Prize Rs.100/-
0682 1533 2664 2689 2842 2916 5777
7910 8391 8701
6th Prize Rs.50/-
0089 1753 3520 4580 5730 7249 8475
0195 2000 3629 4588 5811 7449 8796
0196 2027 3704 4650 5837 7462 8995
0349 2060 3733 4719 5867 7680 9211
0493 2213 3875 4857 6015 7795 9384
0623 2284 3903 4871 6017 7842 9499
0626 2766 3965 4901 6140 8006 9509
0653 2834 4033 5111 6212 8031 9612
0699 2845 4209 5141 6358 8063 9706
1046 2924 4404 5212 6589 8071 9887
1337 3186 4476 5277 6685 8246
1364 3226 4517 5304 6771 8284
1399 3336 4530 5450 6933 8288
1610 3364 4558 5517 7048 8425
1729 3410 4576 5720 7186 8469

DAY - KUIL SERIES Dr No:209
1st Prize Rs.100000/- 223638
2nd Prize Rs.7000/- 81805
3rd Prize Rs.3500/-
10618 12664 45913 71836 78722
81590 83478 85839 87098 91691
4th Prize Rs.200/-
1901 2271 3295 4811 4978 5055 6563
8484 8967 9439
5th Prize Rs.100/-
0002 1654 2016 2378 2738 7580 7748
8627 9353 9886
6th Prize Rs.50/-
0039 1958 2855 4486 5661 7613 8946
0057 1961 2932 4488 6114 7728 8998
0288 1973 3025 4496 6164 7821 9026
0379 2046 3059 4553 6307 7904 9076
0575 2060 3190 4586 6332 8144 9360
0951 2163 3782 4674 6484 8263 9405
1018 2182 3847 4830 6534 8338 9574
1316 2211 3849 4900 6598 8340 9643
1356 2269 3913 4902 6615 8359 9660
1358 2307 3927 5044 6716 8492 9831
1520 2414 4039 5165 6726 8493
1563 2490 4068 5346 6774 8635
1682 2583 4284 5405 7081 8756
1858 2742 4293 5427 7199 8769
1886 2853 4425 5507 7245 8829

### ROSA DEAR ROYAL MONDAY
DrawDate on:16/10/23

DAY - ROSA SERIES Dr No:209
1st Prize Rs.100000/- 113579
2nd Prize Rs.7000/- 76714
3rd Prize Rs.3500/-
17156 31304 48753 50179 54378
61591 67752 70705 89050 92418
4th Prize Rs.200/-
2246 2328 2459 3011 3278 3664 5965
6356 8068 9739
5th Prize Rs.100/-
0198 1088 2262 3621 4227 6637 7111
8113 8123 8244
6th Prize Rs.50/-
0073 1722 2672 4035 5675 7341 8751
0096 1745 2727 4098 5811 7399 8794
0161 1760 2757 4107 5830 7586 9172
0243 1804 3115 4131 5928 7919 9262
0265 1866 3124 4395 5999 8007 9333
0323 1945 3172 4558 6067 8019 9377
0372 2074 3184 4698 6353 8112 9465
1212 2094 3335 5008 6398 8155 9511
1218 2096 3351 5047 6573 8176 9595
1247 2231 3570 5113 6582 8206 9887
1369 2263 3623 5316 6624 8425
1449 2291 3653 5369 6757 8457
1497 2339 3838 5453 6911 8692
1587 2432 3865 5512 6986 8724
1654 2592 3999 5637 7022 8736

DAY - DEAR SERIES Dr No:209
1st Prize Rs.100000/- 625160
2nd Prize Rs.7000/- 91735
3rd Prize Rs.3500/-
13308 35549 45162 45327 56085
59825 63434 66005 81019 87573
4th Prize Rs.200/-
1245 1904 3811 3816 4555 4599 4825
4904 5320 8646
5th Prize Rs.100/-
1130 1295 2039 3178 3215 5621 8378
9254 9305 9576
6th Prize Rs.50/-
0008 1705 2963 4298 5667 6767 8985
0210 1726 3054 4354 5772 6801 9022
0244 1738 3067 4476 5814 6946 9074
0248 1826 3221 4481 5928 7173 9112
0306 1915 3236 4658 6206 7422 9194
0406 1917 3246 4771 6220 7568 9408
0429 1988 3273 4780 6255 7674 9617
0792 2167 3362 4934 6337 7905 9803
0891 2316 3648 5025 6356 8062 9939
1075 2423 3719 5088 6402 8118 9972
1141 2442 3740 5386 6416 8184
1172 2624 4064 5437 6507 8231
1214 2690 4081 5532 6520 8396
1347 2704 4177 5607 6662 8418
1622 2870 4281 5619 6697 8911

### THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:16/10/23

DAY - THANGAM SERIES Dr No:209
1st Prize Rs.100000/- 923424
2nd Prize Rs.7000/- 38168
3rd Prize Rs.3500/-
17239 34032 43612 45131 52780
56275 57621 77015 84087 92888
4th Prize Rs.200/-
0937 1833 2339 6149 7027 7041 7878
8814 9252 9673
5th Prize Rs.100/-
0099 0358 1408 1494 3332 5251 5805
7934 9208 9592
6th Prize Rs.50/-
0041 1072 2204 3506 4650 5879 8383
0133 1249 2223 3521 4803 5919 8489
0248 1294 2363 3640 4854 5974 8552
0261 1295 2505 3693 4909 6185 8736
0269 1374 2576 3720 4924 6501 9072
0295 1645 2733 3779 4947 6642 9086
0324 1665 2755 3875 5130 6664 9302
0400 1757 2797 3894 5201 6709 9501
0498 1768 2855 3926 5348 6985 9861
0554 1774 2923 4171 5358 6989 9990
0598 1913 2930 4420 5474 7058
0763 1971 3139 4450 5569 7327
0794 2061 3140 4463 5631 7424
0844 2077 3242 4475 5656 7667
0858 2082 3445 4502 5703 8240

DAY - VAIRAM SERIES Dr No:68
1st Prize Rs.50000/- 494680
2nd Prize Rs.7000/- 13096
3rd Prize Rs.3500/-
13000 19397 21948 24865 33852
36623 49745 77775 78510 87767
4th Prize Rs.200/-
0105 0203 4228 4421 5598 6953 7937
8514 8614 9615
5th Prize Rs.100/-
0799 1207 1680 2764 3103 4679 6881
7442 7696 9043
6th Prize Rs.50/-
0037 1724 2819 4787 5871 7666 9330
0099 1735 2985 4791 6051 7865 9362
0662 1818 3049 4812 6210 8042 9505
0922 2032 3104 4951 6242 8063 9523
1118 2178 3295 4955 6322 8080 9524
1197 2265 3299 5018 6342 8141 9714
1212 2302 3318 5284 6484 8216 9830
1322 2370 3338 5337 6546 8356 9901
1391 2431 3475 5350 6550 8460 9947
1426 2526 3563 5369 6570 8591 9951
1461 2656 3650 5381 7339 8798
1518 2702 3985 5501 7498 9019
1591 2738 4132 5601 7511 9051
1632 2783 4454 5640 7530 9134
1652 2788 4767 5839 7633 9227

### NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:16/10/23

DAY - NALLANERAM SERIES Dr No:209
1st Prize Rs.50000/- 961122
2nd Prize Rs.7000/- 09229
3rd Prize Rs.3500/-
02555 07545 23897 29894 31763
42357 66189 68479 78405 87574
4th Prize Rs.200/-
0044 1287 1344 2072 3442 6455 6637
7689 7719 7814
5th Prize Rs.100/-
0025 2740 3685 5043 6279 6489 6932
7067 7281 9722
6th Prize Rs.50/-
0031 2430 3211 4633 5994 6891 8980
0308 2462 3226 4868 6004 6963 9289
0389 2466 3335 4945 6046 7031 9406
0635 2477 3492 4964 6059 7189 9427
0977 2485 3686 4998 6065 7291 9461
1307 2523 3742 5147 6147 7957 9729
1479 2524 3828 5154 6203 8030 9744
1686 2543 3862 5197 6234 8154 9758
1727 2576 3910 5243 6275 8202 9787
1952 2682 3982 5364 6337 8328 9861
2023 2714 4086 5375 6370 8427
2165 2855 4190 5472 6502 8442
2241 2861 4320 5581 6614 8462
2301 2895 4351 5820 6722 8616
2397 3116 4376 5961 6889 8903

DAY - MANI SERIES Dr No:68
1st Prize Rs.50000/- 494555
2nd Prize Rs.7000/- 98345
3rd Prize Rs.3500/-
08411 20895 29794 53748 57948
65527 85395 87787 92182 98348
4th Prize Rs.200/-
0558 2291 2374 3065 4908 6026 6643
7027 9950 9963
5th Prize Rs.100/-
0592 1037 3898 4788 4867 5304 5679
7004 7637 7829
6th Prize Rs.50/-
0001 1009 2420 4321 5869 7112 8938
0050 1050 2432 4698 5966 7166 9198
0110 1147 2466 4701 6210 7212 9213
0165 1205 2596 4711 6411 7259 9271
0207 1244 2795 4789 6577 7271 9389
0336 1363 2866 4951 6708 7456 9686
0408 1417 2894 5118 6767 7461 9733
0448 1456 2954 5238 6803 7780 9744
0470 1615 3252 5417 6808 7878 9862
0520 1731 3268 5447 6871 8090 9905
0629 1855 3286 5474 6881 8161
0737 1959 3322 5495 6890 8602
0825 1967 3339 5744 7023 8838
0898 2040 3672 5761 7059 8852
0901 2123 3964 5789 7080 8927

### KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:16/10/23

DAY - KUMARAN SERIES Dr No:209
1st Prize Rs.50000/- 629938
2nd Prize Rs.7000/- 22767
3rd Prize Rs.3500/-
16481 23411 25558 26964 29026
32031 73067 82071 88508 98614
4th Prize Rs.200/-
0440 0573 2419 2798 4292 6274 7522
7820 9007 9715
5th Prize Rs.100/-
0189 0370 0511 0567 1206 2019 4743
5449 5742 8893
6th Prize Rs.50/-
0129 1235 3196 5472 6768 7918 9339
0149 1306 3256 5737 6778 8005 9401
0157 1376 3617 5746 6862 8089 9578
0190 1627 3720 5824 6885 8097 9609
0500 1640 3743 5833 6925 8161 9641
0521 2008 3945 5873 7012 8230 9655
0561 2024 4196 5901 7048 8416 9816
0595 2157 4267 5918 7113 8503 9910
0602 2235 4290 5981 7137 8574 9946
0730 2244 4509 5982 7172 8610 9949
0733 2350 4846 5990 7472 8778
0767 3001 4901 6445 7473 8786
0880 3026 4999 6515 7840 8821
0970 3043 5446 6546 7858 8954
1082 3128 5448 6734 7903 9316

DAY - VISHNU SERIES Dr No:209
1st Prize Rs.50000/- 156746
2nd Prize Rs.7000/- 45444
3rd Prize Rs.3500/-
12565 17169 23976 28391 42293
43936 51843 58060 79354 96211
4th Prize Rs.200/-
0451 0844 1329 3500 5612 6083 6192
6337 6787 8562
5th Prize Rs.100/-
0627 0740 2363 3975 5298 6476 6856
7248 8854 9628
6th Prize Rs.50/-
0156 1479 3117 4349 5433 6536 8174
0354 2040 3171 4350 5501 6756 8420
0460 2108 3239 4371 5532 6758 8496
0564 2117 3286 4381 5617 6808 8618
0646 2166 3326 4624 5677 6894 8991
0824 2169 3339 4706 5690 6995 9228
0862 2399 3597 4727 5755 7266 9323
0918 2497 3681 4751 5911 7408 9358
0968 2582 3743 5001 5931 7479 9735
1054 2620 3826 5080 5971 7493 9909
1265 2644 3918 5143 5983 7531
1273 2654 3999 5213 6051 7569
1364 2869 4045 5227 6278 7593
1393 2873 4204 5286 6358 7737
1419 3097 4313 5379 6464 7810

### SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:16/10/23

DAY - SWARNALAXMI SERIES Dr No:209
1st Prize Rs.50000/- 527207
2nd Prize Rs.7000/- 49748
3rd Prize Rs.3500/-
16265 27942 49188 51188 51742
62535 73209 84709 84931 95627
4th Prize Rs.200/-
1590 2806 4995 5768 6415 7134 7741
8616 9409 9869
5th Prize Rs.100/-
0574 0936 1674 1771 5550 5907 6464
7281 7569 8610
6th Prize Rs.50/-
0041 1850 3044 4192 5943 7988 9019
0143 1926 3173 4217 6116 8013 9020
0191 1952 3208 4261 6202 8173 9230
0395 2232 3313 4332 6239 8274 9334
0496 2335 3616 4639 6314 8307 9472
0577 2359 3660 4708 6569 8348 9601
0579 2460 3673 4768 6578 8354 9655
0619 2539 3813 4909 6745 8388 9853
0678 2650 3837 5022 6825 8560 9863
0727 2673 3889 5081 6958 8643 9922
1027 2694 3945 5169 7008 8676
1038 2846 3998 5188 7249 8751
1198 2939 4067 5379 7266 8752
1736 2952 4071 5608 7388 8910
1741 3031 4085 5619 7550 8947

DAY - LION SERIES Dr No:68
1st Prize Rs.50000/- 237895
2nd Prize Rs.7000/- 61880
3rd Prize Rs.3500/-
15222 15587 26633 48686 59595
61473 72440 72696 83455 94109
4th Prize Rs.200/-
0224 1054 4189 4919 5083 6489 7382
7425 8336 8683
5th Prize Rs.100/-
0549 0607 1788 1956 2561 5730 5815
6271 6775 8401
6th Prize Rs.50/-
0107 1966 3875 5461 7418 8653 9480
0324 2009 4112 5642 7537 8667 9555
0564 2114 4320 5647 7557 8715 9619
0624 2138 4325 5790 7570 8784 9627
0762 2352 4406 5831 7584 8923 9751
0873 2731 4429 5865 7591 8940 9815
0912 2876 4448 5989 7600 8955 9831
1083 3117 4527 6187 7659 9026 9887
1089 3279 4916 6214 7733 9034 9997
1117 3321 4948 6234 7897 9037 9998
1146 3323 5127 6248 7977 9090
1423 3449 5181 6394 8010 9117
1452 3452 5319 6594 8131 9143
1521 3460 5430 7120 8331 9193
1831 3678 5454 7390 8457 9214

# ఐక్యరాజ్యసమితి భారత శాశ్వత ప్రతినిధిగా అరిందమ్ బాగ్చి

**న్యూఢిల్లీ, అక్టోబరు 16:** భారత విదేశాంగ శాఖ ప్రతినిధి అరిందమ్ బాగ్చి జెనీవాలోని ఐక్యరాజ్యసమితి, ఇతర అంతర్జాతీయ సంస్థలకు భారతదేశపు కొత్త శాశ్వత ప్రతినిధిగా కేంద్రం నియమించింది. ఇండియన్ ఫారిన్ సర్వీస్ 1995 బ్యాచ్‌కు చెందిన అరిందమ్ బాగ్చిని భారతదేశం తరఫున యూఎస్ తదుపరి రాయబారి, శాశ్వత ప్రతినిధిగా నియమించినట్లు కేంద్ర విదేశాంగ శాఖ సోమవారంనాడు ఒక ప్రకటనలో తెలిపింది. అరిందమ్‌బాగ్చి త్వరలోనే ఈ బాధ్యతలను చేపట్టనున్నారు. అరిందమ్ బాగ్చి 2021లో భారతవిదేశంగ శాఖ అధికార ప్రతినిధిగా నియమితులయ్యారు. ఆ సమయంలో కోవిడ్ మహమ్మారి, వాస్తవ నియంత్రణ రేఖ వద్ద చైనాతో తలెత్తిన ప్రతిష్టంభన వంటి పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఈ యేడాది సెప్టెంబర్‌లో జి20సదస్సు కు భారత్ ఆతిథ్యంఇవ్వడం, భాగస్వామ్యదేశాల్లో భారత్‌పాత్ర మరింత ప్రాధాన్యం సంతరించుకోవడంతో ఆయనను యూఎన్ శాశ్వత ప్రతినిధిగా నియమించాలని కేంద్రం నిర్ణయించింది

# నైపుణ్యాభివృద్ధి కళాశాలలు

≫ చట్టం తీసుకుని వచ్చామన్నారు. సృజనాత్మక రంగంలో రాష్ట్రీయ, జాతీయ, అంతర్జాతీయ రంగాల్లో రాణించడానికి అవకాశం పెరుగుతుందన్నారు.సింగపూర్ పాలిటెక్నిక్,జీఐజెడ్,వాన్ హల్ లారెన్‌స్టైన్ యూనివర్శిటీ ఆఫ్ అప్లైడ్ సెన్సెస్,డిపార్టుమెంట్ ఫర్ ఇంటర్నేషనల్ డెవలప్‌మెంట్ భాగస్వామ్యాన్ని తీసుకున్నట్లు వివరించారు.మరో 23 ప్రఖ్యాత సంస్థల భాగస్వామ్యం వారితో ఎంఓయూలకు సిద్ధమయ్యామన్నారు.మరో 35 సంస్థలతో చర్చలు నడుస్తున్నాయని అధికారులు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సవివరంగా తెలిపారు.ల్యాబ్ ఏర్పాట్లు, పాఠ్యప్రణాళికలో వీరి సహకారం తీసుకుంటున్నామన్నారు. ఎంఓయూలకు సిద్ధమైన వాటిలో డెల్, హెచ్‌పీ,టిసిఎస్,ఐబీఎం,బియోకాన్,టాటా తదితర కంపెనీలు ఉన్నాయన్నారు.వ్యవసాయంలో ఉపయోగించే యంత్రాల వినియోగం,వాటి మరమ్మత్తులపైన శిక్షణ ఇవ్వాలని సిఎం వైఎస్ జగన్ అధికారులను ఆదేశించారు. సమాచార శాఖ,సీఎంవో అధికార వర్గాలుఈ విషయమై కీలక సమాచారాన్ని అందిస్తూ జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించడానికి వీలుగా మన యువతను తీర్చిదిద్దాలని సిఎం జగన్ ప్రయత్నిస్తున్నారు.పరిశ్రమల స్థాపన ద్వారా రాష్ట్ర ఆర్థిక పురోభివృద్ధితో పాటుగా, విస్తారంగా యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. పారిశ్రామికాభివృద్ధి దృక్పథంతోనే విశాఖపట్టణంలో హైఎండ్ ఐటీ స్కిల్ యూనివర్శిటీని ఏర్పాటు చేస్తున్నట్లు ఇప్పటికే సిఎం జగన్మోహనరెడ్డి ప్రకటించిన క్రమంలో నూతన పారి శ్రామిక విధానాన్ని అమలు చేయాలన్నారు.అందుకు అనుగుణంగానే ఉపాధి అవకాల కల్పన, ప్రాంతాల నడుమ సమతుల్యత,పర్యావరణ పరిరక్షణాంశాలను దృష్టిలో ఉంచు కుని రూపొందించామన్నారు.ప్రస్తుతం వున్న పరిశ్రమలు మరింత మెరుగ్గా నడిచే విధంగా చేయడంతో పాటు, విదేశీ పెట్టుబడుల ఆకర్షణ దిశగా కేంద్రీకరించి కార్యచరణ ప్రణాళికను అమలు చేయనున్నట్లు అధికారులకు సీఎం జగన్ ఆదేశాలు జారీ చేసారు.గతంలో వారందించిన సమగ్ర నివేదికలకు అనుగుణంగా కార్యచరణ ఉండాలని తెలిపారు.మౌలిక సదుపాయాలు,నైపుణాభివృద్ధి రంగాల్లో కీలక చర్యల ద్వారా పారిశ్రామిక ప్రగతికి తోడ్పాటును అందించే విధంగా చర్యలు చేపడతామని తెలిపారు,పరిశ్రమల స్థాపనలో ఉన్న కాలాన్ని తగ్గించడం,అందు కోసం మౌలిక సదుపాయాలను వృద్ధి చేయడం.,వెనుకబడిన వర్గాల సామాజికాభివృద్ధికి ప్రత్యేక చర్ యలను చేపట్టే విధంగా పలు అంశాలు పారిశ్రామిక పాలసీలో అంతర్భాగంగా ఉన్నట్లు అధికారులు సీఎం జగన్‌కు చెప్పారు.ఉత్తమ మానవ వనరులను,పరిశ్రమలకు అందించడంలోను, పారిశ్రామికాభివృద్ధి దిశలో ఈ కాలేజీలు కీలక పాత్ర వహిస్తాయన్నారు. స్కిల్‌డెవలప్‌మెంటు కళాశాల్లో కోర్సులు, పాఠ్యప్రణాళిక తయారీ విషయంలో ఒక నిర్దిష్ట కార్యచరణ ఉండాలన్నారు.ం.వివిధ రకాల కోర్సులకు సంబంధించిన పాఠ్యప్రణాళికను సిద్ధం చేసినట్లు చెప్పారు.ఫినిషింగ్ స్కిల్ కోర్సులు, ప్రత్యామ్నయ ఉపాధి కోర్సులు ఉన్నాయని అధికారులు సీఎం జగన్‌కు వివరించారు.మొత్తంగా 162 కోర్సులకిపైగా అమలులోకి తీసుకుని రావడం ద్వారా కాలేజీల్లో నైపుణ్యాభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఇందులో 127 కోర్సుల్లో ఫినిషింగ్ స్కిల్స్,35 ప్రత్యామ్నాయ ఉపాధికోర్సులు ఉన్నట్లు తెలిపారు. పరిశ్రమల అవసరాలపై సర్వే చేసి దాని ప్రకారం కోర్సులను నిర్ణయించామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డికి అధికారులు తెలిపారు..మన రాష్ట్రంలో అపార మానవ వనరులున్నాయన్నారు. వివిధరంగాల్లో ఈ వనరులను వినియోగించుకునే దిశలో నిర్మాణతకంగా కార్యచరణ చేపట్టామన్నారు. స్థానికంగా మానవ వనరుల వినియోగాన్ని అధికంగా వినియోగించడం వలన రాష్ట్రం సాంకేతిక రంగంలో అంతర్జాతీయంగా రాణిస్తుందని సిఎం జగన్మోహనరెడ్డి అభిప్రాయ పడుతున్నారు.అందుకు అనుగుణంగానే ఆయన అధికారులకు కీలకాదేశాలను జారీ చేస్తూ స్కిల్,కమ్యూనికేషన్ టెక్నిక్స్‌కు సంబంధించి చదువు పూర్తి చేసుకుని బయటకు వచ్చిన ప్రత్యేకంగా శిక్షణ తీసుకునే పనిలేకుండా,డిగ్రీలో లక్ష్య పాఠ్యాంశాలకు అనుగుణంగా విద్యార్థి అవసరమైన విజ్ఞానాన్ని పెంపొందించుకోవడానికి వీలు చిక్కుతుందన్నారు.ప్రభుత్వం యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశలో అన్ని అవకాశాలను అందిపుచ్చుకుంటుందన్నారు.ఇందులో భాగంగానే ఐఎస్‌బీ భాగస్వామ్యంతో ఎమ్ఎన్‌సీ కంపెనీలను ఏపీకి తీసుకువచ్చి నిరుద్యోగ సమస్యను తీర్చడంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తామన్నారు. ముఖ్యంగా మహిళా సాధికారిత, గ్రామీణ యువతకు స్థానికంగా ఉద్యోగాలందించే మరింత చొరవ చూపడానికి తగ్గ కార్యాచరణలో ఐఎస్‌బీ భాగస్వామ్యంతో ఎమ్ఎన్‌సీ కంపెనీలను ఏపీకి తీసుకువచ్చి నిరుద్యోగసమస్యను తీర్చడంపై ప్రత్యేకశ్రద్ధ వహిస్తామన్నారు. పాఠ్య ప్రణాళిక తయారీలో నాలుగు అంతర్జాతీయ సంస్థల భాగస్వామ్యం తీసుకున్నామని తెలిపారు.

## వారం - వర్జ్యం

తేది : 17-10-2023, మంగళవారం
శ్రీశోభకృత్‌నామ సంవత్సరం,
భాద్రపద మాసం, దక్షిణాయనం,
శరదృతువు, బహుళపక్షం
తదియ రా.1.26, విశాఖ రా.8.31
వ.రా.12.36-2.14,
దు.ఉ.8.21-9.08, 2)
రా.10.39-11.29, చిత్త కార్తె
శుభసమయం ఉ.6.30-7.18
రాహుకాలం మ.3.00-4.30 వరకు

## వార్తాఫలం

**మేషం :** పనులలో జాప్యం జరిగినా చివరకి పూర్తి చేస్తారు. దూరప్రయాణాలు లాభిస్తాయి.

**వృషభం :** గృహనిర్మాణ ఆలోచనలలో తొందరపాటు వద్దు. ఆర్థికపరిస్థితి అనుకూలం.

**మిథునం :** ఆర్థికాభివృద్ధి సాధిస్తారు. వ్యవహారాలలో విజయం సాధిస్తారు. ఆరోగ్యం పట్ల మెలకువ అవసరం.

**కర్కాటకం :** భూవివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి. ప్రముఖులతో పరిచయాలు.

**సింహం :** ఆర్థిక ఇబ్బందులు ఎదురైన అధిగమిస్తారు. రుణాలు కొంతవరకు తీరుస్తారు.

**కన్య :** ప్రయాణాలలో తొందరపాటు వద్దు. భాగస్వామ్య వ్యాపారాలు అభివృద్ధి.

**తుల :** మిత్రుల నుండి విలువైన సమాచారం అందుతుంది. సంఘ సేవాకార్యక్రమాలలో పాల్గొంటారు.

**వృశ్చికం :** ఆర్థికపరిస్థితి అంతంతమాత్రంగా వుండును. ఇతరుల విషయాలలో జోక్యం తగదు.

**ధనుస్సు :** వృత్తి, వ్యాపారాలలో ఒడిదుడుకులు ఎదురైన సన్నిహితుల సాయం అందుకుంటారు.

**మకరం :** రుణవత్తిడులు ఎదురైన అధిగమిస్తారు. ఉద్యోగాలలో స్థానమార్పులు వుంటాయి.

**కుంభం :** సంతానంనాకు నూతన ప్రయత్నాలలో విజయం సాధిస్తారు. సోదరుల నుండి ధనలాభం.

**మీనం :** ఉద్యోగాలలో ఆటుపోట్లు ఎదురైన అధిగమిస్తారు. వ్యాపారంలో స్వల్ప లాభాలు పొందుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# చంద్రబాబు తప్పించుకోవడం కుదరదు

## కుప్పం నుంచి బాబు పోటీ చేస్తారనే నమ్మకం లేదు

## సిఎం జగన్ పాలనలో సుఖశాంతులతో ప్రజలు: చిత్తూరు ఎంపి రెడ్డప్ప



మీడియా సమావేశంలో ప్రసంగిస్తున్న చిత్తూరు ఎంపి రెడ్డెప్ప

**కుప్పం, అక్టోబరు 16 ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడుకు ప్రజల్లో సింపతీ (సానుభూతి) రాదని తప్పు చేసిన వారు చట్టాలనుంచి తప్పించుకోవడం కుదరదని స్కిల్ కేసులో అడ్డంగా దొరికిపోయారని చిత్తూరు ఎంపి రెడ్డెప్ప పేర్కొన్నారు. స్థానిక ఆర్అండ్‌బి అతిథిగృహంలో ఆయన మీడియాతో మాట్లాడారు. కుప్పం నుంచి వచ్చే ఎన్నికల్లో చంద్రబాబు పోటీచేస్తారనే నమ్మకం తమకు లేదన్నారు. చంద్రబాబు ప్రజల డబ్బు దోచుకున్నారని అయితే చంద్రబాబు అరెస్ట్‌తో దేశం నేతలు ప్రజల్ని మభ్య పెట్టాలని చూస్తున్నారని వారివి వికృతచేష్టలు అని పేర్కొన్నారు. కోర్టు ఉత్తర్వులను ఎవరైనా పాటించాల్సిందేనన్నారు. సిఎం జగన్ పాలనలో రాష్ట్ర ప్రజలు సుఖశాంతులతో ఉన్నారన్నారు. నాలుగున్నర ఏళ్లలో దేశం శ్రేణులే వైకాపాను ఇబ్బంది పెట్టాలని చూశారన్నారు. వచ్చే ఎన్నిలు పేదలు, పెత్తందార్ల మధ్య జరిగేవన్నారు. తెలుగుదేశంతో యుద్ధానికి తాము సిద్ధంగా ఉన్నామన్నారు. కార్యకర్తలు, నేతలు ప్రజల్లోకి వెళ్లి వారి సమస్యలు అడిగి తెలుసుకుని వాటి పరిష్కారంకు చర్యలు తీసుకుంటామన్నారు. కార్యకర్తలు లేనిదే పార్టీ లేదని, కార్యకర్తల సంతోషం కోసం సిఎం జగన్ కృషి చేస్తున్నారన్నారు. సమావేశంలో ఎమ్మెల్సీ, జిల్లా వైకాపా అధ్యక్షుడు భరత్, ఎమ్మెల్సీ డా॥ సిపాయి సుబ్రమణ్యం, మున్సిపల్ ఛైర్మన్ డా॥ సుధీర్, పరిశీలకులు నరేష్‌కుమార్‌రెడ్డి, రెడ్డెప్ప పాల్గొన్నారు.

# నవరాత్రి బ్రహ్మోత్సవాలు



ఐదుతలల చిన్నశేషునిపై మలయప్ప కటాక్షం

## బద్రీనారాయణుడి అలంకారంలో శేషాద్రివాసుడు

### చిన్నశేషవాహనంపై అభయం

**తిరుమల,అక్టోబరు 16 ప్రభాతవార్తప్రతినిధి:** సాక్షాత్తు శ్రీమహావిష్ణువే కలియుగంలో శ్రీవేంకటేశ్వరుడుగా భక్తులను కటాక్షిస్తున్నాడనంలో ఎలాంటి సందేహం లేదు. అందుకు తార్కాణంగా శేషాచలం కొండల్లోని తిరుమలగిరుల్లో అంగరంగవైభవంగా మొదలైన శ్రీనివాసుడి నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో రెండవరోజు సోమవారం ఉదయం బద్రీనారాయణుడి అలంకారంలో శంఖుచక్రాలతో యోగముద్రలో ఐదుతలల చిన్నశేషునిపై వేంచేపుచేశారు. తిరుమాఢవీధుల్లో విహరిస్తూ భక్తులను అనుగ్రహించాడు. చిన్నశేష వాహనం వాసుకిగా భావిస్తారు. చిన్నశేషునిపై కొలువుదీరిన స్వామివారిని దర్శిస్తే కుటుంబ శ్రేయస్సుతో బాటు కుండలీనీయోగ సిద్ధిఫలం లభిస్తుంది. వాహనం ముందు గజరాజులు, అశ్వాలు ఠీవిగా నడుస్తుండగా భక్తజన బృందాలు చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తించారు. ఈ వాహనసేవలో పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, తెలంగాణామంత్రి శ్రీనివాస్ గౌడ్, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి దంపతులు, పాలకమండలి సభ్యులు, టిటిడి జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మం, సివిఎస్ఒ నరసింహకిశోర్, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ పేష్కార్ శ్రీహరి, ప్రధాన అర్చకుడు వేణుగోపాలదీక్షితులు, విఎస్ఒలు గిరిధర్, బాలిరెడ్డి, ఆలయ ఏవిఎస్ఒ మనోహర్, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

## అవినీతి పరుని నీతిమంతునిగా నిరూపించేందుకు విపక్షాలు తప్పడు ప్రచారం చేస్తున్నాయి - సజ్జల రామకృష్ణారెడ్డి

**విజయవాడ,అక్టోబరు16,ప్రభాతవార్తప్రతినిధి:** ఒక అవినీతి పరుడిని నీతివంతునిగా నిరూపించేందుకు టిడిపితో కలిసి జనసేన.సిపిఐ. సిపిఎం పక్షాలు తప్పుడు ప్రచారం చేస్తోందని వైఎస్సార్సీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి ఆరోపించారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ బహిరంగంగా, బరితెగించి రూ.370కోట్లు బయటకు పంపించి హవాల ద్వారా చంద్రబాబు తీసుకున్నారన్నారు. కోర్టులో ఈ అంశంపై ఫైట్ చేసి నిర్దోషిగా నిరూపించుకోవాలన్నారు. మరో వైపు ప్రజా కోర్టులో తన నిర్దోషత్వాన్ని నిరూపించుకోవాలన్నారు. త్వరలోనే ప్రజలు తీర్పు ఇవ్వబోతున్నారు. విచారణకు రాకుండా తప్పించుకొని జనంలోకి వెళ్లి 73 ఏళ్ల వయస్సులో నన్ను అరెస్ట్ చేసారని దొంగ ఏడుపులు ఏడ్చి సానుభూతి పొందాలని చేసారన్నారు. నిలువు దోపిడిచేసి, అడ్డంగా రాష్ట్ర ఖజానాను దోచుకున్నారు. వీళ్ల ఏప్రయత్నాలు చేసినా, జాకీలు పెట్టి లేపినా కూడా పైకి లేవలేకపోతున్నారు. అసలైన కొడుకే ఢిల్లీలో కూర్చుంటున్నారు. టిడిపి నాయకులు ఎవరు కూడా బయటకు రాలేకపోతున్నారు. దోషిఅన్నది జనానికి తెలిసిందన్నారు. చంద్రబాబు అవినీతి విషయంలో చట్టం తన పని చూసుకుంటుందన్నారు. పొద్దున లేస్తే వాళ్లు అవినీతి పరులంటూ మాట్లాడే కొందరు విపక్ష నేతలు చంద్రబాబు అవినీతి బహిర్గతమైన ఎందుకు సమర్ధిస్తున్నాయన్నారు. ఒకప్పుడు ఇవే రాజకీయ పక్షాలు చంద్రబాబు అవినీతిపై దుమ్మెత్తి వేసిన విషయం మరచిపోయయా అని ప్రశ్నించారు. కోర్టు పరిదిలోని అంశాలు వీరెందుకు ప్రభుత్వానికి ఆపాదిస్తున్నారన్నారు. చంద్రబాబును ఈపక్షాలుఎందుకు సమర్ధిస్తున్నాయి, ఈ పక్షాలు చంద్రబాబు అవినీతి పరుడు కాదని నిరూపించగలవా? అని ప్రశ్నించారు.

# ఆకట్టుకుంటున్న జ్ఞానమ్మ బొమ్మల కొలువు

## కిట కిట లాడుతున్న అమ్మవారి ఆలయాలు

## ఆలంకరణలతో ఆకట్టుకుంటున్న అమ్మవార్లు



**శ్రీకాళహస్తి, అక్టోబరు 16 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో దసరా సంబరాలు మిన్నుముట్టుతున్నాయి. చక్కటి అలంకరణలతో భక్తులను అకట్టుకుంటున్నాయి. ఆదివారం నుంచి దసరా సంబరాలు ప్రారంభమయ్యాయి. సోమవారం ఉదయం నుంచి పట్టణంలోనూ చుట్టుపక్కల ఉన్న ఆలయాల్లో మహిళా భక్తుల తాకిడి అధికంగా ఉంది. అంతేకాక ఇటీవల కాలంలో మహిళలు ఓంశక్తి మాల ధరించి నిత్యపూజల్లో పునీతమౌతున్నారు.

**ఆకట్టుకుంటున్న బొమ్మల కొలువు**


దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి చెందిన శ్రీకాళహస్తిలో ఆలయంలోనూ, అనుబంధ ఆలయాల్లో దసరాఉత్సవాలు ఘనంగానిర్వహిస్తున్నారు. సోమవారం శ్రీకాళహస్తీశ్వరాలయంలోనూ, అనుబంధ ఆలయాల్లో నవరాత్రి ఉత్సవాలు కన్నుల పండువగా నిర్వహిస్తున్నారు. ఆలయంలోని దేవేరి జ్ఞాన ప్రసూనాంబ ఆలయానికి ఎదురుగా బొమ్మల కొలువును ఏర్పాటు చేశారు. ఇందుకుగాను ప్రత్యేకంగా ఏర్పాట్లు చేశారు. ఇందులో బొమ్మలను ఏర్పాటు చేశారు. రక రకాల బొమ్మలను ఏర్పాటు చేశారు. చక్కటి విద్యుత్ దీపాలంకరణ జరిపారు. అలంకారాలతో భక్తుల్ని ఆకట్టుకుంటున్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలోని మూలవిరాట్టు జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారికి ఎదురుగా బొమ్మల కొలువు ఆకర్షణీయంగా మారింది. అనుబంధ ఆలయాలైన ముత్యాలమ్మ ఆలయం, ఏడుగంగమ్మల ఆలయాల్లో పూజలు వెలువెత్తుతున్నాయి. జగన్మాత ఆదిపరాశక్తి, ఏడు గంగమ్మల అమ్మవారు బుధవారం చంద్రఘంటాదేవి అలంకారంతో దర్శనం ఏర్పాటు చేసారు. ఉదయం నుంచి అమ్మవారి ఆలయాల్లో మహిళా భక్తులు విశేష సంఖ్యలో హాజరౌతున్నారు. పూజలు నిర్వహించుకుంటున్నారు. అలంకారాల్లో ఒక ఆలయం మించి మరో ఆలయంలో అలంకారాలు నిర్వహిస్తున్నారు.

**కనకాచలంపై ప్రత్యేకాకర్షణ:**

శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా నిర్వహిస్తున్న కనకాచలంపై దుర్గమ్మ ఆలయంలో పూజలు ప్రత్యేక ఆకర్షణగా రూపొందిస్తున్నారు. మహిళా భక్తులకు సంబంధించి ప్రత్యేక ఏర్పాట్లు నిర్వహిస్తున్నారు. ఏ రోజు కా రోజు అలంకారాలు నిర్వహిస్తూ ఆకట్టుకుంటున్నారు. కాగా మహిళా భక్తులు కొండపైకి వెళ్ళటానికి ప్రత్యేక ఏర్పాట్లు చేసారు. మెట్లకు కూలింగ్ పెయింట్ చేయించారు. ఇక కొండపైకి వెళ్ళటానికి ఇబ్బంది పడే భక్తుల కోసం కొండ కింద కృష్ణారెడ్డి మండపంలో అమ్మవారిని ప్రత్యేకంగా ఏర్పాటు చేసారు. ఇక శ్రీకాళహస్తిలోని కొత్తపేటలోని శీతలాంబ ఆలయంలో పూజలు నిర్వహించారు. అలాగే సాంస్కృతిక వేదికను ఏర్పాటు చేసారు.

# వీణాపాణిగా వెంకన్న

## హంసవాహనంపై దేవదేవుడు



**తిరుమల, అక్టోబరు 16 ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరునికి జరుగుతున్న నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో సోమవారం రాత్రి చదువుల తల్లిగా శ్రీనివాసుడు అలంకారంలో వీణాపాణిగా సరస్వతి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. హంస అనేపదానికి అనేక అర్థాలున్నాయి. శ్రీనివాసుడు హంసవాహనంపై ఊరేగడం ఆనందదాయకం. మానససరోవరంలో హంసలు విహరిస్తాయి. పరమాత్మ యోగి పుంగవుల మనస్సరస్సులలోవిహరిస్తారు. హంస స్వరూపుడైన దేవదేవుడు వీణాపాణిగా రాత్రి 7 గంటల నుండి 9గంటల వరకు తిరువీధులలో విహరిస్తూ భక్తులనుకటాక్షించారు. ఈ వాహనసేవలో పెద్దజీయర్ స్వామి, చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి దంపతులు, పాలకమండలి సభ్యులు, టిటిడి జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మం, సివిఎస్ఒ నరసింహకిశోర్, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ పేష్కార్ శ్రీహరి, ప్రధాన అర్చకుడు వేణుగోపాలదీక్షితులు, విఎస్ఒలు గిరిధర్, బాలిరెడ్డి, ఆలయ ఏవిఎస్ఒ మనోహర్, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

# అమరావతి అసైన్డ్ భూముల కేసు రీఓపెన్ చేసిన హైకోర్టు



**విజయవాడ,అక్టోబరు16,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతి అసైన్డ్ ల్యాండుల కేసులో చంద్రబాబుపై నేరాభియోగం ఉన్న కేసును రీఓపెన్ చేయాలని ఏపీ హైకోర్టు నిర్ణయించింది. ఈ కేసులో ఇప్పటికే విచారణ పూర్తయింది. ఈ కేసుపై ఏపీ హైకోర్టు తీర్పును ఇచ్చేందుకు సిద్దమవుతుంది. ఈ నేపథ్యంలో అత్యంత కీలకమైన సాక్ష్యాధారాలు ఉన్నాయని సీఐడీ హైకోర్టులో పిటిషన్ వేసింది. కొత్త ఆధారాలను పరిగణనలోకి తీసుకోవాలని కోరింది., కొన్ని ఆడియోలు ఈ కేసుకు సంబంధించి ఉన్నాయని వివరించింది. వాటిని మంగళవారం కోర్టుకు అందజేస్తామని స్పష్టం చేసింది. కేసును తిరిగి తెరవడానికి అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని, కౌంటర్ దాఖలు చేయాలని చంద్రబాబు తరపు న్యాయవాదులను ఏపి హైకోర్టు కోరింది. విచారణను నవంబర్1కి వాయిదా వేసింది. అమరావతిలో రాజధాని ఏర్పాటుకు ముందుగానే వ్యూహరచన చేసి, చంద్రబాబు ఆయన కుటుంబ సభ్యులు, అనుచరులు భారీ భూములు సేకరించారని అభియోగం, అసైన్డ్ భూములను నిబంధనలను అనుగుణంగా స్వాధీనం చేసుకున్నారనే అభియోగాలు ఉన్నాయి. గతంలో ఏపి హైకోర్టు ఈ కేసును మూసివేసినా,, సిఐడి ఆధారాలు అప్పగించడంతో తిరిగి విచారణకు ఆదేశించింది.

## పంచభూతాలను సక్రమంగా వినియోగించుకోవాలి

### ఆచార్య కుటుంబశాస్త్రి



**తిరుమల, అక్టోబరు 16 ప్రభాతవార్తప్రతినిధి:** పంచభూతాలైన నేల, నింగి, నీరు, అగ్ని, గాలిని సక్రమంగా వినియోగించుకోవాలని వేదాలు ఘోషిస్తున్నాయని గుజరాత్‌లోని సోమనాధ్ యూనివర్సిటీ మాజీ ఉపకులపతి ఆచార్య వెంపటి కుటుంబశాస్త్రి తెలిపారు. నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం ఉదయం నాదనీరాజనం వేదికపై నిర్వహిస్తున్న శ్రీనివాస వేద విద్వత్ సదస్సులో ఆయన మాట్లాడుతూ పంచభూతాలే ప్రకృతికి మూలమని, వీటిని రక్షించుకోవాలని సూచించారు. మానవజీవన వికాసానికి అవసరమైన అన్ని వియాలను మన పూర్వీకులు వేదాల ద్వారా అందించారని తెలిపారు. వేదవిజ్ఞానాన్ని భావితరాలకు అందించేందుకు టిటిడి వేదవిద్వత్ సదస్సు నిర్వహించడం ఆనందనీయమన్నారు. ముందుకుగా వేదపండితులు నాలుగు వేదాల్లోని వేదాలను పారాయణం చేశారు.

# తెలంగాణాలో మూడోసారి కెసిఆర్ అఖండవిజయం సాధిస్తారు

### - తెలంగాణ మంత్రి శ్రీనివాస్‌గౌడ్



**తిరుమల,అక్టోబరు 16 ప్రభాతవార్తప్రతినిధి:** తెలంగాణ ముఖ్యమంత్రిగా కెసిఆర్ మూడోసారి అఖండవిజయం సాధించి ప్రభుత్వం అధికారంలోకి రావాలని, ఆయన అడుగుజాడల్లో తాము పనిచేసేందుకు మళ్లీ అవకాశం కల్పించాలని శ్రీవేంకటేశ్వరస్వామిని వేడుకున్నట్లు తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్, క్రీడల మంత్రి డాక్టర్ వి. శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో కెసిఆర్ వెంటనడిచామని, రాష్ట్ర పునర్నిర్మాణంలో ఆయన అడుగుజాడల్లో నడుస్తున్నామనిఅన్నారు. భవిష్యత్తులోనూ వారితో కలసి పనిచేసే అవకాశం కల్పించాలని భగవంతుడ్ని ప్రార్ధించినట్లు గౌడ్ తెలిపారు. తెలంగాణాలో జరగనున్న ఎన్నికలకు సంబంధించి కెసిఆర్ చేతుల మీదుగా బి.ఫారమ్ అందుకున్న తరువాత తొలిసారిగా తిరుమలకు వచ్చానన్నారు. ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని సోమవారం ఉదయం దర్శించుకున్నట్లు చెప్పారు. తనకెంతో ఆనందంగా ఉందని, మళ్లీ కెసిఆర్ ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేస్తారని జోస్యం చెప్పారు. ఉదయం విఐపి బ్రేక్ సమయంలో ఆలయంలోనికి చేరుకున్న ఆయన స్వామివారిని దర్శించుకుని వేదాశీర్వచనం అందుకున్నారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం తిరుమలలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో చిన్నశేషవాహనసేవలో పాల్గొన్నారు.



## చిన్నశేషవాహనంలో ఆధ్యాత్మిక గ్రంథాలు ఆవిష్కరణ

**తిరుమల,అక్టోబరు 16 ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో సోమవారం ఉదయం పలువురు ఆధ్యాత్మిక వేత్తలు రచించిన మూడు గ్రందాలను ఆవిష్కరించారు. వైద్యం వేంకటేశ్వరాచార్యులు రచించిన ప్రబంధరాజ వేంకటేశ్వర విజయ విలాసం, అంబికా అనంత్ రచించిన అంబ్రోసియల్ గ్లోరీ ఆఫ్ తిరుమల, తిరుమల లీలామృతం, చివుకుల రమాకాంత్‌శర్మ రచించిన మహర్షులు లోకోపకార వ్రతం గ్రంధాలను టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మం, రచయితలు ఆవిష్కరించారు.

## బ్రహ్మోత్సవాల్లో తొలిసారిగా వెహికల్ పాస్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ అప్లికేషన్

### ఒకే సంస్థ, ఒకే వెబ్‌సైట్, ఒకే మొబైల్‌యాప్

**తిరుమల,అక్టోబరు 16ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో ఇదివరకు ఎన్నడూలేనంతగా తొలిసారిగా వెహికల్ పాస్ మేనేజ్‌మెంట్ సిస్టస్ అప్లికేషన్ రూపొందించి తిరుపతి శివారుప్రాంతాల్లో వాహనాలకు పాస్‌లు మంజూరుచేశామని టిటిడి ఐటి జిఎం సందీప్‌రెడ్డి తెలిపారు. దీనిద్వారా తిరుమలలో వాహనాల రద్దీ పెరిగినపుడు విజిలెన్స్ అధికారులు తిరుపతిలోనే పార్కింగ్ వసతి కల్పించారని అన్నారు. బ్రహ్మోత్సవాల వాహనసేవలను సోషల్ మీడియాద్వారా ప్రత్యక్షప్రసారం చేస్తున్నామన్నారు. నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో సోమవారం ఉదయం తిరుమలలోని రాంభగీచా విశ్రాంతి గృహంలో ఉన్న మీడియాసెంటర్‌లో టిటిడి పిఆర్ఒ డాక్టర్ తలారి రవి, ఏపిఆర్ఒ పి.నీలిమ, టిటిడి ఐటి మేనేజర్లు నాదముని, నాగరాజరెడ్డితో కలసి ఐటి జిఎం సందీప్‌రెడ్డి పలు అంశాలను వివరించారు. టిటిడి ఐటి విభాగం ఎప్పటికప్పుడు ఆధునికత సాంకేతికతను అందిపుచ్చుకుని సాఫ్ట్‌వేర్ అప్లికేషన్లను రూపొందించడం ద్వారా శ్రీవారి భక్తులకు దర్శనం ,ఆర్జితసేవలు, గదులు, లడ్డూప్రసాదం తదితర సేవలను వేగంగా, పారదర్శకంగా అందిస్తోందన్నారు. ఒకేసంస్థ, ఒకే వెబ్‌సైట్, ఒకే మొబైల్‌యాప్ అనే నినాదం మేరకు వెబ్‌సైట్ పేరును "టిటిదేవస్థానమ్స్.ఎపి.జిఒవి.ఇన్"గా మార్చామని వెల్లడించారు. తద్వారా టిటిడికి సొంతంగా ట్రేడ్‌మార్క్ ఉంటుందని, నకిలీ వెబ్‌సైట్లను నియంత్రించే అవకాశం లభిస్తుందని అన్నారు. 2021వ సంవత్సరం నుండి టిటిడి వెబ్ఐట్, యాప్‌క్లౌడ్‌కు మారా యని, అప్పటినుంచి వేగవంతంగా దర్శన టిక్కెట్లు, దర్శన ఆర్జిత సేవలు, గదుల బుకింగ్ జరుగుతోం దన్నారు. తిరుపతిలో సర్వదర్శనం టైమ్‌స్లాట్ టోకెన్లు జారీచేస్తున్నామని, తిరుమలలో పారదర్శకంగా గదులు కేటాయింపుకు ముఖగుర్తింపు ఆధారిత సాంకేతికతను అమలుచేస్తున్నామన్నారు. ఆర్జిత సేవల ఆన్‌లైన్ లక్కీడిప్ తోబాటు తిరుమలలోని సిఆర్ఒ కార్యాలయంలో ఆఫ్‌లైన్ ఎలక్ట్రానిక్ లక్కీడిప్ అమలుచేస్తున్నామని తెలిపారు. స్విమ్స్, బర్డ్ ఆస్పత్రుల్లో హాస్పిటల్ మేనేజ్‌మెంట్ అప్లికేషన్ ద్వారా మెరుగైన పాలన జరుగుతోందన్నారు.

## నేటి నుంచి జన్మభూమి

**గుంతకల్లు రైల్వే, అక్టోబర్ 16 ప్రభాతవార్త :** తెలుగు రాష్ట్రాల ప్రజల సౌకర్యార్థం దక్షిణమధ్య రైల్వే (రద్దుచేసిన) విశాఖపట్నం- లింగంపల్లి- విశాఖపట్నంల మధ్య తిరిగే జన్మభూమి సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులతోపాటు విశాఖపట్నం- మచిలీపట్నం-విశాఖపట్నం ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను నేటి నుంచి పునరుద్దరిస్తున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. విశాఖపట్నం నుంచి లింగంపల్లి వెళ్లే నెంబర్ 12805 జన్మభూమి సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలును ఈ నెల 17 మంగళవారం నుంచి, లింగంపల్లి నుంచి విశాఖపట్నం వెళ్లే నెంబర్ 12806 జన్మభూమి సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలును ఈ నెల 18 బుధవారం పునఃప్రారంభం కానున్నాయి. అలాగే మచిలీపట్నం నుంచి విశాఖపట్నం వెళ్లే నెంబర్ 17219 ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 17 మంగళవారం నుంచి, విశాఖపట్నం నుంచి మచిలీపట్నం వెళ్లే నెంబర్ 17220 ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 18 బుధవారం నుంచి పునరుద్దరించామని అన్నారు.

# భక్తురాలిలో భగవంతుడ్ని వీక్షించిన కానిస్టేబుల్

## -సేవాభావంతో మానవత్వం చాటుకుని..



**తిరుమల,అక్టోబరు 16 ప్రభాతవార్తప్రతినిధి:** సహజంగానే ఎక్కడైనా బందోబస్తు విధుల్లో ఉండే పోలీసులు వారిపని వారుచేసుకెళ్ళడం గమని స్తుంటాం. అయితే ప్రసిద్ధ పుణ్యక్షేత్రం తిరుమలలో జరుగుతున్న వెంకన్న నవరాత్రి బ్రహ్మోత్సవాల బందోబస్తుకు వచ్చిన పోలీసులు తమవంతుగా సేవచేసి మానవత్వం చాటుకుంటున్నారు. ఇందుకు నిదర్శనంగా సోమవారం ఉదయం తిరుమలలో జరిగిన చిన్నశేషవాహనంసేవ రోజు ఆలయం వద్దకు చేరుకునేందుకు ఒక వృద్ధురాలు(60)రాంభగీచా బస్టాండు వద్ద చేతిలోని లగేజీసంచిని మోయలేక మోసుకుంటూ వస్తోంది. అక్కడే విధుల్లో ఉన్న బాపట్ల జిల్లా సుండూరు పోలీసుస్టేషన్ కానిస్టేబుల్ రాజశేఖర్ ఆమెను గమనించాడు. వెంటనే బ్రహ్మోత్సవాల్లో సేవాభావం, భక్తుల్లో భగవంతుడ్ని చూస్తూ సేవచేయాలని హితవు చేసిన తిరుపతి జిల్లా ఎస్పి పరమేశ్వరరెడ్డి సూక్తులు ప్రతిధ్వనించాయి. వెంటనే తనున్న చోటునుండి ముందుకు కదిలి వృద్ధురాలి లగేజీసంచిని తీసుకుని మరో చేత్తో ఆమె చేయిపట్టుకుని జాగ్రత్తగా ఆమె చేరాల్సిన చోటుకు చేర్చాడు. దీన్ని గమనించిన పలువురు శ్రీవారి భక్తులు, శ్రీవారి సేవకులు, తోటి పోలీసులు, స్థానికులు కానిస్టేబుల్ రాజశేఖర్ ఉదారస్వభావాన్ని అభినందించారు. ఈ విషయం తెలుసుకున్న తిరుపతి జిల్లా ఎస్పి పరమేశ్వర రెడ్డి, తిరుమల అదనపు ఎస్పి మునిరామయ్య, తిరుమల 1టౌన్ సిఐ పి.జగన్మోహన్‌రెడ్డి కానిస్టేబుల్‌ను ఆదర్శంగా తీసుకుని మిగిలిన పోలీసులు మానవతాదృ క్పథంతో శ్రీవారి భక్తులకు సేవచేయాలని కోరారు. ఇదీ దేవుడిచ్చిన అవకాశంగా భావిస్తున్నానని, స్వామివారి పిలుపుమేరకు వృద్ధురాలికి తనవంతుగా సాయం అందించానని కానిస్టేబుల్ రాజశేఖర్ తెలిపారు.


pnb Housing Finance Limited

నమోదిత కార్యాలయం: 9వ అంతస్తు, అంతరిక్ష భవన్, 22, కె.జి.మార్గ్, న్యూఢిల్లీ-110001
ఫోన్: 011-23357171, 23357172, 23705414, వెబ్‌సైట్: www.pnbhousing.com
ఘజియాబాద్ శాఖ: PNB హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, ప్లాట్ నం. 11 UG-1, INS/11 SG అల్ఫా టవర్ సెక్టార్, 9 వసుంధర ఘజియాబాద్-201012.

తేదీనాటికి సవరించిన విధంగా సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 యొక్క రూల్ 3(1)తో చదువబడే, సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 యొక్క ఛాప్టర్ III యొక్క సెక్షన్ 13(2) క్రింద ప్రకటన

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 యొక్క ఛాప్టర్ III యొక్క సెక్షన్ 13(2) క్రింద, PNB హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ ("PNBHFL" గా ఇటుపై రిఫర్ చేయబడును) డిమాండు నోటీసును జారీ చేసినారు. ఇన్‌స్టాల్‌మెంట్లు/వడ్డీ తిరిగి చెల్లించని కారణంగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా/నేషనల్ హౌసింగ్ బ్యాంక్ మార్గదర్శకాల ప్రకారం మీ అకౌంట్ నిరర్థక ఆస్తులుగా వర్గీకరించబడిన కారణంగా, దిగువ పేర్కొన్న రుణగ్రహీతలు/ సహరుణగ్రహీతలు/హామీదారులందరికీ మా అధీకృత అధికారి ద్వారా సదరు డిమాండు నోటీసు జారీ చేయబడినది. ప్రిన్సిపల్, వడ్డీ వగైరాల యొక్క ఇన్‌స్టాల్‌మెంట్ల చెల్లింపులో మీ ద్వారా విషయాల్లో విఫలమైనారు. రావలసిన బకాయి మొత్తం దిగువ పేర్కొనబడినది. తదుపరి కారణాల వలన మేము భావించునది ఏమనగా, డిమాండు నోటీసు సర్వీసును అతిక్రమించినారు మరియు సదరు చట్టం యొక్క సెక్షన్ 13(2) క్రింద అవసరమైన విధంగా ఈ డిమాండు నోటీసు ప్రచురించబడినది. అప్ టు డేట్ వడ్డీ మరియు ఛార్జీలతోపాటు పైన తెలిపిన మొత్తం ఈ డిమాండు నోటీసు ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోగా PNBHFL కు చెల్లించవలెనని మీకు ఇందుమూలముగా పిలుపు ఇవ్వడమైనది, లేనిచో రుణగ్రహీతలు మరియు హామీదారుల యొక్క సెక్యూర్డ్ ఆస్తులు స్వాధీనం చేసుకొనుటతో పాటు సెక్యూర్డ్ ఆస్తులు అన్ని లేదా ఏదైనా ఒకటి లేదా అంతకు మించి దానిపై సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) యొక్క ఏర్పాట్లు అన్ని లేదా ఏదైనా దాని క్రింద PNBHFL ద్వారా అవసరమైన చర్య తీసుకొనబడును.
పబ్లిక్ లేదా ప్రైవేటు ట్రీటీ నుండి టెండరు, కొటేషన్లు కోరుట ద్వారా బహిరంగ వేలం ద్వారా సెక్యూర్డ్ ఆస్తుల అమ్మకం కొరకు నోటీసు ప్రచురణ తేదీ వరకు మాత్రమే PNBHFL ద్వారా సంభవించు అన్ని ధరలు, ఛార్జీలు మరియు ఖర్చులతోపాటు రావలసిన మొత్తం బకాయి చెల్లింపు/టెండరు క్రింద సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8) యొక్క ఏర్పాట్లను మీరు గమనించగలరు. ఆటుపై సెక్యూర్డ్ ఆస్తులను తిరిగి రాబట్టుటకు మీకు అవకాశం లేదు.
పైన తెలిపిన సెక్యూర్డ్ ఆస్తులు ఏదైనా ఇతర విధంగా లేదా అమ్మకం, లీజు ద్వారా గానీ బదిలీ చేయుట నుండి సదరు చట్టం యొక్క సెక్షన్ 13(13) క్రింద తదుపరి మీరు నిషేధించబడుదురు.

| క్ర. సం. | రుణ అకౌంట్ నంబరు | రుణగ్రహీత & సహరుణగ్రహీత పేరు/చిరునామా | గ్యారంటీదారు(లు) పేరు & చిరునామా | తనఖా పెట్టిన ఆస్తి(లు) | డిమాండు ప్రకటన తేదీ | డిమాండు ప్రకటన తేదీ నాటికి O/s బకాయి మొత్తం |
|---|---|---|---|---|---|---|
| 1. | HOU/GHA/1016/322965 & HOU/GHA/1216/336829 B.O.: ఘజియాబాద్ | అనుజ్‌కుమార్ J-801, అమ్రపాలి జోడియాక్, సెక్టార్-120, నోయిడా, గౌతమబుద్ధనగర్, Up-201310, వద్దకూడా: K06/04,K సెక్టార్ Dh,డాల్ఫిన్ హిల్, సెక్టార్-52, విశాఖపట్నం ఆంధ్రప్రదేశ్-530005.&Ins సత్యురా, ఫ్లీట్‌మెయిల్ ఆఫీస్, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-530014. రుచిరాజ్‌పుత్: Qtr318/16, డాల్ఫిన్ హిల్,విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-530005, అంజుకుమార్ & రుచి రాజ్‌పుత్: Vill ఫుంద్రైకలాన్,పోస్ట్ శేపల్‌పూర్ బీటా, బిజ్నూర్ జిల్లా, Up-246732. అన్‌కుల్ కుమార్ (హామీదారుడు) B-1,Ug ప్లాట్ నం-14, సాయి ఉపవన్ సొసైటీ, నోయిడా, గౌతమ బుద్ధనగర్,Up-201301. అన్‌కుల్ కుమార్ & రుచి రాజ్‌పుత్: ఫ్లాట్ నం.1204, Flr-12, సౌత్ లేక్ వ్యూ,ప్లాట్ నం.Gh-05A, శ్రీ రాధా అక్వాగార్డెన్, Sec-16-B,Gr. నోయిడా, గౌతమ్ బుద్ధనగర్,UP. | NA | ఫ్లాట్ నం.1204, Flr-12, సౌత్ లేక్ వ్యూ,ప్లాట్ నం.Gh-05A, శ్రీ రాధా ఆక్వాగార్డెన్, Sec-16-B,Gr. నోయిడా, గౌతమ్ బుద్ధనగర్, ఉత్తరప్రదేశ్. | 10-10-2023 | Rs. 29,31,564.02 (ఇరవై తొమ్మిది లక్షల ముప్పై ఒక్క వేల అయిదు వందల అరవై నాలుగు మరియు రెండు పైసలు మాత్రమే) 10-10-2023 తేదీ నాటికి |

ప్రదేశం: ఘజియాబాద్, తేదీ: 17.10.2023 అధీకృత అధికారి, PNB హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ తరఫున.

17-10Pg4 :Layout 1 1/1/02 6:56 AM Page 1



వార్త

కీర్తి, గౌరవం పొందాలంటే తక్కువగా, చక్కగా మాట్లాడాలి.

-ట్రెంచ్

# కప్పదాట్ల కట్టడెప్పుడు?

ఎప్పుడు సంపద కలిగిన అప్పుడు బంధువులు వత్తురది యెట్లన్నన్, దెప్పలుగా చెరువు నిండిన గప్పలు పది వేలు చేరు గదరా సుమతీ..ఏనాడో అన్నారు సుమతీ శతక కారుడు. ఆనాటి కాలమాన పరిస్థితుల్లో ఈ సంప్రదాయం ఉందేమోకానీ దానిని దృష్టిలో ఉంచుకునే సుమతీశతకకారుడు వ్యాఖ్యానించి ఉండవచ్చు. కానీ నేటి రాజకీయ పరిస్థితులకు అది అద్దంపడుతున్నది. ఈ పార్టీ, ఆ పార్టీ అని కాదు. ఏ పార్టీకి ఎక్కడ అవకాశం ఉంటే అక్కడ ఈ కప్పదాట్లను ప్రోత్సహిస్తున్నాయి. పార్టీ సిద్ధాంతాలను అంతకుముందు తాము చేసిన వాగ్దానాలను, ప్రజలకు చెప్పిన మాటలను వదలి రాత్రికిరాత్రే పార్టీలు మార్చివేస్తున్నారు. రానురాను ఈ సంస్కృతి పెరగడం ఆందోళన కలిగించే అంశం. ప్రజాస్వామ్యం ప్రశ్నార్థకంలో పడుతుందేమోననే అనుమానాలు కూడా ప్రజాస్వామ్యప్రియులు వ్యక్తం చేస్తున్నారు. పార్టీల ఫిరాయింపులను నిరోధించడానికి ఎన్నో చట్టాలు చేశారు. మరెన్నో నిబంధనలు పెట్టుకున్నా వీటన్నింటిని మించి ఎన్నికల సమయంలో పార్టీలపరంగా పసుపు బియ్యం ప్రమాణాలు, ఒట్లు పెట్టించుకున్నా శతకోటి దరిద్రాలకు అనంతకోటి ఉపాయాలన్నట్లు చట్టంలోని లొసుగులను ఆసరాగా చేసుకొని నైతిక విలువలకు తిలోదకాలిచ్చి పార్టీ ఫిరాయింపులు యధేచ్ఛగా జరుగుతున్నాయి. ఒకనాడు ఉత్తర భారతదేశంలోనే ఆయారం గయారంలకు సంప్రదాయం ఉండేది. ఇప్పుడు దక్షిణాదిలోని ఉభయ తెలుగు రాష్ట్రాల్లోనూ ఊపందుకున్నది. గతంలో లేదని కాదు. గతంలోనూ పార్టీలు మార్చారు. కానీ ఆనాడు సిద్ధాంత పరంగా విభేదాలు వచ్చినప్పుడు పార్టీలు మారేవారు. అంతేకాదు నైతిక విలువలతోపాటు ప్రజలకు ఏం చెప్పుకోవాలి? ఎలా తమను తాము సమర్థించుకోవాలి? అనే జంకు ఉండేది. అందుకే కార్యకర్తల సమావేశాన్ని విస్తృత స్థాయిలో ఏర్పాటుచేసి తాము ఎందుకు పార్టీ మార్చాల్సి వస్తుందో వివరంగా చెప్పి ఆ తర్వాతనే పార్టీ మారేవారు. ఇప్పుడు అవేమీ లేవు. పార్టీ మార్పులు ఒకటి, రెండు సందర్భాల్లో అర్థం చేసుకోవచ్చు. వ్రతం చెడినా ఫలితం దక్కిందంటారే ఫిరాయింపుల వల్ల అధికారం నిలబెట్టుకోవడమో లేక అధికార పీఠాన్ని దక్కించుకోవడమో అయితే కొంతవరకు ఆలోచించవచ్చు. అలాని న్యాయంగా, ధర్మంగా నైతికంగా కప్పదాట్లు సరైనవని సమర్థించలేం. ఏదో అంటారు చూడండి కొన్ని సందర్భాల్లో మాట తప్పినా, బాటతప్పినా పర్వాలేదంటారు. 'వారిజాక్షులందు వైవాహికములందు ప్రాణ విత్త మాన భంగమందు జగతి గోకులాగ్ర జన్మరక్షణమందు బొంకవచ్చు నఘము పొంద దదీప' అన్నారు. ఇదేదో ఇప్పటికిప్పుడు పుట్టుకువచ్చిందికాదు. ఆనాడు వామనుడు రూపంలో వచ్చిన విష్ణుమూర్తికి ఇచ్చిన మాట నిలబెట్టుకోవద్దని బలిచక్రవర్తి రాక్షసగురువు శుక్రాచార్యుడు చేసినహితబోధ ఇది. ఆయన ప్రాణాలు కాపాడేందుకు ఈ సడలింపులు ఇచ్చారు. అలాంటి కష్ట ఆపద పరిస్థితుల్లో కూడా బలి ఆ నీతిని పాటించలేదు. ఆయన అందుకే నేటికీ చిరస్మరణీయుడు అయ్యాడు. పోని కాలమాన పరిస్థితులకు అనుగుణంగా అలాంటి ఆపద సమయంలో గీత దాటాడంటే కొంతవరకు అర్థంచేసుకోవచ్చు. కానీ ఇప్పుడు ఆ పరిస్థితులు లేవు. టిక్కెట్ రాలేదనో, పార్టీలోని తన ప్రత్యర్థికి టిక్కెట్ ఇచ్చారనో తదితర కారణాలతో గట్టు దాటుతున్నారు. పార్టీలు కూడా అలాంటి వారికి రెడ్ కార్పెట్‌తో స్వాగతం పలుకుతున్నాయి. కొందరికైతే ఒకటికాదు రెండు స్థానాల్లో టిక్కెట్లు ఇవ్వడానికి కూడా ముందుకు వస్తున్నాయి. దాంతో రాజకీయాలు కలగాపులగంగా మారిపోయాయి. ఎవరు ఎప్పుడు ఏ పార్టీలో ఉంటారో, ఎప్పుడు మారుతారో అంచనాలకు అందని పరిస్థితి. నేతలు పార్టీలు మారినంత మాత్రాన ప్రజలు వారితోపాటు మారిపోతారనుకోవడం పొరపాటేమోననిపిస్తున్నది. గతంలో ఈ విషయం ఎన్నోసార్లు రుజువైంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చరిత్ర తీసుకున్నా కాంగ్రెస్ పార్టీ జాతీయస్థాయిలో చీలి ఇందిరా కాంగ్రెస్ ఏర్పడినప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో ఆనాడు ఆ పార్టీకి ఒక్క చెన్నారెడ్డి తప్ప పెద్ద నాయకుడు ఎవరూ లేరనే చెప్పొచ్చు. కొన్ని నియోజకవర్గాల్లో వెతికివెతికి బతిమాలి భంగపడి పార్టీ టిక్కెట్లు ఇచ్చినిలబెట్టారు. ఆనాటి ముఖ్యమంత్రి వెంగళరావు తోసహా మహామహానాయకులందరూ ఒకవైపు ఉండిపోయారు. ఎవరూ ఊహించని విధంగా ఆనాడు ఇందిరా కాంగ్రెస్ అఖండ విజయం సాధించింది. నాయకులవెంట ప్రజలులేరని ఆనాడు రుజువు అయింది. మళ్లీ తెలుగు దేశం ఆవిర్భవించినప్పుడు కూడా ఒక్క నాదెండ్ల భాస్కర్‌రావు తప్ప పేరుమోసిననాయకులెవరూ ఎన్టీఆర్‌తోలేరు. అది డ్రామా కంపెనీ అని ఎన్నికలతర్వాత మూసేస్తారని వ్యాఖ్యలు కూడా చేశారు. ఎవరి అంచనాలకు అందకుండా ఊహించని రీతిలో భారీ మెజార్టీతో తెలుగుదేశం అధికారంలోకి వచ్చింది. అంతెందుకు మొన్న తెలంగాణలో టిఆర్‌ఎస్ పార్టీకి కూడా ఆదిలో పెద్దనాయకత్వంలేదు. కానీ ప్రజలు పెద్దఎత్తున మద్దతు తెలిపారు. ఈ వాస్తవాలు గుర్తించాలి. పార్టీల ఫిరాయింపులపై అన్ని పార్టీల నేతలు రాజకీయాలకు అతీతంగా ఆలోచించాలి. ఒకవేళ పార్టీ మార్చాల్సిన పరిస్థితేవస్తే వారు ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గానికివెళ్లి ఎందుకు పార్టీ మార్చాల్సి వచ్చిందో వివరించి పదవికి రాజీనామాచేసి తాము చేరిన కొత్తపార్టీనుంచి పోటీచేసి సంప్రదాయాన్ని అమలు చేయాలి. ఇదేదో కొత్తదికాదు. తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ అమలుచేసి చూపించిన సంప్రదాయం ఇది. అన్ని పార్టీలు అమలుకు శ్రీకారం చుడితేకానీ ఈ కప్పదాట్లు ఆగవు. అవసరమైతే చట్టాన్ని సవరించి మరింత కట్టుదిట్టం చేయాలి. అప్పుడే ప్రజాస్వామ్యానికి ఒక అర్థం ఉంటుంది.

భావాలు పెరిగే కొద్దీ మాటలు తగ్గుతాయి. విజ్ఞులు కాలాన్ని హరించడానికి గాక, దానిని కాపాడడానికే మాట్లాడుతారు.



బ్రూస్ బర్టన్

నిరుపేదల కష్టాలను చూచి ద్రవించే గుండె కలవాడే మహాత్ముడు. అది లేనివాడు దురాత్ముడు.



స్వామి వివేకానంద

## ప్రజావాక్కు



### మహిళల స్వావలంబనకు కృషిచేయాలి

ప్రపంచవ్యాప్తంగా ఉన్నజనాభాలో 75శాతం జనాభా గ్రామీణ ప్రాంతాల్లోనే నివసిస్తున్నారు. అందులో మహిళల శాతం ఎక్కువే. రెక్కాడితేకానీ డొక్కాడని బతుకులతో ఆర్థిక స్వావలంబన కోసం మగవారితోపాటు సమానంగా పొలం పనులకు, కూలీ పనులకు వెళ్లి వారితో ధీటుగా సంపాదిస్తూ మరలా ఇంటికి వచ్చిన తర్వాత కుటుంబ బాధ్యతల్లో భర్తతోపాటు మిగితా కుటుంబ సభ్యులకు అన్ని సమకూరుస్తూ రోజుకు 18 గంటలపాటునిర్విరామంగా పనిచేస్తున్నారు. వారికి తక్షణావసరాలైన ఆహారభద్రత, జీవిత భద్రత కల్పించకపోతే ఏపథకాలు వారికి ఆర్థిక స్వావలంబనను సమకూర్చలేవు. అనేక పథకాలతో ముందుకు వస్తున్న ప్రభుత్వాలు గ్రామీణ ప్రాంత మహిళలపై దృష్టి సారించి, మట్టిలో మాణిక్యంలా చదువులేకపోయినా వారికి ఆసక్తి ఉన్న రంగాల్లో ప్రోత్సహించి మహిళా స్వావలంబన దిశగా పనిచేయాలి. మహిళా సాధికారతతోపాటు గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయి.

-జోస్యుల వేణుగోపాల్, హైదరాబాద్

### సొంత దేశంలోనే పరాయితనం

గాజాలో ఇజ్రాయెల్ సాగిస్తున్న మారణకాండ దానిపై హమాస్ తీవ్రవాద సంస్థ సాగించిన అమానుష దాడి కన్నా వెయ్యిరెట్లు హీనంగాఉంది. వేలాది అమాయక పౌరుల్నివధిస్తూ, ఆవాసాల్ని మౌలిక సదుపాయాల్ని నేలమట్టం చేస్తూ కొనసాగుతోంది. ఇప్పుడు ఒక్క రోజులో గాజా ఉత్తర ప్రాంతం విడిచి, దక్షిణ ప్రాంతానికి పోయిప్రాణాలు దక్కించుకోవాల్సిందిగా పది లక్షల మంది ప్రజల్ని ఆదేశించింది. 350 కిలోమీటర్ల పరిధి కూడా లేని ఆ ప్రాంతంలో సగం మంది జనాభాను సగం భూభాగం నుండి కట్టుబట్టలతో ఖాళీచేయమని తాఖీదు ఇవ్వడం అత్యంత అమానవీయం. ఇది పెద్దమానవ విషాదంగా పరిణమించగలదని ఐక్యరాజ్యసమితి అభిప్రాయపడింది. పాలస్తీనాకు సొంత దేశంలోనే సార్వభౌమత్వం లేని పరాయితనం భావం.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

### మేనిఫెస్టోలో అసైన్డ్ ల్యాండ్

దళితులకు ఇచ్చిన 1978లో భూములకు నేటికీ చట్టపరమైన యాజమాన్యపరమైన హక్కులులేవు. వాటిసమస్యలను పరిష్కారిస్తామని బిఆర్‌ఎస్ పార్టీఅధ్యక్షుడు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎన్నికల మేనిఫెస్టోలో అసైన్డ్ భూముల చట్టం వారికి హక్కుల గురించి హామీఇవ్వడం దళితుల కుటుంబాలకు చాలా ప్రయోజనకరం. దళిత కుటుంబాలు అసైన్డ్‌భూములను నమ్ముకుని రాష్ట్రంలో చాలా కుటుంబాలు ఉన్నాయి. .

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

### ఆందోళనలో ఆకలి కేకలు

గ్లోబల్ హంగర్ ఇండెక్స్ 2023నివేదిక ప్రకారం దేశంలో ఆకలి కేకలు పెరిగిపోయాయి. 125దేశాల ఆకలి సూచిలో భారతదేశం 111వస్థానంలో ఉన్నట్లు ఈ నివేదిక పేర్కొంది. ఆకలి సూచి ప్రకారం మూడేళ్ల క్రితం96వ ర్యాంకులో ఉన్న భారత్ మరుసటి యేడాది అది 101కి, ఆతర్వాతి యేడాది 107కి, తాజాగా 111వ స్థానానికి పరిమితమైనది. పోషకాహార లేమి, శారీరక ఎదుగుదల లోపాలు, శిశుమరణాలు ప్రాతిపదికగా సూచిలో ర్యాంకుల నిర్ధారణ జరుగుతుంది. వంద పాయింట్ల స్కేలులో జీరో అంటే అసలు ఆకలి బాధలు లేకపోవడం. వంద అంటే అత్యంత అధ్వాన్నమైన పరిస్థితి. ఈ స్కేలులో భారత్ 28.7 స్కోరు సాధించింది. 2000 సంవత్సరంలో ఈ స్కోరు 38.4 శాతంగా ఉన్నది. 2015 నుంచి ఆకలిపై పోరాటంలో దేశంలో పురోగతి లేదని ఫలితంగా ఈ పరిస్థితి ఏర్పడిందని వివరించింది. 2017లో పోషకాహార లోపంతో బాధపడేవారి సంఖ్య 7.5శాతం ఉండగా, 2022లో 9.2 శాతానికి పెరిగింది. ఈ గణాంకాలు ఆందోళన కలిగిస్తున్నాయి.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### ప్రైవేట్ దోపిడీకి కళ్లెం వేయాలి

తెలుగురాష్ట్రాల్లో విద్యాసంస్థలు, పాఠశాలలు, కళాశాలలకు దసరా సెలవులు రావడంతో ప్రయాణాలు మొదలయ్యాయి. పట్నం నుంచి పల్లెలకు, నగరాలకు సొంతుళ్లకు విద్యార్థులు, సామాన్య జనం వెళ్తున్నారు. అందులో భాగంగా టిఎస్, ఎపిఎస్ ఆర్టీసీ, ప్రైవేట్ ట్రావెల్స్ సేవలను వినియోగించుకుంటున్నారు. అయితే ఆర్టీసీ కంటే ఎక్కువ మొత్తంలో ప్రయాణ ఛార్జీలను ప్రైవేట్ దారులు దండుకుంటున్నారు. దీనికి కారణం సరిపడా బస్సులు ఏర్పాటు చేయకపోవడమని భావించాలి. దీనిని ఆయా రాష్ట్ర ప్రభుత్వాలరవాణాశాఖ కట్టడిచేయాలి. వీలైనన్ని ఎక్కువ బస్సులు తిప్పాలి. ప్రైవేట్ దోపిడీకి కళ్లెం వేయాలి. సౌకర్యవంతమైన సదుపాయాలుకల్పించి ఆర్టీసీలాభాల్లో నడిచేలా కృషి చేయాలి.

-తలారి గణేష్, యాదాద్రిజిల్లా

### ఓటరు చేతిలో పార్టీల భవిష్యత్

తెలంగాణ శాసనసభ ఎన్నికలలో కెసిఆర్ ఓటమి ఖాయమైపోయిందని ఆయన అధికారంపోవడం ఖాయమేనని మరో మూడు నెలల తర్వాత తన ఫాంహౌస్‌లో రెస్ట్ తీసుకుంటూ శేషజీవితాన్ని గడపడం కూడా ఖాయమేనని కాంగ్రెస్, బిజెపి నాయకులు అంటున్నారు. గత ఎన్నికల్లోనూ ఇలానే అన్నారు. చివరకు ఏమయింది? వారికే ఓటమి ఖాయమయింది. పార్టీల భవిష్యత్తు ఓటరు చేతిలోఉంటుంది. ఓటరే తేల్చాలి.

-ఎం.రాజు, హైదరాబాద్

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# పెరుగుతున్న పేదరికాన్ని నిర్మూలించలేరా?

అందరి భాగస్వామ్యంతో పేదరికాన్ని పునాదుల నుంచి పరిమార్చడమే నినాదంగా పేదరిక నిర్మూలన దినోత్సవం జరుపుతున్నారు. సర్వత్రా పెనువేగంతో విస్తరిస్తున్న అసమానతలు ఇప్పుడు ప్రపంచానికి అతిపెద్ద సవాలుగా నిలుస్తున్నాయి. దేశాల మధ్య యుద్ధంకాదు, పేదరికంపై సమరం చేయాలని ఆ మధ్య భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఇచ్చిన పిలుపు ఈ నేపథ్యంలోనే అర్థం చేసుకోవాల్సి ఉంది. అందరికీ ఉపాధి కల్పించినట్లయితే పేదరికం, ఆదాయ అసమానతలను తగ్గించవచ్చు. ప్రభుత్వం, నీతి ఆయోగ్ ప్రధానమంత్రి ఆర్థిక సలహా మండలి ఈ అంశంపై దృష్టి కేంద్రీకరించాలి. భారతదేశంలో వ్యవసాయం 50 శాతం శ్రామికులకు జీవనాధారం కల్పిస్తోంది. ఈ రంగం అనుబంధ వృత్తి, వ్యాపారాలు, ఉద్యోగాలను పెద్ద సంఖ్యలో అందించగలదు.



రామ కిష్టయ్య సంగనభట్ల

పేదరిక నిర్మూలన పేరిట ప్రత్యేకంగా యేటా ఒక రోజును కేటాయించి జరుపుకొంటూనే ఉన్నాం. అదే అక్టోబరు 17 అంతర్జాతీయ పేదరిక నిర్మూలన దినం. ప్రపంచవ్యాప్తంగా పేదరికంలో మగ్గుతున్న వారి స్థితిగతులను అర్థం చేసుకుని పేదరిక నిర్మూలన కోసం కృషి చేసేందుకు ఐక్యరాజ్య సమితి 1990 అక్టోబర్ 17న అంతర్జాతీయ పేదరిక నిర్మూలన దినోత్సవం నిర్వహించాలని అధికారికంగా ప్రకటించింది. హింసకు అత్యంత హీనరూపం పేదరికం అనేది మహాత్మాగాంధీ మాట. దారిద్ర్యం ఒక సామాజిక, ఆర్థిక సమస్య. ఇది దీర్ఘకాలిక సామాజిక సమస్యగా ఉంది. సమాజంలో ఒక వర్గం కనీస అవసరాలైన ఆహారం, గృహవసతి దుస్తులు పొందలేని పరిస్థితిని పేదరికం లేదా దారిద్ర్యం అంటారు. పేదరికంతో బాధపడుతున్న వారిని పేదలు అంటారు. పేదలకు ప్రధాన ఆదాయ వనరు ఉపాధి. కాబట్టి ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించాలి. సరైన ఉపాధి అవకాశాలు లేని ప్రాంతాల్లో పేదరిక నిర్మూలన కష్టమైన పని. పేదరిక నిర్మూలన సామాజిక పురోగతి కోసం చేపడుతున్న కార్యక్రమాలకు, పెరుగుతున్న ఆర్థిక అసమానతలు అతిపెద్ద సవాలుగా మారుతున్నాయి. ప్రజల చేతుల్లో డబ్బు ఉన్నంత మాత్రాన ఆర్థిక వ్యవస్థ వృద్ధి చెందినట్లు కాదు. వారికి విద్య, వైద్యం, రుణ సదుపాయం మెరుగైన మౌలిక సదుపాయాలు అందుబాటులోఉండాలి. అవన్నీ లేవంటే సమగ్ర అభివృద్ధి జరగడం లేదని భావించాలి. ఐక్యరాజ్యసమితి సుస్థిరాభివృద్ధి లక్ష్యాలలో 2030 నాటికి పేదరికాన్ని నిర్మూలించాలన్నది ఒకటి. కానీ ఆ గడువు పూర్తయ్యే నాటికి కూడా ప్రపంచ జనాభాలో ఆరుశాతం మంది అంతర్జాతీయ దారిద్ర్య రేఖకు దిగువనే ఉంటారని 2019 జులైలో ఆ సంస్థ విడుదల చేసిన నివేదిక పేర్కొంది. ప్రస్తుత అభివృద్ధి కార్యక్రమాల ప్రయోజనాలు పేదలకు బాగానే అందుతున్నాయి. కానీ నిరుపేదలకు అందడం లేదు. కొందరి గుప్పిట్లోనే సంపద దారిద్ర్యానికి అంతం పలికి సంపదను సమానంగా పంపిణీ చేద్దాం పేరిట ప్రపంచ బ్యాంకు ఇటీవల విడుదల చేసిన నివేదిక ఆసక్తికర అంశాలను వెల్లడించింది. 101 దేశాల్లో 23.1 శాతం మంది పేదరికంలో ఉన్నట్లు తేలింది. ఇందులో సగం 18 ఏళ్లలోపువారే. అధ్యయనం జరిపిన దేశాల్లో 17.5 శాతం వయోజనులు పేదరికంలో మగ్గుతుండగా, 33.8 శాతం చిన్నారులు దురవస్థలో కూరుకుపోయి ఉన్నారు. 1990 నుంచి 2015 వరకు ప్రపంచ అంతర్జాతీయ ప్రమాణాల ప్రకారం దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న (రోజుకు 1.90 డాలర్లు (దాదాపు రూ.135) లేదా అంతకంటే తక్కువ ఆదాయం) వారి సంఖ్య 190 కోట్ల నుంచి 73.5 కోట్లకు తగ్గింది. అంటే 1990లో మొత్తం జనాభాలో 36 శాతం మంది పేదరికంలో ఉంటే 2015నాటికి అది పదిశాతానికి తగ్గింది. 2015 నాటికి అసమానతల వల్ల వృద్ధిలో వెనుకబాటు, దారిద్ర్య నిర్మూలనలో సానుకూలంగా పెరిగేటట్లు చేయడం తొలి లక్ష్యం. వయసు, లింగం వైకల్యం, జాతి, పుట్టుక, మతం, ఆర్థిక వంటి వైరుధ్యా



లతో నిమిత్తం లేకుండా 2030 నాటికి ప్రపంచంలోని ప్రతి ఒక్కరికీ ఆదాయం కనీస అవసరానికి అనుగుణంగా ఉండాలనేది భావన. 2012లో అంతర్జాతీయంగా 90 కోట్ల మంది రోజుకు 1.90 డాలర్ల కంటే తక్కువ కోట్లకు పడిపోయింది. ఈ గణాంకాలు ఎలాఉన్నా దుర్భర దారిద్ర్యం ప్రపంచ మానవాళిని దారుణంగా వేధిస్తోంది. 'క్రికెట్ న్యూస్' నివేదిక ప్రకారం కేవలం ఒక శాతం సంపన్నుల చేతిలో ప్రపంచంలోని సగానికిపైగా సంపద కేంద్రీకృతమై ఉంది. శాస్త్ర, సాంకేతిక విజ్ఞాన రంగాల్లో మానవ మేధ గగన సీమలను చుంబిస్తున్నా సర్వకాల సర్వావస్థల్లో విస్తరిస్తున్న పేదరికానికి అడ్డుకట్ట వేయడంలో దారుణవైఫల్యం వెక్కిరిస్తోంది. నేటికీ లక్షల మంది చిన్నారుల బాల్యం దోపిడీకి గురవుతోంది. పేదరికంలో మగ్గుతున్న చిన్నారులు తమ హక్కుల్ని, ఆరోగ్యాన్ని, పోషకాల్ని, విద్యావకాశాలను కోల్పోతున్నారు. ఇవాళ అంతర్జాతీయ దారిద్ర్య నిర్మూలన దినోత్సవం జరుపుకొంటున్నాం. ప్రపంచం నుంచి పేదరికాన్ని తరిమి కొట్టడం సహస్రాబ్ది, సుస్థిరాభివృద్ధి లక్ష్యాల్లో కీలకంగా చెప్పుకొన్నారు. కానీ ఆ లక్ష్యాలు సాకారమయ్యే కనుచూపు మేరలో కనిపించకపోవడమే బాధాకరం. అవమానాల నుంచి వెలివేతల నుంచి బాధా సర్పదుష్టులనూ విముక్తి కలిగించి అందరి భాగస్వామ్యంతో పేదరికాన్ని పునాదుల నుంచి పరిమార్చడమే నినాదంగా పేదరిక నిర్మూలన దినోత్సవం జరుపుతున్నారు. సర్వత్రా పెనువేగంతో విస్తరిస్తున్న అసమానతలు ఇప్పుడు ప్రపంచానికి అతిపెద్ద సవాలుగా నిలుస్తున్నాయి. దేశాల మధ్య యుద్ధంకాదు, పేదరికంపై సమరం చేయాలని ఆ మధ్య భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఇచ్చిన పిలుపు ఈ నేపథ్యంలోనే అర్థం చేసుకోవాల్సి ఉంది. అందరికీ ఉపాధి కల్పించినట్లయితే పేదరికం, ఆదాయ అసమానతలను తగ్గించవచ్చు. ప్రభుత్వం, నీతి ఆయోగ్ ప్రధాన మంత్రి ఆర్థిక సలహా మండలి ఈ అంశంపై దృష్టి కేంద్రీకరించాలి. భారతదేశంలో వ్యవసాయం 50 శాతం శ్రామికులకు జీవనాధారం కల్పిస్తోంది. ఈ రంగం అనుబంధ వృత్తి, వ్యాపారాలు, ఉద్యోగాలను పెద్ద సంఖ్యలో అందించగలదు. 2022 కల్లా రైతుల ఆదాయాలను సమయాల్లోనే కాదు పంటలు విరగపండిన సంవత్సరాల్లోనూ రైతులకు అరకొర ధరలైనా దక్కడం లేదు. అన్నదాతల ఆదాయాలు పెరగనంత వరకు పేదరికాన్ని నిర్మూలించలేం. ఇకభారతీయ శ్రామికుల్లో 92 శాతం అసంఘటిత రంగాల్లోనే పనిచేస్తున్నారు. వారికి వేతనాలు బహు తక్కువ. పింఛన్ల వంటి సామాజిక భద్రత భృతులేవీ లభించవు. పైగా పని పరిస్థితులు దుర్భరం. సాంకేతిక పరిజ్ఞానంవేగంగా మారిపోతున్న దృష్ట్యా సంఘటిత కార్మికులు సరికొత్త ఉద్యోగాల్లో మహిళల వాటా సైతం పెరగాలి. ఇతరదేశాల్లో 50 శాతానికిపైగా మహిళలు ఉద్యోగాలు చేస్తుంటే భారతదేశంలో వారిసంఖ్య కేవలం 24 శాతం. స్థూలంగా చూస్తే భారత్, చైనాలు రెండింటిలో అసమానత ఒకే రకంగా ఉన్నట్లు కనిపించినా భారతీయ పేదలుకనీస అవసరాలు కూడా తీరని దుస్థితిలో ఉన్నారు. విద్య, వైద్యం, ఇతర సేవలూ సరిగ్గా అందడం లేదు. స్వాతంత్ర్యం వచ్చి ఏడుదశాబ్దాలు దాటి ఇన్నేళ్లయినా రైతులకు ఇప్పటికీ గిట్టుబాటు ధరలను అందించలేకపోవడం విచారకరం. అనావృష్టి పీడిత ప్రతి పౌరుడికి కొంత ఆదాయం అందించడానికి సార్వజన కనీస ఆదాయ పథకం పెట్టాలని ప్రపంచ మంతటా ప్రతిపాదనలు వస్తున్నాయి. ఈ పథకాన్ని మొదట వృద్ధుల సంక్షేమం కోసం అమలు చేయవచ్చు. దేశ జనాభాలో ఎనిమిది శాతంగా ఉన్న వృద్ధులకు దీనివల్ల ఎంతో ఊరట కలుగుతుంది. తరువాత మిగతా లబ్ధిదారులకు క్రమంగా ఈ పథకాన్ని వర్తింప చేయవచ్చు. అనారోగ్యం ఉపాధి కోల్పోవడం, పంట నష్టం వంటి అనూహ్య విపత్తులతో అతలాకుతలమయ్యే పేదలకు కనీస ఆదాయ పథకం ఎంతోకొంత ఆసరా ఇస్తుంది. అదే సమయంలో పేదలకు సరైన ఉపాధి కల్పించడం ఎంతోముఖ్యం. ●

# అభద్రతా భావంలో మహిళలు!

రావుశ్రీ

చంద్రయాన్‌తో చందమామపై అడుగు పెట్టినామని సంబరాలు జరుపుకుంటున్న వేళ, మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందడం ద్వారా సంతోషంగా ఉన్నా భారత్‌లో అబలలపై అత్యాచారాలతో నైతికంగా పతనం చెందుతున్న మాట వాస్తవమే అని అందరూ గ్రహించాలి. గత దశాబ్దకాలంగా నిర్భయ, ఉన్నావ్, కథువా, దిశ, హత్రీస్ సంఘటనలు మరవకముందే నేడు మధ్యప్రదేశ్‌లో చిన్నారిపై అఘాయిత్యం చూసి అందునా తన రక్షణ కోసం అంగలార్చిన ఆ అమ్మాయి పరిస్థితి చూస్తుంటే మానవత్వమా నీవెక్కడ అనే ప్రశ్న యావత్ దేశంలో మారుమోగింది. సభ్యసమాజం సిగ్గుతో తలదించుకునే పరిస్థితి. అసలు ఈ దేశానికి ఏమైంది? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ముఖ్యంగా బాలికలు, మహిళలు, చిన్నారులపై ఇటీవల జరుగుతున్న అఘాయిత్యాలు మానభంగాలు పట్ల సర్వత్రా ఆందోళన కలిగిస్తోంది. ముక్కుపచ్చలారని చిన్నారులపై, పండు ముదుసలిపై అఘాయిత్యాలు రోజురోజుకీ పెచ్చరిల్లిపోతున్నాయి. ఏమిటి ఈ విపరీత ప్రవర్తనలు, మానసిక రుగ్మతలు అందరూ ఆలోచన చేయాలి. ఇటువంటి అఘాయిత్యాల నివారణకు అడ్డుకట్ట వేయాలి. ఇటీవల కాలంలో మహిళలు బాలికలు చిన్నారులు ముదుసలిపై కూడా వావివరసలు, వయస్సుతో సంబంధం లేకుండా అఘాయిత్యాలకు పాల్పడటానికి ప్రధాన కారణం మద్యం, మత్తు పదార్థాలు, సామాజిక మాధ్యమాలు, కుటుంబ, ఆరోగ్యపరిస్థితులే కారణంగా కనపడుతున్నాయి. ఇటువంటి బాధితుల్లో ఎక్కువగా సమాజంలో అట్టడుగు వర్గాలకు చెందినవారు, మైనారిటీలు గిరిజనులు ఉండుట గమనార్హం. ముఖ్యంగా పిల్లల పెంపకంలో తల్లిదండ్రులు అజమాయిషీ కరవవుతోంది. దీంతో సెల్, స్నేహితులతో సామాజిక మాధ్యమాల్లో విహరిస్తూ, అశ్లీల చిత్రాలు చూడటం, హింసా ప్రవృత్తికి లోనవడం వలన మైనర్ బాలుడు నుంచి వృద్ధుడు వరకూ ఇటీవల జరిగిన అఘాయిత్యాల్లో నిందితులుగా నమోదు అవుతున్నారు. దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందు



తున్న సంతోషం కంటే ఇటువంటి అమానుష ఘటనల ద్వారా నైతికంగా అధోగతికి దిగజారుతున్న విషయం అత్యంత బాధ కలిగిస్తున్న విషయం. గాంధీజీ కలలు కన్న ఆడది అర్ధరాత్రి, ఒంటరిగా నిర్భయంగా నడవాలి అని ఆశించిన మాట ఎలా వున్నా, ప్రస్తుతం దేశంలో పగలే నడవలేని స్థితిలో ఉండుట గమనార్హం. ముఖ్యంగా ఇటీవల కరోనా కాలంలో దేశవ్యాప్తంగా మహిళలు బాలికలపై జరిగినఅఘాయిత్యాలు అంతులేనివి. ఒక్క 2020లోనే దేశంలో రోజుకి సగటున 77 రేప్‌లు జరిగాయని గణాంకాలు చెబుతున్నాయి. కొన్నిలక్షల కేసులు నమోదు చేశారు. దేశ రాజధాని ఢిల్లీయే 'రేప్ క్యాపిటల్'గా మారుతూ ఆందోళన కలిగిస్తోంది. నిర్భయ, పోక్సో వంటి చట్టాలు దిశ పోలీసుస్టేషన్, షీటీం మహిళా పోలీసులు, దిశయాప్ వంటివి ఎన్నో ఉన్నా మహిళలకు రక్షణ భద్రత కల్పించలేకపోవడం బాధాకరం. దగ్గర బంధువులు, స్నేహితులు కొన్ని సందర్భాల్లో కన్నతండ్రే ఘాతుకాలకు దిగజారడం మన సమాజం ఎంతకు దిగజారుతున్నదో అందరూ గ్రహించాలి. ముఖ్యంగా పిల్లలపెంపకంలో తల్లిదండ్రులు టీచర్లపాత్రకీలకం అనిగ్రహించాలి. నైతిక, మానవీయ విలువలు నేర్పాలి. తల్లిదండ్రులు తమపిల్లలతో కలిసి రోజూ కొంత సమయం గడపాలి. పిల్లల స్నేహాలు అలవాట్లపై దృష్టి పెట్టాలి. సెల్‌ఫోన్ల వాడకం, వారుచూసే సామాజిక మాధ్యమాలు, ప్రోగ్రాంలు, యాప్‌లపై దృష్టిపెట్టాలి. అన్ని వయస్సుల వారు మద్యం, మత్తు పదార్థాలకు దూరంగాఉండాలి. ఈస్వయ నియంత్రణ, సత్ప్రవర్తన కలిగి ఉండాలి. సామాజిక బాధ్యత కలిగి ఉండాలి. ముఖ్యంగా మహిళలు బాలికలు చట్టాలపై అవగాహన పెంచుకోవాలి. ప్రభుత్వాలు, పోలీసులు మహిళల రక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలి. అవగాహన కల్పించాలి. ముఖ్యంగా నగరాల్లో పట్టణాల్లో రాత్రిపూట గస్తీపెంచాలి. పబ్స్, పబ్లిక్ ప్లేస్‌లో నిఘావ్యవస్థను బలోపేతంచేయాలి. ఈవిధంగా ప్రజలు, తల్లిదండ్రులు, ప్రభుత్వాలు స్వచ్ఛంద సంస్థలు, మీడియాకలిసి మహిళలు, బాలికలు భద్రతకై కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలి. విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలి. వివిధ రకాల వివక్షతలను పారద్రోలాలి. అలాగే మహిళలు బాలికలు కూడా మరింత జాగ్రత్తలు తీసుకోవాలి. కొన్ని రక్షణవిద్యలు నేర్చుకోవాలి. మోసాలకు, ఆకర్షణలకు దూరంగా ఉండాలి. వ్యామోహాల్లో, మాయమాటల్లో పడరాదు. అప్పుడు మాత్రమే దేశంలో మహిళలకు భద్రత చేకూరుతుంది. ●

# తగ్గుతున్న నోటా ఓటు ప్రభావం



మేకిరి దామోదర్

ప్రజాస్వామ్య భారతదేశ పాలకులను ఎన్నుకునే విధానంలో ప్రజలందరికీ సమాన ఓటు హక్కును డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా కల్పించారు. అలా దేశ ప్రజలందరూ వారి ఓటు హక్కును వినియోగించుకొని ప్రజాపాలన అందించుటకు పాలకులను ఎన్నుకుంటారు. ఈ విధానంలో దేశ స్వాతంత్ర్య అనంతరం ప్రజాస్వామ్య పాలనలో మొన్న 75 ఏళ్ల అమృతోత్సవాలు జరుపుకున్నాం. కానీ నేడు ఎన్నికల్లో ధన ప్రభావంపై ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వినియోగంపై అనేక ధర్మసందేహాలు వెలువడుతున్నాయి. అలాంటి వాటిలో ఎన్నికల విధానంలో ఓటు హక్కుగా నోటాను ప్రవేశపెట్టి సుమారు దశాబ్ద కాలం తర్వాత దాని ప్రభావం తగ్గుతున్నతీరుపై ప్రజాస్వామ్యంలోని పార్టీల చిత్తశుద్ధి, ఎన్నికల విధానంలో లోపాలను, న్యాయపరమైన చిక్కులను పరిష్కరించుకుని ముందడుగు వేయాల్సి ఉంది. ఓటర్లు నోటాను వినియోగించుకునేందుకు వీలుగా 'నన్ ఆఫ్ ది ఎబౌ' ఎంపిక కోసం ఇసిఐ ప్రత్యేక గుర్తును ప్రవేశపెట్టింది. నోటా లేదా 'పైన ఏదీ లేదు' అనేది పోటీ చేసే అభ్యర్థులందరికీ తిరస్కరణ ఓటును అధికారికంగా నమోదు చేయడానికి ఓటరును అనుమతించే ఎంపిక. ఓటరు నోటాను ఎంచుకుంటే ఆ ఓటరు ఏ పార్టీకి ఓటు వేయలేదని సూచిస్తుంది. 27 సెప్టెంబరు 2013న ఎన్నికలలో 'పైన ఏదీ లేదు' ఓటును నమోదు చేసుకునే హక్కును వర్తింపచేయాలని భారత సుప్రీం కోర్టు తీర్పునిచ్చింది. అదే సమయంలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలలో బటన్‌ను పొందుపరచాలని ఎన్నికల కమిషన్‌ను ఆదేశించింది. మనతోపాటుగా నోటాను కొలంబియా, ఉక్రెయిన్, బ్రెజిల్, బంగ్లా దేశ్, ఫిన్లాండ్, స్పెయిన్, ఫ్రాన్స్ తదితర దేశాలు అనుమతిస్తు న్నాయి. ఓటర్లు నోటాను వినియోగించుకునేందుకు వీలుగా 'నన్ ఆఫ్ ది ఎబౌ' ఎంపిక కోసం ఇసిఐ ప్రత్యేక గుర్తును ప్రవేశపెట్టింది. ఈ గుర్తు అన్ని ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్లలో చివరి ప్యానెల్‌లో కనిపిస్తుంది. 'నోటా' ఎంపిక ప్రధాన లక్ష్యం ఏమిటంటే అభ్యర్థులెవరికీ ఓటు వేయకూడదనుకునే ఓటర్లు తమ నిర్ణయం గోప్యతను ఉల్లంఘించకుండా తిరస్కరించే హక్కును వినియోగిం చుకునేలా చేయడం. పోటీలో ఉన్న అభ్యర్థులు ఓటు వేయడానికి అర్హులు కాదని భావించినట్లయితే, ఓటరు తప్పనిసరిగా తిరస్కరణ ఓటును నమోదు చేయడానికి అర్హత కలిగి ఉండాలి. గతంలో ఇవిఎమ్‌లను ప్రవేశపెట్టడానికి ముందు, బ్యాలెట్ పేపర్ల ద్వారా ఓటింగ్ జరిగినప్పుడు, ఓటర్లు ఏ అభ్యర్థి ఎదురుగా బ్యాలెట్ గుర్తును వేయనప్పుడు అభ్యర్థులందరినీ తిరస్కరించినట్టుగా భావించి ఆ ఓటును నోటాగా లెక్కించారు. అయితే ఇది బ్యాలెట్ గోప్యతను దెబ్బతీసింది.



ఎన్నికల నియమావళి ప్రకారం 1961 నియమం 49-ఒ ప్రకారం 'ఓటు వేయకూడదని నిర్ణయించుకున్న ఎలక్టర్. ఫారమ్ 17ఎలో ఓటర్ల నమోదులో తన ఎలక్టోరల్ రోల్ నంబర్ నమోదు చేసి ప్రతికూల ఓటు వేయవచ్చు. ప్రిసైడింగ్ అధికారి ఫారం 17ఎలో పేర్కొన్న ఓటరు సంతకం లేదా బొటన వేలుముద్రను పొందాలి. ఈవిఎంలను ప్రవేశపెట్టిన తర్వాత ఇక పై ఫారమ్ 49-ఒ ఫైల్ చేయాల్సిన అవసరం లేదు. ప్రిసైడింగ్ అధికారి అనుమతి తీసుకోవలసిన అవసరం లేదు. ఈ ఆప్షన్ వచ్చాక కూడా వివిధ రాజకీయ పార్టీలవారు మచ్చలేని అభ్యర్థులను బరిలో నిలిపే విషయంలో ఎటువంటి కట్టుదిట్టమైన నిర్దిష్ట చర్యలు తీసుకోవడం లేదు. గెలుపు గుర్రాల పేరుతో అన్ని విధాల బలవంతులకే అన్ని పార్టీలు కూడా టికెట్లు ఇస్తున్న తీరును చూస్తున్నాం. అలాగే ఓటర్లు అభ్యర్థులను తిరస్కరించే నోటాకు ఎక్కువ ఓట్లు వేసిన పక్షంలో ఆ ప్రాతినిధ్య నియోజకవర్గంలో ఆ తర్వాత స్థానంలో ఓట్లు పొందిన అభ్యర్థిని గెలిచినట్లేనని తెలుస్తోంది. ఇలా నోటా ఓట్లను పరిగణనలోకి తీసుకోకపోవడంతో ఓటర్లలో నోటాకు ఓటు వేయాలనే ఆసక్తి తగ్గిపోతోంది. నోటా ఓటు ప్రవేశపెట్టిన తర్వాత సుమారు దశాబ్దకాలంలో అనేక ధర్మసందేహాలు, అనుమానాలు, పరిష్కారం లేని సమస్యలు ఉద్భవించడంతో క్రమక్రమేణా నోటా ఓటు ప్రాధాన్యత తగ్గిపోవడం దాని ప్రభావం ఓటర్లపై చూపకపోవడం కనిపిస్తుంది. ఎన్నికల సంఘం ఓటు ప్రాధాన్యతను ప్రచారం చేస్తున్న మాదిరిగానే నోటాఓటు గురించిన ప్రచారం చైతన్యం ముమ్మరంగా చేయాల్సి ఉంది. మరోవైపు దీనికి ప్రత్యామ్నాయంగా తప్పనిసరి ఓటింగ్‌ను ప్రవేశపెట్టడం ప్రతికూల ఓటును వేయించడం లాంటి వాటితో పోలింగ్ శాతం పెరుగుతుంది. ఇది వ్యక్తి స్వేచ్ఛకు విరుద్ధమైన ప్రజాస్వామ్యం పరిఢవిల్లడానికి తోడ్పడుతుంది. ఎమ్మెల్సీ ఓటు మాదిరిగా ఎన్నికలలో నిలబడిన అభ్యర్థులకు ప్రాధాన్యత ఆధారంగా ఓటుకు విలువ కల్పిస్తే బాగుంటుందేమో! నోటా ఓటుకు ప్రాధాన్యత ఏర్పడడం గాని, ప్రాధాన్యత ఓటు ఏర్పరచడం గాని పరిగణనలోకి తీసుకుంటే బాగుంటుందేమో ఆలోచించాలి. ఇప్పటికైనా ప్రభుత్వాలు, ఎన్నికల సంఘం, న్యాయశాఖ ఈ నోటా ఓటు ప్రభావం క్రమక్రమంగా తగ్గుతున్న తీరుపై చర్చించి ఒక నిర్దిష్టమైన నిర్ణయానికి వచ్చి న్యాయపరమైన చిక్కులేకుండా నోటాకు స్వయంప్రతిపత్తిని, ఓటు వినియోగ హక్కును పరిరక్షిస్తూ పరిష్కార మార్గాలు చూపాల్సిన అవసరం ఎంతైనా ఉంది. రిగ్గింగ్, దొంగ ఓట్లను కట్టుదిట్టమైన నిఘాతో నివారిస్తూ, ఓటర్లలో ఛాలెంజ్, టెండర్ ఓట్ల ప్రాధాన్యత, అవగాహన, చైతన్యం కలిగించాలి. మరోవైపు స్థానిక సంస్థలలో ఏకగ్రీవాల పేరుతో సామ, దాన, బేధ, దండోపాయాలను ఉపయోగించి ఓటు హక్కుకు విఘాతం కలిగిస్తున్న తీరు, ప్రజాస్వామ్యానికి విరుద్ధమైనది. ప్రజాస్వామ్యానికి ఆయువుపట్టు అయిన ఓటును ప్రజలందరూ స్వేచ్ఛగా వినియోగించుకొని ప్రపంచంలోనేఅతిగొప్ప ప్రజాస్వామ్య దేశంగా పేరు పొందుతున్న భారతదేశ ప్రతిష్టను ఇనుమడింప చేయడంతోపాటు, ఈ మధ్య అక్కడక్కడ వ్యక్తమవుతున్న అనేక సందేహాల పరిష్కార దిశగా ప్రభుత్వాలు, ఎన్నికల సంఘం న్యాయశాఖ రంగంలోకి దిగిపరిష్కారం చూపాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. ●

17-10Pg5:Layout 1 1/1/02 6:57 AM Page 1



# మార్చురీలుగా ఐస్‌క్రీం ట్రక్కులు!



## గాజాలో దయనీయ పరిస్థితులు

**గాజా, అక్టోబరు 16:** హమాస్ ఉగ్రవాదుల నెట్‌వర్క్‌ను లక్ష్యంగా చేసుకుని ఇజ్రాయెల్ జరుపుతున్న వరుస వైమానిక దాడులతో గాజాలో అత్యంత విపత్కర పరిస్థితులు నెలకొన్నాయి. ఇజ్రాయెల్ దాడుల్లో వేలాది మంది పాలస్తీనా పౌరులు ప్రాణాలు కోల్పోతుండగా వారి మృతదేహాలను భద్రపరిచేందుకు చోటు సరిపోవడం లేదు. దీంతో ఐస్‌క్రీమ్ ట్రక్కులనే మార్చురీలుగా వినియోగిస్తున్నారు. గత 10రోజులుగా కొనసాగుతున్న ఇజ్రాయెల్ దాడులతో ఇప్పటివరకు 2,600 మందికిపైగా పాలస్తీనీయులు ప్రాణాలు కోల్పోయారు. వీరి మృతదేహాలను భద్రపరిచేందుకు స్థానిక ఆస్పత్రుల్లోని మార్చురీలు నిండుకున్నాయి. అటు శ్మశాన వాటికల్లోనూ స్థలం సరిపోకపోవడంతో ఇలా ఐస్‌క్రీమ్ ట్రక్కులను వినియోగిస్తున్నామని డెయిర్ అల్ బలాహ్ ప్రాంతంలోని షుహదా అల్ అక్సా ఆస్పత్రి వైద్యులు డా. యస్సేర్ అలీ ఆవేదన వ్యక్తం చేశారు. బయటివైపు పిల్లలు చాలా ఆనందంగా ఐస్‌క్రీమ్‌ను ఎంజాయ్ చేస్తున్న చిత్రాలున్న ఈ ట్రక్కుల్లో లోపలివైపు మాటల్లో వర్ణించలేని విషాదం దాగుంది. పదుల సంఖ్యలో మృతదేహాలను ఇందులో ఉంచాల్సి వచ్చింది. ఈ ట్రక్కులు కూడా నిండితుండటంతో కొన్ని మృతదేహాలను టెంట్ల కింద ఉంచాం' అంటూ ఆయన ఉద్వేగానికి లోనయ్యారు. గాజాలోని ఇతర ప్రాంతాల్లోనూ పరిస్థితి దాదాపు ఇలాగే ఉంది. ఇజ్రాయెల్ దాడుల్లో దాదాపు 7,600 మందికిపైగా గాయపడ్డారు. వారికి చికిత్స చేయించేందుకు అవసరమైనన్నీ మందులు కూడా అందుబాటులో లేవు. ఆస్పత్రి పడకలు నిండుకోవడంతో చాలామంది కారిడార్లు, ఆవరణలోని చెట్ల కింద ఉంటూ చికిత్స తీసుకుంటున్నారని పలు అంతర్జాతీయ కథనాలు వెల్లడించాయి. మరోవైపు ఈ దాడుల్లో మరణించిన వారి సామూహిక ఖననాల కోసం అత్యవసర శ్మశనాలను సిద్ధం చేస్తున్నట్లు గాజా అధికారులు వెల్లడించారు.

## టెల్‌అవీవ్‌లో 'ఆపరేషన్ అజయ్' విమానానికి సాంకేతిక లోపం

**టెల్‌అవీవ్:** ఆపరేషన్ అజయ్ కింద న్యూఢిల్లీ నుంచి టెల్‌అవీవ్ వెళ్లిన స్పైస్‌జెట్ విమానంలో సాంకేతిక లోపం తలెత్తింది. ఈ సాంకేతిక లోపాన్ని సరిచేసేందుకు ఈ విమానాన్ని జోర్డాన్‌కు తరలించారు. హమాస్‌తో యుద్ధం కారణంగా ఇజ్రాయెల్‌లో చిక్కుకున్న భారతీయ పౌరులను వెనక్కి తీసుకువచ్చేందుకు భారత ప్రభుత్వం ఆపరేషన్ అజయ్' పేరుతో విమానాలను నడుపుతోంది. స్పైస్‌జెట్‌కు చెందిన ఎ-340 విమానం ఈ ఆపరేషన్‌లో పాల్గొంటోంది.

స్పైస్‌జెట్ విమానంలో సాంకేతిక లోపం కారణంగా జోర్డాన్‌కు విమానం తరలించడంపై విమానాయాన సంస్థ తక్షణం ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదు. అయితే ఎ-340 విమానం టెల్‌అవీవ్ వెళ్లినట్లు మాత్రం తెలిపింది. కాగా, ఆపరేషన్ అజయ్ పేరుతో కేంద్రం ఇంత వరకూ నాలుగు విమానాల్లో ఇజ్రాయెల్ నుంచి భారతీయులను న్యూఢిల్లీకి తీసుకువచ్చింది. 274 మంది ప్రయాణికులతో ప్రత్యేక విమానం ఆదివారం ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరు కుంది. కల్లోలిత ప్రాంతాల్లో చిక్కుకున్న సుమారు 18000 మందిభారతీయుల్లో స్వదేశానికి రావాలని కోరుకుంటున్నవారిని వెనక్కి తీసుకువచ్చేందుకు భారత ప్రభుత్వం ఈనెల12న ఆపరేషన్ అజయ్‌ను ప్రారంభించింది.



## 'మా చేతులు ట్రిగ్గర్‌పైనే': ఇజ్రాయెల్‌కు ఇరాన్ మరో హెచ్చరిక

**బీరుట్, అక్టోబరు 16:** హమాస్ మిలిటెంట్లను లక్ష్యంగా చేసుకుని గాజాలో ఇజ్రాయెల్ కొనసాగిస్తున్న భీకర దాడులను ఇరాన్ మరోసారి తీవ్రంగా ఖండించింది. పాలస్తీనియన్లపై దురాక్రమణను తక్షణమే ఆపకపోతే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించింది. ఇజ్రాయెల్‌పై కఠిన చర్యలు చేపట్టేందుకు తామంతా సిద్ధంగా ఉన్నామని ఇరాన్ విదేశాంగ మంత్రి హోస్సేన్ అమిరబ్దొల్లాహియాన్ చెప్పినట్లు పలు అంతర్జాతీయ కథనాలు వెల్లడించాయి. 'గాజాలో ఇజ్రాయెల్ దురాక్రమణ ఆపకపోతే, ఈ ప్రాంతంలోని అన్ని దేశాల చేతులు ట్రిగ్గర్‌పైనే ఉన్నాయి' అని హోస్సేన్ హెచ్చరించారు. ఈ సందర్భంగా హమాస్ దాడుల నాటి నుంచి ఇజ్రాయెల్‌కు మద్దతు ప్రకటిస్తున్న అమెరికాకు కూడా ఇరాన్ దుయ్యబట్టింది. 'ఇలాంటి పరిస్థితులు నియంత్రిస్తామని, ఘర్షణలు మరిన్ని ప్రాంతాలకు విస్తరించకుండా చూస్తామని ఎవరూ హామీ ఇవ్వలేరు. యుద్ధాన్ని ఆపాలని, సంక్షోభాన్ని అరికట్టాలనే ఆసక్తి ఉన్నవారు, గాజాలో పౌరులపై జరుగుతున్న అనాగరిక దాడులను అడ్డుకోవాలి' అని అమెరికాను ఉద్దేశిస్తూ హోస్సేన్ పరోక్ష విమర్శలు చేశారు. ఇజ్రాయెల్‌పై హమాస్ దాడి వెనుక ఇరాన్ హస్తం ఉండొచ్చని తొలుత అనుమానాలు వ్యక్తమైన విషయం విదితమే. అయితే ఆ ఆరోపణలను ఇరాన్ ఖండించింది. ఈ క్రమంలోనే ఇటీవల అమెరికా జాతీయ భద్రతా సలహాదారు జేక్ సలివాన్ మాట్లాడుతూ, ఇజ్రాయెల్-హమాస్ మధ్య జరుగుతున్న యుద్ధంలో ఇరాన్ నేరుగా జోక్యం చేసుకునే అవకాశాలున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే హోస్సేన్ తాజాగా అగ్రరాజ్యాన్ని లక్ష్యం గా చేసుకుని విమర్శలు గుప్పించారు. ఇదిలా ఉండగా, గతవారం కూడా ఇరాన్ ఇటువంటి హెచ్చరి కలే చేసిన విషయం విదితమే. ఈ యుద్ధంలో హిజ్బుల్లా చేరితే, ఇది మధ్య ప్రాచ్యంలోని ఇతర ప్రాంతాలకు విస్తరించవచ్చని, తద్వారా ఇజ్రాయెల్ భారీఉపద్రవాన్ని ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. లెబనాన్‌లోని హిజ్బుల్లా సంస్థకు ఇరాన్ అండదండలున్న విషయం విదితమే.

నిఠారీ వరుస హత్యల కేసు..

## మరణశిక్ష పడిన ఆ ఇద్దరూ నిర్దోషులే!



**ప్రయాగ్‌రాజ్, అక్టోబరు 16:** దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన 2005-06 నిఠారీ వరుస హత్యల కేసులో ఉత్తరప్రదేశ్‌లోని అలహాబాద్ హైకోర్టు సోమవారం కీలక తీర్పు వెలువరించింది. ఈ ఘటనకు సంబంధించిన పలు కేసుల్లో దోషులుగా తేలి మరణశిక్ష ఎదుర్కొంటున్న సురేందర్ కోలీ, మానిందర్ సింగ్ పంథేర్‌ను నిర్దోషులుగా పరిగణిస్తున్నట్లు కోర్టు తెలిపింది. దీంతో ఈ కేసుల్లో వారి మరణశిక్ష రద్దయినట్లైంది. నోయిడాలోని నిఠారీ గ్రామంలో 2005నుంచి 2006 మధ్య ఈ వరుస హత్యలు చోటు చేసుకున్నాయి. 2006 డిసెంబరులో స్థానిక వ్యాపారవేత్త మానిందర్ సింగ్ పంథేర్ ఇంటి సమీపంలోని ఓ మురికి కాలువలో కొన్ని మానవ అవశేషాలు కనిపించాయి. ఆ శరీరభాగాలను గుర్తించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారమిచ్చారు. అనంతరం దర్యాప్తు చేపట్టగా ఆ వరుస హత్యలు వెలుగులోకి వచ్చాయి. దర్యాప్తులో పంథేర్ ఇంటి వెనుక పెరట్లో అనేక మంది చిన్నారులు, యువతుల అస్థిపంజరాలు బయటపడ్డాయి. ఇవన్నీ ఆ ప్రాంతంలో యేదాదిగా కనిపించకుండా పోయిన పేద చిన్నారులు, యువతులు వేనని పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. అనంతరం ఈ కేసులో సిబిఐ దర్యాప్తు చేపట్టగా, ఒళ్లు గగుర్పొడిచే విషయాలు వెలుగులోకి వచ్చాయి. పంథేర్ ఇంట్లో పనిచేసే సురేందర్ కోలీ చిన్నారులకు స్వీట్లు, చాక్లెట్ల ఆశ చూపి ఇంటికి ఆహ్వానించేవాడని దర్యాప్తులో తేలింది. అనంతరం వారిని హత్య చేసి, మృత దేహాలపై లైంగిక దాడి చేశారని ప్రాథమికంగా నిర్ధారణ అయింది. ఆ తర్వాత శరీర భాగాలను ముక్కలు చేసి ఇంటి వెనక భాగంలో విసిరేశారని సిబిఐ ఆరోపించింది. వీరు నరమాంసభక్షకులనే ఆరోపణలు కూడా వచ్చాయి. దీంతో పంథేర్, సురేందర్ కోలీలపై మొత్తం 19 కేసులు నమోదు చేశారు. సరైన సాక్ష్యాధారాలు లేని కారణంగా వీటిలో మూడింటిని మూసివేశారు. దీనిపై విచారణ జరిపిన ట్రయల్ కోర్టు, 12 కేసుల్లో సురేందర్ కోలీని దోషిగా తేల్చి మరణశిక్ష విధించింది. పంథేర్ కొన్ని కేసుల్లో నిర్దోషిగా బయటపడగా, రెండు కేసుల్లో దోషిగా తేలడంతో అతడికి ఉరిశిక్ష విధించింది. అయితే ఈ మరణశిక్షను సవాల్ చేస్తూ వీరిద్దరూ అలహాబాద్ హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై ఇటీవల విచారణ జరిపిన న్యాయస్థానం తీర్పును వెలువరించింది. వీరిద్దరికీ వ్యతిరేకంగా ప్రత్యక్ష సాక్షులు, సరైన ఆధారాలు లేని కారణంగా ఈ కేసుల్లో వీరిని నిర్దోషులుగా ప్రకటించింది. దీంతో ఈ కేసుల్లో వారి మరణశిక్ష రద్దయినట్లైంది. కాగా ఈ నిఠారీ హత్యలకు సంబంధించి మరో కేసులో సురేందర్ కోలీ మరణశిక్షను గతంలో అలహాబాద్ హైకోర్టు సమర్థించింది. ఇంకో కేసులో అతడి ఉరిశిక్షను జీవిత ఖైదుకు తగ్గించారు.

## ఫోన్‌కాల్ రికార్డింగ్ గోప్యత హక్కు ఉల్లంఘన: చత్తీస్‌గఢ్ హైకోర్టు

### విడాకుల కేసులో ఫ్యామిలీ కోర్టు ఉత్తర్వులు కొట్టివేత

**బిలాస్‌పూర్, అక్టోబరు 16:** అవతలి వ్యక్తికి తెలియకుండా ఫోన్‌కాల్‌ను రికార్డు చేయడాన్ని రాజ్యాంగంలోని అధికరణం 21 కింద గోప్యత హక్కు ఉల్లంఘనగా పరిగణించాల్సి ఉంటుందని చత్తీస్‌గఢ్ హైకోర్టు స్పష్టం చేసింది. 2019 నుంచి పెండింగ్‌లో ఉన్న నిర్వహణ ఖర్చుల కేసుకు సంబంధించిన తన భర్త (44) పిటిషన్‌ను అనుమతిస్తూ ఫ్యామిలీ కోర్టు జారీ చేసిన ఆదేశాలను సవాలు చేస్తూ ఓ మహిళ (38) హైకోర్టును ఆశ్రయించారు. ఈ విచారణ సందర్భంగా భార్య అనుమతి లేకుండా భర్త ఆమె ఫోను సంభాషణలను రికార్డు చేసిన విషయం ఉన్నత న్యాయస్థానం దృష్టికి వచ్చింది. చత్తీస్‌గఢ్‌లోని మహాసముంద్ జిల్లాకు చెందిన ఈ కేసులో తన భర్త నుంచి నిర్వహణ ఖర్చులు ఇప్పించాల్సిందిగా సదరు మహిళ తొలుత ఫ్యామిలీ కోర్టుకు వెళ్లారు. ఫోనులో తాను రికార్డు చేసిన ఆమె సంభాషణల ఆధారంగా తన భార్యను మరోసారి విచారించాలని భర్త ఫ్యామిలీ కోర్టులో పిటిషను వేశారు. ఆమెకు ఇతరులతోనూ సంబంధాలు ఉన్నాయన్న విషయం ఫోను రికార్డింగ్ ద్వారా రుజువైతే, విడాకుల తర్వాత తాను మెయింటెనెన్స్ ఇవ్వాల్సిన అవసరం ఉండదన్నది అతడి ఉద్దేశం. భర్త వినతిని స్వీకరించిన కుటుంబ న్యాయస్థానం తీరును భార్య హైకోర్టులో సవాల్ చేశారు. మహిళ గోప్యత హక్కుకు భంగకరమైన ఫోన్ రికార్డింగు ఆధారంగా భర్త పిటిషన్‌కు అనుమతించడం ద్వారా ఫ్యామిలీ కోర్టు చట్టపరమైన తప్పిదం చేసిందని హైకోర్టులో బాధితురాలి న్యాయవాది వైభవ్ ఎ. గోవర్ధన్ వాదించారు. తన వాదనకు మద్దతుగా గతంలో సుప్రీంకోర్టు, మధ్యప్రదేశ్ హైకోర్టులు ఇచ్చిన కొన్ని తీర్పులను ఆయన ఉదహరించారు. వాదనల తర్వాత కుటుంబ కోర్టు ఉత్తర్వులను కొట్టివేస్తున్నట్లు చత్తీస్‌గఢ్ హైకోర్టు జడ్జి జస్టిస్ రాకేశ్ మోహన్ పాండే ప్రకటించారు. ఫోన్ రికార్డింగు ఆధారంగా భర్త దరఖాస్తును కుటుంబ న్యాయస్థానం అనుమతించడం చట్టపరమైన తప్పిదమే అని పేర్కొన్నారు.

## బందీలను తక్షణమే విడిచిపెట్టండి: హమాస్‌ను కోరిన ఐరాస చీఫ్

**జెరూసలెం, అక్టోబరు 16:** హమాస్ ఆధీనంలోని బందీలను తక్షణమే బేషరతుగా విడిచిపెట్టాలని ఐక్యరాజ్య సమితి (ఐరాస) చీఫ్ ఆంటోనియా గుటెరస్ కోరారు. అదే సమయంలో ఇజ్రాయెల్ కూడా గాజా వాసుల కోసం సాయాన్ని తరలించేందుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు గుటెరస్ ఒక ప్రకటన విడుదల చేశారు.' ఈ నాయకీయ పరిణామాల మధ్య నేను రెండు మానవీయత విజ్ఞప్తులు చేయాలనుకుంటున్నా. హమాస్ బేషరతుగా బందీలను విడుదల చేయాలి. అదే సమయంలో ఇజ్రాయెల్ కూడా గాజాలోని ప్రజలు, కార్మికుల కోసం ఎటువంటి ఆవరోధాలు లేకుండా మానవతా సాయం చేరేట్లు చూడాలి. ఈ రెండు చాలా ముఖ్యమైనవి. వీటిని బేరసారాల్లో ఆయుధాలుగా వాడకుండా ఉండడం సరైన పని' అని గుటెరస్ పేర్కొన్నారు. గాజాలో నీరు, విద్యుత్తు, నిత్యావసరాల నిల్వలు గణనీయంగా తగ్గిపోతున్నాయన్నారు. ఐక్యరాజ్యసమితికి చెందిన ఆహారం, నీరు, ఆహారేతర వస్తువులు, ఔషధాల నిల్వలు ఈజిప్ట్, జోర్డాన్, వెస్ట్‌బ్యాంక్, ఇజ్రాయెల్‌లో అందుబాటులో ఉన్నాయన్నారు. వీటిని కొన్ని గంటల్లోనే గాజాలోకి తరలించవచ్చని పేర్కొన్నారు. వీటిని గాజాలో నిస్వార్థంగా పనిచేస్తున్న ఐక్యరాజ్యసమితి సిబ్బందికి, ఎన్‌జివోలకు అందిస్తే, వారు గాజా మొత్తానికి అందుబాటులోకి తీసుకువస్తారన్నారు. ఇందుకోసం సరఫరాలకు ఆటంకం లేకుండా చూడడం కీలకమని గుటెరస్ తెలిపారు. ఇజ్రాయెల్-హమాస్ మధ్య జరుగుతోన్న యుద్ధంపై ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఒ) ఆందోళన వ్యక్తం చేసింది. డబ్ల్యూహెచ్ఒ డైరెక్టర్ టెడ్రోస్ అథనామ్ మాట్లాడుతూ,' హమాస్ దాడులు అతి క్రూరమైనవి. ప్రతి ఒక్కరూ ఈ దాడుల్ని ఖండించాల్సిందే. బందీలుగా ఉన్న ఇజ్రాయెల్ ప్రజల్ని హమాస్ వెంటనే విడిచిపెట్టాలి' అని కోరారు. అలాగే ఇజ్రాయెల్ దాడుల వల్లఅమాయక పాలస్తీనా ప్రజలు, చిన్నారులు మూల్యం చెల్లించుకోవల్సి వస్తోందని, లక్షల మంది ఆరోగ్యానికి ముప్పు వాటిల్లుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.



## పాలస్తీనా వాసులకు వారెందుకు ఆశ్రయం ఇవ్వడంలేదు : నిక్కిహేలీ

**వాషింగ్టన్, అక్టోబరు16:** అరబ్ దేశాల తీరును అమెరికా రిపబ్లికన్ పార్టీ నేత హేలీ తప్పు పట్టారు. ఆ దేశాలు పాలస్తీనా శరణార్థులకు ఎందుకు ఆశ్రమయం ఇవ్వడం లేదని నిలదీశారు. ఆమెరికాలోని రిపబ్లికన్ల తరఫున అధ్యక్ష అభ్యర్థిత్వానికి పోటీపడుతున్న నిక్కీ హేలీ గాజా శరణార్థుల విషయంలో అరబ్ దేవాల వైఖరిని తప్పు పట్టారు. గాజలో సంక్షోభంలో చిక్కుకొన్న పౌరులకు ఆశ్రయం ఇచ్చేందుకు అరబ్ దేశాలు ద్వారాలు ఎందుకు తెరవడం లేదని నిలదీశారు. మరోవైపు మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా, ప్రస్తుత అధ్యక్షుడు జోబైడెన్‌ను ఇరాన్‌తో న్యూక్లియర్ డీల్ విషంలో తప్పు పట్టారు. ఇరాన్ శక్తి పుంజుకొని హమాస్, హెజ్బుల్లా గ్రూపులను బలోపేతం చేసిందన్నారు. ఆమె సీఎస్ఎన్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో వ్యాఖ్యలు చేశారు.' అమాయక పాలస్తీనా వాసులు ఇటువంటి పరిస్థితులను కోరుకోరు. మనం వారి విషంలో జాగ్రత్తలు తీసుకోవాలి. మరోవైపు అరబ్ దేశాలు ఎక్కడున్నాయి. కతర్, లెబనాన్, జోర్డాన్, ఈజిప్ట్ ఎక్కడ? మనదేశం (ఆమెరికా) నుంచి ఈజిప్ట్‌కు ఏటా బిలియన్‌డాలర్లు ఇస్తామని మీకు తెలుసా? ఇప్పుడు వారు పాలస్తీనా వాసుల కోసం ఎందుకు గేట్లు తెరవడం లేదు అని నిక్కీ హేలీ ప్రశ్నించారు. నేరుగా చెప్పాలంటే శరణార్థుల చాటున హమాస్ బలగాలు వారి దేశాల్లో ప్రవేశిస్తాయనే భయంతోనే ఆశ్రయం ఇవ్వడం లేదని నిందించారు. అలాంటి దేశాలు ఇజ్రాయెల్‌ను మాత్రం నిందిస్తాయని అన్నారు. వాస్తవానికి ఈ దేశాలకు హమాస్‌ను ఆపే శక్తి ఉందని హేలీ అభిప్రాయపడ్డారు. అమాయక ప్రజలను వదిలేయాలని వారు ఆ సంస్థకు చెప్పొచ్చారు. మరోవైపు జోబైడెన్ ఇరాన్‌తో డీల్ కోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్నారని నిక్కీ హేలీ తప్పు పట్టారు. గతంలో ఒబమా కూడా ఇదే చేశారన్నారు. అదే సమయంలో ఇరాన్ మాత్రం హమాస్‌కు సాయం చేస్తోందని పేర్కొన్నారు. గాజా శరణార్థుల కోసం రఫా వద్ద ఈజిప్ట్ సరిహద్దులు తెరవకపోవడం ఈజిప్ట్ అధ్యక్షుడు అబ్దుల్ ఫతా ఎల్ సిసి ఇటీవల స్పందించారు. గాజాపట్టాలోని ప్రజలకు సాయం అందించేందుకు కృషి చేస్తాం. వారికి అవసరమైన వైద్య, మానవతాసాయం అందించేందుకు పనిచేస్తాం. కానీ వారికి సాయం చేయడంలో ఈజిప్ట్ సామర్థ్యానికి పరిమితి ఉంది. కానీ, అదేసమయంలో మనం భారీ మూల్యంచెల్లించకుండా శాంతి,భద్రతను సాధించేందకు యత్నించాలి పేర్కొన్నారు.ప్రస్తుతం ఈజిప్ట్‌లో సూడాన్, సిరియా యెమెన్, లిబియా నుంచి వచ్చిన 90లక్షల మంది శరణార్థులు ఉన్నారు



# హమాస్ అగ్రనేత యాహ్యా సిన్‌వార్‌పైనే ఇజ్రాయెల్ గురి

## అతడిని మట్టుబెట్టేందుకు నలువైపుల నుంచి యత్నం

**జెరూసలెం, అక్టోబరు16:** హమాస్ హెడ్‌పై ఇజ్రాయెల్ గురిపెట్టింది. అతడే తమకు ప్రత్యక్ష శత్రువని ప్రకటించారు. మా లక్ష్యాల జాబితాలో అతడు బృందం మొత్తం ఉందని ఐడీఎఫ్ ప్రతినిధి ప్రకటించారు. ఇంతకీ ఎవరా వ్యక్తి? గాజాలో హమాస్ అగ్రనేతపై ఐడీఎఫ్(ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్) గురి పెట్టింది. ఇజ్రాయెల్ నగరాలపై హమాస్ దాడుల్లో అతడు కీలక పాత్ర పోషించినట్లు అనుమానిస్తున్నారు. అతడు తమ దేశానికే కాదు..ప్రపంచ మొత్తానికి శత్రువు అంటూ ఐడీఎఫ్ ట్విటర్ హ్యాండిల్‌లో పోస్టు చేసింది. అతడే యాహ్యా సిన్‌వార్..! అతడు, అతడి అనుచరులు తమ లక్ష్యాల్లో ఉన్నారని ఇజ్రాయెల్ రక్షణ దళాల ప్రతినిధి వెల్లడించారు. యాహ్యా అసలు పేరు యహ్యా ఇబ్రహీం హాస్సన్ సిన్‌వార్. అతడు 1962లో గాజాలోని ఖాన్ యూనిస్‌లోని శరణార్థి శిబిరంలో పుట్టారు. అతడి పూర్వీకులు 1948 వరకు నేటి దక్షిణ ఇజ్రాయెల్‌లోని అష్కెలోన్‌లో ఉండేవారు. అప్పట్లో ఈ ప్రదేశం ఈజిప్ట్ ఆధీనంలో ఉండేది. ఆ తర్వాత సిన్‌వార్ కుటుంబం గాజాకు తరలి వెళ్లింది. అతడు గాజా విశ్వవిద్యాలయం నుంచి అరబిక్ స్టడీస్‌లో డిగ్రీ పూర్తి చేశాడు. సిన్‌వార్ రెండు దశాబ్దాల పాటు జైల్లో గడిపాడు. 1982లో విధ్వంసక చర్యలకు పాల్పడుతున్న నేరంపై తొలిసారి అరెస్టయ్యాడు.1985లో జైలు నుంచి విడుదలై. మరొకరితో కలిసి మజ్ద్ పేరిట ఓ సంస్థను ఏర్పాటు చేశాడు. అప్పుడే కొత్తగా ఏర్పడ్డ హమాస్‌లో ఇది కీలక విభాగంగా మారింది. పాలస్తీనా ఉద్యమంలో ఉంటూ ఇజ్రాయెల్‌తో సంబంధాలు పెట్టుకొన్న వారిని హత్య చేసినట్లు మజ్ద్ విభాగం అభియోగాలు ఎదుర్కొంది. ఈ క్రమంలోనే సిన్‌వార్ 1988లో అరెస్ట్ కాగా.. 1989లో ఇతడికి జీవిత ఖైదు విధించారు. ఆ తర్వాత పలుమార్లు జైలు నుంచి తప్పించుకోవడానికి యత్నించి దొరికిపోయాడు. 2008లో ఇతడి మెదడులో కణితి రావడంతో శస్త్రచికిత్స చేశారు. 2011లో ఇతడి జీవితంలో కీలక పరిణామం చోటు చేసుకొంది. 2006లో హమాస్ అపహరించిన గిలియద్ షలిట్ అనే సైనికుడి కోసం 2011లో ఇజ్రాయెల్ మొత్తం 1026 మందిని విడుదల చేసింది. విడుదలైన తర్వాత అతడు హమాస్‌లో వేగంగా అగ్రస్థానానికి చేరుకొన్నాడు. ముఖ్యంగా మిలిటరీ వింగ్‌లో కీలకపాత్ర పోషించాడు. 2015లో సిన్‌వార్‌ను అమెరికా విదేశాంగశాఖ ఉగ్రవాదిగా ప్రటించింది. హమాస్‌లోని అల్‌కస్సామ్ బ్రిగేడ్ల ఏర్పాటుకు ముందున్న సంస్థను ఇతడే ఏర్పాటు చేసినట్లు అమెరికా వెల్లడించింది. ప్రస్తుతం హమాష్ అధిపతిగా ఎన్నికయ్యాడు.హమాస్‌లో సంస్థ పొలిటక్ బ్యూరోకు ఇస్మాయిల్ హనియా అధ్యక్షుడు. అతడు స్వచ్ఛందంగా ప్రసావసంలో ఉంటున్నాడు. దీంతో గాజాపట్టీలో అప్రకటిత పాలకుడు సిన్‌ఆవరే. అతడు ఇజ్రాయెల్ రాజీని అంగీకరించడని..దాడులకే మొగ్గు చూపుతాడని పేరుంది. హమాస్‌లోని అన్ని ర్యాంకు సంస్థకు పూర్తి విదేయతతో ఉండాలని బలంగా కోరుకుంటాడు. ఈ క్రమంలో కిందిస్థాయి ఆపరేటీవ్‌లపై నిఘా పెడుతుంటాడు. ఇందులో భాగంగానే అతడు హమాస్ కమాండర్ మమమ్మద్ ఇషిత్విని హత్య చేయించాడు. అతడు నైతికంగా నేరానికి పాల్పడ్డాడని ఆరోపించాడు. ఇషిత్వి స్వలింగ సంపర్కం నెరిపే అలవాటు కారణంగా అతడిని చంపించినట్లు తెలుస్తోంది. ఈ బలహీనతతో అతడిని ఎవరైనా తమ స్వప్రయోజనాలకు వాడుకొంటారనే భయంతోనే ఈ హత్య చేయించాడు.ఇజ్రాయెల్‌పై దాడుల్లో సిన్‌వార్ కీలకపానరత పోషించనట్లు ఐడీఎఫ్ ఆరోపిస్తోంది. శనివారం ఐడీఎఫ్ ప్రతినిది లెఫ్టినెంట్ కర్నల్ రిచర్డ్ హెక్ట్ మాట్లాడుతూ' సిన్‌వార్ రాక్షసుడు. ఈదాడుల మాస్టర్ మైండ్ అతడ్జే అని వెల్లడించారు సిన్‌వార్‌ను ఇజ్రాయిల్‌ను ఏమాత్రం సహించదని చెప్పారు. సిన్‌వార్‌తో సహా అతడి బృందం మొత్తం మా లక్ష్యాల జాబితాలో ఉందన్నారు.



## అఫ్గానిస్థాన్‌లో మళ్లీ భూకంపం



**కాబూల్, అక్టోబరు16:** అఫ్గానిస్తాన్‌లో మరోసారి భూకంపం సంభవించింది. ఈ నెల 7వ తేదీన శక్తివంతమైన భూకంపం చోటుచేసుకున్న హెరాట్ ప్రావిన్స్‌లోనే ఆదివారం మళ్లీ భూమి కంపంపించింది. భూకంప తీవ్రత రిక్టర్ స్కేలుపై 6.3గా నమోదైంది. భూకంప కేంద్రం హెరాట్ ప్రావిన్స్ రాజధాని హెరాట్ నగరానికి 34 కిలోమీటర్ల దూరంలో భూమికి 8 కిలోమీటలర్ల లోతులో ఉందని అధికారులు తెలిపారు.తాజా భూకంప తాకిడికి నలుగురు చనిపోగా మరో 150మందికి పైగా గాయపడినట్లు స్వచ్ఛంద సంస్థలు తెలిపాయి. బలోచ్ ప్రాంతానికి రబట్ సాంగి జిల్లాలోని కొన్ని గ్రామాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. ప్రభావిత ప్రాంతాలకు సహాయక బృందాలు చేరుకోవాల్సి ఉండగా, మృతల సంఖ్య మరింత పెరిగే అవకాశాలున్నట్లు చెబుతున్నారు. ఈ నెల 7న భూకంపం సంభవించిన హెరాట్ ప్రావిన్స్‌లో గ్రామాలకు గ్రామాలే తుడిచి పెట్టుకుపోయాయి. మొత్తం 2 వేలమందికి పైగా చనిపోగా మృతుల్లో 90శాతం వరకు మహిళలు, చిన్నారులే ఉన్నట్లు ఐక్యరాజ్యసమితి పేర్కొంది.

## మధ్యప్రదేశ్‌లో ఇండియా కూటమి పొత్తు విఫలం

**భోపాల్, అక్టోబరు 16:** వచ్చే యేడాది జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఉమ్మడి పోటీ చేసేందుకు సిద్ధమవుతున్న ఇండియా కూటమి త్వరలో మధ్యప్రదేశ్‌లో జరిగే అసెంబ్లీక ఎన్నికల్లో మాత్రం ఏకాభిప్రాయానికి రాలేకపోయింది. అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే స్థానాల విషయంలో ఇరు పార్టీల మధ్య సాగిన చర్చలు విఫలం కావడంతో పరస్పరం అభ్యర్థుల్ని పోటీకి దింపుకుంటున్నాయి. దీంతో ఈ అవకాశాన్ని వాడుకుని పైచేయి సాధించేందుకు బిజెపి ప్రయత్నాలు చేస్తోంది. మధ్యప్రదేశ్‌లో ఇండియా కూటమి భాగస్వాములైన కాంగ్రెస్, సమాజ్‌వాదీ పార్టీల మధ్య పొత్తుపై ఇప్పటి వరకూ ఉన్న ఆశలుకాస్తా కాంగ్రెస్ అభ్యర్థుల ప్రకటనతో ఆవిరయ్యాయి. మధ్యప్రదేశ్‌లో వచ్చే నెలలో జరిగే అసెంబ్లీ ఎన్నికల కోసం కాంగ్రెస్ ప్రకటించిన అభ్యర్థుల మొదటి జాబితాలో ఎస్పీ ఇప్పటికే అభ్యర్థులను ప్రకటించిన ఏడు స్థానాల్లో నాలుగుస్థానాలకు పేర్లు ఉన్నాయి. దీంతో ఎస్పీస్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థుల ప్రకటన ఇండియా కూటమిలో చిచ్చుకు కారణమవుతోంది. అఖిలేష్ యాదవ్ నేతృత్వం లోని ఎస్పీ తన ఇండియా కూటమి భాగస్వామికి తీవ్ర హెచ్చరికలు పంపేందుకు ప్రయత్నాలు ప్రారంభించింది. ఇందులో భాగంగా మరో తొమ్మిది మంది అభ్యర్థులను ప్రకటించింది.కాంగ్రెస్ అభ్యర్థులను ప్రకటించిన నాలుగు స్థానాల్లో చిత్రాంగి,మెహగావ్, భందర్, రాజ్‌నగర్ ఉన్నాయి.

## మణిపూర్ భగ్గుమంటున్నా ఇజ్రాయెల్ వార్‌పైనే మోడీకి ఆసక్తి:రాహుల్



**న్యూఢిల్లీ, అక్టోబరు16:** ఓ వైపు మణిపూర్ మండుతుంటే ప్రధాని నరేంద్ర మోడీమాత్రం ఇజ్రాయెల్-హమాస్ యుద్ధం పట్ల ఆసక్తి కనబరుస్తున్నారని కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ దుయ్యబట్టారు. ఓవైపు మణిపూర్ మండుతుంటే ప్రధాని నరేంద్ర మోడీ మాత్రం ఇజ్రా యెల్ హమాస్ యుద్ధం పట్ల ఆసక్తి కనబరుస్తున్నారని కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ దుయ్యబట్టారు. మిజో రాం ఆసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా రాహుల్ గాంధీ మాట్లాడుతూ మణిపూర్ హింసాకాండను విస్మరించి ఇజ్రాయెల్‌లో ఏం జరుగుతుందనే దానిపై ప్రధాని, భారత ప్రభుత్వం ఆసక్తి చూపుతుండటం తనకు విస్మయం కలిగిస్తోందని అన్నారు.ఈ ఏడాది జూన్‌లో తాను మణిపూర్ సందర్శించినప్పుడు అక్కడ చూసిన విషయాలను నమ్మలేకపోయానని చెప్పారు. మణిపూర్‌ను బీజేపీ నాశనం చేసిందని,ఇప్పుడది ఒరాష్ట్రంలా కాదని, రెండురాష్ట్రాల మైతీ,కకి వర్గాల మధ్య ఘర్షణలను ప్రస్తావిస్తూ వ్యాఖ్యానించారు.ఇంత జరిగినా మణిపూర్‌ను సందర్శించడం ముఖ్యమనే విషయాన్ని ప్రధాని గుర్తించలేదని అన్నారు.

## మహిళా బిల్లు తక్షణం అమలు చేయాలి: సుప్రీంలో పిటిషన్



**న్యూఢిల్లీ, అక్టోబరు 16:** పార్లమెంటులో ఇటీవల ఆమోదం పొందిన మహిళా రిజర్వేషన్ బిల్లును తక్షణమే అమలు చేయాలని కోరుతూ సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలైంది. వచ్చే యేడాదిలో జరిగే సార్వత్రిక ఎన్నికలకు ముందే వీటిని అమలు చేయాలని పిటిషన్‌లో కోరారు. పార్లమెంటు ఆమోదించిన మహిళా రిజర్వేషన్ బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం తెలపడంతో ఇటీవల అది చట్టరూపం దాల్చిన విషయం విదితమే. చట్టసభల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ఉద్దేశించిన మహిళా బిల్లునే నారీ శక్తి వందన్ అధినియమ్' పేరుతో ప్రవేశపెట్టిన బిల్లుకు సెప్టెంబర్ నెలలో పార్లమెంటు ఉభయసభలు ఆమోదం తెలిపాయి. జనగణన, డీలిమిటేషన్ తర్వాత ఈ చట్టాన్ని అమల్లోకి తీసుకురానున్నట్లు బిల్లుపై చర్చ సందర్భంగా ప్రధాని మోడీ లోక్‌సభకు తెలిపారు. ఇలా ఈ చట్టం అమలు ఆలస్యమవుతుండడంపై కాంగ్రెస్ నేత డాక్టర్ జయఠాకూర్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు.చట్టంఅమలుకు ఉన్నఅడ్డంకులను చెలనవిగా ప్రకటించి తక్షణమే ఈ రిజర్వేషన్లను అమలు చేయాలని విజ్ఞప్తిచేశారు. పార్లమెంట్‌లో ఇటీవల ఆమోదించిన మహిళా రిజర్వేషన్ బిల్లును వెంటనే అమలు చేయాలని కాంగ్రెస్‌అగ్రనేత సోనియా గాంధీ డిమాండ్ చేశారు.

## లిక్కర్ స్కామ్ కేసులో ఆప్ పేరును.. చేర్చేయోచనలో సిబిఐ, ఇడి

**న్యూఢిల్లీ, అక్టోబరు16:** మద్యం కుంభకోణం కేసులో ఆమ్ ఆద్మీ పార్టీ (ఎఎపి) పేరును చేర్చడం దాదాపు ఖాయమైనట్లే కనిపిస్తోంది. నిందుతుల జాబితాలో ఆప్ పేరును చేర్చే యోచనలో ఉన్నట్లు సీబీఐ, ఈడీ దర్యాప్తుసంస్థలు సోమవారం తాజాగా సుప్రీంకు తెలిపాయి. ఈ కేసులో ఢిల్లీ మాజీ ఉపముఖ్యమంత్రి మనీశ్ సిసోదియా బెయిల్ పిటిషన్లపై విచారణ సందర్భంగా ఆదనపు సొసిసిటర్ జనరల్‌ఎస్.వి.రాజు కోర్టుకు ఈ విషయాన్ని వెల్లడించారు. మనీలాండరింగ్ నిరోధక చట్టంలోని కొన్ని సెక్షన్లు, నిబంధనల ప్రకారం.. ఆమ్ ఆద్మీ పార్టీని నిందితుల జాబితాలో చేర్చాలని దర్యాప్తు సంస్థలు యోచిస్తున్నట్లు ఏఎస్‌జీ రాజు తెలిపారు. ఈవాదనలు విన్న సుప్రీం ద్విసభ్యధర్మాసనం ఈ కేసులో ఆప్(ఎఎపి) పై వేరే అభియోగాలు ఏమైనా మోపుతారా? అని ప్రశ్నించింది. దీనిపై మంగళవారం నాటికి స్పష్టతనివ్వాలని సూచించింది. అనంతరం బెయిల్ పిటిషన్లపై తదుపరి విచారణను రేపటికి వాయిదావేసింది.

## 26 యేళ్లకే విషాదం: బ్యూటీ క్వీన్ , మిస్ వరల్డ్ కంటెస్టెంట్ కన్నుమూత




**ఉరుగ్వే, అక్టోబరు16:** మాజీ మిస్ వరల్ట్ కంటెస్టెంట్, అడ్వర్టైజింగ్ మోడల్ షెరికా డి ఆర్మాస్(26) కన్నుమూశారు. గత కొంతకాలంగా గర్భాశయ కేన్సర్‌తో బాధపడుతున్న అక్టోబర్ 13న తుది శ్వాస విడిచారని సోదరుడు మేక్ డి ఆర్మాస్ సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు. షెరికా అకాల మరణం సొంత దేశం ఉరుగ్వేతోపాటు, ప్రపంచవ్యాప్తంగా దిగ్భ్రాంతి వ్యక్తమైంది. 2015లో జరిగిన మిస్ వరల్డ్ పోటీలో ఉరేగ్వేకు ప్రాతినిధ్యం వహించారు. షెరికా, కీమోథె రఫీ,రేడియోథెరఫీ చికిత్సలతో దాదాపు రెండేళ్లపాటు ఈ మహమ్మారిపై పోరా టం చేశారు. అర్మాస్ మరణంపై స్నేహితులు తీవ్ర సంతాపం వెలిబుచ్చారు. ఒక స్నేహితురాలిగా మీ అప్యాయత, మీ ఆనందం ఎప్పటికీ మర్చిపోలేనివంటూ మిస్ ఉరుగ్వే 2021లోలాడి లాస్ శాంటోస్ అర్మాస్‌కు నివాళులు అర్పిం చారు.2015 చైనాలో జరిగిన మిస్ వరల్డ్ పోటీలో మిస్ వరల్డ్ పోటీలో షెరికా డి ఆర్మాస్ 30లో టాప్ స్థానం దక్కించుకోలేకపోయినప్పటికి, ఆరుగురు 18 ఏళ్ల పోటీదారుల్లో ఒకరిగా నిలిచింది. బ్యూటీ మోడల్ అయినా, అడ్వర్టైజింగ్ మోడల్ అయినా, క్యాట్‌వాక్ మోడల్ అయినా తాను ఎప్పుడూ మోడల్‌గా ఉండాలని కోరుకుంటున్నానని అర్మాసస్ ఒక ఇంటర్వ్యూలో తెలిపారు. అంతే కాదు తనకు ఫ్యాషన్‌కి సంబంధించిన ప్రతిదీ ఇష్టమన, అందాల పోటీలో, మిస్ యూని వర్స్‌లో పాల్గొనడం అమ్మాయికల, అనేక సవాళ్లతో నిండిన ఈ అనుభవం తనకు దక్కడంపై సంతోషం వ్యక్తం చేసింది కూడా.షెడీ అర్మా అర్మాస్ స్టూడియో పేరుతో హెయిర్, వ్యక్తగత సంరక్షణకు సంబంధించిన ఉత్పత్తుల వ్యాపారాన్ని కూడా మొదలు పెట్టింది. అంతేకాదు. కేన్సర్‌తో బాధ పడుతున్న పిల్లల చికిత్స చేసే పేరెజ్ స్క్రీమినీ ఫౌండేషన్ కోసం కొంత సమయాన్ని వెచ్చించినట్టు తెలుస్తోంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ లెక్కల ప్రకారం, గర్భాశయ కేన్సర్ అనేది మహిళలకు వచ్చే కేన్సర్లలో నాలుగవ అత్యంత సాధారణ క్యాన్సర్‌గా మారిపోయింది.

17-10Pg6exHMNWJQE:Layout 1 1/1/02 6:57 AM Page 1



# దుర్గమ్మ దర్శనానికి అధిక సంఖ్యలో భక్తులు : ఇఒ

### మొదటి రోజు ఆదాయం రు.41లక్షలు

### సంతృప్తికరంగా దర్శనం కలిగేలా ఏర్పాట్లు

### చిన్నపాటి లోపాలను సమీక్షించి చర్యలు తీసుకున్నామన్న చైర్మన్

**ఇంద్రకీలాద్రి, అక్టోబర్ 16, ప్రభాతవార్త :** ఈ ఏడాది బెజవాడ దుర్గమ్మను దర్శించుకోడానికి దసరా ఉత్సవాల్లో రెండవరోజు పెద్దఎత్తున భక్తులు తరలి వస్తున్నట్లు శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థాన ఇఒ కెఎస్ రామారావు వెల్లడించారు. సోమవారం సాయంత్రం ఆయన ఆలయ చైర్మన్ కర్నాటి రాంబాబుతో కలిసి మాట్లాడుతూ దసరా ఉత్సవాల్లో మొదటి రోజున దుర్గమ్మను 95వేల మంది భక్తులు దర్శించుకున్నారన్నారు. ఈ సందర్భంగా ఆదివారం ఆర్జిత సేవలు, లడ్డూ ప్రసాదాల విక్రయాలు తదితరాల ద్వారా రు.41లక్షల 60వేల 675ల ఆదాయం లభించిందన్నారు. అలాగే సోమవారం శ్రీ గాయత్రి మాతగా భక్తులను అనుగ్రహిస్తున్న దుర్గమ్మను దర్శించుకోటానికి పెద్దఎత్తున భక్తులు వస్తున్నారన్నారు. సోమవారం సాయంత్రం 5గంటల వరకు రు.500లు, రు.1400 టికెట్లద్వారా రు.7లక్షలు, రు.300 టికెట్లు, రు.950 టికెట్ల ద్వారా రు.2,85,00, అలాగే వంద రూపాయల టికెట్లు ద్వారా రు.2లక్షలఆదాయం,పరోక్ష



మీడియా పాయింట్లో మాట్లాడుతున్న శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇఓ, చైర్మన్ లు

ప్రత్యేకకుంకుమార్చన ద్వారా రు.33వేలు, వెరసి రు.20,20, 223ల ఆదాయం లభించిందన్నారు.

**అధిక సంఖ్యలో వచ్చే భక్తులకు ఏర్పాట్లు: చైర్మన్ కర్నాటి రాంబాబు:** ఈ ఏడాది దసరాఉత్సవాలకు అధికసంఖ్యలో భక్తులకు వచ్చే అవకాశముందని ముందుగా తాము ఊహించి ఆ మేరకు పెద్దఎత్తున ఏర్పాట్లు చేశామన్నారు. ఈ రెండు రోజుల్లో జరిగిన ఏర్పాట్లు సమీక్షించుకుని ఎక్కడన్నా లోపాలుంటే వాటిని సరిదిద్దేలా అధికారులకు,సిబ్బందికి ఆదేశాలిచ్చామన్నారు. అలాగే తొలి రోజు ఆదివారం కావడంతో దుర్గమ్మను దర్శించుకోడానికి వచ్చిన భక్తులందరికి సంతృప్తికరంగా దర్శన ఏర్పాట్లు చేశామన్నారు.

# సాగర్ జలాలు అందక ఎండిపోతున్న పంటలు

### 25 వేల ఎకరాల్లో ఎండిపోతున్న పైర్లు

### టిడిపి జాతీయ కోశాధికారి శ్రీరాం రాజగోపాల్

**జగ్గయ్యపేట, అక్టోబర్ 16, ప్రభాతవార్త :** ఎన్ఎస్పి కాల్వలకు సాగునీరు అందించి ఎండిపోతున్న పంటలను ఆదుకోవాలని టిడిపి జాతీయ కోశాధికారి, మాజీఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్టిఆర్ జిల్లా జగ్గయ్యపేట అసెంబ్లీ పరిధిలోని పెనుగంచిప్రోలు మండలం ముండ్లపాడు గ్రామంలో సోమవారం పర్యటించిన రాజగోపాల్ సాగునీరులేక ఎండిపోతున్న మిరప తోటలను పరిశీలించి రైతుల గోడు ఆలకించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాలు లేకపోవటం వలన, సాగర్ జలాలు అందకపోవటం వల్ల పంటలు ఎండిపోయి రైతులు ఆవేదన చెందుతున్నారన్నారు. తెలంగాణా వరకు వచ్చిన సాగర్ జలాలను ఆంధ్రాలోని జగ్గయ్యపేట, నందిగామ ప్రాంతాలకు అందించేలా ప్రభుత్వం శ్రద్ధ వహించాలన్నారు. ఎకరా మిర్చి సాగుకు దాదాపు లక్ష రూపాయలు వ్యయం అవుతుందని, సరైన తరుణంలో సాగునీరు రాక రైతులు నష్టపోతున్నారన్నారు. ఇందుకు ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. సాగర్ జలాలను తమ వాటాను తెలంగాణా నుండి తీసుకురాలేని పరిస్థితుల్లో స్థానిక ఎంఎల్ఏ ఉన్నారని విమర్శించారు. నియోజకవర్గ పరిధిలోని పోలంపల్లి ఆనకట్ట మరమ్మతులను రెండు నెలలైనా పూర్తిచెయ్యలేక పోయారని విమర్శించారు. సాగర్ జలాలను నమ్ముకుని నియోజకవర్గ పరిధిలో దాదాపు 25 వేల ఎకరాల్లో మిర్చి తోటలను సాగుచేశారని, రైతులు నేడు దిక్కుతోచని పరిస్థితుల్లో ఇబ్బందులు పడుతునన్నారు. తక్షణమే సాగునీరు అందించి పంటలను కాపాడాలని ప్రభుత్వాన్ని డిమాండ్చేశారు. ఈకార్యక్రమంలో పెనుగంచిప్రోలు మండల టిడిపి అధ్యక్షులు చింతల సీతరామయ్య, నూతలపాటి కృష్ణ, గజ్జి కృష్ణమూర్తి, నల్లపునేని కొండ, నల్లపనేని శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.


సాగునీరు లేక ఎండిపోతున్న మిరప తోటను రైతులతో కలిసి పరిశీలిస్తున్న టిడిపి జాతీయ కోశాధికారి, మాజీఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్

**బాబుతో నేను సైతం:** తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్ను నిరసిస్తూ సోమవారం ఎన్టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం చిల్లకల్లు గ్రామంలో బాబుతో నేను సైతం కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి జాతీయ కోశాధికారి, మాజీఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) మాట్లాడుతూ అభివృద్ధి పనులు చేయటమే చంద్రబాబు చేసిన నేరామా, వ్యక్తిగత జీవితాన్ని కూడా వదులుకుని రాష్ట్ర ప్రజల కోసం నిరంతరం శ్రమిస్తున్న చంద్రబాబు అంత పాపం చేశారా అంటూ ప్రభుత్వాన్ని తూలనాడారు. అభివృద్ధి చేసిన మనిషి జైలులో ఉంటే నేరస్తులంతా రోడ్లపై స్వేచ్ఛగా సంచరిస్తున్నారని ఆరోపించారు. రాబోవు కాలంలో వైఎస్ఆర్సిపికి ప్రజలు సమాధి కట్టడం తథ్యమన్నారు. కాగా కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు కట్టా వెంకటనరసింహారావు, నాయకులు రావూరి విశ్వనాధం, కారుపాటి దేవిడ్, ముత్తినేని అశోక్, రావూరి శ్రీనివాసరావు, మల్లెబోయిన జ్వాల, దోగుపర్తి నాగభూషణం తదితరులు పాల్గొన్నారు. కాగా అన్నక్యాంటీన్లో 469వ రోజు సోమవారం నిరుపేదలకు అన్నదానం నిర్వహించారు.

# సామాన్య భక్తులకు సంతృప్తికర దర్శనమే లక్ష్యం : కలెక్టర్ ఎస్ ఢిల్లీరావు

### ప్రొటోకాల్ ప్రకారమే విఐపి దర్శనాలు

### సిఫార్సులకు తావులేదని వెల్లడి


దుర్గమ్మ ఆలయంలో ఏర్పాట్లను సమీక్షించి అధికారులకు సూచనలు చేస్తున్న కలెక్టర్ ఎస్ ఢిల్లీరావు

**ఇంద్రకీలాద్రి, అక్టోబర్ 16, ప్రభాతవార్త:** దసరా ఉత్సవాల్లో బెజవాడ దుర్గమ్మను దర్శించుకోడానికి వచ్చే సామాన్య భక్తులకు పెద్దపీట వేసి వారికి సంతృప్తికరంగా దర్శనం కలిగేలా చర్యలు తీసుకున్నట్లు ఎన్టిఆర్ జిల్లా కలెక్టర్ ఎస్ ఢిల్లీరావు వెల్లడించారు. సోమవారం ఆయన శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్తానంలో దసరా ఉత్సవ ఏర్పాట్లను నగర సిపి క్రాంతిరాణా టాటా ఇతర ఉన్నతాధికారులతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా ఈయన ఆలయ ప్రాంగణమంతా కలియ తిరిగి ఏర్పాట్లను పరిశీలించారు. భక్తులకు అందే సౌకర్యాలను స్వయంగా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సామాన్య భక్తజనానికి సులభకరంగా దర్శనమయ్యేలా చర్యలు తీసుకున్నామని, దీనికోసం ప్రోటోకాల్ ప్రకారమే విఐపి దర్శనాలకు అనుమతిస్తున్నామన్నారు. సిఫార్సులకు ఎటువంటి అవకాశం కల్పించడం లేదని వెల్లడించారు. భక్తులకు క్యూలైన్లలో తాగునీరు, పాలు, మజ్జిగ పంపిణి చేసే చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలిచ్చామన్నారు. ఈ పరిశీలనలో కలెక్టర్తో పాటు జాయింట్ కలెక్టర్ డా పి సంపత్ కుమార్, సబ్కలెక్టర్ అధితి సింగ్, నగర సిపి క్రాంతిరాణా టాటా, డిసిపి విశాల్గున్ని, ఆలయ ఇఒ, చైర్మన్లు పాల్గొన్నారు.

# చంద్రబాబుది అవినీతి పాలన.. జగన్ది సంక్షేమ పాలన

### అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

**అనంతపురం, అక్టోబర్ 16 ప్రభాతవార్త బ్యూరో:** చంద్రబాబునాయుడు పాలన అవినీతి మయం అయితే.. ముఖ్యమంత్రి వైఎస్జగన్మోహన్రెడ్డి పాలన అభివృద్ధి, సంక్షేమ పాలన అని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. చంద్రబాబు అవినీతి చేశాడు కాబట్టే ఆధారాలతో జైలుకు వెళ్లాడని, చట్టం దృష్టిలో అందరూ సమానులేనని చట్టానికి చంద్రబాబునాయుడు ఏమన్నా అతీతుడా అని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. నగరంలో సోమవారం జరిగిన జగనన్న ఆరోగ్యసురక్ష క్యాంపుల్లో ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడికి వచ్చిన ప్రజలతో వైద్యం అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యసేవలు ప్రజలకు అందేలా చూడాలని అక్కడ్ను సిబ్బందిని ఎమ్మెల్యే ఆదేశించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. 76 ఏళ్ల స్వాతంత్ర్య భారతదేశలో ప్రజల ఆరోగ్యం, సంక్షేమం కోసం పని చేస్తూ మనసున్న నేతగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి సంక్షేమ విప్లవాన్ని అందిస్తున్నారని, కొనియాడారు. నాలుగున్నరేళ్ల వైసీపీ పాలనలో అవినీతికి ఆస్కారం లేకుండా ప్రజల గుమ్మం వద్దకే అర్హత ప్రామాణికంగా సంక్షేమ పథకాలను అందిస్తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి ప్రజల మన్ననలు చూరగొంటున్నారన్నారు. అందుకు భిన్నంగా గత ఐదేళ్ల పాలనలో ప్రతి స్కీంలోనూ స్కాంలకు పాల్పడిన


సురక్ష కేంద్రంలో వైద్యసేవలపై డాక్టర్తో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అనంత

వారు చేసిన అవినీతి ఆధారాలతో సహా బయటపడుతున్నాయని పేర్కొన్నారు. స్కిల్ డెవలప్మెంట్ స్కాంలో చంద్రబాబు ప్రమేయం స్పష్టం కావడం వల్లే కోర్టు ఆయనకు రిమాండ్ విధించిందన్నారు. తన అవినీతిని కప్పి పుచ్చుకుని చంద్రబాబు అరెస్టుపై రాజకీయ లబ్ది పొందేందుకే టీడీపీ విశ్వప్రయత్నాలు చేస్తున్నారని, విమర్శించారు. 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా పని చేసి తన పాలనలో ఏ ఒక్క ప్రజా సంక్షేమ పథకన్ని ప్రజలకు అందించకపోగా స్కాంలకు ఆద్యుడిగా చంద్రబాబునాయుడు నిలిచారని, విమర్శించారు. టీడీపీ నేతలు ఎన్ని జిమ్మిక్కులు చేసినా కొవ్వొత్తులు వెలిగించినా, కంచాలు మోగించినా, చేతులకు సంకెళ్లువేసుకున్నా ప్రజలు ఎవరూ నమ్మేపరిస్థితి లేదని ఎమ్మెల్యే అనంత స్పష్టంచేశారు. కార్యక్రమంలో నగర మేయర్ వసీం, డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కొగటం విజయభాస్కర్రెడ్డి, వైసీపీ సీనియర్ నేత అనంత చంద్రారెడ్డి, కార్పొరేటర్లు నాగవినిత, సాకేచంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# కమనీయం స్వామి అమ్మవార్ల నగర విహారం

**ఇంద్రకీలాద్రి, అక్టోబర్ 16, ప్రభాతవార్త :** భక్తజనం జేజేలందుకుంటూ శ్రీ గంగాభవాని సమేత దుర్గామల్లేశ్వర స్వామివార్లు నగర వీధుల్లో సోమవారం అభయ ప్రధానం చేస్తూ విహరించారు. అడుగడుగునా భక్తులు జై దుర్గ, జైజై దుర్గా, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్లకు జయహో అంటూ మంగళ నీరాజనాలు పట్టారు. నగర విహారం అనంతరం శ్రీ స్వామి అమ్మవార్లను పల్లకీలో తిరిగి ఆలయంలోకి తొడ్కొని వెళ్ళి వేదమంత్రాల నడుమ హారతులు, నివే దనలను అర్చక స్వాములు పూర్తిచేశారు. కార్యక్రమంలో ఇఒ రామారావు పాల్గొన్నారు.


భక్తుల నీరాజనాల మధ్య నగర విహారం చేస్తున్న శ్రీ గంగాభవాని సమేత దుర్గామల్లేశ్వర స్వామివార్లు

# ఢిల్లీలో నారా లోకేష్ను, టిడిపి ఎంపిలను కలిసిన జ్యోతుల నవీన్



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో ,కాకినాడ, అక్టోబర్ 16, ప్రభాతవార్త:** తన తండ్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసన తెలియజేస్తూ చంద్రబాబుకు మద్దతును కూడగట్టేందుకు ఢిల్లీలో పర్యటిస్తున్న జాతీయ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ను కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కలిసి ఆయనతో పాటు టిడిపి ఎంపిలు గల్లా జయదేవ్, కనకమెడల రవీంద్రకుమార్ వైసిపి తిరుగుబాటు ఎంపికనుమూరి రఘురామ కృష్ణంరాజులను కలిసి వైసిపి ప్రభుత్వం చేస్తున్న దురాగతాలపై పోరాటం సాధించేందు లోకేష్ ఢిల్లీ లో టిడిపి ఎంపీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు దేశ రాజకీయాల్లో చక్రం తిప్పిన వ్యక్తి అని ఆయన కోసం లోకేష్ ఢిల్లీలో పోరాటం సాగిస్తున్నారని ఆయనకు మద్దతుగా ఢిల్లీ చేరుకోవడం జరిగిందన్నారు. జ్యోతుల నవీన్తో పాటు మాజీ లోక్ సభ స్పీకర్ జిఎంసి బాలయోగి తనయుడు హారీష్ బాలయోగి, కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు కోర్పు సాయి తేజ

# కూచిపూడిని విశ్వ విఖ్యాతం చేసిన మహనీయులను మరువలేం: మంత్రి రోజా

### గురువు వెంపటి చిన సత్యం జయంతి వేడుకల్లో పాల్గొన్న మంత్రి

### చిన సత్యం పేరు చిరస్థాయిగా నిలిచే విధంగా చర్యలు


వెంపటి చిన సత్యం చిత్రపటానికి నివాళిని అర్పిస్తున్న మంత్రులు రోజా,జోగి రమేష్

**విజయవాడ,అక్టోబరు16,ప్రభాతవార్తప్రతినిధి:** కూచిపూడి నృత్యాన్ని విశ్వవిఖ్యాతం చేసిన మహనీయులను మరువలేమని రాష్ట్ర పర్యాటక,సాంస్కృతిక యువజన అభ్యుదయ శాఖ మంత్రి,జిల్లా ఇన్ఛార్జ్ ఆర్కె రోజా కొనియాడారు. పద్మభూషణ్ డాక్టర్ వెంపటి చినసత్యం కూచిపూడి నాట్య సాంప్రదాయ పరిరక్షణకి, పునరుద్ధరణకి,ప్రాచుర్యానికి ఎంతో కృషి చేశారన్నారు. ఆయన పేరు చిరస్థాయిగా నిలిచే విధంగా ప్రభుత్వం ప్రత్యేక ంగా కార్యక్రమం చేపడుతుందన్నారు, కృష్ణాజిల్లా, మొవ్వ మండలం, కూచిపూడి గ్రామంలోని శ్రీ సిద్దేంద్ర యోఎగి కళాక్షేత్రంలో రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ జిల్లా యంత్రాంగం, సేవ్ కూచిపూడి ఆర్టిస్ట్, కూచిపూడి అకాడమి చెన్నై, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయం, జయహో భారతీయం సంయుక్త అధ్వర్యంలో పద్మభూషణ్ అవార్డు గ్రహీత డాక్టర్ వెంపటి చినసత్యం జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఎంతగానో అలరించాయి. ముఖ్యంగా అక్షర, ఇమాంసి, అన్షికలు టెంపుల్ నృత్యం, కూచిపూడి ఆర్ట్ అకాడమీ అధ్వర్యంలో డాక్టర్ వెంపటి చినసత్యం మనవరాలు కామేశ్వర బృందం చెన్నై వారి అధ్వర్యంలో మహిషాసుర మర్థిని నృత్యం ఎంతో అద్భుతంగా కమనీయంగా ప్రదర్శించారు. అలాగే నాలుగవ ప్రపంచ కూడిపూడి దినోత్సవం సందర్భంగా వివిధ ప్రాంతాల నుండి వచ్చిన వెయ్యి మంది విద్యార్థులు డాక్టర్ వెంపటి చిన సత్యం రూపొందించిన బ్రహ్మాంజలి మహా బృంద నృత్యం ఆహుతులను మంత్రముగ్ధుల్ని చేసింది. తొలుత ఇంఛార్జి మంత్రి వేడుకలలో ముఖ్య అతిథిగా పాల్గొని శ్రీ సిద్ధేంద్ర యోగి కళాక్షేత్రం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన డాక్టర్ వెంపటి చిన సత్యం జీవిత విశేషాలను తెలిపి చిత్ర ప్రదర్శనను ప్రారంభించారు. అనంతరం జ్యోతి ప్రక్షాళనం చేసి డాక్టర్ వెంపటి చిన సత్యం వేడుకలను ప్రారంభించారు. అనంతరం రాష్ట్ర సృజనాత్మకత సాంస్కృతిక సమితి సిఈవో ఆర్.మల్లిఖార్జునరావు రూపొందించిన డాక్టర్ వెంపటి చిన సత్యం చిత్రపటాన్ని మంత్రులు ఆవిష్కరించి పూమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి రోజా మాట్లాడుతూ మన సంస్కృతి కళలను సాంప్రదాయాలను కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. డాక్టర్ వెంపటి చిన సత్యం కూచిపూడి నాట్యాన్ని విశ్వవ్యాప్తం చేసిన మహనీయులన్నారు. ఈ వేడుకలతో కూచిపూడి ప్రాంతమంతా అంగరంగ వైభవంతో పండుగ వాతావరణం నెలకొందన్నారు. డాక్టర్ వెంపటి చినసత్యం కూడిపూడి గ్రామంలో పుట్టి ఆ గ్రామానికి పరిమితం కాకుండా కూచిపూడి నృత్యాన్ని ప్రపంచంలో మారుమోగేలా కృషి చేశారన్నారు. అనంతరం రాష్ట్ర సృజనాత్మకత సాంస్కృతి క సమితి సిఈఓ ఆర్ మల్లిఖార్జునరావు రూపొందించిన డాక్టర్ వెంపటి చినసత్యం చిత్రపటాన్ని మంత్రులు ఆవిష్కరించి పూమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏ రాష్ట్రానికి వెళ్ళినా ప్రపంచంలో ఎక్కడికి వెళ్ళినా ఏ కార్యక్రమంలో నైనా మొదట తెలుగు నేలను తెలుగు ఖ్యాతిని ప్రతిబింబించే విధంగా కూచిపూడి నృత్యంతో ప్రారంభిస్తామన్నారు. డాక్టర్ వెంపటి చిన సత్యం మఱనించి 13 సంవత్సరాలయినప్పటికి వారి శిష్యులు ప్రదర్శించే హావభావాలు, నృత్యంలో సజీవమై కనిపిస్తుందన్నారు. సనిమా పరిశ్రమలో కూడ వైజయంతి మాల, హేమమాలిని, జయలలిత, ప్రభ, చంద్రకళ, మంజుభార్గవి వంటి ఎందరో నటీమణులు వారి వద్ద శిష్యరికం చేశారన్నారు. జిల్లా కలెక్టర్ పి.రాజుబాబు మాట్లాడుతూ ప్రతి రాష్ట్రానికి ఏదో ఒక కళారూపం ముఖ్యంగా చెప్పుకుంటున్నామని, ఆ ప్రకారం రాష్ట్రానికి కూచిపూడి నృత్యం, ఒరిస్సాకు ఒడిస్సి, ఉత్తర ప్రదేశ్కు కథకళి, కేరళకు మోహిని అట్టం వంటి కళారూపాలు ఎంతగానో ప్రాముఖ్యత సంతరించుకున్నాయన్నారు. పామర్రు శాసనసభ్యులు ఖైలే అనిల్ మాట్లాడుతూ తాను ప్రానిధ్యం వహించే నియోజక వర్గం పరిధిలో మహానుభావులు డాక్టర్ వెంపటి చిన సత్యం జన్మించిన కూచిపూడి గ్రామం ఉండటం వారి ద్వారా కూచిపూడి నృత్యం పంపంచానికి పరిచయం కావడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. రాష్ట్రంలో రెండు కళాశాలలున్నాయని తెలుగు విశ్వ విద్యాలయ ప్రాంగణాన్ని కూచిపూడిలో ఏర్పాటు చేయాలని కోరారు. ప్రముఖ నర్తకి కేంద్రం సంగీత నాటక అకాడమీ అవార్డు గ్రహీత మంజు భార్గవికి డాక్టర్ వెంపటి చినసత్యం జయంతి పురస్కారాన్ని రాష్ట్ర ప్రభుత్వం తరపున రెండు లక్షల రూపాయల నగదు బహుమతిని మంత్రులు అతిథులు అందచేసి ఘనంగా సత్కరించారు. చినసత్యం జీవిత విశేషాలను తెలియచేసే పుస్తకాన్ని ఈ సందర్భంగా మంత్రులు, అతిథులు ఆవిష్కరించారు. శ్రీ సిద్ధేంద్ర యోగి కళాక్షేత్రం కూచిపూడి ప్రధానాచార్యులు, కేంద్ర సంగీత నృత్య అక ఆడమీ అవార్డు గ్రహీత డాక్టర్ వేదాంతం రామలింగ శాస్త్రిసి సిద్ధేంద్ర యోగి పురస్కారం నాట్యాచార్యులు మాధవ పెద్ది మూర్తికి వెంపటి చినసత్యం జీవిత సాఫల్యం పురస్కారం, వేదాంతం రాధేశ్యాంకు డాక్టర్ పద్మశ్రీ శోభానాయముడు జీవిత సాఫల్య పురస్కారం, పార్వతి రామచంద్రన్ కుమారి లంక అన్నపూర్ణ జీవిత సాఫల్య పురస్కారం, పటాన్ మొహిద్దీన్ ఖాన్కు వెంపటి వెంకట్ సేవా పురస్కారాలను మంత్రులు అతిథులు అందచేసి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కేంద్ర సంగీత నాటక అకాడమీ సభ్యులు డాక్టర్ ఎస్పీ భారతి, రాష్ట్ర సృజనాత్మక సంస్కృతి సమితి చైర్పర్సన్ వంగపండు ఉష, అధికార భాషా సంఘ సభ్యులు డాక్టర్ డి.మస్తానమ్మ, రాష్ట్ర సృజనాత్మక సంస్కృతి సమితి ముఖ్య కార్య నిర్వహణ అధికారి ఆర్ మల్లిఖార్జునరావు, డిఆర్ఓ పి.వెంకటరమణ, ఉయ్యూరు ఆర్డిఓ విజయ్ కుమార్, డిర్డిఎడి డ్వామా పిడీలు పిఎస్ఆర్ ప్రసాద్, సూర్యనారాయణ, విద్యుత్ అధికారి భాస్కరరావు, తహసీల్దార్ ఆంజనేయ ప్రసాద్, వివిధ ప్రాంతాలనుండి వచ్చిన పలువురుకళాకారులు పాల్గొన్నారు.

# భక్తులకు సకల సదుపాయాలు: ఆలయానికి దూరం కైలాస్ సదన్

### అందమైన పార్కు ఆహ్లాదకర వాతావరణం

### రవాణా సదుపాయం కల్పిస్తాం:

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 16 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం దేవాదాయశాఖ చక్కటి అతిధి గృహాలను నిర్మించింది. ఆలయానికి సుమారు కిలో మీటర్ దూరంలోని భరద్వాజ తీర్థం సమీపంలో చక్కటి వసతి గృహాలను నిర్మించింది, ఇక్కడ తిరుమలలో కూడా లేని విధంగా కాటేజీల తరహాలో 104 గదులను నిర్మించారు. ఇక్కడ చుట్టు కొండలు మధ్యలో కోనేరు పక్కనే అతిధి గృహాలు నిర్మించారు. అయితే ఈ అతిధి గహాలకు సంబంధించి కర్నాటక, తమిళనాడు భక్తులకు సమాచారం లేదు. వచ్చిన భక్తులు శ్రీకాళహస్తీశ్వరాలయ పరిపాలనాభవనం వద్దకు వెళ్ళి విచారిస్తే తప్ప తెలియదు. గతంలో సిఆర్ఓ కార్యాలయం పట్టణ నడిబొడ్డులోని కృష్ణారెడ్డి మండపంలో ఉండేది. అప్పుడు ఇటు తమిళనాడు అటు కర్నాటక, తెలుగు రాష్ట్రాల నుంచి వచ్చే భక్తులకు సమగ్ర సమాచారం ఉండేది. అంతేకాక ఇక్కడ పేద భక్తులు సెదతీరే వారు. ఏ కారణాల చేతనో దానిని మూసివేసారు. ప్రస్తుతం ఇక్కడ సిఆర్ఓ కార్యాలయం ఏర్పాటు చేసి భక్తులకు సేవలందిస్తే రోజూ కైలాస సదన్లోని 104 గదులు ఫుల్ అవుతాయి. దేవస్థానం లక్ష్యం నెరవేరుతుంది, భక్తులకు ఇక్కడ చక్కటి వసతులున్నట్లు సంకేతాలు పోతాయి. కానీ ఎందుకో ఆ ప్రారంబోత్సవం చేయలేదు. కొత్త ప్రభుత్వం వచ్చి మూడు సంవత్సరాలైనా ప్రారంబోత్సవానికి నోచుకోలేదు. ఈ భవనాలను రూ.9.7కోట్ల అంచనాలతో నిర్మించారు. ఇందులో ఫర్నిచర్ కోసం రూ.1.2కోట్లు కేటాయించారు. ప్రహరిగోడ నిర్మాణానికి రూ.70 వేలు మంజూరు చేసారు. ఏసిలకు రూ.60వేలు కేటాయించారు. గతంలో ఇక్కడకు వెళ్ళాలంటే సరైన మార్గం ఉండేది కాదు. అయితే గత రెండేళ్లలో చక్కటి సిమెంటు రోడ్డును రూ.3కోట్లతో నిర్మించారు. ఈ ప్రాంతం ఎంతో ఆహ్లాదకరంగా మారింది. ఇక్కడే టిటిడిచే రూ.5కోట్లతో నిర్మించిన డార్మెంటరీలున్నాయి. కైలాస సదన్ లో దిగిన భక్తులకు భక్తి భావంతో మనోల్లాసం కల్గిస్తుంది.

**భక్తుల సదుపాయం కోసం . . .:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి వస్తున్న భక్తుల సదుపాయం కోసం తిప్పలు పడుతున్నట్లు నిత్యం విమర్శలు చోటు చేసుకుంటున్నాయి. వారాతంలో రద్దీ పెరుగుతుంది. దాంతో ప్రైవేటు లాడ్జిలు నిలువు దోపిడికి పాల్పడుతున్నారు. దాంతో ఈ సమస్యను గుర్తించిన శాసనసభ్యుడు బియ్యపుమధుసూధనరెడ్డి ఆలస్యం చేయకుండా ప్రారంభోత్సవం చేసి భక్తులకు అందుబాటులోకి తీసుకురావటంలో విజయం సాధించారు. ఏడాదిగా ఇక్కడ గదులు అద్దెకు ఇస్తున్నారు. ప్రతి రోజూ 30నుంచి 40 గదులు ఫుల్ అవుతున్నట్లు దేవస్థానం రికార్డులు చెబుతున్నాయి. అంతేకాక శని ఆదివారాల్లో పూర్తిగానిండుతున్నట్లు రికార్డులున్నాయి. సత్రాలు ప్రారం భించారు. కానీ అక్కడ సదుపాయాలు మెరుగుపరచాల్సి ఉంది.

**రవాణాసదుపాయం కల్పిస్తాం:ఇఓ**



శ్రీకాళహస్తీశ్వరాయం నిర్మించిన 125గదుల సత్రాల కైలాససదన్ , ఇన్సెట్లో ఇఓ సాగర్బాబు

దిశగా సాగటం లేదు. **కైలాససదన్ కథా కమామీషు:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి వస్తున్న భక్తుల సౌకర్యార్థం గత ప్రభుత్వం 2017లో ఇక్కడ వంద గదుల సత్రాలను నిర్మించుటకు తీర్మానించారు. అప్పటి దేవాదాయశాఖ మంత్రి మాణిక్యాల రావు చే భరద్వాజ తీర్థంలో ఆహ్లాద కర వాతావరణంలో సత్రాల నిర్మాణానికి నిర్ణయించారు. అయితే భవనాలకు శంకుస్థాపన చేయటానికి వచ్చిన సమయంలో 125 గదులుగా మార్చారు. అంచనాలను రూ.12కోట్లకు పెంచారు. ఈ భవనాల నిర్మాణం పూర్తి అయి రెండు సంవత్సరాలు దాటింది. అయినా శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చిన భక్తులకు కైలాస్సదన్లో గదులు కేటాయిస్తున్నారు. కానీ అక్కడకు వెళ్ళటానికి ఆటోల వాళ్లు మనిషికి కనీసం రూ.50 డిమాండ్ చేస్తున్నారు. చక్కటి సిమెంటు రోడ్లను నిర్మించారు. విద్యుత్ లైట్లశోభను కల్పించారు. కానీ ఆలయానికి దూరం కావటంతో భక్తులు పడుతున్న తిప్పలను సోమవారం ప్రభాతవార్త ఇఓ కె వి సాగర్బాబు దృష్టికి తీసుకురాగా ఆయన వెంటనే ఎఇఓ సతీష్మాలిక్కు ఇక్కడ గదులు బుక్ చేసిన వారికి సత్రాల వద్దకు చేర్చటానికి ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అలాగే కృష్ణారెడ్డి మండపం వద్ద మరో రిజర్వేషన్ కౌంటర్ ఏర్పాటుకు సంబందించి పరిశీలిస్తామని వివరణ ఇచ్చారు.

# తెలంగాణకు రెండు రోజుల వర్ష సూచన

**హైదరాబాద్, అక్టోబరు 16, ప్రభాతవార్త:** తెలంగాణలో గత కొన్ని రోజులుగా భిన్న వాతావరణం నెలకొంది. పగటి పూట ఉష్ణోగ్రతలు పెరిగిపోతున్నాయి. మరోపక్క ఎక్కపోతతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నైరుతి రుతుపవనాల తిరోగమనం దాదాపు పూర్తికావచ్చిన నేపథ్యంలో వర్షాలు ముఖం చాటేశాయి. ఈ క్రమంలో వాతావరణ శాఖ కీలక సమాచారం అందించింది. రాష్ట్రంలో రెండు రోజుల పాటు అక్కడక్కడా తేలిక పాటి నుండి ఒక మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. రాష్ట్రం వైపు తూర్పు, ఈశాన్య దిశ నుండి గాలులు వీస్తున్నాయని, వీటి ప్రభావంతో వర్షాలు కురిసేవీలుందని తెలిపింది. అయితే భారీ వర్షాలు మాత్రం కురిసే అవకాశాలు లేవని, అక్కడక్కడ జల్లులు పడతాయని పేర్కొంది. కాగా ఈ ఏడాది నైరుతి రుతుపవనాలు ఆలస్యంగా రాగా, జూన్ నెలలో ఆశించిన సాయిలో వర్షాలు కురియ లేదు. జూలై చివరి వారంలో వానలు దంచికొట్టాయి. అగస్టులో పెద్దగా కురవకపోయినా, సెప్టెంబరు నెలలో అడపాదడపా వర్షపాతం రికార్డయింది.

చంద్రబాబు అరెస్టుకు నిరసనగా

## నల్ల బెలూన్స్ ఎగరవేసిన గంటా



విశాఖపట్నం అక్టోబర్ 16, ప్రభాతవార్త

చంద్రబాబు అరెస్టుకు నిరసనగా నల్ల బెలూన్‌ను ఎగరవేసిన మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు అడ్డుకునే ప్రయత్నం చేసిన పోలీసులు సీఎం పర్యటన సందర్భంగా వినతిపత్రం ఇచ్చేందుకు అనుమతి మిగతా 11లో



## కేంద్ర హౌసింగ్ మంత్రితో విజయసాయిరెడ్డి భేటీ'

జగదాంబ, అక్టోబర్ 16, ప్రభాతవార్త

కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల శాఖ మంత్ర హార్దీప్‌సింగ్ పూరీతో న్యూఢిల్లీలో ఆయన కార్యాలయంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ నేత విజయసాయిరెడ్డి సోమవారం మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆంధ్ర ప్రదేశ్‌లో ముఖ్యమంత్రి మిగతా 11లో

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
26
వార్త
మంగళవారం, 17 అక్టోబర్, 2023





# ఐటీ హబ్‌గా విశాఖ

### డిసెంబర్ నాటికి విశాఖకు మకాం -విశాఖను కలలు నగరంగా అభివృద్ధి చేస్తా -ఐటీ హిల్స్‌లో ఇన్ఫోసిస్ కార్యాలయం ప్రారంభం -పరవాడ సెజ్‌లో ఫార్మా యూనిట్ ప్రారంభం : సీఎ జగన్మోహన్ రెడ్డి



విశాఖపట్నం, అక్టోబర్ 16, ప్రభాతవార్త ప్రతినిధి

విశాఖను ప్రముఖ ఐటీ హబ్‌గా మారబోతోందని రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి అన్నారు.హైదరాబాద్, బెంగుళూరు తరహాలో విశాఖ నగరం ఐటీ హబ్‌గా మారనున్న దన్నారు. ఇక్కడ ఎనిమిది యూనివర్శిటీలు, నాలుగు మెడికల్ కాలేజీలు, 14 ఇంజనీరింగ్, 12 డిగ్రీ కళాశాలలు, వీటితోపాటు ఐఐఎం, నేషనల్ లా యూనివర్శిటీ వంటి ప్రతిష్టాత్మకమైన సంస్థలు ఉన్నాయని, ప్రతీ ఏడాది 15వేల ఇంజనీర్లను విశాఖ అందిస్తోంద న్నారు. సోమవారం విశాఖ, అనకాపల్లి జిల్లాలో సీఎం పర్యటిం చారు. ముందుగా రుషికొండ ప్రాంతంలో ఐటీ సెజ్‌లో ఇన్ఫోసిస్ డవలప్‌మెంట్ సెంటర్‌ను, బీచ్ క్లీనింగ్ యంత్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాఖ నగరానికి విశేషమైన సామర్థ్యం ఉందని, హైదరాబాద్,చైన్నై, బెంగుళూరు మాదిరిగా విశాఖలో అపారమైన అవకాశాలు ఉన్నాయన్నారు. ఇవాళ 1000 మందితో ప్రారంభమైన ఇన్ఫోసిస్ రానున్న రోజుల్లో మరింత విస్తరించాలని ఆకాంక్షిస్తున్నానన్నారు. విశాఖ కలలను సాకారం చేసే లక్ష్యంగా నిలుస్తుందన్నారు. భవిష్యత్తులో ప్రభుత్వం సహకారంతో, ఇన్ఫోసిస్‌తో కలిసి విశాఖ ఐటీ రంగంలో బహుముఖ ప్రగతిని సాధిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తంచేశారు. రాష్ట్ర విభజన తర్వాత హైదరాబాద్ తరహా మెట్రో నగరం రాష్ట్రంలో లేదన్నారు. రాష్ట్రంలో అతి పెద్ద నగరమని, పొడవైన సముద్రతీర ప్రాంతం, అంతర్జాతీయ ఎయిర్‌పోర్టు వంటి సౌకర్యాలు ఉన్నాయన్నారు. అయినా, ఐటీ, ఐటీసేవలకు సంబంధించిన విశాఖలో ఏర్పాటు కాలేదన్నారు. వాస్తవానికి ఐటీ కంపెనీలు ఏర్పాటుకు కావాల్సిన సామర్థ్యం విశాఖకు ఉన్నప్పటికీ కంపెనీలన్నీ అప్పటి రాజధాని హైదరాబాద్ నగరంలోనే ఏర్పాటు అయ్యాయన్నారు. ప్రస్తుతం ప్రముఖ సంస్థలు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తున్నాయన్నాయన్నారు. టయర్ వన్ సిటీగా ఎదగడానికి కావాల్సిన అన్ని అర్హతలు, సామర్థ్యం ఈ నగరానికి ఉన్నాయన్నారు. కంపెనీలు ఫోన్ కాల్ చేస్తే, వారికి కావాల్సిన సదుపాయాలన్ని కల్పిస్తామ న్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టే కంపెనీలు కూడా అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పిస్తామని ఆయన ప్రకటించారు. ఇన్ఫోసిస్‌కు అన్ని విధాలుగా మిగతా 11లో





అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం ఏపీ సెజ్‌లో లారస్ ల్యాబ్స్ యూనిట్-2 ఫార్మలేషన్ బ్లాక్‌ను ప్రారంభించన సీఎం జగన్మోహన్ రెడ్డి

## స్పష్టం చేసిన కేంద్ర జీఎస్టీ డిజి లేఖ

### చంద్రబాబుకు 17-ఎ వర్తించదని నిపుణులు స్పష్టీకరణ



జగదాంబ, అక్టోబర్ 16, ప్రభాతవార్త

ఎపి స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌లో జరిగిన అవినీతి కుంభకోణానికి సంబంధించిన 2017లోనే కేసు నమోదు, దర్యాప్తు మొదలయ్యాయని, ఈ విషయమై కేంద్ర జీఎస్టీ డిజి అప్పట్లో రాసిన లేఖ స్పష్టం చేస్తుందని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధానకార్యదర్శి విజయసాయిరెడ్డి చెప్పారు. సోషల్ మీడియావేదికగా ఆయన సోమవారం ఈ విషయంపై స్పందించారు. అవినీతివిషయమై అప్పట్లో రాష్ట్రానికి సమాచారం ఇచ్చినా, అధికారంలో ఉన్న టిడిపి కేసును తొక్కి పెట్టిందని అన్నారు. పాతకేసులకుపాత చట్టమే వర్తిస్తుందని నిపుణులు చెబుతున్నారని, అలాగే చంద్రబాబుకు 17-ఎ వర్తించదన నిపుణులు స్పష్టం చేసినట్టు ఆయన తెలిపారు.

**రాష్ట్రంలో పెట్టుబడుల పరుగులు...**

ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పాలనతో మిగతా 11లో

## బీచ్ క్లీనింగ్ మిషన్ వాహనాలను ప్రారంభించిన సీఎం జగన్



విశాఖపట్నం, అక్టోబర్ 16, ప్రభాతవార్త ప్రతినిధి

మహానగరంలో బీచ్‌లను పరిశుభ్రపరచడానికి ఆధునికతతో కూడిన సాంకేతిక పరమైన బీచ్ క్లీనింగ్ వాహనాలు నగర సుందరీకరణకు చాలా అవసరమని సీఎం జగన్మోహన్ రెడ్డి చెప్పారు. సోమవారం ఆయన మధురవాడ ఐటీ సెజ్ హిల్-3 లో 13 కోట్ల రూపాయల వ్యయంతో మిగతా 11లో

## జగన్‌రెడ్డి పార్టీకి నూకలు చెల్లిపోయాయి

### మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు



11లో

## ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తాను

### నియోజకవర్గం ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటాను -పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్





11లో





సీఎం జగన్మోహన్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి స్వాగతం పలుకుతున్న వైకాపా శ్రేణులు

ఆరోగ్య వంతమైన సమాజమే

## జగనన్న ప్రభుత్వం లక్ష్యం : మంత్రి విడదల రజని



11లో

# నాణ్యతాలోపం-తాసిల్దార్‌కార్యాలయానికి బీటలు!!

## మరోరెండురోజుల్లో ప్రారంభంకానున్న తాసితల్దార్ కార్యాలయం!!

## బీటలు కనిపించకుండా కుస్తీలుపడుతున్న కాంట్రాక్టర్!!



పాయకరావుపేట, అక్టోబర్ 16 ప్రభాతవార్త

పైన పటారం,,లోనలోటారం అనేసామెత అనకాపల్లిజిల్లా పాయకరావు పేటలో నూతనంగా నిర్మిస్తున్న తాసిల్థార్ కార్యాలయానికి వర్తిస్తుంది. పూర్తినాణ్యతా లోపంతో నిర్మిస్తున్నం దువల్లే ఈబిల్డింగ్ ప్రారంభోత్సవం కాకముందే బీటలు వారింది. ఒకటి రెండు చోట్లకాదు బిల్డింగ్ కోసం కేటాయించిన 6గదుల్లోనూ ఇదేపరిస్థితి నెలకొంది. బీటలు ఉన్నచోట బీటలు కనిపించకుండా ఏదో అతుకుతున్నారు. అయినా బీటలు అతుకుల్లో నుంచి బయటకు కనిపిస్తున్నాయి. మే5వతేదీ 2018వ సంవత్సరంలో అప్పటి ఎమ్మెల్యే వంగలపూడి అనిత ఈబిల్డింగ్ నిర్మాణానికి శంఖుస్థాపనచేసారు. గృహనిర్మాణశాఖకు ఈబిల్డింగ్ నిర్మాణ బాధ్యతలు అప్పగించారు. అయితే గృహనిర్మాణశాఖ ఈబిల్డింగ్ నిర్మాణంలో జాప్యం చేయడంతో రెవెన్యూసిబ్బంది ఆఫీసులేక పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని స్థానిక వైసిపి ప్రజాప్రతినిదులు రెవెన్యూఅధికారులు రిక్వెస్టుతో ఇచ్చిన ప్రతిపాదనలు మేరకు డెక్కన్‌ఫైన్‌కెమికల్స్ యాజమాన్యం ఈబిల్డింగ్ నిర్మించి ఇచ్చేందుకు అంగీకరించింది. 90లక్షలరుపాయలు వ్యయంతో డెక్కన్ సామాజిక నిధులతో నిర్మాణ పనులు చేపట్టింది. బిల్డింగ్ నిర్మాణవిషయంలో క్వాలిటీగా వ్యవహరించే డెక్కన్‌ఫైన్ కెమికల్స్ ఈబిల్డింగ్ నిర్మాణ విషయంలో పట్టించుకోలేదని అందకే తాసిల్థార్ కార్యాలయం నాణ్యతాలోపం కొట్టివచ్చినట్లు కనిపిస్తోందని విమర్శలు వస్తున్నాయి.

# అమ్మవారిని దర్శించుకున్న రాష్ట్రటిడిపి మహిళాఅధ్యక్షురాలు వంగలపూడిఅనిత

పాయకరావుపేట, అక్టోబర్ 16 ప్రభాతవార్త



పాయకరావుపేట పట్టణ దుర్గాకోలనీలో ఎంపీటీసీ రమాకుమారి ఆప్రాంతభక్తులు ఏర్పాటుచేసిన అమ్మవారి విగ్రహాన్ని టిడిపిరాష్ట్రమహిళా అధ్యక్షురాలు వంగలపూడిఅనిత సోమవారం దర్శించుకున్నారు. ఈసంధర్భంగా ప్రతిఒక్కరికీ అమ్మవారి ఆశీస్సులు ఉండాలని భక్తులను ఉద్దేశించి అనిత పేర్కొన్నారు. అంతకుముందు నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా రెండోరోజు భక్తులు బోనాలతో దుర్గాకోలనీ అంతా ఊరేగారు. అనంతరం పంచామృతాలతో అమ్మవారికి అభిషేకం చేసారు. భక్తులంతా పసుపుచీరలు ధరించి ఒకయూనిఫారంగా బోనాలతో ఊరేగింపు చేయడం పలువురిని ఆకర్షించింది. గతకొద్ది సంవత్సరాలుగా ఇక్కడ అమ్మవారిని ఏర్పాటుచేసినప్పటికీ బోనాలతో ఊరేగించడం ఇదే ప్రథమం అని ఎంపిటిసి రమాకుమారి అన్నారు. ఈకార్యక్రమంలో పట్టణటిడిపిశాఖ అధ్యక్షులు పెదిరెడ్డిశ్రీను, పల్లావిలియంకేరి, జూరెడ్డిప్రసాద్, పెదిరెడ్డిపండు, సిహెచ్‌పేరరాజు, బొందుకాశీవిశ్వనాద్, కొప్పిశెట్టి వెంకటేష్, ఆకేటిశాంతి, పెన్నింటిసూరిబాబు, కీర్తిసీతారాం, మలిపెద్దివెంకటరమణ, కట్టాశ్రీను, చెంచలపుపద్దూ, గంపలచినరాజు, దుర్గాప్రసాద్, ఏడిదఎసురేష్, దుర్గ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా మోర్చా ఉత్తరాంధ్ర ఇంచార్జ్‌గా కట్టా పద్మ నియామకం

గాజువాక అక్టోబర్16,ప్రభాతవార్త



మహిళా మోర్చా ఉత్తరాంధ్ర ఇంచార్జ్ గా కట్టా పద్మ నియమితులయ్యారు. ఈ మేరకు సోమవారం రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు నిర్మలా కిషోర్ ఉత్తర్వులు జారీచేసినట్లు కట్టా పద్మ తెలిపారు. గాజువాక శ్రీనగర్ విశ్వేశ్వరయ్యకాలనీలో నివాసం ఉంటున్న కట్టా పద్మ నియామకం పట్ల పార్టీ శ్రేణులు, అభిమానులు, స్నేహితులు, బంధువులు హర్షం వ్యక్తంచేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కట్టా పద్మా మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకంతో పార్టీ అధిష్ఠానం పదవీ బాద్యతలను అప్పజెప్పిందని, దీంతో మరింత బాధ్యత పెరిగిందని అన్నారు. పార్టీ బలోపేతానికి, విజయానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. ఈ పదవి తనకు వచ్చేందుకు కృషిచేసిన గాజువాక బిజెపి కన్వీనర్ కర్ణంరెడ్డి నరశింగరావుకు, అలాగే పార్టీ పెద్దలకు ప్రత్యేక ధన్యవాదాలని అన్నారు.

# పార్వతిదేవి అలంకరణలో శ్రీకన్యకాపరమేశ్వరి అమ్మవారు



గాజువాక అక్టోబర్16,ప్రభాతవార్త

గాజువాక ఆర్య సంఘం, దసరా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో దసరా ఉత్సవాలు ఆదివారం నుంచి అత్యంత వైభవంగా ప్రారంభమైయ్యాయి. ఇందులో భాగంగా సోమవారం అమ్మవారు పార్వతిదేవి అలంకరణతో భక్తులకు దర్శనమిచ్చారు. వేద పండితుల మంత్రో చ్ఛరణతో ఉదయంనుంచే అమ్మవారికి నిర్వహించే ప్రత్యేక పూజా కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకొని ప్రసాదాలను స్వీకరించారు. ఈ సంధర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు మాట్లాడుతూ దసరా నవరాత్రులు సంధర్భంగా ఒక్కొక్క రోజు ఒక్కొక్క అవతారంతో అమ్మవారు దర్శనమిస్తారని తెలిపారు. అమ్మవారికి ప్రతీ రోజు ప్రత్యేక పూజలు, కుంకుమ పూజలు వైభవంగా నిర్వహిస్తామని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకోని అమ్మవారి కృపకు పాత్రులకావాలని కోరారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కల్గకుండా ప్రత్యే ఏర్పాట్లు చేసామని తెలిపారు. 9రోజులు పాటు ఉత్సవాలు కొనసాగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యసంఘం ప్రతినిధులు, ఉత్సవకమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# మాధవమ్మా..బాగున్నావా తల్లీ..!

## ఎంపి గొడ్డేటిమాధవిని ఆప్యాయంగా పలకరించిన సిఎంజగన్

కొయ్యూరు, అక్టోబర్16, ప్రభాతవార్త



'మాధవమ్మా.. బాగున్నావా తల్లీ'.. అంటూ అరకుఎంపి గొడ్డేటిమాధవిని స్వయానా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆప్యాయంగా పలకరించిన అరుదైన సంఘటన సోమవారం విశాఖపట్నం విమానాశ్రయంలో చోటుచేసుకుంది. ఉమ్మడివిశాఖ పట్నంజిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాల శంఖుస్థాపనకు సోమవారం విశాఖపట్నం విచ్చేసిన సిఎజగన్‌ను విమానాశ్రయంలో అరకుఎంపి గొడ్డేటిమాధవి మర్యాదపూర్వకంగా కలుసుకునేందుకు వెళ్లారు. ఈ సమయంలో సిఎంజగన్‌ను పుష్పగుచ్చం అందించి ఆహ్వానించిన అరకుఎంపి మాధవిని ఉద్దేశించి సిఎంజగన్ ఆప్యాయంగా పలకరించడం అక్కడ ఉన్నవారిని విస్మయానికి గురిచేసింది. కాగా ఈ సమయంలో అరకుపార్లమెంటు సమస్యలను గొడ్డేటిమాధవి ప్రస్తావించగా, అందుకు సిఎంజగన్ సానుకూలంగా స్పందించినట్టు ఎంపి కార్యాలయవర్గాలు ఒకప్రకటనలో తెలియచేసారు.

# చంద్రబాబు అరెస్టుదుర్మార్గం..తప్పదు పర్యవసానం!

## కొమ్మిక 'బాబుతో నేను' కార్యక్రమంలో మండల టిడిపినేతలు




కొయ్యూరు, అక్టోబర్16, ప్రభాతవార్త

చంద్రబాబు అరెస్టు ముమ్మాటికీ దుర్మార్గ చర్యఅనీ, అధికారవైసిపి తగిన పర్యవసానం ఎదుర్కోకతప్పదని టిడిపిమండల ప్రధానకార్య దర్శి తోటదొరబాబు హెచ్చరించారు. సోమవారం మండలంలోని కొమ్మిక పంచాయి తీలోని తుమ్మలబంద, బొర్రంపేట గ్రామాల్లో పాడేరుమాజీఎమ్మెల్యే గిడ్డిఈశ్వరి ఆదేశాలమేరకు టిడిపి మండలప్రధానకార్యదర్శి తోటదొరబాబు, క్లస్టర్3 ఇన్‌ఛార్జి వనగలస్వామినాయుడు, యూనిట్ ఇన్‌ఛార్జి గాలిచిన్నారావు సంయుక్త ఆధ్వర్యంలో 'బాబుతో నేను' కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్భంగా ప్రజలతో మమేకమై 'భవిష్యత్ గ్యారంటీ, బాబు షూరిటి' పత్రాల నమోదుకార్యక్రమాన్ని నిర్వహించారు. అంతేగాక అక్రమకేసులు బనాయించి టిడిపిఅధినేత చంద్రబాబును అధికారపార్టీ ఎలా ఇబ్బంది పెడుతున్నారనేది? ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో నియోజకవర్గ మహిళాకార్యదర్శి ఏలూరిరత్నం, ఎస్టీసెల్ మండలకార్యదర్శి జంపావెంకటరమణ, బిసిసెల్ మండలాధ్యక్షులు పక్కుర్తికృష్ణ, టిఎన్ఎస్‌ఫ్ ప్రధాన కార్యదర్శి బూదరాళ్లపండు, స్థానిక సీనియర్‌కార్యకర్తలు లోచలరాంబాబు, మహిళలు పాల్గొన్నారు.

# 19న వంపూరుగంగులయ్య కొయ్యూరు రాక..!

## క్రియాశీలసభ్యత్వ కిట్లుపంపిణీ-జనసేననేతలు బుజ్జిబాబు,లక్ష్మణ్



కొయ్యూరు, అక్టోబర్16, ప్రభాతవార్త

ఈనెల19న పాడేరు నియోజకవర్గ జనసేనపార్టీ ఇన్‌ఛార్జి వంపూరుగంగులయ్య మండలానికి విచ్చేయ నున్నట్టు మండలజనసేననేతలు మండలపార్టీఅధ్యక్షుడు గూడెంలక్ష్మణ్ బూత్‌కమిటి చైర్మన్ సాగినబుజ్జిబాబు తదితరులు సోమవారం ఒకప్రకటనలో తెలిపారు. మండలంలోని రాజేంద్రపాలెంలో నిర్వహించే కార్యక్రమంలో పాల్గొననున్న గంగులయ్య క్రియాశీలసభ్యత్వ కిట్లు, ఇన్సూరెన్సు బాండ్లు అందించనున్నట్టు వారు వివరించారు. ఈ కార్యక్రమానికి మండలంలోని కొత్తగా ఏర్పాటుచేసిన బూత్‌ఏజంట్లు, బూత్‌కన్వీనర్లు, పవన్‌కళ్యాణ్ అభిమానులు విధిగా హాజరుకావాలని వారు కోరారు. కాగా రానున్న సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా పార్టీబలోపేతానికి చేపట్టాల్సిన కార్యక్రమాలగూర్చి ఈ కార్యక్రమంలో చర్చించనున్నట్టు వారు వివరించారు.

# శతకంపట్టు శ్రీకనకదుర్గఅమ్మవారి దసరా ఉత్సవాలు



నక్కపల్లి, అక్టోబర్ 16 ప్రభాతవార్త

అనకాపల్లి గవరపాలెంలో ప్రసిద్ధిచెందిన శతకంపట్టు శ్రీకనకదుర్గఅమ్మవారి దసరా ఉత్సవాలలో భాగంగా సోమవారం ఆలయప్రధాన అర్చకులు భోగాపురపు వెంకటరమణ ఆధ్వర్యంలో అమ్మవారి కుంకుమపూజలు, హోమాలు ప్రత్యేక అలంకరణ చేసారు. అమ్మవారికి ప్రతిరోజూ అలంకరణ ఉదయగిరి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో అవతారాలు అలంకరణ చేసారు. రెండవరోజు అమ్మవారిని శ్రీబాలాత్రిపురసు ందరిగా అవతారంలో భక్తులకు దర్శించుకున్నారు. ఈనవరాత్రి అన్నిరోజులూ భవానీమాలధారణ భక్తులకు మాజీశాసనసభ్యులు పీలాగోవిందసత్యనారాయణ ఆర్ధికసహకారంతో అన్నసమారాధన నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆలయవ్యవస్థాపకులు పివిరమణ, ఆలయనిర్వాహకులు కాండ్రేగుల నాయుడు, చైర్మన్ కర్రిసన్యాశినాయుడు, శ్రీనూకాంబికదేవస్థానం చైర్మన్ కొణతాల మురళీకృష్ణ, పొలిమేర శ్రీను, బుద్ధసంతోష్, ఆళ్ళమధు, ఉత్సవకమిటీసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకామాక్షీ ఆలయంలో దసరానవరాత్రి మహోత్సవాలు

నక్కపల్లి, అక్టోబర్ 16 ప్రభాతవార్త



గవరపాలెంలో కొలువై ఉన్న శ్రీకామాక్షీ ఆలయంలో దసరానవరాత్రి మహోత్సవాలలోభాగంగా సోమవారం ఆలయమండపంలో అమ్మవారిఉత్సవ విగ్రహానికి అలంకరణ కుంకుమపూజలు నిర్వహించారు. అమ్మవారు భక్తులకు గాయత్రీదేవిగా దర్శనమిచ్చారు. ఈకార్యక్రమంలో ఉత్సవకమిటీచైర్మన్ కోటిపల్లిశ్రీను, విశ్వబ్రాహ్మణసంఘం జిల్లాఅధ్యక్షులు ముత్తుర్తిగంగారావు, వైస్‌చైర్మన్ శొంఠ్యాణసతీష్, కోశాధికారి తణుకురవి, పట్టణ సంఘం అధ్యక్షులు కోటిపల్లిజేజుబాబు, కార్యదర్శి కొమ్మోజిరాజు, కోశాధికారి పొన్నాడవెంకటనర్సింహ,ఆచారిపెదబాబు, కుమార్, విశ్వబ్రాహ్మణసంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీవాసవీ కంచికామేశ్వరి సవరణ త్రిమహోత్సవాలు



నక్కపల్లి, అక్టోబర్ 16 ప్రభాతవార్త

శ్రీకన్యకాపరమేశ్వరి దేవస్థానం సంఘంలో శ్రీవాసవీ కంచికామేశ్వరి సవరణ త్రిమహోత్సవాలలో భాగంగా సోమవారం అమ్మవారికి శ్రీచక్ర అభిషేకాలు నక్షత్రహారతి కుంకుమ పూజలు అమ్మవారికి అలంకరణ చేసారు. శ్రీవాసవీప్రార్ధన గీతమహిళాసమాజం వారిచే అంబికా విజయం పారాయణం, శ్రీలలితాసహస్రనామపారాయణం జరిగింది. శ్రీఅమ్మవారి మంగళవాయిద్యాలతో బేడాసేవ ఆలయబేడ మండపంలో జరిగింది. శ్రీవాసవీమాతభక్తులకు శ్రీసరస్వతీదేవి అలంకరణలో దర్శనమి చ్చారు. మండపంలో జక్కులసురేష్‌కుమార్ శిష్యబృందంచే కూచిపూడి జానపద నృత్యప్రదర్శన భక్తులను ఎంతగానో ఆకట్టుకుంది. ఈపూజాకార్యక్రమంలో పాల్గొన్న ఆలయ అధ్యక్షులు బిల్లపాటి కృష్ణకుమార్, కార్యదర్శి కొరుపోలు జగదీశ్వరరావు, కోశాధికారి శ్రీధరాల సోమరాజు, ఉత్సవకమిటీచైర్మన్ పుప్పలశ్రీనివాసరావు, కమిటీసభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీనూకాంబికా అమ్మవారిదేవస్థానంలో శరన్నవరాత్రులు

నక్కపల్లి, అక్టోబర్ 16 ప్రభాతవార్త

ఉత్తరాంధ్రా ఇలవేల్పు ప్రము ఖపుణ్యక్షేత్రం శ్రీనూకాంబికా అమ్మవారి దేవస్థానంలో శరన్నవ రాత్రులు ఉత్సవాలలో భాగంగా సోమవారం బాలాలయంలో రుద్రా భిషేకం, హోమం, దీపాలంక రణసేవ, భక్తులు అమ్మవారికి కుంకు మార్చన చేసారు. దసరానవరాత్రులు ఉచితఅన్నదాన విరాళాలు దాతలు పిల్లాసూర్యజనార్ధన్‌రావు, విజయలక్ష్మి దంపతులు, కర్రిఅప్పారావు, లలిలాశివజ్యోతిదంపతుల సహకారంతో అన్నసమా రాధనను దేవస్థానం చైర్మన్ కొణతాల మురళీకృష్ణ ప్రారంభించారు. ఈకార్యక్రమంలో ఆలయ ఈవో బండారుప్రసాద్, ధర్మకర్తలు బుద్దనర్సింగరాజు, పీలాలక్ష్మిశ్రీనివాసరావు, ఆడారి ఉమాశ్రీనివాసరావు, గొల్లవిల్లి నర్సింగరావు, కొండూరు రవీంద్రనాద్, పాయుఅనురాధసన్నిబాబు, కంటపల్లిశోభారాణి వెంకటరావు, మల్లవరపు ఈశ్వరరావు, యనమండ్రశ్రీనివాసు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ డైరీ నిధులతో గ్రావెల్ రోడ్డు కు శంకుస్థాపన

కశింకోట,అక్టోబర్ 16 ప్రభాతవార్త



కశింకోట మండలంలోని జమ్మాదులపాలెం గ్రామంలో మంత్రివర్యులు గుడివాడ అమర్నాథ్ ఆదేశాల మేరకు, విశాఖ డైరీ చైర్మేన్ ఆడారి ఆనంద్ కుమార్ ఆశీస్సులతో,డైరీ డైరెక్టర్ మలసాల రమణరావు ఆద్వర్యంలో,విశాఖ డైరీ నిధులతో గ్రావెల్ రోడ్డు పనులను,సోమవారం ఎంపీపీ కలగా లక్ష్మి గున్నయ్యనాయుడు,మాజీ ఆర్.ఈ.సీ.ఎస్ వైస్ చైర్మెన్ గొల్లవిల్లి శ్రీనివాసరావు చేతుల మీదుగా శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు.పాల సంఘం అధ్యక్షులు పరవాడ రాము అధ్యక్షత జరిగిన,ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ కరక సోమినాయుడు,గ్రామ సర్పంచ్ కరక రాజ్యలక్ష్మి శేషు,ఎంపీటీసి సభ్యులు లక్ష్మిరాజు,మాజీ సర్పంచ్ పరవాడ వరాలమ్మ, మాజీ ఉపసర్పంచ్ ఒమ్మి గంగు నాయుడు,మాజీ స్కూల్ కమిటీ చైర్మెన్,పాల సంఘం డైరెక్టర్ ఆంద్రనర్సింగరావు,నాగభూషణం,బొద్దపు రాము,పాల సంఘం సభ్యులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.


# కశింకోటలో న్యాయానికి సంకెళ్లు

కశింకోట,అక్టోబర్ 16 ప్రభాతవార్త



మండల కేంద్రమైన కశింకోటలోని ఆదివారం రాత్రి మాజీ వైస్ ఎంపీపీ తెలుగుదేశం నాయకులు వేగి గోపి ఆద్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా న్యాయానికి సంకెళ్లు కార్యక్రమం నిర్వహించారు.నాయకులు కార్యకర్తలు చేతులకు సంకెళ్లు వేసుకొని నిరసన తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు పెంటకోట రామ కాండ్రేగుల సతాష్ ఆడారి నర్సింగరావు వేగి వెంకటరావు,వేగి రామరాజు,బత్తిన వీరభద్రరావు తదితరులు పాల్గొన్నారు.

# బాల్యవివాహాల రహిత ఆంధ్రప్రదేశ్ కొరకు మండలం మహిళలు ప్రతిజ్ఞ



కశింకోట,అక్టోబర్ 16 ప్రభాతవార్త

మండల కేంద్రమైన మండల మహిళా సమైక్య లో సర్ప్ సంస్థ పేదరిక నిర్మూలన సంస్థ ఆద్వర్యంలో బాల్యావివాహాల రహిత ఆంద్ర ప్రదేశ్ మహిళా సమైఖ్య సభ్యులు ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాల్యవివహాల వలన దుష్పరిణామాలు జరుగుతాయని తెలిపారు.అమ్మాయికి 18 సంవత్సరాలు అబ్బాయిలకి 21 సంవత్సరాలు నిండకుండా వివాహాలు చేయరాదని బాల్యవివాహాల్లో పాల్గొనకూడదని కుటుంబంలో అమ్మాయి పట్ల వివక్షత చూపనని తదితర అంశాలతో ప్రతిజ్ఞ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల మహిళా సమైక్య అధ్యక్షులు వ్యాపాడ లక్ష్మి ఏపిఎం శ్రీనివాసరావు సీసీలు వీఏవోలు పాల్గొన్నారు.

# 13వ వార్డులో జగనన్న ఆరోగ్య సురక్ష



ఆరిలోవ, అక్టోబర్ 16, ప్రభాతవార్త

ప్రతి పేదవాడికి మెరుగైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ద్వారా ప్రతి వార్డులో శిబిరాలు ఏర్పాటు చేస్తునట్లు జోనల్ కమిషనర్ కనకమహాలక్ష్మి అన్నారు. ఈ మేరకు సోమవారం స్థానిక 13వ వార్డు ఆరిలోవ ఆఖరి బస్టాండ్ వద్ద ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో జోనల్ కమిషనర్‌తో పాటు వార్డు కార్పొరేటర్ కెల్ల సునీత సత్యనారాయణ పాల్గొని జగనన్న ఆర్యోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్, కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రజల సంపూర్ణ ఆరోగ్యమే ముఖ్యమం త్రి జగన్మోహన్‌రెడ్డి లక్ష్యమని, రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి అత్యుత్తమ వైద్యం అందించడానికి ఏర్పాటు చేసిన కార్యక్రమం జగనన్న ఆరోగ్య సురక్ష అని ప్రజలకు సూచించారు. ప్రతి వార్డులో గడపగడపకు వెళ్ళి ఆరోగ్య శాఖ సిబ్బంది సర్వే నిర్వహించి వారి సమస్యలు తెలుసుకొని వాటిని పరిష్కరించడమే ధ్యేయమన్నారు. ఈ శిబిరంలో వైద్య పరీక్షలు నిర్వహించి తగిన మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డి పి ఆర్ ఓ ప్రసాద్, యూపీహెచ్సీ డాక్టర్ సుమన్, జీవియంసీ అధికారులు, సచివాలయం సిబ్బంది, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గాయిత్రీదేవి అవతారంలో పూజలను అందుకున్న దుర్గాదేవి

రాజవొమ్మంగి, అక్టోబరు 16, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడ వరం డివిజన్ రాజవొమ్మంగి మండలం లో గల అన్ని గ్రామాల్లో దేవీశరన్నవరా త్రులు పూజలు జరుగుతున్నాయి. సోమవారం అమ్మవారు గాయిత్రీదేవి అవతారంలో భక్తులు పూజలను చేసారు. గాయిత్రీదేవి పంచముఖవర్ణిత అవతారం కావడంతో ఐదురకాల పువ్వులు, కేసరి, పులిహోర నైవేద్యంగా పెట్టి పూజలను చేయడం జరిగింది. గాయిత్రీదేవిని వేదామాతగా కొలుస్తారు. వేదాలను అమ్మవారి వద్ద ఉంచి ఈరోజు పూజలను నిర్వహిస్తారు. మండలంలో శరభవరం, రాజవొమ్మంగి, దూసరపాము, కిర్రాబు, లబ్బర్తి, తంటికొండ, గింజర్తి, వట్టిగడ్డ, జెడ్డంగి, చెరుకుంపాలెం, ఉర్లాకులపాడు, వైకుంఠపురం, ఎబికాలనీ, చికిలింత తోబాటు పలుగ్రామాల్లో ఉన్న దుర్గాదేవి ఆలయాల్లో విజయదశమి పూజలు జరుగుతున్నాయి. భక్తులు ఉదయం నుండే ఆలయాల వద్ధ బారులు తీరుతున్నారు. భవానీ నామనస్మరణతో ఆలయాలు మారు మ్రోగుతున్నాయి.

# అందకార సమస్య లేకుండా విద్యుత్ దీపాలు ఏర్పాట్లు

## సర్పంచ్ సవిరాల చంద్రుడు



రాజవొమ్మంగి, అక్టోబరు 16, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం గడుఓకుర్తి పంచాయతీలో రాత్రి వేళల్లో ప్రజలకు అందకార సమస్య రాకుండా విద్యుత్ ఎల్ఇడి దీపాలను ఏర్పాటు చేస్తున్నట్లు సర్పంచ్ సవిరాల చంద్రుడు అన్నారు.తరుచుగా ఎల్ఇడి లైట్లు సమస్య ఏర్పడుతున్నాయన్నారు. మరలా వాటి స్థానంలో కొత్త లైట్లు వేయడం జరుగుతుందన్నారు. గడుఓకుర్తి, చీడిపాలెం, బూసిలిపాలెం, బోనంగిపాలెం, గొబ్బిలమడుగు, దోనెలపాలెం గ్రామాల్లో 90 ఎల్ఇడి లైట్లు వేసే కార్యక్రమం కొనసాగుతుందన్నారు. అన్ని గ్రామాలు అటవీ ప్రాంతాలకు దగ్గరగా ఉన్నాయని, రాత్రివేళల్లో అడవిజంతువులు, విషసర్పాలు గ్రామాల్లోకి వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్న రీత్యా ఎప్పటికప్పుడు విద్యుత్ వెలుగులు అత్యవసరమని గుర్తించి సమస్య వచ్చిన వెంటనే ఏర్పాటు చేయిస్తున్నట్లు సర్పంచ్ చంద్రుడు వెల్లడించారు.

# గ్రామాలు సంపూర్ణ అరోగ్యమే ప్రభుత్వం లక్ష్యం -ఎంపిపి



మాకవరపాలెం అక్టోబరు 16 ప్రభాతవార్త ః

గ్రామాల్లో సంపూర్ణ అరోగ్యంతో ప్రతీ కుటుం బం ఉండాలన్నదే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని ఎంపిపి రుత్తల సత్యన్నారాయణ అన్నారు. ఈమేరకు సోమవారం మండలంలోని రాచపల్లి సచివాలయ పరిదిలో జగనన్న అరోగ్య సురక్ష కార్యక్రమం జరిగింది. జెడ్పీటిసి సభ్యులు పెట్ల సత్యవేణి వైసిపి నాయకులు పెట్ల బద్రాచలం పెట్ల దొరబాబు అధ్వర్యంలో తహశీల్ధార్ ప్రసాద్‌రావు సారధ్యంలో అరోగ్యసురక్షా కార్యక్రమం జరిగింది.కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విచ్చేసిన ఎంపిపి ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి ప్రతీ ఒక్కరికి అన్ని రకాల వ్యాధులకు అరోగ్యసురక్షా కార్యక్రమంలో ఉచితంగా పరీక్షలు చేయిచండంతో పాటు వారికి అయ్యే పూర్తి ఖర్చులు ప్రభుత్వం భరించే విధంగా అరోగ్యకార్యక్రమం రూపకల్పన చేయడం జరిగిందన్నారు. దీనిలో భాగంగానే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అరోగ్యసురక్షా కార్యక్రమం చేపట్టి ప్రత్యేక వైద్యనిపుణులను సైతం గ్రామాలకు తీసుకువచ్చి మెరుగైన వైద్ యం ప్రజలకు అందజేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో భాగంగా మండల విధ్యాశాఖ అధికారి మూర్తి సురక్ష కార్యక్రమా నికి వచ్చిన ప్రజలు ఉద్యోగులు ఉపాధ్యాయులు విధ్యార్ధులు ప్రజాప్రతినిధులచే ప్రతిజ్ఞ చేయించారు. భాల్యవివాహరహిత గ్రామంగా చేయడంలో ప్రతీ ఒక్కరూ భాధ్యత తీసుకుంటామని ప్రతిజ్ఞ చేయిం చారు. ఈసందర్భంగా ఎంఇఓ మూర్తి మాట్లాడుతూ బాల్యవివాహాలు వలన కలిగే అనర్ధాలను గూర్చి వివరిస్తూ చట్టప్రకారం నేరమన్న విషయం ప్రతీ ఒక్కరూ గుర్తించాలన్నారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ ఆద్వర్యంలో ఏర్పాటుచేసిన షౌష్టికాహార స్థాల్ ప్రత్యే అకర్షణగా నిలిచాయి. సురక్షా కార్యక్రమంలో పిహెచ్‌సి వైద్యులు శ్రీవిధ్యతోపాటు విశాఖపట్నం నుంచి స్త్రీవైద్ య నిపుణులు కంటి వైద్యనిపుణులు ప్రజలకు అరోగ్య సేవలు అందజేసారు. కార్యక్రమంలో వైసిపి పార్టీ అధ్యక్షులు రుత్తలశ్రీనివాసు పంచాయితీ విస్తరణాధికారి సీతామహలక్ష్మి వైస్.ఎంపిపి తుల్లిరాజారావు సిహెచ్‌ఓరమేష్ పిఎసిఎస్ అధ్యక్షులు పాసెపునాగేశ్వరరావు వైసిపి నాయకులు చిటికిలరమణ బొడ్డుగోవిందరావు రుత్తల రాజుబాబు(నాయుడు) పంచాయితీ కార్యదర్శి జ్యోతిరాణి విఅర్ఓ సింహాద్రి అధిక సంఖ్యలో ప్రజలు పాల్గోన్నారు.

# ప్రజా సంక్షేమమే జగనన్న లక్ష్యం

## 13వ వార్డు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో..





## ఎంవీవీ సత్యనారాయణ

ఆరిలోవ, అక్టోబర్ 16, ప్రభాతవార్త

ప్రజా సంక్షేమమే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి లక్ష్యమని విశాఖ పార్లమెంట్ సభ్యులు, తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త ఎంవీవీ సత్యనారాయణ అన్నారు. ఈ మేరకు సోమవారం స్థానిక 13వ వార్డు ఆరిలోవలో వార్డు కార్పొరేటర్ కెల్ల సునీతసత్యనారాయణ ఆధ్వర్యంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంవీవీ సత్యనారాయణ హాజరయ్యారు. అనంతరం ప్రతి గడపకు వెళ్ళి ప్రజలు కష్టాలు తెలుసుకొని వాటిని పరిష్కారించే దిశగా చర్యలు చేపట్టారు. ఇప్పటి వరకు ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ ఫలాలను వివరిస్తూ - ప్రజల సమస్యలు తెలుసుకుంటూ వార్డులో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళులా ముందుకు సాగుతున్నారని, ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టిన నాటి నుండి నేటి వరకు ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నారన్నారు. అదే విధంగా రానున్న ఎన్నికలలో మరల మన రాష్ట్ర ముఖ్యమంత్రిగా జగన్మోహన్‌రెడ్డిని చేసుకొనుటకు ప్రతి ఒక్కరూ వైసీపీ ప్రభుత్వాన్ని గెలిపించే దిశగా అండగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు కె.శిరిషా, బి. వెంకట్‌రెడ్డి, దుర్గారావు, శ్రీను, గోవింద్, భాస్కర్, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి చొరవతో ఉత్తరాంధ్రకు మహర్ధశ


## -గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి

గాజువాక అక్టోబర్16,ప్రభాతవార్త

ఆంధ్రరాష్ట్ర అభివృద్ధి, సంక్షేమంతో పాటు అన్నిరంగాలలో వెనుకబడిఉన్న ఉత్తరాంధ్రను అభివృద్ధి పథంలో నడిపేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్న సీఎం జగన్మోహన్‌రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలని, ముఖ్యమంత్రి చొరవతో ఉత్తరాంధ్రకు మహర్ధశ పట్టనున్నదని గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి అన్నారు. సోమవారం పలు కార్యక్రమాల ప్రారంభోత్సవానికి విశాఖకు విచ్చేసిన ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ని గాజువాక ఎమ్మెల్యే తిప్పలనాగిరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసారు. ముఖ్యమంత్రి జగన్ దృష్టికి గాజువాకలోని పలు సమస్యలను తీసుకెళ్ళారు. ఇప్పటికే గాజువాకలో ఎన్నో ఏళ్ళుగా ఉన్న దీర్ఘ కాలిక సమస్యల పరిస్కారానికి మార్గం చూపారని, మరింత అభివృద్ధికి సహాయ సహకారాలు అందించాలని కోరారు. విశాఖ ఉక్కుపరిశ్రమ సమస్యను పరిస్కరించి, ఉక్కు కార్మికుల కళ్ళల్లో వెలుగులు నింపాలని కోరారు. గాజువాకలోని పలు మౌళిక సదుపాయాల కల్పనకు మరింత సహాయ సహకారాలను అందించాలని కోరారు. ఇప్పటికే గాజువాక అభివృద్ధికి సహాయ సహకారాలను అందించారని వారికి గాజువాక ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలని అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సానుకూలంగా స్పందించారని తప్పకుండా సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే నాగిరెడ్డి తెలిపారు.

# పరవాడ మండలం పర్యటనలో సీఎంకి సమస్యలు విన్నవించుకున్న బాధితులు

అనకాపల్లి , అక్టోబర్ 16, ప్రభాతవార్త



అనకాపల్లి జిల్లా పరవాడ మండలం పర్యటనలో ముఖ్యమంత్రికి సమస్యలను విన్నవించుకున్న బాధితులు వారి సమస్యలు విని సీఎం జగన్మోహన్‌రెడ్డి చలించిపోయారు తక్షణమే ఆర్ధిక సాయం అందించాలని జిల్లా కలెక్టర్‌కు మౌఖిక అదేశాలు జారీ చేశారు. లక్ష రూపాయలు చొప్పున ఇద్దరు బాధితులకు ప్రభుత్వం తరపున ఆర్ధిక సహాయం కలెక ్టర్ అందిజేసారు. తక్షణమే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. పరవాడ వద్ద రూ. 450కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టిన యాజియా స్టెరిల్స్ ప్రవేట్ లిమిటెడ్ ప్రారంభోత్సవం అనంతరం తిరుగు ప్రయాణంలో హెలీప్యాడ్ వద్దకు చేరుకున్న సీఎం జగన్మోహన్‌రెడ్డి ని వివిధ అనారోగ్య కారణాలతో బాధపడుతున్న బాధితులు కలిసి వైద ్య చికితస నిమిత్తం ఆర్ధిక సాయం కావాలని విన్నవించుకున్నారు. కశింకోట మండలం, విసన్నపేట గ్రామ పంచాయతీకి చెందిన ఎన్ లోకేష్ , ఎన్ గుణసాగర్ ఇద్దరు పిల్లలు తలసేమియాతో బాధపడుతున్నారు. 15రోజులకు ఒక సారి హైదరాబాద్ లేదా విశాఖపట్నంలో రక్త మార్పిడి చేస్తున్నట్లు సీఎం జగన్మోహన్‌రెడ్డి కలిసి తమ సమస్యను విన్నవించగా సీఎం బాధితుల సమస్యలను ఓపికగా విని వారితో కాసేపు మాట్లాడి వారిలో మనోధైర్యం నింపే ప్రయత్నం చేస్తూ మేమున్నామని ధైర్యం నింపారు. తక్షణమే స్పందించి వైద్య ఖరు ్చలు ప్రభుత్వమే భరిస్తుందని ప్రస్తుత ఖర్చుల నిమిత్తం ఒక్కొక్కరికి లక్ష రూపాయలు చొప్పున ఆర్థిక సహాయం చేయాల్సిందిగా జిల్లా కలెక్టర్ రవిపట్టన్ శెట్టి ని ఆదేశించారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ ఇద్దరు పిల్లలకు రెండు లక్షల రూపాయలు చెక్ అందజేశారు. ఆర్థిక సహాయం అందుకున్న బాధితుల తల్లి కుటుంబ సభ్యులు ముఖ్యమంత్రికి రుణపడి ఉంటామని హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# అన్నపూర్ణాదేవిగా భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు

జగదాంబ, అక్టోబర్ 16, ప్రభాతవార్త



వన్‌టౌన్‌లో గల శ్రీకన్యకాపరమేశ్వరి ఆలయంలో వాసవిదేవి నవరాత్రుల్లో భాగంగా రెండోరోజు అమ్మవారు అన్నపూర్ణాదేవిగా భక్తులకు దర్శనమిచ్చినట్టు ఆలయ సంఘ అధ్యక్ష, కార్యదర్శులు ఆరెట్టి దినకర్, గ్రంధి రామకృష్ణారావు తెలిపారు. ఈ అలంకరణకు 108 అక్షయ బ్రాండ్ బియ్యం బస్తాలను కటాల కృష్ణారావు, కుమారి దంపతులు వారి కుమారులు సతీష్, నవీన్‌కుమార్‌లు బహూకరించారని ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఆలయంలో తెల్లవారు జామున అమ్మవారి మూలవిరాట్‌కు 108 రకాల ద్రవ్యములు, ఇవిధ రకాల రసములతో ప్రత్యేక అభిషేకం చేశారు. అనంతరం దేవస్థాన ఆస్థాన మండపంలో శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా ఆలయ మండపంలో సుమారు 102 మంది సాంప్రదాయ వస్త్రధారణ చేసిన కన్యలచే ఏపస్తాంబ ప్రధాన అర్చకులు ఆర్‌బిబి కుమారశర్మ నేతృత్వంలో కన్యల పూజ సామూహికంగా జరిపించారు. పూజ అనంతరం యువతులందరూ శుద్ధ జలములతో కూడిన కలశాలు చేతబట్టుకుని దేవాలయం నుండి బయలేర్దిన వ్రుల వీధి, శివాలయం వీధి మీదుగా గ్రామప్రదక్షిణ చేసి తిరిగి కన్యకాపరమేశ్వరి ఆలయం చేరుకుని అమ్మవారి ఉత్సవ విగ్రహానికి కలశాలలో గల శుద్ధజలముతో స్వయంగా అభిషేకం గావించారు. భక్తులందరికి పూజకు కావాల్సిన సామాగ్రి, ప్రసాదాలు యాత్ర్య దేవస్థానం సమకూర్చింది. సాయంత్రం ఆలయ మండపం లో పెన్నం వెంకటరత్నం ఆధ్వర్యంలో సౌందర్యలహరిగ్రూపు వారిచే భాగవతం కార్యక్రమంను కనువిందుగా నిర్వహించారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీచైర్మన్లు పూసర్లసురేష్‌కుమార్, సుగ్గు అరుణ్‌కుమార్, దోమా వెంకటసతీష్‌కుమార్, కంకటాల సతీష్ తదితరులు పాల్గొని భక్తులకు అసౌకర్యం కల్గకుండా చర్యలు తీసుకున్నారు.

# 18న పెందుర్తి మహిళా ప్రగతి కేంద్రంలో జగనన్నకు చెబుదాం కార్యక్రమం

దాబాగార్డెన్స్, అక్టోబర్ 16, ప్రభాతవార్త

జిల్లాకలెక్టర్ విశాఖపట్నం ఆదేశాలమేరకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ అధ్యక్షతన 'ప్రజా సమస్యల పరిష్కారానికి నిర్వహించే 'జగనన్నకు చెబుదాం' (జెకెసి) మండల స్థాయి కార్యక్రమాన్ని ఈనెల 18న బుధవారం ఉదయం 10 గంటల నుండి పెందుర్తి మండలంలో గల మహిళా ప్రగతి కేంద్రంలోగల జిల్లా మహిళా సమాఖ్య, సమావేశ మందిరంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజలు వారి ఫిర్యాదులు/దరఖాస్తులను జిల్లాకలెక్టర్, విశాఖపట్నం వారికి నేరుగా విన్నవించుకొనే అవకాశం ఉంటుంది. ప్రజలందరూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా పెందుర్తి మండలం తహశీల్దారు తెలియచేసారు.

# కొత్త కలెక్షన్‌తో ప్లాటినం లవ్ బ్యాండ్లు

ఆరిలోవ, అక్టోబర్ 16, ప్రభాతవార్త

వేడుక అనేది ఏ కుటుంబానికైనా మధురానుభూతులను మిగులుస్తుందని మూమెంట్ ఆఫ్ కమిట్మెంట్‌ని కొత్త సీజన్లో ప్లాటినం లవ్ బ్యాండ్లతో సెలబ్రేట్ చేసుకునేందుకు ప్లాటినం గిల్ట్ ఇంటర్నేషనల్ (పి జి ఐ) లవ్ బ్యాండ్ల కొత్త కలెక్షన్ ప్రారంభించారని మీడియా ప్రతినిధి తెలిపారు. ఇవి ప్రముఖ జ్యువెలర్స్ రిటైల్ స్టోర్ లలో లభిస్తాయని, ప్లాటినం లవ్ బ్యాండ్లు ఒక అద్భుత కళాఖండమని, గాఢమైన బంధమని, ఈ ప్లాటినం లవ్ బ్యాండ్లు ప్రేమకు సరిగ్గా సరిపోతాయని, సాటిలేని బలం కలిగిన అరుదైన మెటల్ అని ఆకర్షణీయమైన అద్భుతమైన సేకరణ మనసుకు నచ్చుతుందని తెలిపారు.

# బాల్య వివాహరహిత సమాజాన్ని తయారుచేయాలి

## -డిఆర్‌డిఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ శోభారాణి

జగదాంబ, అక్టోబర్ 16, ప్రభాతవార్త

బాల్య వివాహరహిత సమాజాన్ని తయారుచేయాలని డిఆర్‌డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ శోభారాణి పేర్కొన్నారు. సోమవారం డిఆర్‌డిఎ కార్యాలయ సమావేశ మందిరంలో జరిగిన ప్రతిజ్ఞ కార్యక్రమంలో బాల్యవివాహాల రహిత ఆంధ్రప్రదేశ్ తయారుచేయుటకు తమ వంతు భాధ్యతవహిస్తామనిస్వయం సహాయక సంఘాలు ప్రతిజ్ఞ చేసాయి. డిఆర్‌డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ శోభారాణి మాట్లాడుతూ బాల్య వివాహాల హిత ఆంధ్రప్రదేశ్‌కోసం స్వయం సహాయక సంఘాలన్ని ప్రతిజ్ఞ చేయాలన్నారు. బాల్యవివాహం వలన జరిగే దుష్పరిణామాలు సమాజంలో అందరికి తెలియచేయాలని, అమ్మాయికి 18 సంవత్సరాలు, అబ్బాయికి 21 సంవత్సరాలు నిండకుండా వివాహం చేయకూడదన్నారు. బాల్యవివాహాలలో పాల్గొనడం మరియు ప్రోత్సహించడం చట్టప్రకారం నేరమని, టువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవడంజరుగుతుందన్నారు. కుటుంబంలో అమ్మాయిలపట్ల ఎటువంటి వివక్ష చూపించరాదని, వారికి విద్య, ఉద్యోగ అవకాశాలు పొందడానికి ప్రోత్సహించాలని తెలిపారు. స్వయం సహాయక సంఘ సమావేశాలలో విద్య, బాల్యవివాహాలు, రక్తహీనతపై తప్పనిసరిగా చర్చించాలన్నారు. బాల్యవివాహరహిత స్వయం సహాయక సంఘాన్ని, గ్రామ సంఘాన్ని, మండల సమాఖ్యనుజిల్లా సమాఖ్యను తయారుచేయడం సంబంధించిన కార్యక్రమాలలో సంఘ సభ్యులు చురుకుగా పాల్గొనాలన్నారు. బాల్యవివాహరహిత ఆంధ్రప్రదేశ్, బాల్యవివాహరహిత భారత్ తయారుచేయడం కోసం ప్రతి ఒక్కరు భాధ్యత వహించాలన్నారు. ఈ ప్రతిజ్ఞ కార్యక్రమంలో డివిజనల్ అధికారి అధికారి పూర్ణిమాదేవి, స్వయం సహాయక సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# దుర్గాదేవి అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్సీ వంశీకృష్ణ దంపతులు

ఆరిలోవ, అక్టోబర్ 16, ప్రభాతవార్త



స్థానిక 12వ వార్డు పెదగదిలిలో వైఎస్సార్‌సిపి ఆంధ్రరాష్ట్ర సాంస్కృతిక విభాగం డైరెక్టర్, వంశీకృష్ణ యువసేన అధ్యక్షులు ధూళి రము ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దుర్గాదేవి నవరాత్రుల ఉత్సవాలను ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా సోమవారం దుర్గాదేవి అమ్మవారికి వేకువజాము నుండే పూజలు నిర్వహించారు. ఎమ్మెల్సీ వంశీకృష్ణ శ్రీనివాస్ పద్మజ దంపతులు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. గ్రామ సంఘం కమిటీ సభ్యులు వంశీకృష్ణ పద్మజ దంపతులకు పూలమాలలతో ఘనస్వాగతం పలికి సాలువాతో సత్కరించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు సత్తి మందారెడ్డి, బొయిన సునీల్, శ్రీకృష్ణ యువజన సేవా సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ సి.రాఘవాచారి మీడియా అకాడమి ఛైర్మన్ నేడు విశాఖ రాక

జగదాంబ, అక్టోబర్ 16, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ సి.రాఘవాచారి మీడియా అకాడమి ఛైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు మంగళవారం విశాఖపట్నం జిల్లాలో పర్యటించనున్నారు. ఉదయం మధ్యాహ్నం ద్వారకా తిరుమల క్షేటన ముగించుకుని సాయంత్రం 5 గంటలకు సింహాచలం దేవస్థానం పరిధిలోని ఆనంద నిలయానికి చేరుకుంటారు. ఆసేపు విశ్రాంతి తీసుకుని నరసింహస్వామి వారిని దర్శించుకుంటారు. అనంతరం 7 నుంచి 7.30 వరకు స్థానిక మీడియా మిత్రులతో సమావేశం అవుతారు. రాత్రికిస్థానిక ఆనంద నిలయంలో బస చేస్తారు. బుధవారంఉదయం రోడ్డుమార్గం ద్వారా విజయనగరం చేరుకుంటారు.

# ఘనంగా నిర్వహిస్తున్న శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాలు

విశాఖపట్నం, అక్టోబర్ 16, ప్రభాతవార్త



దేవాదాయ ధర్మాదాయ శాఖ శ్రీకరకంటెట్టు పోలమాంబ అమ్మవారి దేవస్థానంలో మంగళధ్వని మంత్రాలతో అత్యంత వైభవంగా శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాలు, ధర్మప్రచార వారోత్సవాలు, సాంప్రదాయ రీతిలో ఘనంగా నిర్వహిస్తున్నారు. సన్నిధిలో వేంచేసి ఉన్న పోలమాంబ అమ్మవార్లకు ఉత్సవమూర్తికి ఉపాలయాల్లో ఉన్న అమ్మవార్లకు శ్రీదుర్గాదేవికి ప్రత్యేక పూజలు కుంకుమార్చనలు జరిపి వండి హోమాన్ని అర్చకులు ఘనంగా నిర్వహించారు. టి లలితా శ్రీనివాస్, పర్యవేక్షణలో జిల్లా బాలభవన్ విద్యార్థులు ప్రదర్శించిన నవరూపిణి నృత్యం ఎంతగానో ఆకట్టుకుంది తదుపరి కళాకారులకు ఇ.ఓ. కె గాయిత్రి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈకార్యక్రమంలో ఆలయ ఈవో కె గాయిత్రి ప్రముఖ అర్చక్తి క్రమేత్త ఎం వి రాజశేఖర్, ఆలయ అర్చకులు, సిబ్బంది నగరానికి చెందినపలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరాలు సద్వినియోగం చేసుకోండి

## ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు

ఆరిలోవ, అక్టోబర్ 16, ప్రభాతవార్త



ఉచిత వైద్య శిబిరాలు సద్వినియోగం చేసుకోవాలని తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు అన్నారు. ఈ మేరకు స్థానిక 11వ వార్డు ఆరిలోవ గీతాభవన్ వద్ద గీతం యూనివర్సిటీ హాస్పటల్స్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు హాజరై వైద్యశిబిరాన్ని ప్రారంభించారు. ఈ శిబిరంలో పేదలకు ఉచితంగా 30 రకాల వ్యాధులకు టెస్టులు చేసి ఉచితంగా మందులు అందజేశారు. రోగులకు అవసరమైన మందులులతో పాటు వారికి అవసరమైతే గీతం హాస్పటల్స్‌లో శస్త్ర చికిత్సలు కూడా చేయాలని హాస్పటల్ సిబ్బందిని కోరారు. ఈ కార్యక్రమంలో 12వ వార్డు ఇంచార్జ్ ఒమ్మి అప్పలరాజు, విశాఖ పార్ల మెంట్ ఎస్సీ సెల్ అధ్యక్షులు బుడుమూరి గోవింద్, ఒమ్మి పోలరావు, గాడి సత్యం, ముగద రాజా రావు, పాత్రకొండ ధర్మారావు, మూది అప్పారావు, పజ్జి రమణి, కొండమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పచ్చిగుళ్ళ సాయిమానస్విక్‌కు కలామ్స్ వరల్డ్ రికార్డ్ అవార్డు

జగదాంబ, అక్టోబర్ 16, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్‌లోని కాకినాడకు చెందిన చిన్నారి పాచిగొళ్ళ సాయి మానస్విక్‌కు 'కలామ్స్ వరల్డ్ రికార్డ్' సర్టిఫికేట్‌ను సాధించాడు. ఈమేరకు సాయి మానస్విక్ వంద రంగుల డాట్ కార్డ్స్‌ను టొడ్లర్ కిడ్‌గా చేసాడు. దీన్ని కలామ్స్ వరల్డ్‌రికార్డ్ ప్రతినిధులు చిన్నారి సాయిమానస్విక్ ప్రతిభను గుర్తించి ఈ సర్టిఫికేట్‌ను అందచేసారు. సాయిమానస్విక్ జీవితంలో ఇది ఒక మైలురాయిగా గుర్తుగా మిగులు తుందన్నారు. సాయిమానస్విక్ రికార్డును కలామ్స్ వరల్డ్‌రికార్డ్‌లో పొందుపరిచినట్టు తెలిపారు.

# పోలమాంబ అమ్మవారి సన్నిదానంలో శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాలు ప్రారంభం

జగదాంబ, అక్టోబర్ 16, ప్రభాతవార్త

పెదవాల్తేరు దేవాదాయ ధర్మాదాయ శా ఖశ్రీకరకంటెట్టు పోలమాంబ అమ్మఎరి దేవస్థానంలో మంగళధ్వని మంత్రాలతో అత్యంత భవంగా శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాలు, ధర్మప్రచార వారోత్సవాలు సాంప్రదాయ రీతిలో ఘనంగా ప్రారంభమయ్యాయి. సన్నిధిలో వేంచేసిఉన్న పోలమాంబ, నీలమాంబ, కుంచమాంబ, మ్ముత్యాలమ్మ, ఉత్సవ మూర్తికి, పాలయాల్లో ఉన్న అమ్మవార్లకు శ్రీదుర్గాదేవికి ప్రత్యేక పూజలు కుకుమార్చనలు చండీహోమాన్ని అర్చకులు ఘనంగా నిర్వహించారు. తదుపరి ఆలయ ప్రాంగణంలో ధర్మప్రచార వారోత్సవాలను ఎమ్మెల్సీ వరుదుకళ్యాణి, దేవాదాయధర్మాదాయశాఖ డిప్యూటీ కమిషనర్ ఎస్.సుజాత జ్యోతిని వెలిగించి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్సీ వరుదుకళ్యాణి ప్రసంగిస్తూ దేవాలయాల్లో నిర్వహిస్తున్న ధ్మప్రచార వారోత్స వాలలో భక్తులు పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు. దేవదాయశాఖ డిప్యూటీకమిషనర్ ఎస్ .సుజాత మాట్లాడుతూ ఆధ్యాత్మిక సంపదాయంలో భాగమైన భజనలు సంగీత సాహిత్య కార్యక్రమాలతో నిర్వహిస్తున్న ధర్మప్రచార ఉత్సవాలలో ప్రతి ఒక రగా పాల్గొని విజయవంతంచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇఒ. కె.గాయత్రి, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం.వి.రాజశేఖర్, శ్రీజగన్నాధస్వామి దేవస్థానం ఇఒ టి.రాజగోపాలరెడ్డి, ఆలయ ధైర్మన్ శంకర్‌రెడ్డి, ట్రస్టు బోర్డు సభ్యులు, ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా మెలోర్కోఆర్డినేటర్స్ వారి భక్తిసంగీత విభావరి, ఎంబర్యపూర్ భజనమండలి బృందంచే భజన, మహిళలచే కోలాటం పాల్గొన్న భక్తులకు విచ్చేసిన వారందరికి ఆధ్యాత్మిక చైతన్యాన్ని కలిగించాయి.

# మానవీయత లోపించిన మతభావజాలం

## -రావణుడే-మహనీయుడు సభలో పలువురు వక్తలు

జగదాంబ, అక్టోబర్ 16, ప్రభాతవార్త

మనువాదంలో మానవీయత లోపించిందని అనేక హిందూ మత గ్రంధాలకు అదిప్రామాణికంగా ఉందని, హేతువాద సంఘ నాయకుడు పెనుమత్స సుబ్బరాజు స్పష్టంచేసారు. నగరంలోని అంబేద్కర్ భవన్‌లో దళిత హక్కుల సమాఖ్య ఆధ్వర్యంలో 'రావణుడే-మహనీయుడు' అంశంపై సభను నిర్వహించారు. ఈకార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడుతూరామాయణంలో అభూతకల్పిత అంశాలు ఏమి లేవని తెలిపారు. ఉదార భావజాలం మనుషుల మధ్య అసమానతలకు, హింసకు కారణమవుతుందన్నారు. మంత్రాలు, తంత్రాలుపేరుతో ప్రజల మెదడులను కలుషితంచేస్తున్నారని వాటిలోవాస్తవం లేదని చెప్పుకొచ్చారు. రామాయణం వర్ణాశ్రమ ధర్మాన్ని, పితృస్వామ్యాన్ని కాపాడటానికి రాయబడ్డగ్రంథమని చెప్పారు. ఎయు ప్రొఫెసర్ పిడెస్తర్యపాల్ మాట్లాడుతూ హిందూధర్మం పేరుతో ఆధ్యాత్మిక ఫాసిజం కొనసాగుతుందని దుయ్యబట్టారు. సీతమానవిబంధం తీసుకొర్నదంలో ఉద్దేశ్యం వేరేనని రామాయణం తప్పుడు ఉంతిరకరణ చేసి రావణుడుని రాక్షసుడిగా చూపించిన్నారు. దసరా రోజున రావణ దహన ప్రక్రియ దారుణమని దాన్ని నిషేధించాలన్నారు. బహుజనులను రాక్షస సంతతిగా, దారణంగా చూపించే సంస్కృతి కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మాటూరి శ్రీనివాస్, సబ్బవరం జూనియర్‌కాలేజీ ప్రిన్సిపాల్ కొరిసినుంధరరావు, గౌతమ్, దళితవిముక్తి రాష్ట్రకన్వీనర్ సుర్జకెంకటరమణ, అంబేద్కర్ మెమోరియల్ సొసైటీ అధ్యక్షుడు బొద్దుల్యాణ్‌రావు, ఎ.రవి, యస్.ఆర్.వేమన, నూకరాల తదితరులు ప్రసంగించారు.

# జగన్ ఒక నియంత

## -మాజీ ఎమ్మెల్యే గండి బాబ్జి

విశాఖపట్నం, అక్టోబర్ 16, ప్రభాతవార్త



జగన్ ఒక నియంత అని శాసనసభ మాజీ సభ్యులు దక్షిణ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ గండి బాబ్జి అన్నారు. తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్ ఖండిస్తూ సోమవారం దక్షిణ నియోజకవర్గం 39వ వార్డు అలుమా రంగ వీధి, పెద్ద రోడ్ కోట వీధి పరిసర ప్రాంతాలలో బాబుతోనేను డోర్ టు డోర్ కార్య క్రమంలో గండి బాబ్జి పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ ఎన్నికలకు ముందు చెప్పిన మాటలు ఎన్నికలు తర్వా కనిపించడం లేదని ఎద్దేవా చేశారు జగన్‌రెడ్డి మాయమాటలు ప్రజలు నమ్మి మోసపోయారని అన్నారు. ఈ రాష్ట్రంప్రజలను మోసం చేసిన జగన్‌రెడ్డి భవిష్యత్తులో ఎప్పుడూ కూడా సీఎం అవ్వలేడు అని అన్నారు. ఎన్నికలలో గెలిచి అధికారం చేపట్టిన నాటి నుంచి నేటి వరకు అరాచకాలు అక్రమాలు విధ్వంసాలు తో ఒక నియంతల రాష్ట్రాన్ని పాలిస్తున్నాడని అన్నారు. కార్యక్రమంలో 39వ వార్డు అధ్యక్షులు వాసుపల్లి దానేష్, దక్షిణ నియోజకవర్గం టీఎన్ సెల్ ప్రెసిడెంట్ మైలపల్లి శ్రీను, వార్డు మహిళా అధ్యక్షులు గోవిందమ్మ, వార్డు ప్రధాన కార్యదర్శి అబ్దుల్ అనిఫ్ లడ్డు బాయ్ తదితర నాయకులు కార్యకర్తలు అభిమానులు మహిళలు పాల్గొన్నారు.

# గంటా సీఎంకు లేఖ

## -ఎంసెట్ 3వ విడత కౌన్సెలింగ్ తక్షణమే నిర్వహించాలి

విశాఖపట్నం, అక్టోబర్ 16, ప్రభాతవార్త



మీ రివర్స్ పాలనలో ఇప్పటికే అన్ని రంగాలు తిరోగమనంలో 30ఏళ్ల వెనక్కి వెళ్లాయి ఇప్పుడు ఎంసెట్ కౌన్సిలింగ్ కూడా మీకు అలవాటైన రివర్స్ చేస్తూ వేలాది మంది విద్యార్థుల భవిష్యత్తు అగమ్యగోచరం చేశారు పద్ధతిగా జరగాల్సిన కౌన్సెలింగ్ రద్దుచేసి విద్యార్థులకి తీరని ద్రోహం చేశారు. కనీసం తల్లిదండ్రులు ఆలోచించిన మంది బ్రాంచ్ లో ఇంజనీరింగ్ చేయాలని కలలు కల్లలైన పిల్లలు చేతులు కోసుకుంటూ రక్తంతో రాస్తున్న లేఖలు చూసైనా కరగరా? మూడోవ విడత కౌన్సెలింగ్ తమకి దగ్గరలో కోరుకున్న బ్రాంచ్ వస్తుందని నిరీక్షిస్తున్న వేలమంది విద్యార్థులు నీ రివర్స్ దెబ్బకి తల్లిదండ్రులకి మొఖం చూపించలేక ఆత్మహత్యాయత్నాలకి పాల్పడుతున్నారు. తొలి విడతల్లో దూర ప్రాంతాల కాలేజీలో సీట్లు వచ్చిన విద్యార్థులు కౌన్సెలింగ్ కోసం నిరీక్షిస్తుంటే స్పాట్ అడ్మిషన్ల ప్రక్రియ నిర్వహించడం తీరని అన్యాయం చేయడమే మంత్రి బొత్ససత్యనారాయణ కౌన్సెలింగ్ డేట్ ఇస్తామని విద్యార్థులకు హామీ ఇచ్చి మోసగించారు అని రాష్ట్రంలో త్రి ఏటా మూడు కౌన్సెలింగ్ నిర్వహిస్తుండగా ఈ ఏడాది రెండు విడతలకే పరిమితం చేయడం వెనుక అంతర్యం ఏంటో ప్రభుత్వం వేలాది మంది విద్యార్థులు తల్లిదండ్రులకు సమాధానం చెప్పాలి అని అన్నారు. స్పాట్ అడ్మిషన్లు అయితే ఫీజు రియింబర్స్మెంట్ చెల్లించనక్కర్లేదని కౌన్సెలింగ్ సీట్లుంటే చెల్లించాల్సిన వస్తుందనే కుతంత్రంతోనే ఏకంగా విడత కౌన్సెలింగ్ రద్దు చేయడం అన్యాయం స్పాట్ అడ్మిషన్లు కన్వీనర్ కోటాలో సీఎస్‌ఈ సీట్లన్ని అమ్ముకునేందుకు సర్కారు విద్యార్థుల జీవితాలతో ఆటలాడుతోంది అక్రమ కేసులో మమ్మల్ని అరెస్టు చేసేందుకు పెట్టిన శ్రద్ధలో ఒకటో వంతు రాష్ట్ర సమస్యలపై పెట్టి ఉంటే వ్యవస్థలు ఇంత అస్తవ్యస్తంగా తయారయ్యేవి కావు విద్యార్థుల ఆత్మహత్యాయత్నాలు ఆగేవి విద్యార్థులు భవిష్యత్తు వారి తల్లిదండ్రుల ఆందోళనను దృష్టిలో పెట్టుకుని తక్షణమే 3వ విడత కౌన్సెలింగ్ చేపట్టాలని కోరుతున్నాను అని అన్నారు.

# శామ్‌సంగ్ సాల్వ్ ఫర్ టుమారో 2023విజేతల ప్రకటన

విశాఖపట్నం అక్టోబర్ 16, ప్రభాతవార్త

తన యువ విద్య ఆవిష్కరణ పోటీలో మొదటి మూడు విజేత టీమ్స్‌ను శామ్‌సంగ్ ఇండియా సాల్వ్ ఫర్ టుమారో 2023 ప్రకటించింది. విజేత జట్టు ఎన్ఐటీ సూరత్ ఇది స్వీప్ అనే ఆటోమేటెడ్ బీచ్ క్లీనింగ్ రోబోట్‌ను అభివృద్ధి చేసింది. స్కైప్ మహిళలు స్టెమ్ ఫ్రింగ్ ఎంపవర్‌మెంట్‌ సంభాషణాత్మక ఏ ఐ సాధనాన్ని అభివృద్ధి చేసింది. 1.5కోట్ల బహుమతి నగదును అందుకున్నాయి. ఫ్లాగ్ షిప్ సిఎస్ఆర్ కార్యక్రమం శామ్‌సంగ్ సాల్వ్ ఫ ర్ ట్రోఫీ, సర్టిఫికేట్లు బహూకరించబడ్డాయి. ఆవిష్కరణ స్ఫూర్తి ద్వారా ప్రేరేపించబడిన కార్యక్రమానికి దిష్పూంగా ఇది నిలిచింది. టాప్ 10టీమ్స్ యొక్క సభ్యులు ఒదరు శామ్‌సంగ్ ఐఐటీ ఢిల్లీ మైట్ వై స్టార్టప్ హబ్ నుంచి సర్టిఫికేట్ అందుకున్నారు. వారికి శామ్‌సంగ్‌ఐఐటీ ఢిల్లీ , మైట్ వై స్టార్టప్ హబ్ నుంచి సర్టిఫికేట్ అందుకున్నారు. వారికి శామ్‌సంగ్ సరికొత్త గాలక్సీ జడ్ ఫ్లిప్ 5స్మార్ట్ ఫోన్ లక్ష నగదు బహుమతి కూడా ఇవ్వబడింది.

# గంటా రవితేజ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం

విశాఖపట్నం అక్టోబర్ 16, ప్రభాతవార్త



మాజీ మంత్రి విశాఖ ఉత్తర నియోజకవర్గం శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు తనయుడు గంటా రవితేజ నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. సోమవారం ఎంవిపి కాలనీ కార్యాలయం వద్ద జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా నల్ల బెలూన్లు ఎగురవేసి నిరసన కార్యక్రమం నిర్వహించారు. సీఎం జగన్మోహన్‌రెడ్డి పరిపాలన విధానం యువత మహిళలు అన్ని వర్గా విభాగాల ప్రజలకు ఏమాత్రం శ్రేయస్కరం గా లేదని ప్రజలందరూ ఈరోజు ఈ నల్ల బెలూన్లు ఎగురవేసి తద్వారా జగన్మోహన్‌రెడ్డి ని వ్యతిరేకిస్తూ నిరసన తెలియజేస్తున్నామని ఈసందర్భంగా తెలిపారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి కుట్టా కార్తీక్ జిల్లా పార్లమెంటరీ పార్టీ అధికార ప్రతినిధి సనపల వరప్రసాద్, మాజీ కార్పొరేటర్ పాలిమరిశెట్టి శ్రీనివాసరావు 49వ వార్డు సెక్రటరీ వాసు, ఆర్జీఎస్ కోఆర్డినేటర్ సాయి దినేష్, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఐబిఎమ్‌‌ఎఫ్‌లో 24కు ఏడువేలకు పైగా ప్రొఫెషనల్స్‌ను రిక్రూట్‌మెంట్

జగదాంబ, అక్టోబర్ 16, ప్రభాతవార్త

(24) ఎఐ, ఆనేబిలిటీకస్టంయకంపెనీ, వీరు ఇంటెలిజెంట్-డ్రివెన్ కస్టమర్ పరిష్కారాలను,కాంటాక్ట్ సెంటర్ సర్వీసెస్‌నుఅందిస్తారు. వీరు వారి బెంగుళూరు, హైదరాబాద్‌కేంద్రాలలో రిక్రూటెంట్లను ఉద్యతం చేసారు. పెదవారు వాయిస్‌ బాట్‌లేసెల రెండింటికి గాను కస్టమర్ సపోర్ట్ ఆధ్యాయులను ఎక్కువగా తీసుకుంటున్నారు. భారతదేశవ్య విస్తృత టాలెంట్‌పూల్‌ను ఉపయోగించుకుంటు (24)7. ఎఐ కీలకడ్డిర్ 2ఇండ్3 సిటీలైన మైసూరు, మంగుళూరు, హుబ్లి, దార్వాడ్, చిత్తూరు తిరుపతి, కోయంబత్తూరు, వైజాగ్, విజయవాడలను లక్ష్యంగా చేసుకుని వారి వర్క్‌ఫోర్స్‌ను పెంచుకోవాలని నిశ్చయించుకున్నారు. కంపెనీ ఇప్పటికే తన టాలెంట్ అవసరాలలో 40 శాతంకంటే ఎక్కువ మందిని టైర్ 2 నగరాల అభ్యర్థులతో నియమించుకుంది.

# లెబెన్‌షిల్ఫేలో గీతం ఎన్ ఎస్ ఎస్ కార్యక్రమం

విశాఖపట్నం అక్టోబర్ 16, ప్రభాతవార్త



స్థానిక ఎమ్ వి పి కాలనీలోని లెబెన్‌షిల్ఫే పాఠశాలలో గీతం జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) వలంటీర్లు ఆధ్వర్యంలో సోమవారం ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగామ్ ఆఫీసర్ డాక్టర్ షంషుద్దీన్ షేక్ ఆధ్వర్యంలో గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ కు చెందిన వలంటీర్లు పాల్గొని ఉచితంగా దుప్పట్లు చాపలు చెప్పులు పంపిణీ చేశారు. పాఠశాల బాలలకు వివిధ పోటీలను సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు బుద్ధి మాద్యం గల చిన్నారులతో ఉత్సాహం నింపడం ద్వారా సమాజంలో వారు భాగమే అనే భావనను కలిగించాలన్నది తమ లక్ష్యమని గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ డీన్ ప్రొఫెసర్ రాజా ఫణి పప్పు పేర్కొన్నారు ఈకార్యక్రమంలో గీతం స్కూల్ ఆఫ్ హ్యుమానిటీస్ డైరెక్టర్ కె చిన్నాయ్య సూరి ఎన్ఎస్ఎస్ ప్రోగామ్ ఆఫీసర్ డాక్టర్ షేక్ షంషుద్దీన్ ఎన్ఎస్ఎస్ ప్రోగామ్ ఆఫీసర్ పి శ్రీకాంత్ అభినందించారు.


ఫోటో 04 ఖరీదైన కెచ్చిలా చేప ఫోటోదృశ్యం

పెంటకోట మత్స్యకారునికి చిక్కిన ఖరీదైన కెచ్చిలా చేప

# 22కేజీలచేప-రూ3లక్షల20వేలధర

## ఈచేపను మందులు తయారీకి ఉపయోగిస్తారని అంటున్న మత్స్యకారులు

పాయకరావుపేట, అక్టోబర్ 16 ప్రభాతవార్త



అనకాపల్లిజిల్లా పాయకరావుపేట మండలం పెంటకోట గ్రామంలో చేపలమన్నియ్య అనే మత్స్యకారుడి వలకు అతిఖరీదైన 22కేజీల కెచ్చిలా చేప చిక్కింది. ఈచేప సముద్రంలో చాలా అరుదుగా లభి స్తుంది. ఈచేప ముఖ్య మధ్యభాగంలో ఉండే నన్నటిగొట్టంను మనుష్యులు వాడే మందులు తయారీకి ఉపయోగిస్తారు. ఈచేపను సిరిపెన సూరిమని అనేవ్యక్తి కేజీరూ14 వేల500 చొప్పున రూ3లక్షల20వేలకు కొనుగోలు చేసారు. గతంలో ఎప్పుడూ పాయకరావు పేట నియోజకవర్గపరిధిలో ఇలాంటి చేప మత్స్యకారుల వలకు చిక్కలేదని ఆగ్రామ మత్స్యకారులు అంటు న్నారు. చేపను పెద్దమొత్తంలో లభించడంతో మన్నియ్య కుటుంబం ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. పాయకరావుపేటలో ప్రతి ఒక్కరినోటా ఈచేప గురించి చర్చ జరుగుతుంది. సోమవారం మధ్యాహ్నం మత్స్యకారుడు వలకు చిక్కిన చేప వివరాలు రాత్రి సమయానికిగాని వెలుగులోనికి రాలేదు.

# మండల పార్టీ అధ్యక్షులు జెడిఎస్ మండల కన్వీనర్లతో సమీక్షా సమావేశం

## -ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త కె కె రాజు

విశాఖపట్నం అక్టోబర్ 16, ప్రభాతవార్త



విశాఖ ఉత్తర నియోజకవర్గం పార్టీ కార్యాలయంలో విశాఖ ఉత్తర నియోజకవర్గం పార్టీ మండల అధ్యక్షులు, జెసిఎస్ మండల కన్వీన ర్లు తో పార్టీ మండల అధ్యక్షులు జెసిఎస్ మండల కన్వీనర్లు తో పార్టీ మండల కమిటీలు నియామకం అభివృద్ధి పనులు సంక్షేమ పథకాలు అమలు తీరుపై సమీక్ష సమావేశం నిర్వహించిన విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర రెడ్ క్రాస్ ఛైర్మన్ కె కె రాజు ఈసమావేశంలో డిప్యూటీ మేయర్ మండల పార్టీ అధ్యక్షులు కటుమూరి సతీష్ ఫ్లోర్ లీడర్ మండల పార్టీ అధ్యక్షులు బాణాల శ్రీనివాసరావు డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకరరావు డిప్యూ టీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకరావు, మండల పార్టీ అధ్య క్షులు జి వి రమణి, కృష్ణారావు మస్టర్ జెసిఎస్ మండల కన్వీ నర్లు నీలి రవి బులబుల జగదీష్ ఆచార్యరెడ్డి, మురళీ క్రిష్ణారెడ్డి వసంతం అప్పారావు పాల్గొన్నారు.

# ఉన్నతాధికార్లు ట్రాన్సిట్ అకామిడేషన్‌పై సమీక్ష

విశాఖపట్నం, అక్టోబర్ 16, ప్రభాతవార్త ప్రతినిధి

ఉత్తరా ంధ్ర అభివృద్ధిలో భాగంగా సీఎం, ఉన్నతాధికార్లు పర్యటనల సందర్భంగా నగరంలో ట్రాన్సిట్ అకామిడేషన్ కొరకు అవసరమైన వసతి ఏర్పాట్లు పై అధికారయంత్రాంగంతో రాష్ట్ర మున్సిపల్ శాఖ స్పెషల్ చీఫ్ సె క్రటరీ వై. శ్రీలక్ష్మి సోమవారం సమీక్షా సమావేశాన్ని వీఎంఆర్‌డి ఎ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశానికి కమిటీ మెంబర్లు ప్రభుత్వ స్పెషల్ సిఎస్ ఫైనాన్స్ ఎస్.ఎస్.రావత్, సెక్రటరీ (జిఎడి) పోలా భాస్కర్, జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల కార్యాలయాలలో వసతి సౌకర్యాలు సంబంధిత అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లిఖార్జున, జీవీఎంసీ కమిషనర్ సాయికాంత్ వర్మ, జాయింట్ కలెక్టర్ కెఎస్ విశ్వనాధన్, జిల్లా అధికార్లు పాల్గొన్నారు.

# మత్స్యకారులకి కియిర్స్ ఆయిల్ గ్యాస్ సహకారం

అల్లిపురం, అక్టోబర్ 16, ప్రభాతవార్త

కమ్యూనిటీలను పరివర్తనను తీసుకువచ్చే లక్ష్యంతో వేదాంత గ్రూప్ లో భాగమైనటువంటి కెయిర్న్ ఆయిల్ గ్యాస్ మత్స్యకారుల జీవనోపాధిని మెరుగుపరచడంలో సహాయపడటానికి ఆంధ్రప్రదేశ్‌లోని యానాం గ్రామంలోని గ్రామ పెద్దలు మత్స్యకారుల సంఘానికి ఫిషింగ్ నెట్‌లను పంపిణీ చేసింది. కెయిర్న్ ఆయిల్ గ్యాస్ ఎపిలోని రవ్య వద్ద చమురు క్షేత్రాన్ని నిర్వహిస్తుంది ఇది మత్స్యకార సంఘ సభ్యులు వుండే ఎస్ యానం గ్రామానికి సమీపంలో ఉంది. జిల్లా మత్స్యశాఖ ద్వారా చేపలు పట్టే వలలు సరఫరా చేయడానికి మత్స్య కారుల సంఘం సభ్యులకు జీవనోపాధి అభివృద్ధికి వీలుగా జిల్లా పరిపాలనకు తన సిఎస్ఆర్ నిధి నుంచి ప్రతి సంవత్సరం రూ. 5కోట్లను రవ్వజేవీ అందిస్తుంది. 450మంది మత్స్య కారులకు చేపలు పట్టే వలలను జిల్లా పరిపాలన ప్రతినిధులు, కెయిర్న్ ఆయిల్ గ్యాస్ నుంచి ఎస్ఎంపాపా సొమానాదేవ్ మంత్రి పినిపే విశ్వరూప్ సమక్షంలో పంపిణీ చేశారు.

ఇండియన్ బ్యాంక్ Indian Bank

మితిలాపురి ఉడా కాలనీ బ్రాంచ్
ఇం.నెం.ఏపీఆర్ - 414, 100 అ.ల మెయిన్ రోడ్డు, ఉడా మితిలాపురి కాలనీ, మధురవాడ, విశాఖపట్నం, విశాఖపట్నం - 530041. ఫోన్. 0891-2715566

(Appendix IV) స్వాధీనత ప్రకటన

రూలు 8(1) ప్రకారం (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం ఇండియన్ బ్యాంక్ యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 సెక్షన్ 13 (12)కు అనుబంధమైన రూల్ 3 ప్రకారం అధికారాలతో:

ఋణగ్రహీత: 1. శ్రీమతి కొవ్వుల లక్ష్మీ ప్రసన్న (ఋణగ్రహీత దరఖాస్తుదారుడు), భర్త: కె. శ్రీనివాసరావు, ఎమ్ఐజీ-బి9, పంచకోట్ల, వేపగుంట గ్రామం, 530046.

2. శ్రీ కొవ్వుల శ్రీనివాసరావు (ఋణగ్రహీత సహ-దరఖాస్తుదారుడు), తండ్రి: కె. రామకృష్ణ, ఎమ్ఐజీ-బి9, పంచకోట్ల, విశాఖపట్నం - 530046.

వారు మితిలాపురి ఉడా కాలనీ బ్రాంచ్ (మధురవాడ)కు చెల్లించవలసిన బకాయి మొత్తం రూ.16,36,756/- (అక్షరాల పదహారు లక్షల ముప్పై ఆరు వేల ఏడు వందల యాభై ఆరు రూపాయలు మాత్రమే) నోటీసు తేదీ నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తేది.04-05-2023న డిమాండ్ నోటీసు జారీ చేయడమైనది.

ఋణగ్రహీత బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్సు నందలి రూల్సు 8 మరియు 9 ప్రకారము తేది. 13-10-2023న దిగువ పేర్కొన్న ఆస్తిని స్వాధీనం చేసుకొనడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఈ ఆస్తి విషయమై ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా చెల్లించవలసిన బకాయి మొత్తం రూ.16,36,756/- (అక్షరాల పదహారు లక్షల ముప్పై ఆరు వేల ఏడు వందల యాభై ఆరు రూపాయలు మాత్రమే) + వడ్డీ మరియు ఇతర ఖర్చులు ఇండియన్ బ్యాంక్ వారి ఛార్జికి లోబడి వుండవని ఇందుమూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

స్థిరాస్తి వివరములు

తనఖా ఆస్తులు:- నివాస ఇంటి ఆస్తి: పెద గంట్యాడ రిజిస్ట్రేషన్ సబ్ డిస్ట్రిక్ట్ మరియు గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, గాజువాక మండలం, చినగంట్యాడ గ్రామం, ఎస్.నెం.149/7లోని 403 చదరపు గజములు లేదా 337.36 చదరపు మీటర్లులో 274.758 చదరపు గజములు అవిభాజ్య మరియు ... 39.697 చదరపు లేదా 33.19 చదరపు మీటర్లు ... ఫ్లాట్ నెం.ఐ-2 ... సరిహద్దులు: తూర్పు: ... పడమర: ... ఉత్తరం: ... దక్షిణం: ...

తేది : 13-10-2023
ప్రదేశం : మధురవాడ

సం/- అధీకృత అధికారి
ఇండియన్ బ్యాంక్

## అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణంనకు శంకు స్థాపన



గాజువాక, అక్టోబర్ 16, ప్రభాతవార్త

గాజువాక శ్రీనగర్ రైల్వేకోలనీ శివాలయం ప్రాంగణంలో నూతనంగా అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణం కోసం వేదపండితులు సుబ్రమణ్యఫణిశర్మ ఆధ్వర్యంలో భూమి పూజ చేసారు. ముఖ్యఅతిధులు బీజేపి కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు కార్పొరేటర్ రాజాన రామారావు దంపతుల చేతుల మీదుగా సోమవారం శంకు స్థాపన చేసారు. ఈ సందర్భంగ నరసింగరావు మాట్లాడుతూ మన సనాతన హిందూ ధర్మాన్ని కాపాడుతూ శివాలయ ప్రాంగణంలో నూతన అయ్యప్ప ఆలయ నిర్మాణం, ధ్వజస్తంభం, నవగ్రహాల విగ్రహ ప్రతిష్ట చేయడం శుభపరిణామమని అన్నారు. ఆలయ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు ధళై,అప్పారావు,రమణ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రం దృష్టికి మత్స్యకారుల సమస్యలు : ఎంపి జీవీఎల్ హామీ

గాజువాక అక్టోబర్ 16,ప్రభాతవార్త



గంగవరంలో ఉన్న మత్స్య కారులు సమస్యలను కేంద్ర మత్స్య శాఖ మంత్రి పురుషోత్తం రూపాల దృష్టికి తీసుకువెళ్తానని బీజేపీ ఎంపీ జీవీల్ నరసింహారావు అన్నారు. జీవీఎంసీ 64 వార్డ్ లో ఉన్న గంగవరం గ్రామాన్ని ఆయన సందర్శించారు. ఎంపీ జీవీల్ నరసింహారావు మాట్లాడుతూ గంగవరం గ్రామంలో సుమారు 20 వేల మంది జనాభా ఉన్నారని వారికి అనేక సమస్యలు ఉన్నాయని, ముఖ్యంగా జెట్టి నిర్మాణం, ఉపాధి కల్పన, పొల్యూషన్, రోడ్ల విస్తరణ వంటి సమస్యలు తో మత్స్యకారులు సతమతమవుతున్నారని వాటిని పరిష్కరించే దిశగా త్వరలో కేంద్ర మత్స్య శాఖ మంత్రి దృష్టికి తీసుకువెళ్తానని, అవసరం అయితే మంత్రి గారిని గంగవరం తీసుకువచ్చే విధంగా కృషి చేస్తా నని అన్నారు. ఈ విషయంపై త్వరలో మత్స్యకార గ్రామం అయిన గంగవరంలో సమావేశం ఏర్పాటు చేస్తామని అన్నారు.అలాగే కేంద్ర ప్రభుత్వం మత్స్య సంపద యోజన పథకం కింద మత్స్యకారులకు రూ. 20 వేల కోట్ల రుణాలు ఇస్తుందని, కిసాన్ కార్డు ద్వారా ఒక్కొక్క మత్స్యకారుడుకి రెండు లక్షలు రూపాయలు సబ్సిడీ ఇస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో గాజువాక బీజేపీ కన్వీనర్ కర్ణంరెడ్డి నరసింగరావు, బీజేపి నాయకులు పేర్ల అప్పారావు, పేర్ల సత్యారావు,కిలాని ముసలయ్య, గుటూరు శంకరావు, నాగేశ్వరావు, ఉమ్మిడి దేముడు, నాగేశ్వరరావు, మాధవి, రాజు తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్షతో పేదలకు ఇంటివద్దకే వైద్య సేవలు : గాజువాక ఎమ్మెల్యే నాగిరెడ్డి

గాజువాక అక్టోబర్ 16,ప్రభాతవార్త



రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్షతో నేరుగా పేదలకు ఇంటివద్దకే వైద్య సేవలు అందుతున్నాయని గాజువాక ఎమ్మెల్యే నాగిరెడ్డి అన్నారు. జీవీఎంసీ 87 వార్డు పరిధిలో గల కణితి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. కాళింగ వీధి సచివాలయం పరిధిలో 1100 మందికి ఉచిత వైద్య పరీక్షలు,మందులను పంపిణీ చేశారు. కణితి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జగనన్న ఆరోగ్య సురక్షలో భాగంగా కాళింగ వీధి సచివాలయం పరిధిలోని 200 మందికి, స్పెషలిస్ట్ డాక్టర్స్ పర్యవేక్షణలో వైద్య సేవలు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి విచ్చేసి మాట్లాడుతూ జగనన్న సురక్ష తో పేద ప్రజలకు మేలు జరుగుతుందని అన్నారు. ప్రతి పేదవానికి ఇంటి వద్దకే వైద్య సేవలు ఉచితంగా అందజేస్తున్నామని అన్నారు. రాష్ట్ర ప్రజలందరూ సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలన్న ఆలోచనతో రాష్ట్ర ముజ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని అన్నారు. ఈ శిబిరంలో స్పెషలిస్ట్ డాక్టర్స్ పర్యవేక్షణలో, ఉచితంగా వైద్య సేవలతో పాటు ఉచితంగా మందులు ఇస్తారని అన్నారు. అవసరమైన వారిని పెద్ద ఆసుపత్రులకు రిఫర్ చేసి, ఉచితంగా ప్రభుత్వమే శస్త్ర చికత్సలు చేయిస్తుందని అన్నారు. కణితి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం 16 నుంచి 21 వరకు కొంసాగుతుందనని, ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జోన్-6 జోనల్ కమీసినార్ పొందూరి సింహచలం, వైకాపా నాయకులు బొడ్డ గోవింద్, ప్రగడ వేణుబాబు,ముద్దపు దామోదర్, దుగ్గపు దానప్పలు, సచివాలయం సిబ్బంది, ద్వాక్రా ఆర్.పీలు, ఏ.యన్.యంలు, ఆశ వర్కర్స్, వాలంటీర్లు, గృహ సారధులు, ప్రజలు పాల్గొన్నారు.

## దుర్గాదేవికి ప్రత్యేక పూజలు



ములగాడ అక్టోబర్16,ప్రభాతవార్త

దుర్గాదేవి నవరాత్రి పూజ మహోత్సవాల భాగంగా పారిశ్రామిక ప్రాంతం 62వ వార్డు దుర్గానగర్, గుడివాడ అప్పన్న కాలనీ, అల్లూరి సీతారామరాజు కాలనీలలో 2వరోజు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో విశాఖ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు పిజివిఆర్ గణబాబు ముఖ్య అతిధిగా పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు మజ్జి మాలినాయుడు, వార్డు నాయకులు, స్థానిక యువత, మహిళలు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా బీజేపీ కార్యదర్శిగా బొండా యల్లాజీరావు నియామకం



గాజువాక అక్టోబర్ 16,ప్రభాతవార్త

విశాఖ జిల్లా బీజేపీ కార్యదర్శిగా బొండా ఎల్లాజీ రావు నియమితులయ్యారు. ఈ మేరకు సోమవారం జిల్లా బీజేపీ అధ్యక్షులు మేడపాటి రవీద్రరెడ్డి ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. గాజువాకలో నివాసం ఉంటూ ఓబిసి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిగా బిజెపి పార్టీకి, ప్రజలకు నిరంతరం సేవలు అందిస్తున్న బొండా యల్లాజీరావుకు పార్టీ జిల్లా కార్యదర్శిగా జిల్లా అధ్యక్షులు మేడపాటి రవీంద్రరెడ్డి నియమించడం పట్ల పార్టీ శ్రేణులు, స్నేహితులు, బంధువులు, అభిమానులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు శుభాకాంక్షలుతెలిపారు. ఈ సందర్భంగా యల్లాజీరావు మాట్లాడుతూ ఈ పదవి తో తనకు మరింత భాధ్యత పెరిగిందని అన్నారు. తన సేవలను గుర్తించి కార్యదర్శిగా బాధ్యతలు ఇచ్చిన జిల్లా అధ్యక్షులు రవీంద్ర మేడపాటికి, గాజువాక కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావుకి,రాజ్యసభ సభ్యులు జి.వి.ఎల్ నరసింహారావులతో పాటు పార్టీ పెద్దలకు రాష్ట్ర ధన్యవాదములు, కృతజ్ఞతలు తెలిపారు. బిజెపి బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని, తద్వారా గాజువాక నియోజకవర్గం రాష్ట్రంలోనే బిజెపికి కంచుకోటగా మార్చేందుకు కృషి చేస్తానని అన్నారు.

## వికలాంగునికి మానవత చేయూత

గాజువాక,అక్టోబర్ 16,ప్రభాతవార్త



మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ గాజువాక యూనిట్ ఆధ్వర్యంలో వీలు చైర్, అమృతకలశం, రూ.1000 నగదును తోకాడ గ్రామస్తులు అయిన చిట్టూరి సూర్యచంద్రశేఖర్‌కు సోమవారం అందజేయటం జరిగింది. మానవత సేవలు గాజువాకలో ఎందరికో చేయూతనిస్తు ముందుకు సాగుతున్న సేవాసంస్థ మానవత సేవాసంస్థ అని, ఎక్కువ సంఖ్యలో సభ్యులు ఇందులో చేరి మానవత సేవలకు చేయూతగా ఉన్నట్లు అయితే ఇంకా అనేక సేవలు అందజేయగలమని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ దీనంకొండ కృష్ణంరాజు, కె.గోవిందరావు డి.వి.ప్రసాదరావు ఎంవి సుబ్బరాజు, బలివాడ సత్యారావు, డి.పావని, రవికిషోర్ జి.విజయలక్ష్మి, కె.ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## జీవీఎంసీ 60వ వార్డులో పందుల బెడద

ములగాడ,అక్టోబర్ 16,ప్రభాతవార్త



జోన్ -5 జీవీఎంసీ 60వ వార్డులో ఎక్కడబడితే అక్కడ పందులు సంచారంతో స్థానికులు పలు ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రధానంగా వుడా కాలనీ, గుల్లల పాలెం మార్కెట్, రెండు గుళ్ళ వద్ద, బర్మా కాలనీ, ఎక్ససర్వీస్ మెన్ కాలనీ తదితర ప్రాంతాలలో పందుల బెడద ఎక్కువగా ఉంది. చెత్త కుండీలవద్ద పందులు గుంపులు గుంపులగా చేరి చెత్తను చిందర వందర చేయడంతో పాటు అటుగావచ్చిన వారిపై మీద పడుతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దింతో పాటు దుర్వాసన రావడం, దోమలు ఎక్కువవడం తో అనారోగ్యం పాలవుతున్నామని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రాత్రి పూట ఈ సమస్య మరీ ఎక్కువగా ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సానిటరీ అధికారికి ఎన్ని సార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు. శానిటరీ అధికారి పారిశుధ్య పనులపై దృష్టి పెట్టకుండా, దసరా పనులలో బిజీ బిజీగా ఉన్నట్లు,విధులకు దుమ్మా కొడుతున్నట్లు స్థానికులు కొంతమంది ఆరోపిస్తున్నారు. నాలుగు రాళ్ల వచ్చే ఏరియాలో సమయం ఎక్కువ కేటాయించి చేతివాటం ప్రదర్శిస్తున్నట్లు ప్రచారం జోరుగా సాగుతుంది. గాజువాక లో నివాసం ఉంటున్న ఆయన ఆదివారం మాంసం చేపల బజార్లో బ్యాగులు బరువెక్కే వరకు చేతి వాటం ప్రదర్శిస్తాడని మార్కెట్‌లో పెద్ద టాక్. ఇప్పటికైనా పై అధికారులు శానిటరీ అధికారిపై దృష్టి పెట్టాలని, పందులు సమస్య పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

## సమస్యలతో సతమతమవుతున్న టిడ్కో ఇళ్ల లబ్ధిదారులు



యలమంచిలి, అక్టోబర్ 16, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా యలమంచిలి రాంనగర్ సమీపంలో ఐదు నెలల క్రితం పంపిణీ చేసిన టిడ్కో ఇళ్ల లబ్ధిదారులు సమస్యలతో సతమతమవుతున్నారు. జగనన్న ప్రభుత్వంలో పంపిణీ చేసిన ఇళ్ల లబ్ధిదారులకు ప్రధానంగా త్రాగునీరు విద్యుత్ మౌలిక వసతుల సమస్య వెంటాడుతుంది. త్రాగునీటి సమస్య కొన్ని రోజులుగా ఎదురవుతున్నప్పటికీ అటు కాంట్రాక్టర్ ప్రతినిధులు గాని మున్సిపల్ అధికారులు కానీ పట్టించుకోకపోవడంతో లబ్ధిదారులు లబోదిబోమంటున్నారు. యలమంచిలి మున్సిపాలిటీ పరిధిలో రాంనగర్ సమీపంలో జాతీయ రహదారి పక్కన ఖరీదైన స్థలాలలో టిట్కో అపార్ట్మెంట్లను నిర్మించి లబ్ధిదారులకు ఐదు నెలల క్రితం ఎంతో ఆర్భాటంగా టిడ్కోగృహాలను పంపిణీ చేశారు లబ్ధిదారులు ఎన్నో సంవత్సరాలు వేచి ఉన్న తర్వాత గృహాలు వచ్చే అన్న ఆనందంలో గృహప్రవేశాలు కూడా చేస్తున్నారు కానీ ఎక్కువ గృహాలు నిర్మించిన అక్కడ కనీస వసతి సౌకర్యాలు లేకపోవడంతో లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారు ప్రధానంగా మంచినీటి సమస్య ఎక్కువగా ఉందంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు టిడ్కోసముదాయంలో నాలుగు అంతస్తులు భవనాలు నిర్మించారు ఇలా స సుమారు 432 ప్లాట్లుగా నిర్మించి లబ్ధిదారులకు అందజేశారు కానీ సౌకర్యాలు కల్పించడంలో అధికారులు విఫలమయ్యారని పలు విమర్శలు ఎక్కువగా వినిపిస్తున్నాయి ప్రధానంగా నీటి సరఫరా పూర్తిస్థాయిలో లేదంటూ గృహాలు మంజూరైన లబ్ధిదారులు ఎవరికి చెప్పాలో తెలియని పరిస్థితి నెలకొన్నాయి మున్సిపాలిటీ అధికారులకు నెల రోజుల నుండి సమస్యలు చెబుతున్న పట్టించుకునే నాథుడు లేకుండా పోయింది అప్పుడప్పుడు మాత్రమే ట్యాంకర్ ద్వారా నీటిని సరఫరా చేస్తున్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించి నీటిని పూర్తిస్థాయిలో వచ్చే విధంగా చర్యలు చేపడతారని లబ్ధిదారులు కోరుకుంటున్నారు ఒకపక్క వచ్చిన దాంట్లో గృహప్రవేశాలు చేసి ఉండాలా లేక అద్దె ఇంట్లో అద్దె కడుతూ ఉంటూ మంజూరైన గృహానికి బ్యాంకుకు వాయిదా చెల్లించాల్సి వస్తుందంటూ లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. టిడ్కోగృహ సముదాయాలు ప్రాంతంలో సమస్యలను ఎవరికి విన్నవించుకోవాలో తెలియని పరిస్థితుల్లో లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారు నీటి సమస్య వీధిలైట్లు సమస్య జాతీయ రహదారి పక్కనుండడంతో భయాందోళనకు గురవుతున్నామని వీధిలైట్లు గురించి లైన్ మన్ కి తెలియజేస్తే మున్సిపల్ అధికారులకు చెప్పమని సలహా ఇస్తున్నారని లబ్ధిదారులు వాపోతున్నారు ఇప్పటికైనా టిడ్కోఅధికారులు మున్సిపల్ అధికారులు సమన్వయంతో గృహ సముదాయాల్లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని లేనిచో ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్తామని లబ్ధిదారులు అధికారులు ఆశ్రయిస్తున్నారు.

## దేవాలయ సందర్శన యాత్రకు సంఘీభావం

యలమంచిలి, అక్టోబర్ 16, ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు కె విజయబాబు చేస్తున్న దేవాలయ సందర్శన యాత్రకు 8రోజు యలమంచిలి నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు సంఘీభావం తెలిపారు. 21వ వార్డు పెద గొల్లపాలెం గ్రామంలో వినాయకుని గుడి, ఆంజనేయ స్వామి గుడి, రామాలయం, దుర్గాదేవి మండపం, 22వ వార్డు చిన గొల్లపాలెం రామాలయం, శ్రీకృష్ణుడు, గుడి దుర్గాదేవి మండపం, నవాబు పేట రామాలయం, దుర్గాదేవి మండపం, వెంకటాపురం రామాలయం, మరిడిమాంబ గుడి, అగ్రహారం గ్రామంలో లక్ష్మీ గణపతి సరస్వతి, సాయిబాబా గుడి, నూకాలమ్మ తల్లిగుడి శ్రీ దుర్గాదేవి గుడి, ఆంజనేయ స్వామి గుడి, శ్రీ పెద్దపుతల్లి గుడి, 23వ వార్డు కొక్కిరాపల్లి రామాలయం, ఆంజనేయ స్వామి, నూకల తల్లి గుడి, దుర్గాదేవి మండపం, మరిడిమాంబ చినిపాలమ్మ గుడి, శివాలయం, రైల్వే గేట్ దగ్గర వినాయకుని గుడి, ఆలయంలో పూజలు చేసి చంద్రబాబునాయుడు నిర్దోషిగా బయటకు రావాలని, 2024లో సీఎం కావాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అంగన్వాడీ సెల్ ఉపాధ్యక్షురాలు రాజన నారాయణమ్మ, పట్టణ పార్టీ అధ్యక్షులు గొర్లె నానాజీ, క్లస్టర్ ఇంచార్జ్ ఆడారి ఆదిమూర్తి, బొద్దపు శ్రీనివాసరావు, కౌన్సిలర్ మజ్జి రామకృష్ణ, కరణం రవికుమార్, యూత్ అధ్యక్షులు నమ్మి రమణ, ఊడి రామకృష్ణ, జనసేన టౌన్ పార్టీఅధ్యక్షులు, బొద్దపు శ్రీనివాసరావు, రూరల్ పార్టీ అధ్యక్షులు లాలం సోమనాయుడు, టిడిపి కార్యకర్తలు చల్ల నూకరాజు, గుర్రాల రాము, మజ్జి రాంబాబు,ఒమ్మి దేవుడు, ఒమ్మి తాతాజీ, బోదుపు రమణ, ఒమ్మి రమణబాబు, ముప్పిన మహేష్, లక్కరాజు రమణ, పాలరౌతురాము, బి.మంగాచారి, తప్పెట్ల శ్రీను బంగారు దేవుడు అభిమానులు నాయకులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ మునిసిపల్ మినిస్టీరియల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ కార్యవర్గ ఎన్నికలు

యలమంచిలి, అక్టోబర్ 16, ప్రభాతవార్త

బీమవరంలో జరిగిన ఆంధ్రప్రదేశ్ మునిసిపల్ మినిస్టీరియల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ కార్యవర్గ ఎన్నికల్లో ఎస్.కృష్ణ మోహన్ అధ్యక్షులు, ఎస్ నాయుడు బాబు (విశాఖపట్నం)ను జనరల్ సెక్రటరీగా ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. అదేవిధంగా విశాఖపట్నం జోన్ నుంచి సహాయక అధ్యక్షులు వై.ఎస్.సిహ్.పాపయ్యరాజు (విజినగరం)ను, ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎస్.ఫ్.అహ్మద్ (పార్వతీపురం మన్యం)ను, మహిళా సెక్రటరీగా జి.నీలిమ (అనకాపల్లి)ను, జాయింట్ సెక్రటరీగా టి.గోవింద్ (శ్రీకాకుళం)లు, ఎగ్జిక్యూటివ్ మెంబెర్‌గా బి.శ్రీనివాసరావు (శ్రీకాకుళం) ఎన్నుకున్నారు.

## గ్రంధాలయంలో చదవడం మాకిష్టం కార్యక్రమం

నర్సీపట్నం, అక్టోబర్ 16, ప్రభాతవార్త



నర్సీపట్నం శాఖా గ్రంధాలయంలో గ్రంధాలయాధికారి దయమంతి ఆధ్వర్యంలో సోమవారం చదవడం మాకిష్టం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల చేత పుస్తకాలు చదివించారు. స్పోకెన్ ఇంగ్లీష్, కమ్యూనికేషన్ స్కిల్స్‌పై శిక్షణ ఇచ్చారు. అనంతరం విశ్రాంతి లైబ్రరీనియన్ మురళీకృష్ణ మాట్లాడుతూ గ్రంథాలయం వల్ల ఉపయోగాలు పిల్లలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సుమారు 100 మంది పిల్లలు పాల్గన్నారు.

## నాన్ షెడ్యూల్ ఆదివాసి గ్రామాలను పాడేరు ఐటిడిఏలో కలపాలి



నర్సీపట్నం అక్టోబర్ 16, ప్రభాతవార్త

నర్సీపట్నం నియోజకవర్గంలో ఉన్న నాన్ షెడ్యూల్ గిరిజన గ్రామాలను పాడేరు ఐటీడీఏ పరిధిలో చేర్చాలని బిఎస్పీ నియోజకవర్గ ఇన్చార్జ్ బొట్టా నాగరాజు డిమాండ్ చేశారు. ఈ మేరకు గత నాలుగు రోజులుగా నాతవరం, గొలుగొండ మండలంలో ఉన్న ఆదివాసి గ్రామంలో బిఎస్పీ ఆధ్వర్యంలో చేపట్టిన బైక్ యాత్రను సోమవారం నర్సీపట్నం ఆర్డీవో కార్యాలయం వద్ద ముగింపు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. న్యాయంగా పొందాల్సిన గిరిజన హక్కులను నాన్ షెడ్యూల్ ఆదివాసీలు పొందలేకపోతున్నారని, ఈ బిల్లుకు వ్యతిరేకంగా మూడు నియోజకవర్గాల ఎమ్మెల్యేలు ఓట్ల కోసం ఆపేస్తున్నారని, ఇలా చేయడం వల్ల మమ్మాటికి గిరిజనులను మోసం చేయడమే అవుతుందన్నారు. తక్షణమే ఐదవ షెడ్యూల్లో చేర్చాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు. అలాగే నాతవరం మండలం సరుగుడు పంచాయతీ శివారు గ్రామం ఆసనగిరి గ్రామానికి రోడ్లు. లేక విద్యార్థులకు పాఠశాల లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. బైక్ యాత్ర చేసిన సందర్భంలో గిరిజన గ్రామాల్లో ప్రజలు పడుతున్న బాధలను స్వయంగా చూసామని, తక్షణమే వారి సమస్యలను పరిష్కరించాలని అధికారులు కోరారు. అనంతరం ఆర్డీవో కార్యాలయంలో ఏవోకి వినతిపత్రం పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి వాడపల్లి సంజీవ్ వాడపల్లి, కన్వీనర్ కొల్లు గంగాధర్, చిరంజీవి, బివిఎఫ్ జిల్లా కన్వీనర్ ఎం. ఆనంద్, సూరిబాబు, అచ్చిరాజు, నవీన్, నూకరాజు, సత్యనారాయణ, ఏపీ ఆదివాసీ సంఘం నాయకురాలు దేవి, మోహన్, శ్రీను, కుమార్ పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం కొరకు షార్ట్ టెండర్స్

పీఎం పాలెం, అక్టోబర్ 16, ప్రభాతవార్త

కమీషనర్ వైద్య ఆరోగ్య శాఖ విజయవాడ, ఆంధ్రప్రదేశ్ వారి ఆదేశాల మేరకు విశాఖపట్నం జిల్లాలో జరుగుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం కొరకు రెండు లక్షల బాగ్స్, ఫోల్డర్స్ కొనుగోలు చేసే నిమిత్తం షార్ట్ టెండర్స్ పిలవడం జరుగుతుందని కావున పైన తెలిపిన బాగ్స్, ఫోల్డర్స్‌ను సప్లై చేసే సంస్థలు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారి కార్యాలయానికి వచ్చి టెండర్ షెడ్యూల్ తీసుకొనగలరని తెలియచేయడమైనది. టెండర్ షెడ్యూల్ కాస్ట్ 3వేలు, విత్ ఈఎండి 2.5%, సదరు డి.డి.ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, విశాఖపట్నం వారి పేరు మీదుగా తీయవలెనని సేల్ అఫ్ టెండర్ ఈ నెల 16 నుండి 18 వరకు (సమయం ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 04:00 గంటలవరకు), టెండర్ సమర్పించుటకు ఆఖరి తేది ఈనెల 18 సాయంత్రం 04:00 గంటలవరకు, టెండర్ పిలిచే సమయం 19 తేదీ సాయంత్రం 04:00 గంటలకు అని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, విశాఖపట్నం వారు తెలియచేశారు.

## రేపు అందుబాటులో ఉండని డిప్యూటీ సీఎం

మాడుగుల అక్టోబర్ 16, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, రాష్ట్ర పంచాయతీ రాజ్,గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి బూడి ముత్యాలనాయుడు సోమవారం సాయంత్రం నుంచి మంగళవారం వరకు ప్రజలకు తారువ కార్యాలయంలో అందుబాటులో ఉండరనీ ఉప ముఖ్యమంత్రి కార్యాలయం సోమవారం సాయంత్రం తెలిపింది. కాబట్టి మాడుగుల నియోజకవర్గ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలందరూ గమనించాలని పేర్కొన్నారు.

## జనసేన రాజు గృహనిర్బంధం

చోడవరం అక్టోబర్ 16, ప్రభాతవార్త

గోవాడ సుగర్స్ సభ్య రైతుల చెరుకుబకాయలు అడిగేందుకు సోమవారం విశాఖ అనకాపల్లి జిల్లాలో పర్యటించిన ముఖ్యమంత్రి కార్యక్రమానికి బయలుదేరేందుకు సిద్ధమవుతున్న చోడవరం నియోజకవర్గ జనసేన ఇన్చార్జి పి వీఎస్ ఎన్ రాజును పోలీసులు గృహ నిర్బంధం చేశారు. ఈనెల 15వ తేదీ అర్ధరాత్రి కొత్తకోటలో గల రాజు స్వగృహానికి వెళ్లి ముఖ్యమంత్రి కార్యక్రమానికి వెలవద్దంటూ గృహనిర్బంధం చేశారు. దీనిపై రాజు మాట్లాడుతూ ఇలాంటి విధానాలు ప్రభుత్వానికి మంచిది కాదని పౌరులకు స్వేచ్ఛ లేకుండా పోతుందని ఇదేనా ప్రజా పాలన అంటూ ప్రశ్నించారు. అలాగే చోడవరంలో గల జనసేన నాయకులు మూలి నాయుడు రమేష్ ను కూడా పోలీసులు గృహ నిర్బంధం చేశారు

## అడవిలో అనుమానాస్పదంగా వ్యక్తి మృతి

### మూడు రోజుల క్రితమే మరణించినట్లు ధృవీకరణ -సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించిన సిఐ అశోక్ కుమార్ ఎస్ఐ అప్పలసూరి

గూడెంకొత్తవీధి, అక్టోబర్ 16 ప్రభాతవార్త

మండలంలో జీకేవీధి పంచాయితీ పరిధిలో ఎర్రవరం గ్రామానికి చెందిన సంకట సత్యనారాయణ (50) అనే వ్యక్తి మూడు రోజుల క్రితం నుండి కనిపించకపోవడంతో అనుమానం వచ్చిన కుటుంబ సభ్యులు అతనిని వెతకడం ప్రారంభించారు. వెతుకుతున్న క్రమంలో రామగడ్డ అడవిలో అనుమానాస్పదంగా మృతి చెంది మృతదేహం పూర్తిగా పాడైపోయి ఉండటాన్ని గమనించిన కుటుంబ సభ్యులు జీకేవీది పోలీసులకు సమాచారం అందించారు. దీంతో హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకున్న సర్కిల్ ఇన్‌స్పెక్టర్ అశోక్ కుమార్, సబ్ ఇన్‌స్పెక్టర్ అప్పలసూరి మృతదేహాన్ని పరిశీలించారు. మూడు రోజుల క్రితమే మృతి చెంది ఉంటాడని ధ్రువీకరించారు. మృతికి సంబంధించిన వివరాలను ఎస్ఐ అప్పలసూరికి వివరణ కోరగా కుటుంబ విషయంలో చిన్న చిన్న తగాదాలున్నాయని ఇటీవల పోలీస్ స్టేషన్‌కు కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేయగా విచారణకు రమ్మని పిలువగా రాలేదని తరచూ మద్యం సేవిస్తుండేవాడని ఈ క్రమంలోనే కొండపైకి వెళ్లి కాలుజారి మరణించి ఉంటాడని ఎస్ఐ అప్పలసూరి తెలిపారు.అనుమానస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతామని ఆయన అన్నారు. శవ పంచ నామా అనంతరం కుటుంబ సభ్యులకు మృతదేహాన్ని అందిస్తామని తెలిపారు.

ప్రజల ఆరోగ్యం దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తుంది

## ప్రజల ఆరోగ్యం దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తుంది

### సంక్షేమం చూసి ఓర్వలేకే టిడిపి విమర్శలకు పూనుకుంటుంది :ఎంపీపీ బోయిన కుమారి

గూడెంకొత్తవీధి, అక్టోబర్ 16 ప్రభాతవార్త



పేద ప్రజల ఆరోగ్య భద్రత కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆలోచన చేసి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని దిగ్విజయంగా అమలు చేయడం సహించలేని తెలుగుదేశం పార్టీ నాయకులు రకరకాల విమర్శలు చేస్తున్నారని ప్రజా ఆరోగ్యం పట్ల వారికి ఉన్న శ్రద్ధ ఇదేనా అంటూ గూడెంకొత్తవీధి ఎంపీపీ బోయిన కుమారి ఎద్దేవా చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధికార యంత్రాంగంతో ఆలోచన చేసి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి పేద మధ్య తరగతి ప్రజలకు పూర్తిస్థాయి ఆరోగ్య పరీక్షలతో పాటు సేవలు అందించాలని ఉద్దేశంతో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్నారని ఈ కార్యక్రమంలో అందరూ హాజరై తమ ఆరోగ్య పరీక్షలను చేయించుకుని సంపూర్ణ ఆరోగ్యం కోసం ప్రయత్నం చేస్తున్నారని అటువంటి మంచి కార్యక్రమాన్ని చూడలేని తెలుగుదేశం నాయకులు తమకు తోచిన విమర్శలు చేస్తున్నారని ప్రజలు ఆరోగ్యంగా ఉండడం తెలుగుదేశం నాయకులకు ఇష్టం లేదా లేక ప్రభుత్వంపై విమర్శలు చేయాలని లక్ష్యంతో చేస్తున్నారా అని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. అల్లూరి జిల్లా గూడెంకొత్తవీధి మండలంలో వివిధ సచివాలయాల పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం దిగ్విజయంగా అమలు జరుగుతుందని ప్రత్యేక వైద్యుల బృందంతో పాటు స్థానిక వైద్యులతో ఈ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి హాజరయ్యే రోగులకు అన్ని రకాల పరీక్షలను నిర్వహించి వారికి ఉచితంగా వైద్యం అందించడమే కాకుండా మందుల సరఫరా చేయడం జరుగుతుందని దీనిని అన్ని ప్రాంతాలలోనూ గిరిజన ప్రజలు సద్వినియోగం చేసుకుంటున్నారని దీంతో అధికార వైయస్సార్ పార్టీకి వస్తున్న పేరును చూడలేక తెలుగుదేశం పార్టీ నాయకులు విమర్శలకు దిగుతున్నారని ప్రజలకు అవసరమైన ఎన్నో రకాల కార్యక్రమాలను అధికార వైయస్సార్ పార్టీ నిర్వహించడం ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీకి మింగుడు పడడం లేదని ఎంపీపీ బోయిన కుమారి అన్నారు.ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలను కళ్ళు ఉండి చూడలేని తెలుగుదేశం నాయకులు విమర్శలకు దిగడం హాస్యాస్దంగా ఉందని ఎటువంటి అవినీతి అవకతవకలకు తావు లేకుండా ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని పథకాలను నేరుగా గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజలకు అందజేయడం ఒక రికార్డు అని గత ప్రభుత్వంలో చేపట్టిన అనేక పథకాలు అవినీతి మయంగా ఉన్నాయని దాని పర్యవస్థానమే ఇప్పుడు ఆ పార్టీ అధినేత జైలు జీవితం గడుపుతున్నారని చట్టం పరిధిలో ఎవరైనా ఒక్కటేనని కోట్ల రూపాయల నిధులు నిరుద్యోగుల పేరిట స్వాహా చేసి ఇప్పుడు తమకేమీ తెలియదు అన్నట్లు నంగనాసి వ్యాసాలు వేస్తున్నారని దీనికి స్థానిక తెలుగుదేశం నాయకులు వంత పాడడమే కాకుండా తమ నాయకుడు మచ్చలేని చంద్రుడులా బయటకు వస్తాడంటూ తెలుగుదేశం నాయకులు రోడ్లమీద పడి దొర్లుతున్నారని ఇలా ఎంతకాలం రోడ్లమీద పడి దొర్లుతారో అది వారి ఇష్టమని కానీ ప్రజా సంక్షేమ పథకాలు ప్రజలకు అవసరమైన కార్యక్రమాలు నిర్వహించే అధికార వైయస్సార్ పార్టీపై విమర్శలకు దిగితే అటువంటి వారికి తగిన బుద్ధి చెబుతామని ఎంపీపీ బోయిన కుమారి హెచ్చరించారు

## జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం ప్రారంభం

పీఎం పాలెం, అక్టోబర్ 16, ప్రభాతవార్త



బక్కన్నపాలెంలో జరుగుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంను గౌరవ వైద్య ఆరోగ్య శాఖా మాత్యులు, జిల్లా ఇన్‌చార్జ్ మంత్రివిడదల రజిని ప్రారంబించి, వైద్య ఆరోగ్య శాఖ లో పలు అభివృద్ధి కార్యక్రమాలు, పలు ఉద్యోగ నియామకాలు చేయడం జరిగిందని, వైద్య ఆరోగ్య శాఖను సమూల మార్పు చేయడం జరిగిందని తెలియచేశారు. శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు వారు ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించి ఈ ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియచేశారు. అంతేకాకుండా శాసన సభ్యులు తమ నియోజకవర్గంలో సాధ్యమైనన్ని ఆరోగ్య శిబిరాలకు హాజరు అయి ప్రజలందరికి అందుబాటులో ఉంటానని మరియు అవసరమైన మేరకు ఆరోగ్య సిబ్బందిని మరియు గ్రామంలో గల ఇతర డిపార్ట్మెంట్స్ సిబ్బందిని ఉపయోగించుకుని సక్రమంగా అని అభివృద్ధి పనులు ఈ నియోజకవర్గంలో జరుగుతున్నాయని, ఈ జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యులు ఇతర ఆరోగ్య సిబ్బంది, జీవీఎంసీ శానిటేషన్ సిబ్బంది, సచివాలయ వాలంటీర్స్, ఆశా కార్యకర్తలు సహకరించడం వలన ఈ కార్యక్రమం సఫలీకృతం అయిందని కొనియాడారు. జిల్లా కలెక్టర్ డా.మల్లికార్జున, ఐఏఎస్ వారు మాట్లాడుతూ వైద్య ఆరోగ్య శాఖ ద్వారా పలు అభివృద్ధి కార్యక్రమాలు జిల్లాలో జరిగాయని, పలు పట్టణ ఆరోగ్య కేంద్రాల నూతన భవనాలను నిర్మించడం జరిగిందని మరియు ఈ ఆరోగ్య సేవలను ప్రజలు వినియోగించుకోవాలని తెలియచేశారు. జీవీఎంసీ కమీషనర్ సాయికాంత్, ఐఏఎస్ వారు మాట్లాడుతూ మున్సిపల్ సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది సమన్వయంతో ఈ జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలను రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్వహించడం జరిగిందని ప్రజలు వినియోగించుకోవాలని తెలియచేశారు. డా.పి.జగదీశ్వర రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారు పాల్గొని అమూల్యమైన సూచనలు చేశారు. ఇవి గ్రామీణ ప్రాంతం ఐన ఆనందపురం ప్రాధమిక ఆరోగ్య కేంద్రం లో గల గండిగుండం, ఆర్.తాళ్లవలస ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో గల దాకమర్రి, రేవిడి ప్రాధమిక ఆరోగ్య కేంద్రం లో గల అనంతవరం, మరియు 19 పట్టణ ఆరోగ్య కేంద్ర సచివాలయాలలో నిర్వహించారు. గ్రామీణ ప్రాంతం 3 కేంద్రములలో %ణ్రా% సాయంత్రం 6గంటల వరకు 1823 మంది, పట్టణ ప్రాంతంలో 19 సచివాలయాలలో 3319 మందికి మొత్తం 5142 మందికి వైద్య సేవలు అందించడమే కాకుండా ఉచితంగా మందులు కూడా ఇవ్వడం జరిగింది. పైన చూసిన ఓపీలో స్పెషలిస్ట్ సేవలు ఉచితంగా అందించడం జరిగిందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.పి.జగదీశ్వర రావు తెలియచేశారు. ఈ వైద్య శిబిరాల్లో డా.పి.జగదీశ్వర రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, గౌరవ వార్డు సభ్యులు, పట్టణ ఆరోగ్య కేంద్ర వైద్యులు, జివిఎంసి అధికారులు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## కేజే పురంలో అష్టలక్ష్మి పూజలు



మాడుగుల అక్టోబర్ 16, ప్రభాతవార్త

దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మాడుగుల మండలం కేజవరం జంక్షన్ లో వేంచేసియున్న శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో సోమవారం అష్టలక్ష్మి పూజలు ఘనంగా నిర్వహించారు ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు జరిగిన పూజ అనంతరం భక్తులకు అన్నప్రసాదాన్ని ఉచితంగా అందజేశారు ఈ నవరాత్రులు తొమ్మిది రోజులు ప్రతిరోజు ఉదయం అష్టలక్ష్మి పూజలు కుంకుమ పూజలు ఆలయంలో నిర్వహించడం జరుగుతుందని ఆలయ కమిటీ అధ్యక్షుడు రాపేట రామ కొండారావు తెలిపారు ఉత్సవాలకు సహకరిస్తున్న భక్తులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు



## సత్యవరంలో ఆరోగ్య సురక్ష

మాడుగుల అక్టోబర్ 16, ప్రభాతవార్త

మాడుగుల మండలం సత్యవరం గ్రామంలో సోమవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు రామధర్మజ ఈ శిబిరాన్ని ప్రారంభించి ప్రతి ఒక్కరు సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్యులు వారి సిబ్బంది వచ్చిన రోగులను తనిఖీ చేసి వారికి కావలసిన మందులు అందజేసి సూచనలు చేశారు. నేత్ర రోగులను కూడా తనిఖీ చేశారు. బిపి షుగర్ పరికలతోపాటు అవసరమైన వారికి ఈసీజీలు కూడా తీశారు. ఈ కార్యక్రమంలో ఎండిఓ మీనా కుమారి, స్థానిక నాయకులు నాగరాజు తదితరులు పాల్గొన్నారు

## డిసిసి అధ్యక్షునికీ అభినందన సభ

మాడుగుల, అక్టోబర్ 16, ప్రభాతవార్త



మాడుగుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పడాల కొండలరావు ఆధ్వర్యంలో అనకాపల్లి జిల్లా నూతన డీసీసీ అధ్యక్షులు బొడ్డు శ్రీనివాస్‌కి అభినందన సన్మాన సభ మాడుగులలో సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా స్థానిక ఇందిరగాంధీ, రాజీవ్ గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నూతనంగా ఎన్నికైన జిల్లా డీసీసీ అధ్యక్షులు బొడ్డు శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ విధి,విధానాలు ప్రజల్లోకి తీసుకెళ్ళి పార్టికి పూర్వ వైభవం ను తీసుకు రావడానికి ప్రయత్నం చేస్తానని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు పి.అమరయ్య శెట్టి, బి రాజు,కె వి సత్యనారాయణ ,కె నూక అప్పారావు, చీకటి పరదేశి, పేరపు అప్పన్న దొర ,మురుకుర్తి అప్పారావు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తాను

విశాఖపట్నం అక్టోబర్ 16, ప్రభాతవార్త

సోమవారం సాయంత్రం 92వ వార్డు లో జీవీఎంసీ కోఆప్షన్స్ సభ్యులు బెహరా భాస్కర్ రావు ఆధ్వర్యంలో గోపాలపట్నం సచివాలయం-2 జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఏపిఎంఎస్ఎంఈడిసి ఛైర్మన్ ఆడారి ఆనంద్‌కుమార్ పాల్గొన్నారు. ఈసందర్భంగా సుమారు 400మంది లబ్ధిదారులకు జగనన్న బ్రౌచర్లను అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందే విధంగా తన వంతు కృషి చేస్తానని ఆయన అన్నారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ తమ సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తాని హామీ ఇచ్చారు. ప్రతి ఒక్కరి సమస్యను నా సమస్యగా భావించి ఆయన ఈసందర్భంగా ప్రజల వద్దనుంచి వినతి పత్రాలను స్వీకరించారు. నియోజకవర్గంలో భవిష్యత్తులో మరిన్ని రూ. కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని ఈసందర్భంగా తెలిపారు. ఈకార్యక్రమంలో 92 వవార్డు గొర్లె అప్పలస్వామినాయుడు, 91వ వార్డు అధ్యక్షులు గునిశెట్టి శ్రీనివాసరావు,క్లస్టర్ ఇంచార్జ్ జి మురళికృష్ణ, సచివాలయం సిబ్బంది, ఆర్ పిలు పెద్ద ఎత్తున కార్యకర్తలు మహిళలు స్థానిక ప్రజానీకం వాలంటీర్ల గృహసారధులు శానిటేసన్ సిబ్బంది వారు హాజరై ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయడం జరిగింది.

## చంద్రబాబు అరెస్టుకు నిరసనగా ...

7వ పేజీ తరువాయి..

కోరారు. ప్రతిపక్షాలతో ముఖ్యమంత్రి మాట్లాడి సమస్యల కోసం చర్చించే అన్నావాయితీ ఉండేది తెలిపారు. ఈ ముఖ్యమంత్రి ఆ అనవాయితీని పక్కన పెట్టారు. ఎన్నికల్లో వైసీపీ ఓడిపోతుంది. టీడీపీ అధికారంలోకి వస్తుందని జ్యోశ్యం చెప్పారు. ఋషికొండ లో జరుగుతున్న నిర్మాణం ముఖ్యమంత్రి కార్యాలయం అని చేస్తే తప్పులేదు ఉత్తరాంధ్ర అభివృద్ధి పేరుతో దొడ్డి దారిన వస్తున్నారు. ఇన్ని రోజులు గుర్తు రాని ఉత్తరాంధ్ర వెనుకబాటుతనం ఇప్పుడు గుర్తొచ్చిందా..? ముఖ్యమంత్రి కలవాలని కోరుకున్నందుకు మా నాయకులు అందరినీ హౌస్ అరెస్ట్ చేశారు. ప్రజాస్వామ్యంలో నిరసనలు చేసకునేందుకు హక్కు ఉంది. రేపు చంద్రబాబు కడిగిన ముత్యంలా బయటకు వస్తారు అని తెలిపారు. వైసీపీ కి ఇవే చివరి ఎన్నికలు అని తెలిపారు.

## కేంద్ర హౌసింగ్ మంత్రితో విజయసాయిరెడ్డి భేటీ'...

7వ పేజీ తరువాయి..

జగన్మోహనరెడి సారథ్యంలో గృహ నిర్మాణానిక సంబంధించి అమలవుతున్న ప్రధానమంత్రి ఆవాస్ యోజన, బిఎల్సీ (బెనిఫిసియో లెడ్-కన్‌స్ట్రక్షన్), ఎహెచ్‌పి (అఫర్డబుల్ హౌసింగ్ ఇన్‌పార్టనర్ షిప్) మొదలగు పథకాల గురించి సుదీర్ఘంగా చర్చించారు. అంతకుముందు మంత్రినిదుశ్శాలువతో సత్కరించారు. అనంతరం ట్విట్టర్‌లో పోస్ట్ చేశారు.

## ఐటీ హబ్‌గా విశాఖ

7వ పేజీ తరువాయి..

సహకరిస్తానన్నారు. విశాఖకు రావడం ఖాయమని, డిసెంబర్‌లోగా రావడానికి పనులు వేగవంతంగా జరుగుతున్నాయన్నారు.డిసెంబర్‌నుంచి తాను విశాఖలోనే ఉంటానని ఆయన వెల్లడించారు.తనతోపాటు సీఎంఓ కార్యాలయం అధికార్లు, ఇతర సిబ్బంది అంతా ఇక్కడికే వస్తారన్నారు. ఈ విషయంపై అధికార్లు కార్యాలయాలలు, ఇతర అంశాలకు సంబంధించిన ఏర్పాట్లులో ఉన్నారన్నారు. పరిపాలనా విభాగమంతా ఇక్కడకి వస్తుందన్నారు. విశాఖకు ఉజ్జ్వల భవిష్యత్తు ఉందని, కలల నగరంగా అభివృద్ధి చెందుతోందన్నారు.ఇండియన్ ఆయిల్‌కార్పొరేషన్, హెచ్‌పిసిఎల్ ఉనా న్నయని, 20 వేల మంది నేవల్ అధికార్ల కుటుంబాలతో కూడిన ఈస్టర్న్ నేవల్ కమాండ్ వంటి సెక్టార్ సంస్థలు, రెండు బలమైన పోర్టులు ఉన్నాయన్నారు. మరో పోర్టు శ్రీకాకుళంలో ఏర్పాటు చేస్తామన్నారు. మరో రెండేళ్లలో అత్యంత అందమైన అంతర్జాతీయ విమానా శ్రయం అందుబాటులోకి రాబోతుందన్నారు. ఇన్ఫోసిస్ రాకతో విశాఖ మరింతవేగంగా అభివృద్ధి చెందుతున్నారు. ఇన్ఫోసిస్ ప్రతినిధులు నిలంజన్ రాయ్ ,నీలాద్రిప్రసాద్ మిశ్రా, ఇతర ఇన్ఫోసిస్ ప్రతినిధులను, మంత్రి వర్గ సహచరులను ఆయన అభినందించారు. ఇదీ ఇలా ఉండగా, అచ్యుతాపురంలో లారస్ యూనిట్-2ను సీఎం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 460 కోట్ల రూపాయలతో నెలకొల్పుతున్నారన్నారు. ఈ పరిశ్రమ ఏర్పాటు చేయడం వల్ల 1200 మందికి ఉద్యోగావకాశాలు లభిస్తాయన్నారు. మరో రెండు యూనిట్లుకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ రెండు యూనిట్లుకు 650 కోట్లతో నిర్మించనున్నారన్నారు. ఈ రెండు యూనిట్లు వల్ల 1200 మందికి ఉపాధి లభిస్తుందన్నారు. అనంతరం పరవాడ ఫార్మాసెజ్‌లో ఫార్మాయూనిట్‌ను సీఎం ప్రారంభించారు. ఈ కార్య క్రమంలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్, రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మంత్రి విడదల రజని, మేయర్ గొలగాని హరి వెంకటకుమారి, మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు, తితిదే మాజీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లిఖార్జున,జీవిఎంసీ కమిషనర్ సిఎం సాయికాంత్ వర్మ తదితర్లు పాల్గొన్నారు.

## స్పష్టం చేసిన కేంద్ర జిఎస్టీ డిజి లేఖ....

7వ పేజీ తరువాయి..

రాష్ట్రంలో పెట్టుబడుల పరుగు కొనసాగుతుందని విజయసాయిరెడ్డి తెలిపారు. రాష్ట్రంలో మరో రూ.1624 కోట్ల పెట్టుబడులు వాస్తవ రూపలోకివచ్చాయని అన్నారు. విశాఖలో సిఎం జగన్ చేతుల మీదుగా 1000 సీటింగ్ సామర్థ్యంతో ఇన్ఫోసిస్ కార్యాలయం ప్రారంభమయ్యిందన్నారు. భవిష్యత్‌లో ఇన్ఫోసిస్ రాష్ట్రంలో మరింతగా విస్తరించే అవకాశం ఉందని అలాగేవిశాఖలో ఈ సంస్థ ప్రారంభం రాష్ట్రంలో ఐటి రంగ అభివృద్ధి మరింత ఊపందిస్తుందని అన్నారు.

### '2036లో ఇండియాలో ఒలింపిక్స్ నిర్వహించేందుకు సన్నాహాలు'

ఇండియలో 2036లో ఒలింపిక్స్ నిర్వహించేందుక సన్నాహాలు చేస్తున్నారని ఈ మేరకుదేశప్రధాని నరేంద్రమెడి తీసుకున్న నిర్ణయం భారత ప్రజలను గర్వపడేలా చేసిందని విజయసాయి రెడ్డి అన్నారు. ఏసియన్ గేమ్స్‌లో ఇండియా సాధించన 107 మెడల్స్ ద్వారా స్పోర్ట్స్‌లో భారతదేశ సత్తా ప్రపంచానికి చాటిచెప్పిందని అలాగేఒలింపిక్స్ నిర్వహించడం ఎంతో ప్రేరణ కలిగిను ందని ఆయన అన్నారు.

## బీచ్ క్లీనింగ్ మిషన్ వాహనాలను ప్రారంభించిన సీఎం జగన్

7వ పేజీ తరువాయి..

జీవిఎంసీ ఏర్పాటుచేసిన ఆరు బీచ్‌క్లీనింగ్ వాహనాలను ప్రారంభోత్సవం చేశారు. ముందుగా వాహనాల పనితీరును అక్కడ ఏర్పాటు చేసిన వీడియావ ప్రదర్శన ద్వారా తిలకించిన తదుపరి ఒక వాహనాన్ని అధిరోహించి డ్రైవర్ కూర్చున్న చోట కేబిన్‌తోపాటు ఎయిర్ కండిషన్ ఏర్పాటు చేయాలని అధికార్లు, వాహనాల తయారీ సంస్థ ప్రతినిధులకు సూచించారు. విశాఖ నగరానికి సముద్రతీరం తలమానికమని, ఈ సముద్ర తీర పరిశుభ్రతకు, పరిరక్షణకు ఆధునికతో కూడిన బీచ్‌క్లీనింగ్ మెషిన్ వాహనాలు ఎంతో అవసరమన్నారు. ఈ వాహనాల ద్వారా విశాఖ నగర బీచ్‌లలో వ్యర్థాలను ఆరికట్ట వచ్చునని, తద్వారా విశాఖ నగరంలో క్లీనర్ బీచ్ పర్యాటకుల సంఖ్య మరింత పెరుగుతుందన్నారు. ఈ వాహనాల దా ్వరా బీచ్‌లో వ్యర్థాలను వెలికి తీయడం ద్వారా కాలుష్యాన్ని ఆరికట్టవచ్చునన్నారు. ఈ వాహనాలు పామ్ టెక్ సంస్థ జర్మనీ టెక్నాలజీతో తయారు చేసిందని, మూడు సంవత్సరాలు ఆపరేషన్ , మెయింటినెన్స్ కొరకు ఆ సంస్థకు జీవిఎంసీ ఇవ్వడం జరిగిందన్నారు. తక్కువ సమయంలో తక్కువ ఖర్చుతో పరిశుభ్రపరుస్తుందని ప్రభుత్వ ప్రత్యేక ముఖ్యకార్యదర్శి వై.శ్రీలక్ష్మీ, జీవిఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ, పామ్ టెక్ సంస్థ ప్రతినిధులు సీఎంకి వివరించారు. రాష్ట్ర మున్సిఫల్ శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్, ఇన్‌ఛార్జి మంత్రి విడుదల రజని, ఉమ్మడి జిల్లా పార్టీ సమన్వయకర్త వైవి సుబ్బారెడ్డి, నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి, ఎమ్మెల్సీలు వంశీకృష్ణయాదవ్, వరద కళ్యాణి, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లిఖార్జున, జీవిఎంసీ కమిష నర్ సాయికాంత్ వర్మ, మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు, ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్, నెడ్ క్యాప్ చైర్మన్ కెకెరాజు, డిప్యూటీ జియ్యాని శ్రీధర్‌లతోపాటు పార్టీ ప్రతినిధులు, అధికార్లు పాల్గొన్నారు.

## ఆరోగ్య వంతమైన సమాజమే....

విశాఖపట్నం అక్టోబర్ 16, ప్రభాతవార్త

భీమిలి నియోజకవర్గం దుక్కవాని పాలెం లో సోమవారం కార్యక్రమంలో భాగంగా ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజని ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేయడం జరిగింది. అనంతరం అంగన్వాడీ టీచర్లు ఏర్పాటు చేసిన వివిధ రకాలైన స్టాల్స్‌లను సందర్శించిన వైద్య శిబిరంలో వైద్య సిబ్బంది ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలను పర్యవేక్షించడం జరిగింది. అనంతరం గర్భిణీ లు పసుపు కుంకుమ పట్టు వస్త్రాలు విడదల రజని ముత్తంశెట్టి శ్రీనివాసరావు , విశాఖ కలెక్టర మల్లికార్జున రావు అందివ్వడం జరిగింది. ఈకార్యక్రమం ఉద్దేశించి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం లో అందించే వైద్య సేవల శిబిరాల విషయంలో ఎక్కడా ఎలాంటి రాజీ పడవద్దు అంటున్న ఉద్దేశించి ఆరోగ్య శాఖ మంత్రి కార్యక్రమంను ఉద్దేశించి ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్రముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆరోగ్య వంతమైన సమాజమే లక్ష్యంగా ఏపీ ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష అనే వినూత్న కార్యక్రమంకి శ్రీకారం చుట్టిందని ఇందులో భాగంగా వైద్యులు స్వయంగా ప్రజలు చెంతకు వెళ్లి వారికి వివిధ రకాల వైద్య పరీక్షలు చేసి ఉచిత మందులు అందజేస్తున్నారు. అని దివంగత ముఖ్యమంత్రి రాజన్న ఆరోగ్య శ్రీ సృష్టి కర్త అయితే ఆయన కుమారుడైన జగనన్న ఆరోగ్య ప్రదాతఅని ఆయన మస్తిష్కంలో పుట్టిన ఈ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం వాడవాడలా ప్రతీ వీధికి ప్రతీ గడప కు ప్రతీ కుటుంబం కి చురువై ఈ ఆరోగ్య సురక్ష శిబిరాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయిని అంతేకాక గ్రామ గ్రామన నిర్వహిస్తున్న ఈ వైద్య శిబిరాలకు విశేష స్పందన లభిస్తుంది అని జగనన్న ప్రవేశపెట్టి ఆరోగ్య సురక్ష పై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించడంతో పాటు విద్య శిబిరాలు నిర్వాహణ తో పాటు శిభిరాలకు ప్రజలను తరలించడం లో సంపూర్ణ బాధ్యత ప్రతీ ఒక్కరు తీసికోవాలని జగనన్న పాలన ఆలోచనా విధానం కే విధేయులుగా నడవడమే మన అందరి ప్రామనికం అని మధురవాడ జోన్లోఓ అధిక సంఖ్యలో రోజువారి కూలి చేసుకునే పేద మధ్యతరగతి ప్రజలు ఉన్నారని నేను ఎమ్మెల్యేగా ఇక్కడే 6ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలుముఖ్యమంత్రి ఏమి చొరవతో నిర్మాణం చేపట్టి మెరుగైన వైద్యం అందించడం జరిగింది. వైద్య శిబిరంలో విశిష్ట వైద్యసేవలు అందిస్తున్న వైద్యులను రజని ముత్తంశెట్టి ని ఘనంగా సన్మానించడం జరిగింది. ఈకార్యక్రమంలో విశాఖ జిల్లా కలెక్టర్ మల్లికార్జున, జిల్లా మున్సిపల్ కమిషనర్ సాయ్‌కాంత్, డియంహెజ్ ఓ జగదీశ్వరావు మూడు జిల్లాల యువజన విభాగం అధ్యక్షులు ముత్తంశెట్టి శివనందీష్‌బాబు, ప్రభుత్వం వైద్య అధికారులు మండలం నాయకులు సచివాలయం కన్వీనర్లు గృహ సారధులు ఆయా ఆయా పదవుల్లో ఉన్నవారు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గాయత్రీ దేవిగా దర్శనమిచ్చిన దుర్గమ్మ



మాధవధార, అక్టోబర్ 16, ప్రభాతవార్త

మాధవధార, సీతాన్నాగార్డెన్స్‌లో శ్రీ గాయత్రీదేవి శ్రీ కనకమహాలక్ష్మి శ్రీ కనకదుర్గ దేవి ఆలయంలో కనకదుర్గమ్మ శరన్నావరాత్రి ఉత్సవాలో రెండవ రోజు శ్రీ గాయత్రీ దేవిగా అమ్మవారు దర్శనమిచ్చారు. ఈ పూజల్లో భాగంగా పలువురు భక్తులు అమ్మవారికి జలాభిషేకాలు చేశారు. అనంతరం కుంకుమార్చన లో పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందజేసినట్టుగా ఆలయ ధర్మకర్త సనపల కీర్తి తెలిపారు.

## సీతం కళాశాలలో ప్రాంగణ నియామకాలు

మాధవధార, అక్టోబర్ 16, ప్రభాతవార్త



స్థానిక గాజులరేగ పరిధిలో గల సీతం ఇంజనీరింగ్ కళాశాలలో తేది 18న డాక్టర్ రెడ్డీస్ వారిచే ప్రాంగణ నియామకాలు నిర్వహించ బడతాయి. ఈ ప్రాంగణ నియామకాలలో విజయనగరం, విశాఖపట్నం, శ్రీకాకుళం జిల్లాలో డిగ్రీ బిఎస్‌సి (కెమిస్ట్రీ) 2022 మరియు 2023 పాసైనా విద్యార్థులు, డిప్లొమా (ఇ.ఇ.ఇ అండ్ మెకానికల్, ఇంస్ట్రుమెంటేషన్, కెమికల్) 2022, 2023 పాసైనా విద్యార్థులు అర్హులు. ఇందులో రెండు రకాల నియామకాలు ఉంటాయని డాక్టర్ రెడ్డీస్ సంస్థ వారు తెలియజేసారు. బిఎస్‌సి (కెమిస్ట్రీ) అప్రెంటీస్ ట్రైనీ, డిప్లొమా అప్రెంటీస్ ట్రైనీ అని తెలియజేసారు. సీతం కళాశాల డైరెక్టర్ డాక్టర్ మజ్జి శశిభూషణ రావుమాట్లాడుతూ ఈ అవకాశం వినియోగించుకోవాలని విద్యార్థులకి పిలుపునిచ్చారు.

## రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలుగా నియామకంపై హర్షం..

ఎటపాక, అక్టోబర్ 16, ప్రభాతవార్త



బిజెపి మోర్చ మహిళా రాష్ట్ర ఉపాధ్యక్షురాలుగా కుంజం సత్య నారాయణమ్మను నియమిస్తూ రాష్ట్ర కమిటి ఉత్తర్వులు ఇవ్వడం పట్ల బిజెపి జిల్లా యువ మోర్చ ప్రధాన కార్యదర్శి మోడే సతీష్ కుమార్ కల్లూరి కృష్ణ సీనియర్ నాయకులు కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కష్ట పడి పని చేసిన ప్రతి ఒక్కరినీ పార్టీ గుర్తిస్తుందని అన్నారు. అలాగే పార్టీ అభివృద్ధికి కోసం కృషి చేసిన వారికి పదవులతో పాటు గుర్తింపు లభిస్తుంది అని అన్నారు. ఈ పదవి ఇచ్చేందుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. కష్టపడి పార్టీ అభివృద్ధికి కృషి చేస్తాను ఆమె అన్నారు.

## గిరిజన ఉత్పత్తుల అభివృద్ధికి మరింత కృషి: ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గనోరె...

రంపచోడవరం, అక్టోబర్ 16 ప్రభాతవార్త



ఏజెన్సీలోని గిరిజన ఉత్పత్తులు అభివృద్ధి చేసి జాతీయస్థాయిలో మార్కెటింగ్కు పంపడం జరుగుతుందని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గానోరే పేర్కొన్నారు.సోమవారం స్థానిక యూత్ ట్రైనింగ్ సెంటర్లో గిరిజన ఉత్పత్తులు భారత ప్రభుత్వ గిరిజన మంత్రిత్వ శాఖ ట్రైఫాడ్ ద్వారా అడవి ఉత్పత్తులు మార్కెటింగ్ సౌకర్యం ఏర్పాటు కొరకు వందన్ వికాస కేంద్రాలు మహిళా సమాఖ్యలు గిరిజన ప్రాంతంలోని అడవి ఉత్పత్తులైన చింతపండు, చీపుర్లు, జీడిపప్పు, తేనె, జీడిపప్పు, పసుపు, సేంద్రియ రసాయనాలు తదితర ఉత్పత్తులు తయారు చేయుచున్న సంఘ సభ్యులకు ట్రైఫాడ్ రీజనల్ మేనేజర్ శ్రీనివాసరావు, జిసిసి అధికారులు వెలుగు శాఖ అధికారులు ఏర్పాటుచేసిన కార్యక్రమానికి రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ముఖ్యఅతిథిగా హాజరై ముందుగా జ్యోతి ప్రజ్వలన నిర్వహించారు. ఈ సందర్భంగా ఐటీడీఏ ప్రాజెక్ట్ సూరజ్ గానోరే మాట్లాడుతూ ఏజెన్సీలోని తయారుచేసిన అడవి ఉత్పత్తులను ప్రోత్సహించే విధంగా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం ట్రైపాడ్ ద్వారా వందన్ వికాస కేంద్రాల ద్వారా మహిళా సంఘాలు ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. ఏజెన్సీలోని అడవి ఉత్పత్తులకు జాతీయస్థాయిలో మంచి గుర్తింపు ఉందని అదేవిధంగా ఈ ఉత్పత్తులకు ట్రైఫాడ్ ద్వారా మార్కెటింగ్ సౌకర్యం ఏర్పాటు చేసేవిధంగా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. అడవి ఉత్పత్తులు తయారీకి వెలుగు. జిసిసి అధికారులు ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేయాలని ఆయన అన్నారు. భారత ప్రభుత్వ గిరిజన మంత్రిత్వ శాఖ ట్రైపాడ్ రీజనల్ మేనేజర్ ఢిల్లీ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ రాష్ట్రంలోని అన్ని ఐటీడీఏ పరిధిలో గల వందన వికాస కేంద్రాలు. మహిళా సంఘాలు తయారు చేయుచున్న అడవి ఉత్పత్తులను పరిశీలించి జాతీయస్థాయిలో ట్రైఫాడ్ ద్వారా మార్కెటింగ్ కల్పించే విధంగా తగుచర్యలు తీసుకోవడం జరుగుతుందని అదేవిధంగా మంచి ఉత్పత్తులను గుర్తించి ఇతర దేశాల్లో కూడా మార్కెటింగ్ ఏర్పాటు చేసే విధంగా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ గిరిజన ఉత్పత్తులకు జాతీయస్థాయిలో మంచి గుర్తింపు ఉందని ఆయన అన్నారు. అడవి ఉత్పత్తులను ఇంకా అభివృద్ధి చెందే విధంగా ట్రైపాడ్ ప్రోత్సహించడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిసిసి డివిజనల్ మేనేజర్ జి.పార్వతీశ్వరరావు, వెలుగు ఏపీడి ఎ.శ్రీనివాసరావు, వెలుగు యాంకర్ పర్సన్ రామరాజు, జీసీసీ సీనియర్ మేనేజర్ ముర్ల, నాగ వెంకట రాజారెడ్డి, వైటిసి మేనేజర్ సుదీర్, మహిళా సంఘాల సభ్యులు, ట్రైఫాడ్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి : ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి సోరజ్ గనోరే




రంపచోడవరం, అక్టోబర్ 16, ప్రభాతవార్త

ఏజెన్సీలోని మారుమూల గ్రామాలకు సంబంధించిన సమస్యల దరఖాస్తులు వ్యక్తిగతమునకు సంబంధించిన సమస్యల దరఖాస్తులను స్వీకరించి కొన్ని సమస్యలు వెంటనే పరిష్కరించి మరికొన్ని సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను పరిష్కార మార్గాల అన్వేషించి సమస్యలు పరిష్కారం కొరకు సంబంధిత అధికారులకు పంపడం జరుగుతుందని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గానోరే పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఐటిడిఏ సమావేశపు హాలులో వివిధ శాఖలకు సంబంధించిన అధికారులతో స్పందన కార్యక్రమం రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి సూరజ్ గానోరే.రంపచోడవరం సబ్ కలెక్టర్ శుభం బన్సల్, రంపచోడవరం ఐటిడిఏ ఏపీఓ జనరల్ సిహెచ్ శ్రీనివాసరావు ఇరువురు కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి సూరజ్ గానోరే మాట్లాడుతూ ఈవారం సుమారు 30 దరఖాస్తులు రావడం జరిగిందని ఆయన తెపారు. రంపచోడవరం మండలంలోని భూపతిపాలెం ప్రాజెక్టు మెయిన్ కెనాల్ పూడికతీతలు తీయించాలని అదేవిధంగా ప్రాజెక్టు కెనాల్ రంప గ్రామంలోని నీరు బయటికి పోవుచున్నదని మరమ్మతులు చేపట్టాలని అదేవిధంగా ముసురుమిల్లి ప్రాజెక్టు లీకేజీలకు మరయమ్మత్తులు చేయాలని అదేవిధంగా భూపతిపాలెం ప్రాజెక్ట్ ముసుమిల్లి ఈ రెండు ప్రాజెక్టుల ద్వారా రైతులకు పూర్తిస్థాయిలో సాగునీరు ఏర్పాటు చేయాలని రంపచోడవరం మండల పరిషత్ అధ్యక్షురాలు శ్రీమతి బంధం శ్రీదేవి, ఎంపీటీసీ కుంజం వంశీ. సర్పంచులు కుంజం వెంకటలక్ష్మి. కారం కుమారి. కంగాల శ్రీనివాస్ దొర, బంధం పోతున్న దొర, రైతులు దరఖాస్తు సమర్పించారు. రంపచోడవరం మండలం ఐ.పోలవరం గ్రామంలోని గిరిజన రైతులకు సంబంధించిన సుమారు 300 ఎకరాలకు సాగునీరు అందించే ఎత్తిపోతల పథకం 1980 సంవత్సరంలో ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగిందని ప్రస్తుతము ఈ ఎత్తిపోతల పథకం పనిచేయడం లేదని వెంటనే మరమ్మత్తులు చేసి సాగునీరు ఏర్పాటు చేయాలని అదేవిధంగా కొత్త కరెంటు ట్రాన్స్ఫారం ఏర్పాటు చేయాలని బంధం పోతున్న దొర, గంగాల శ్రీనివాసరావు దొర. కంగల సూర్యారావు రైతులు దరఖాస్తు సమర్పించారు. వైరామవరం మండలం చావిటి దిబ్బల గ్రామంలో గ్రామ కంఠంనకు సంబంధించిన రోడ్డు పక్కన ఉన్న సుమారు 1/2 ఎకరం భూమిని గిరిజనేత్రుడు ఆక్రమించుకొని ఈ స్థలములో ఆరు కొట్టు గదులు కట్టుతున్నారని దీనిపై వెంటనే తగు చర్యలు తీసుకోవాలని సర్పంచ్ బచ్చల చిన్న అమ్ములు. ముళ్ళ సూరిబాబు. పండా సతీష్‌బాబు దరఖాస్తు సమర్పించారు. రాజవొమ్మగి మండలం ఉల్లాకులపాడు గ్రామంలో ఎక్కువమంది విద్యార్థులు స్కూల్లో ఉన్నారని ఈ స్కూల్లో ఒక టీచర్ కలర్ అని ఇంకొక టీచర్ని నియమించాలని పండాల బొజ్జి రెడ్డి. మంగ వీరబాబు. కాకూరి లక్ష్మణ్ రెడ్డి. దరఖాస్తు సమర్పించారు. పందిరి మామిడి చెవిటి దిబ్బల గ్రామాల మధ్యలో గల ఇమ్మిడివరం వాడపల్లి మధ్యలో మూడు కిలోమీటర్ల రోడ్డు రాకపోకలకు ప్రజలు ఇబ్బంది పడుతున్నారని వెంటనే మూడు కిలోమీటర్ల సంబంధించిన రోడ్డు పూర్తిచేయాలని కింటూ కూరి సూరిబాబు, కింటూకూరి రాంబాబు దరఖాస్తు సమర్పించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు జాన్ రాజ్, డి.ఎస్ శాస్త్రి. డివిజనల్ పంచాయతీ అధికారి రాఘవన్. ఏపీడీ వెలుగు ఎ.శ్రీనివాసరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు జి. డేవిడ్ రాజ్, ఎండి.యూసఫ్, సుబ్బయ్య, జిసిసి డివిజనల్ మేనేజర్ జి.పార్వతీశ్వరరావు సీనియర్ మేనేజర్ ముర్ల నాగ వెంకట రాజారెడ్డి, డాక్టర్ ఇందిరా, డివిజనల్ సివిల్ సప్లై అధికారి సి.శ్రీహరి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు సాయి సతీష్. శ్రీరామచంద్రమూర్తి, పంచాయతీరాజ్ డిప్యూటీ ఇంజనీర్ శ్రీనివాస్, రాజేంద్ర బాబు, శ్రీనివాసరావు, పోస్టుమార్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ షరీఫ్, వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్లు సిహెచ్ కెవి చౌదరి, సావిత్రి డిఎల్‌డివో, కే కోటేశ్వరరావు, న్యాయవాది ఏవి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## అరకులోయలో ప్రశాంతంగా సివిల్స్ ఉచిత శిక్షణ రాత పరీక్ష

### పరిశీలించిన పిఓ వి.అభిషేక్



అరకులోయ,అక్టోబర్ 16, ప్రభాతవార్త

పాడేరు ఐటిడిఏ ఆధ్వర్యంలో గిరిజన యువత కు సివిల్స్ ఉచిత శిక్షణ అందించడానికి నిర్వహించిన రాత పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. సోమవారం అరకులోయ కేంద్రంలో రెండు ఆశ్రమ పాఠశాలలో రాత పరీక్షలు నిర్వహించారు. రాత పరీక్ష నిర్వహణ విధానాన్ని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్ పరిశీలించారు. కంఠంబొసుగుడ ఆశ్రమ పాఠశాలకు 200 మంది అభ్యర్థులను కేటాయించగా 185 మంది హాజరయ్యారని పి.ఓ చెప్పారు. అలాగే అరకులోయ బాలికల ఆశ్రమ పాఠశాలకు 167 మందిని కేటాయించగా 149 మంది హాజరయ్యారని చెప్పారు. పరీక్షా కేంద్రాలు తనిఖీ చేసి పరీక్ష నిర్వహణపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు.

## కోట్ల ఆదాయం వస్తున్న కనీస వేతనం ఎందుకు ఇవ్వడం లేదు : సిఐటియు



అరకులోయ, అక్టోబర్ 16, ప్రభాతవార్త

పాడేరు ఐటిడిఏ ఆధ్వర్యంలో నడుస్తున్న గిరిజన మ్యూజియం, పద్మాపురం ఉద్యానవన కేంద్రంకు కోట్లాది రూపాయలు ఆదాయం వస్తున్నా, అక్కడ పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనం ఎందుకు చెల్లించడం లేదని సిఐటియు డిమాండ్ చేస్తుంది. ఈ మేరకు సోమవారం ఐటీడీఏ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో గిరిజన మ్యూజియం, పద్మాపురం గార్డెన్, హెచ్ఎంటీసి కొత్తవలస ఫారం గేటు ముందు కార్మికులు తమ డిమాండ్లు పరిష్కరించాలని మధ్యాహ్నం భోజన విరామ సమయంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వి.ఉమామహేశ్వరరావు, అరకులోయ సిఐటియు మండల కార్యదర్శి జన్ని భగత్ రాం మాట్లాడుతూ ఐటీడీఏలో సుమారు 100 మంది కి పైగా సంవత్సరాలు తరబడి పని చేస్తున్నారు. ఉద్యోగ భద్రత, చట్ట ప్రకారం సెలవులు, పిఎఫ్ ఈఎస్ఐ వంటి కనీస సౌకర్యాలు నోచుకోలేదని తెలిపారు. వయసు మల్లిన కార్మికులకు రిటైర్మెంట్ ఇస్తున్నా కనీసం రిటైర్మెంట్ బెనిఫిట్ స్కీం లేక ఉట్టి చేతులతో ఇంటికి పంపించడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. 2011, 12 సం.ల్లో పిఎఫ్ పేరుతో జీతాల్లో కోత విధించి పిఎఫ్ కట్టకుండా ఐటిడిఏ అధికారులు ఎగ్గొట్టారని తెలిపారు. తక్షణం ఎగ్గొట్టిన పీఎఫ్ డబ్బులు తిరిగి కార్మికులకు చెల్లించాలని డిమాండ్ చేశారు. సర్వీస్ ఉన్న కార్మికులను రెగ్యులర్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని అన్నారు. నూతనంగా విధుల్లోకి చేరిన కార్మికులందరికీ పిఎఫ్ సౌకర్యం కల్పించాలన్నారు. తక్షణమే సమస్యలు పరిష్కరించాలని, లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళనకు దిగేందుకు సిద్ధంగా ఉండాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ వర్కర్స్ యూనియన్ ఉపాధ్యక్షులు రాంబాబు, రాజు, గురువు అప్పలరాజు, జగ్గారావు, పండు, తులసమ్మ తదితరులు పాల్గొన్నారు

## ప్రమాదాల నివారణకై ప్రత్యేక చర్యలు

హుకుంపేట, అక్టోబర్ 16, ప్రభాతవార్త



మండల కేంద్రంలో రోడ్డు రహదారి ప్రమాదాల నివారణకై హుకుంపేట పోలీసు శాఖ ప్రత్యేక నివారణ చర్యలు చేపడుతున్నట్లు స్థానిక సబ్ ఇన్‌స్పెక్టర్ సతీష్ తెలిపారు. సోమవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మండల కేంద్రం పాడేరు జిల్లా కేంద్రానికి అనుకుని ఉండడంతో వాహన దారులు, పర్యాటకులు, యువత, స్థానికులు వాహనాలు రద్దీగా ఉండటంతో పాటు వేగంగా ప్రయాణిస్తున్న వాహనదారులకు అడ్డుకట్ట వేసేందుకు ప్రమాద స్థలా లు రహదారిలో ప్రత్యేకంగా మెర్క్యూ రీ స్టిక్కరింగ్ గుర్తులతో కలిగిన ఐరన్ డ్రమ్ములు ఏర్పాటు చేసినట్లు ఎస్ ఐ తెలిపారు, మండల కేంద్రం లోని ఎంపీడీవో ఆఫీస్ జంక్షన్ నుండి పాడేరు, అరకువేలి ప్రధాన రహదారి రాళ్లగడ్డ బ్రిడ్జి బాకూరు జంక్షన్ సమీపంలో వరకు మెర్క్యూరీ స్టిక్కర్ గుర్తులు కలిగిన ఐరన్ డ్రమ్ము లను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. వాహనదారులు మితిమీరిన వేగంతో వెళ్లకుండా పరిమితి వేగంతో ప్రయాణం చేయాలని కుటుంబం పిల్లల సంక్షేమం దృష్టిలో పెట్టుకొని రహదారిలో ప్రయాణాలు చెయ్యాలని, వేగం ప్రయాణం వల్ల మరొకరికి ప్రమాదాలు జరిగే పరిస్థితి తెచ్చుకోవద్దని, అతివేగంతో ప్రయాణించి రహదారులలో ప్రమా దాలు జరగకుండా స్థానిక పోలీసులు వాహనదారులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## గిరిజన రైతులందరికీ భూమి హక్కు పత్రాలు అందించిన ఘనత సీఎందే



హుకుంపేట, అక్టోబర్ 16, ప్రభాతవార్త

అడవుల్లో పోడు వ్యవసాయం చేస్తున్న గిరిజన రైతులందరికీ భూమి హక్కు పత్రాలు అందించి వారిని ప్రోత్సహించడంతో గిరిజనులపై ప్రేమాభిమానాలు తగ్గలేదని ముఖ్యమంత్రి నిరూపించుకున్నారని అరుకు ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ పేర్కొన్నారు. సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో వైఎస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు, భూరక్ష పథకంలో పాల్గొని భూపట్టాలు పంపిణీ చేపట్టారు. మండలంలో సుకూరు పంచాయతీ బిర్సింగ్ గ్రామంలో 50 మందికి, మత్స్యపురం పంచాయతీ తురకలమెట్ట గ్రామంలో 59 మందికి, గూడ పంచాయతీ వల్లంగిపుట్టు గ్రామంలో 37 మందికి మొత్తం 146 పట్టాలు, 211 ఎకరాల భూమిని అందించామ న్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజనుల కష్టాలు తెలుసుకొని దివంగత వైఎస్ఆర్ రైతును రాజు చేయాలని ఆలోచనతో పోడు వ్యవసాయం చేస్తున్న గిరిజన అందరికీ భూహక్కు పత్రాలు అందించాలని దృష్టి పెట్టారని తెలిపారు. తన తండ్రి ఆశయాలు నెరవేరుస్తూ గిరిజనుల కష్టాలు తెలుసుకొని ఈ భూ హక్కు పత్రాలు పంపిణీ చేస్తున్నారని దీనివలన భూమిపై పూర్తి హక్కు పొందుతున్నామని ఆనందంతో గిరిజన రైతులు మురిసిపోతున్నారని పేర్కొన్నారు. గతంలో జరిగిన సర్వేల ఆధారంగా ఈ పట్టాలు రైతులుకు జగనన్న ప్రభుత్వం పంపిని చేపట్టిందని తెలిపారు. గతంలో ఎన్ని సర్వేలు జరిగిన ఒక పట్టా కూడా తెదేపా ప్రభుత్వం ఇవ్వలేకపోయిందని రైతులకు తెలిపారు. భూమిని పొందిన రైతులు వివాదాలకు పోకుండా భూమిని సద్వినియోగిం చుకోని అభివృద్ధి సాధించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కూడా రాజుబాబు, జేడ్పీటీసీ మత్స్యలింగం, తహశీల్దార్ రాజ్యలక్ష్మి, డీటీ రంగారావు, వీఆర్వో కొండబాబు, వీఆర్వోలు, పలువురు వైకాపా నాయకులుపాల్గొన్నారు.

## బాల్యా వివాహాలు వద్దు..

### తల్లిదండ్రులకు అవగాహన కల్పించిన డాక్టర్ సౌమ్యా

మోతుగూడెం (సీలేరు), అక్టోబరు16, ప్రభాతవార్త



సీలేరు ప్రాధమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో గల దుర్గ వీధిలో సీలేరు ప్రభుత్వ వైద్యాధికారిని డాక్టర్ సౌమ్యా అధ్యక్షతన బాల్య వివాహాలు నిర్మూలనపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. వారితో మాటపట్టు (ప్రతిజ్ఞ) కార్యక్రమాన్ని నిర్వహించారు. బాల బాలికల తీసుకోవలసినటు వంటి ఆరోగ్యసూత్రాలు గురించి తెలియచెప్పారు మానసికంగా శారీరకదారుఢ్యంతో బాలికలు ఎదగాలన్నారు. వివాహ వయస్సు వచ్చేవరకు వారి ఆలోచన వారి జీవితం పట్ల పూర్తి స్థాయి లో అవగాహన కలిగి ఉండెలా సంసిద్ధులైన తరువాత వారికి వివాహలు చేయాలిగాని బలవంతపు బాల్య వివాహలు చేసి వారి బంగారు భవిష్యత్తు ను నాశనం చేయవద్దని తల్లిదండ్రులకు డాక్టర్ సౌమ్య తెలిపారు. బాల్య వివాహాలు వలన రక్త హీనత శారీరక మానసిక ఎదుగదల లేక పోవడం పౌష్టిక ఆహారం తీసుకోవడం అవగాహన లేకపవడం వలన అనారోగ్యనికి గురౌతున్నారన్నారు. పుట్టే బిడ్డలు అనారోగ్యం తో పెరిగే పరిస్థితి నెలకొంటుందన్నారు. కౌమార దశ ఉన్నటువంటి బాల బాలికల భవిషత్తు కోసం తల్లిదండ్రులే అవగాహన కల్పించుటలో క్రియశిలక పాత్ర పోషించాలని బాల్య వివాహ రహిత సమాజం కొసం బంగారు ఆంధ్ర ప్రదేశ్ సమాహారం కోసం కృషిచేయాలన్నారు. ముఖ్యముగా ఆడపిల్లలు ఏ ఒక్కరిపై ఆధార పడకుండా ఎవ్వరికీ వారు స్వతంత్రంగా ఆదర్శ ప్రాయంగా జీవించాలని తెలిపారు. ఈ కార్యక్రమములో కె.వల్లి ప్రసాద్ వైస్ ప్రెసిడెంట్ సీలేరు ప్రాధమిక ఆరోగ్య కేంద్ర సుబ్బంది హెల్త్ ఎం.పి.హెచ్.ఈఒ కే.జోజి బాబు హెల్త్ సూపర్‌వైజర్ ఎన్.త్రినాథ్, సచివాలయం సిబ్బంది సూర్య ప్రకాశరావు ఇంజనీరింగ్ అసిస్టెంట్స్ డి.కుసుమ రాణి మహిళా పోలీస్ ఎస్ రేవతి వెటర్నరీ అసిస్టెంట్ జే అనుష్క అంగన్వాడి టీచర్ కే.ఈశ్వరి ఆశా కార్యకర్తలు వాలంటీర్‌లు పాల్గొన్నారు.

## జగన్‌రెడ్డి పార్టీకి నూకలు చెల్లిపోయాయి....

విశాఖపట్నం అక్టోబర్ 16, ప్రభాతవార్త

జగన్‌రెడ్డి పార్టీకి నూకలు చెల్లిపోయాయి అని మాజీ మంత్రి, ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు సోమవారం సాయంత్రం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశం లో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఎప్పటి నుండోముఖ్యమంత్రి పర్యటన గురించి ఊరిస్తున్నారు గాలిలోనే వచ్చారు గాలిలోనే వెళ్లారు అని ఎద్దేవా చేశారు. ఒక ముఖ్యమంత్రి జిల్లా పర్యటనకు వస్తే వివిధ రాజకీయ పార్టీల వారికి ప్రజాసంఘాల వారికి సమయం కేటాయిస్తారు. వారికి సమయం కేటాయిస్తారు కానీ ఈ తరహా పద్ధతులకు తిలోదకాలు ఇచ్చారు ముఖ్యమంత్రిని కలిసేందుకు అనుమతి కోరుతూ జిల్లా కలెక్టర్‌కి వినతిపత్రం కూడా అందించాం కానీ అది బుట్టదాఖలు అయింది. ముఖ్యమంత్రి ప్రవర్తన విడ్డురంగా ఉంది కేవలం వైసీపీ ముచ్చట మూడు నెలలే కనీసం ఇప్పటికైనా సీఎం వాస్తవాలు మాట్లాడాలి దసరాకు కాదు క్రిస్మస్ కి విశాఖలో మకాం అంటున్నారు. అది కాస్త సంక్రాంతికి వెళ్లడం ఖాయం అనుభవమున్న రాజకీయనాయుకులు వైసీపీలో ఎందురో ఉన్నారు. వారిని చూస్తే జాలేస్తుంది సీఎం చెప్పిన గొప్పలు గత ప్రభుత్వాల హాయంలో వచ్చినవే వాటిని జగన్‌రెడ్డి తెచ్చినట్టు గొప్పగా చెప్పుకోవడం సిగ్గుచేటు కొత వాటి మాట పక్కన పెడితే ఉన్నవాటినే కాపాడుకోలేని పరిస్థితిలో జగన్ సర్కార్ ఉంది.ఒక్కో ప్రాంతానికి ఒక్కో సామంతరాజుని నియమించి ప్రతిపక్షాలపై కక్ష సాధిస్తూ ముందుకు వెళ్తున్న జగన్‌రెడ్డి పార్టీకి నూకలు చెల్లిపోయాయి. భీమిలి చుట్టుపక్కల ప్రాంతంలో విజయసాయిరెడ్డి ఇంచార్జ్‌గా ఉన్న సమయంలో సుమారు 2లక్షల గజాలు కాజేశారు ఉత్తరాంధ్రపై సవితి తల్లి ప్రేమను చూపిస్తూ ఈప్రాంతాన్ని ద్వేషిస్తున్నారు. మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ ఇవ్వాల జగన్ ఇంకో కుంభకోణానికి పాల్పడ్డారు పరవాడలో రెండు రిజర్వాయర్ దొడ్డి దారిలో విజయసాయిరెడ్డి బంధువు కు అప్పగించారు. ఫార్మలో తాడి తరలింపులో అన్యాయం చేస్తున్నారు. తాడి గ్రాస్తులను పోలీసులు అడ్డుకున్నారు సీఎం జిల్లాకు వచ్చి ఒక్క ఎమ్మెల్యేకు అపాయింట్‌మెంట్ ఇవ్వలేదు ప్రధాని మంత్రులు సైతం విశాఖ వస్తే ప్రతి పక్షాలకు సమయం ఇచ్చి సమస్యలు వినేవారు సీఎం జగన్‌రెడ్డి పెద్ద పెద్ద కంపెనీలను బెదిరించి డబ్బులు వసూలు చేసుకోవడానికి వచ్చారు. ఈసీఎం జగన్‌హెలి టూర్ మాత్రమే చేశారు. తప్పఇంకేమి చెయ్య లేదు మతి భ్రమించిన ముఖ్యమంత్రి పుస్తకం పట్టుకుని దసరా మాములు కు వచ్చారు. అని అన్నారు. జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ సీఎం జగన్మోహన్‌రెడ్డి హెలికాప్టర్‌లో వచ్చారు. హెలికాప్టర్ లో వెళ్లారు ఎందుకు ప్రజా ప్రతినిధులు అరెస్ట్ చేశారు. విశాఖలో సీఎం పైన హెలికాప్టర్ లో వస్తే కింద ట్రాఫిక్ ఆపేస్తున్నారు. ఇదేమి ఘోరం జులై వస్తాను అన్నారు. సెప్టెంబర్ అక్టోబర్ అయిపోయింది ఇప్పుడు డిసెంబర్ అంటున్నారు. మళ్లీ వాయిదా వేస్తున్నారు. అసలు సీఎం వస్తారా ఋషికొండలో నిర్మాణం సీఎం ఆఫీస్ సీఎం క్యాంప్ ఆఫీస్ నా చెప్పిలి కోటి రూపాయలు ఖర్చు చేయాలా రుషికొండ అంటే బ్లూ ఫాగ్ బీచ్ పర్యావరణ విఘాతం కలిగించకూడదు సీఎం జగన్ విశాఖను ఒక వ్యాపార కేంద్రంగా ఆలోచిస్తున్నారు. స్టీల్ ప్లాంట్ కార్మికులకు అపోయింట్మెంట కూడా ఇవ్వలేదు అని అన్నారు. సమావేశంలో అనకాపల్లి తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బుద్ద నాగజగదీష్ ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, వేపాడు చిరంజీవి రావు శాషనసభ మాజీ సభ్యులు దక్షిణనియో జకవర్గం తెలుగుదేశం పార్టీఇంచార్జి పి వి జి కుమార్ బత్తుల తాతయ్యబాబు కోరాడ రాజబాబు, జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు అనంతలక్ష్మి పార్లమెంట్ కార్యదర్శి గణగళ్ళ సత్య పాల్గొన్నారు.

## గడువు ముగిసిన శీతలపానీయాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు

### అల్లూరి జిల్లా ఫుడ్ ఇన్స్పెక్టర్ వేణుగోపాలరావు -మోహన్ రావు కిరాణా షాపులో ఆకస్మిక తనిఖీలు - అయిదు టాటా గ్లోకోజ్ కేసులు సీజ్ -టాటా గ్లోకోజ్ రిటైలర్, డీలర్‌లను కేసు నమోదు



ముంచింగిపుట్టు, అక్టోబర్ 16, ప్రభాతవార్త

కిరాణా దుకాణాల్లో గడువు ముగిసిన శీతలపానీయాలు, కాలం చెల్లిన సరుకులు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని అల్లూరి సీతారామరాజు జిల్లా ఫుడ్ ఇన్స్పెక్టర్ వేణుగోపాలరావు వ్యాపారులకు హెచ్చరించారు. ఈ నెల 14న శనివారం మండల కేంద్రంలో గల అందవరపు మోహన్‌రావు అను కిరాణా దుకాణంలో ముంచింగిపుట్టు గ్రామానికి చెందిన సర్ని లక్ష్మి అను మహిళా గడువు ముగిసిన టాటా గ్లూకోజ్ డ్రింక్ కొనుగోలు చేసి తాగి తీవ్ర అస్వస్థతకు గురైన విషయం విధితమే. అయితే ఈ సంఘటనకు సంబంధించి ఆదివారం వివిధ పత్రికలలో ప్రచురించిన వార్త కథనాలకు జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారులు స్పందించారు. ఈమేరకు సోమవారం అందవరపు మోహన్ అను కిరాణా షాపులో జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఫ్రిజ్‌లో ఉన్న సీతాల పానియలను పరిశీలించారు. షాపులో ఎక్స్పైరి తేదీలు, సరుకుల నిల్వలు వంటి వాటిపై ఆరా తీసారు. అనంతరం జిల్లా ఫుడ్ ఇన్స్పెక్టర్ వేణుగోపాలరావు మాట్లాడుతూ పత్రికలలో వచ్చిన కథనాల ఆధారంగా మోహన్‌రావు షాపులో తనిఖీలు నిర్వహించామని, ఈ క్రమంలో గడువు ముగిసిన టాటా గ్లూకోజ్ బాక్సులను ఉన్నట్లు గుర్తించామన్నారు. అనంతరం టాటా గ్లూకోజ్ డీలర్ గోదాముకు చేరుకుని తనిఖీ చేసామని అక్కడ కూడా గడువు ముగిసిన టాటా గ్లూకోజ్ బాక్సులు ఉన్నట్లు గుర్తించామని, గుర్తించిన 5 టాటా గ్లోకోజ్ కేసులను సీజ్ చేశామన్నారు. సీజ్ చేసిన టాటా గ్లోకోజ్ ను పరీక్షల కోసం ల్యాబ్‌కు పంపించామని అన్నారు. గడువు ముగిసిన టాటా గ్లూకోజ్‌ను విక్రయించిన కిరాణా షాప్ యజమాని అందవరపు మోహన్‌రావు, అలాగే టాటా గ్లూకోజ్ డీలర్ రామదాసును కేసు నమోదు చేశామని ఆయన తెలిపారు.

## ఈనెలాఖరు నాటికి క్వార్టర్ల నిర్మాణాలు వేగంగా పూర్తి చేయండి

### ఐటిడిఏ పిఓ వి.అభిషేక్



పాడేరు,అక్టోబర్16, ప్రభాతవార్త

ఈ నెలాఖరు నాటికి క్వార్టర్ల నిర్మాణాలను నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలని ఐటిడిఏ పిఓ వి.అభిషేక్ ఆదేశించారు. స్దానికి రహదారులు భవనాల శాఖ కార్యాలయం సమీపంలో నిర్మిస్తున్న క్వార్టర్ల నిర్మాణపు పనులను సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్మాణంలో పటిష్టమైన నాణ్యతలు పాటించాలని సూచించారు. బిల్లులు చెల్లించడానికి నిధులు కొరత లేదని వేగంగా పూర్తి చేసి బిల్లులు సమర్పిస్తే వెంటనే మంజూరు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ ఇఇ డి.వి.ఆర్.ఎం.రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత సివిల్స్ కోచింగ్ మొదటి దశ పరీక్షకు 1631 మంది హాజరు

### అక్టోబర్ 22న రెండవ దశ పరీక్ష : కలెక్టర్ సుమిత్ కుమార్



పాడేరు, అక్టోబర్16,ప్రభాతవార్త

పాడేరు ఐటిడిఏ పరిధిలో గల 11 మండలాలలో ప్రాజెక్ట్ లక్ష్య పేరుతో యువర్ విజన్-అవర్ మిషన్ కింద సివిల్ సర్వీసెస్ పరీక్షలకు అర్హతగల గిరిజన విద్యార్థులకు తొమ్మిది నెలల పాటు ఉచిత శిక్షణ ఇవ్వటానికి నిర్ణయించామని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. ఈ సివిల్స్ ఉచిత శిక్షణ ఎంపికకు సోమవారం శ్రీకృష్ణాపురం గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల (బాలికలు)లో నిర్వహించిన మొదటి దశ పరీక్షను జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి వి.అభిషేక్ పరిశీలించారు. ఈ సందర్భాంగా కలెక్టర్ మాట్లాడుతూ వంద మార్కులకు నిర్వహించిన సివిల్స్ ఉచిత శిక్షణ ఎంపిక పరీక్షకు 1753 మంది ధరఖాస్తు చేసుకున్నారని, అందులో 1631 మంది పరీక్షకు హాజరయ్యారని తెలిపారు. ఈ పరీక్షను పాడేరు, అరకు, చింతపల్లి మండలాలలోని ఏడు కేంద్రాలలో నిర్వహించామన్నారు. మొదటి దశలో సుమారు 500 మందిని ఎంపిక చేసి ఈ నెల 22న రెండవ దశ పరీక్ష నిర్వహించి అందులో ఎంపికైన వారికి ఇదే నెలలో 30,31 తేదీలలో మౌఖిక పరీక్ష నిర్వహించి ఐటిడిఏ ఆధ్వర్యంలో వేపగుంట వైటిసిలో తొమ్మిది నెలల పాటు ఉచిత శిక్షణను అందించి వారిని సివిల్స్ ప్రిలిమ్స్‌లో విజేతలుగా నిలపడానికి కృషి చేస్తున్నామని కలెక్టర్ వివరించారు. గిరిపుత్రులు దేశంలో అత్యున్నత స్థాయి ఉద్యోగం సాధించాలన్న ఆశయంతో చేస్తున్న ఈ కృషి ఫలవంతంయ్యేలా గిరిపుత్రులు, వారి తల్లిదండ్రులు సహకరించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ పరిశీలనలో ఎటిడబ్ల్యుఓలు ఎల్.రజని, వెంకటరమణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మంజుల పాల్గొన్నారు.

### సివిల్స్ ఉచిత కోచింగ్ పరీక్షకు హాజరైన అభ్యర్ధుల మనోభావాలు...

హుకుంపేట మండలం గడికించుమండ గ్రామానికి చెందిన కె.రవి తేజ మాట్లాడుతూ సివిల్స్ ప్రిలిమనరి పరీక్షల స్థాయిలో ఆధునికంగా ఉందని, కరెంటు అఫైర్స్, సమకాలీన అంశాల మేలవింపుతో పరీక్ష పత్రం సివిల్స్ ప్రిలిమినరీకి ఉపయోగపడే విధంగా రూపొందించడం వల్ల చాల ఉపయోగంగా ఉంది. హుకుంపేట మండలం గూడ గ్రామానికి చెందిన బి.సోఫియా మాట్లాడుతూ, పర్యావరణ, రాజకీయ, భౌగోళిక శాస్త్రాలు, చరిత్ర, అర్ధమెటిక్, రీజనింగ్ తదితర అంశాలపై అన్ని కొనాల నుండి వంద మార్కులకు తయారు చేసిన పరీక్ష పత్రం బాగుంది.51

## పూర్వ ప్రాథమిక దశలోనే గుణాత్మక విద్యను అందించడమే లక్ష్యం

### పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి

### పాడేరు ఐటిడిఏ ప్రాంగణంలో 12 అంగన్వాడీల ప్రారంభం



పాడేరు,అక్టోబర్16,ప్రభాతవార్త

పాడేరు ఐటిడిఏ పరిధిలో ఏకంగా 12 అంగన్వాడి భవనాలను జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, ఐటీడీఏ పీవో అభిషేక్, పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి సోమవారం ప్రారంభించారు. ఐటీడీఏ ప్రాంగణంలో ఆ భవనాల శిలాఫలకాలను ఆవిష్కరించారు. పాడేరు మండలం మినుములూరు, గుల్లి, జి.మాడుగుల మండలం కొరపాడు, మత్రిపాలెం, జీకే వీధి మండలం జర్రిల, కే వెదురుపల్లి, పాములాయి, కొయ్యూరు మండలం గాదిగుమ్మి, కే బంగారంపేట, రాజుపేట, గుమ్మలపాలెం, తాటి మనుపాలెం అంగన్వాడీలను ప్రారంభించడం జరిగింది. ఒక్కొక్క అంగన్వాడి భవనాన్ని 10 లక్షల రూపాయలతో నిర్మించారు. అనంతరం భాగ్యలక్ష్మి మాట్లాడుతూ పూర్వ ప్రాథమిక దశలోనే నాణ్యమైన విద్యను పిల్లలకి అందించినట్లయితే భవిష్యత్తులో ఎదుర్కోబోయే ప్రతి తరగతిలోనూ అత్యున్నత ఫలితాలు సాధిస్తారనేది నిపుణుల సలహా మేరకు అంగనవాడీలను బలోపేతం చేసే దిశగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అడుగులు వేస్తుందన్నారు. బాలామృతం పథకం ద్వారా బాలింతలకు, చిన్నారులకు పౌష్టికాహారం అందించడంలో ప్రభుత్వ కృషి అభినందనీయమన్నారు. మైదాన ప్రాంతాల కంటే ఇక్కడ అదనంగా పౌష్టికాహారం అందించడం సంతోషదాయకం అని పేర్కొన్నారు. ఐటిడిఏ పరిధిలో గిరిజనులకు ప్రత్యేకంగా జిల్లా ఏర్పడిన తర్వాత అభివృద్ధి అడుగులు త్వరితగతిన పడటం అనేది శుభ పరిణామం అన్నారు. ఇప్పుడులా అంగనవాడిల వలె కొత్త భవనాల నిర్మాణమైన, పాఠశాలల్లో మౌళిక వస్తువుల కల్పనైన అభివృద్ధి విషయంలో అల్లూరి జిల్లా ఏర్పడిన తర్వాత మరింత వేగవంతంగా దూసుకుపోతున్నామని అనేందుకు సంతోషంగా ఉందన్నారు. భవిష్యత్తులో మళ్లీ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయితే అల్లూరి జిల్లా ప్రగతి పథంలో దూసుకెళ్తుందని అనేందుకు ఎటువంటి సందేహము లేదన్నారు. ప్రజలు 2019 ఎన్నికల్లో ఏ మాదిరిగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి అండగా నిలబడ్డారో 2024 ఎన్నికల్లో కూడా ఆ మాదిరిగా అభివృద్ధిని కాంక్షించే వారంతా జగన్మోహన్ రెడ్డిని ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీఓ అభిషేక్, ఎఎస్పీ ధీరజ్, ఈఈడీవిఆర్ ఎం.రాజు, ఇంజినీరింగ్ అధికారులు, స్థానిక సర్పంచ్ వంతల సీతమ్మ, స్థానిక ఎంపిటిసి గిడ్డి విజయలక్ష్మి, సచివాలయ కన్వీనర్ నరేష్ బాబు, ఎంపీపీ సోనారి రత్నకుమారి, వ్యవసాయ సలహా మండల చైర్మన్ మినుముల సరస్వతి, సర్పంచ్ ఫోరం అధ్యక్షులు వణుగు బసవన్న దొర, జిల్లా ప్రధాన కార్యదర్శి సీదరి మంగళన్న దొర, ఎంపిటిసిలు చల్లా చిట్టెమ్మ, రామకృష్ణ పాత్రుడు, నరసింహమూర్తి సన్యాసిరావు మండల వైస్ ప్రెసిడెంట్ పసుపుల సత్యనారాయణ, ఏఎంసీ డైరెక్టర్ గబ్బాడి రాజారావు, సర్పంచ్ గబ్బాడ రాజారావు, నాయకులు మినుముల కన్నాపాత్రుడు, దశ మూర్తి, మార్కెటింగ్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మత్స్యరాస గాయత్రి, జి.మాడుగుల ఎంపిటిసి విజయ కుమారి తదితరులు పాల్గొన్నారు.

## కనకదుర్గమ్మ తల్లి మహోత్సవాలకు పందిరిరాట



పాడేరు,అక్టోబర్16,ప్రభాతవార్త

పాడేరు మండలం కిండంగి గ్రామ పంచాయితీ కిండంగి గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ కనకదుర్గమ్మ తల్లి మహోత్సవాలు సందర్భంగా కిండంగి గ్రామంలో దుర్గమ్మ తల్లి అలయం వద్ద పందిరి రాటను ఆలయ ధర్మకర్తలు వల్ల కుసుమకుమారి, కుమారుడు వల్ల కార్తీక్, టిడిపి రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపీపీ బొర్రా విజయరాణి, మోస్య అప్పారావు, కూడా అప్పలరాజు పాంగి రేణు కుమార్ గ్రామస్తులు కమిటీ సభ్యులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి సోమవారం పందిరి రాటను వేశారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ ప్రజలు, గ్రామ పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించాలి

### ఐటిడిఏ పెట్రోల్ బంకును ప్రారంభించిన కలెక్టర్ సుమిత్ కుమార్, పీఓ అభిషేక్, ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి



పాడేరు అక్టోబర్16, ప్రభాతవార్త

పెట్రోల్, డీజిల్ వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ సూచించారు. చింతలవీధి పంచాయతీ పరిధిలో రూ.కోటి 80 లక్షల వ్యయంతో ఐటిడిఏ-హెచ్.పి.సి.ఎల్ సంయుక్తంగా నిర్మించిన పెట్రోల్ బంకును పాడేరు శాసన సభ్యురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, ఐటిడిఏ పిఓ వి.అభిషేక్, జాయింట్ కలెక్టర్ జె.శివ శ్రీనివాస్, ఏఎస్‌పి ధీరజ్‌తో కలిసి సోమవారం ప్రారంభించారు. ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి ఈ ఈ కారు కు పంపు ద్వారా పెట్రోల్ కొట్టారు. ఈ సందర్భంగా పెట్రోల్ బంక్ అధికారులు, సిబ్బందితో మాట్లాడుతూ పెట్రోల్ బంక్‌ను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. వాహనదారులకు సంతృప్తి కంగా ఉండే విధంగా సేవలు అందించాలని చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి మాట్లాడుతూ అల్లూరి జిల్లా వ్యాప్తంగా ఐటిడిఏ పెట్రోల్ బంకులు ఏర్పాటు చేయాలన్నారు. గిరిజనుల కష్టసుఖాల్లో, అభివృద్ధిలో సమగ్రంగా సహకారం అందించే ఐటీడీఏ ఆధ్వర్యంలో పెట్రోల్ బంకు ప్రారంభించుకోవడం సంతోషదాయకమన్నారు. ఇటువంటి పెట్రోల్ బంకులు ప్రతి మండల కేంద్రంలోనూ అవకాశం ఉన్న ప్రతిచోట ఐటిడిఏ ఏర్పాటు చేయగలిగితే ప్రజలకు మరింత సౌకర్యవంతంగా ఉంటుందని ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించే బంకులకు ఆదరణ కూడా ఎక్కువగా ఉంటుందని ఆమె పేర్కొన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఐటిడిఏ స్వయంగా పెట్రోల్ బంకులు నిర్వహించడం వల్ల ప్రజలకు మెరుగైన సేవలు అందించినట్లు ఉంటుందని ఆదాయం కూడా ఎక్కువగా వచ్చే అవకాశం ఉంటుందని ఆమె పేర్కొన్నారు. ఈ గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టినందుకు కలెక్టర్ సుమిత్ కుమార్‌కి గిరిజనులు అందరి తరపున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా జెసి శివ శ్రీనివాసు, పీఓ అభిషేక్, ఎఎస్పీ ధీరజ్, ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారులు వి.ఎస్. ప్రభాకర్, ఎం.వేంకటేశ్వరరావు, గిరిజన సంక్షేమశాఖ ఇఇ డి.వి.ఆర్.ఎం.రాజు, హెచ్.పి.సి.ఎల్. సేల్స్ మేనేజర్ యష్ మిశ్రా, మేనేజర్ ఇంజనీర్ శరణ్ కుమార్, పాడేరు ఎంపిపి ఎస్.రత్నకుమారి, చింతల వీధి సర్పంచ్ వంతల సీతమ్మ, స్థానిక ఎంపిటిసి గిడ్డి విజయలక్ష్మి, సచివాలయ కన్వీనర్ నాగేష్ బాబు, వ్యవసాయ సలహా మండల చైర్మన్ మినుముల సరస్వతి, సర్పంచ్ ఫోరం అధ్యక్షులు వణుగు బసవన్న దొర, జిల్లా ప్రధాన కార్యదర్శి సీదరి మంగళన్న దొర, ఎంపిటిసిలు చల్లా చిట్టెమ్మ, రామకృష్ణ పాత్రుడు, నరసింహమూర్తి సన్యాసిరావు మండల వైస్ ప్రెసిడెంట్ పసుపుల సత్యనారాయణ, ఏఎంసీ డైరెక్టర్ గబ్బాడి రాజారావు, సర్పంచ్ గబ్బాడ రాజారావు, నాయకులు మినుముల కన్నాపాత్రుడు, దశ మూర్తి, మార్కెటింగ్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మత్స్యరాస గాయత్రి, జి.మాడుగుల ఎంపిటిసి విజయ కుమారి తదితరులు పాల్గొన్నారు.

## 18న విద్యుత్ వినియోగదారుల పరిష్కార వేదిక

నక్కపల్లి, అక్టోబర్ 16 ప్రభాతవార్త

పాయకరావుపేట ఈపీడీసీఎల్ సబ్ డివిజన్ కార్యాలయం వద్ద ఈనెల 18న విద్యుత్తు వినియోగదారుల పరిష్కార వేదిక నిర్వహించనున్నట్లు అనకాపల్లి డివిజన్ కార్యాలయ ఈఈ కె.రాజశేఖర్ తెలిపారు. ఫోరం చైర్మన్, విశ్రాంత న్యాయమూర్తి బి.సత్యనారాయణ అధ్యక్షతన జరిగే కార్యక్రమంలో వినియోగదారులు విద్యుత్ సమస్యలను వినియోగదారులు పరిష్కరించుకోవచ్చన్నారు.

## వేంపాడులో ఘనంగా ప్రారంభమైన దుర్గమ్మ నవరాత్రి ఉత్సవాలు

నక్కపల్లి, అక్టోబర్ 16 ప్రభాతవార్త



వేంపాడు జాతీయ రహదారి పక్కన ఆటో స్టాండ్ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన శ్రీ కనకదుర్గ అమ్మవారి దసరా ఉత్సవాలు ఆదివారం ఘనంగా ప్రారంభించారు. ఆటో కార్మికుల ఆధ్వర్యంలో వినాయక పూజ కలశ ప్రతిష్టతో అమ్మవారి ఉత్సవాలు ప్రారంభించారు. అమ్మవారి కుంకుమ పూజలు, హొమాలు ప్రత్యేక అలంకరణ చేశారు. అమ్మవారికి ప్రతిరోజు పూజా కార్యక్రమంలో భాగంగా నవరాత్రి ఉత్సవాలు మొదటి రోజు నుండి చివరి వరకు మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు, జిల్లా టిడిపి మాజీ ఉపాధ్యక్షులు కల్లేపల్లి చిన్న అప్పలరాజు (బాబ్జి రాజు) చంద్రావతి దంపతులు, కుమార్తె అయినంపూడి లత, కుమారుడు సాత్విక్‌లు అమ్మవారి అలంకరణ, ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. ఈ మేరకు మొదటి రోజు పూజ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు పాల్గొని పూజా కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహించారు. మొదటి రోజు ఆదివారం అమ్మవారిని శ్రీ స్వర్ణ కవచ దుర్గాదేవిగా అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ముందుగా గ్రామంలో పెద్ద ఎత్తున అమ్మవారి ఊరేగింపు నిర్వహించారు. ఈ నవరాత్రి అన్ని రోజులు భవాని మాల ధారణ భక్తులకు ప్రత్యేకమైన రీతిలో ఆలయ ప్రాంగణంలో పూజా కార్యక్రమాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ తూర్పు నియోజకవర్గానికి టిడిపి పరిశీలకుడిగా లాలం కాశి నాయుడు

నక్కపల్లి, అక్టోబర్ 16, ప్రభాతవార్త



విశాఖపట్నం తూర్పు తూర్పు నియోజకవర్గం టిడిపి ఎన్నికల పరిశీలకులుగా అనకాపల్లి జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి లాలం కాశి నాయుడును టిడిపి రాష్ట్ర అధినాయకత్వం టిడిపి జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చం నాయుడు సోమవారం ఎంపిక చేశారు. లాలం కాశి నాయుడు పాయకరావుపేట నియోజవర్గం కోటవురట్ల మండలం జల్లూరు గ్రామానికి చెందిన వ్యక్తి ఐదు సార్లు మండల పార్టీ అధ్యక్షుడిగా ఆ మండలానికి బాధ్యతలు నిర్వహించారు. విద్యావంతుడైన లాలం కాశి నాయుడు విశాఖపట్నం తూర్పు నియోజకవర్గానికి జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి హోదాలో ఎన్నికల పరిశీలకులుగా నియమించడం పాయకరావుపేట నియోజకవర్గంలో పార్టీ శ్రేణులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా కాశి నాయుడు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చం నాయుడులు ఏ నమ్మకంతోనైతే బాధ్యతలు అప్పజెప్పారు. ఆ నమ్మకాన్ని వమ్ము చేయకుండా స్థానిక శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు నాయకత్వంలో పనిచేస్తామని ఇంటింటికి ప్రతి ఒక్కరిని కలసి పార్టీ ఆశయాలు భవిష్యత్తు కార్యచరణ మేనిఫెస్టోను వివరిస్తూ ముందుకు సాగుతామని చెప్పారు. తనకు రాజకీయంగా అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించిన మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు, టిడిపి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత, జిల్లా పార్టీ అధ్యక్షులు బుద్ధ నాగ జగదీశ్వర్ రావులకు కృతజ్ఞతలు తెలిపారు. పాయకరావుపేట నియోజకవర్గంలో పార్టీ విజయానికి పనిచేస్తూ తూర్పు నియోజకవర్గంలో ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు విజయానికి ఇప్పటినుంచి పనిచేస్తామని కొద్ది రోజుల్లో వెలగపూడి ఆధ్వర్యంలో పార్టీ నియోజకవర్గ నాయకులు కార్యకర్తలను కలవనున్నామని కాశి నాయుడు తెలిపారు.

## లాలం కాశి నాయుడును అభినందించిన బుద్ధ నాగ జగదీష్

నక్కపల్లి, అక్టోబర్ 16, ప్రభాతవార్త



విశాఖపట్నం తూర్పు నియోజకవర్గానికి టిడిపి ఎన్నికల పరిశీలకులుగా పాయకరావుపేట నియోజకవర్గానికి చెందిన, అనకాపల్లి జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి లాలం కాశి నాయుడు ఎంపిక కావడం పట్ల జిల్లా పార్టీ అధ్యక్షులు బుద్ధ నాగ జగదీశ్వరరావు అభినందించారు. పాయకరావుపేట నియోజకవర్గం కోటవురట్ల మండలానికి చెందిన కాశి నాయుడు మాజీ మంత్రి పొలిట్ బ్యూరో సభ్యులు చింతకాయల అయ్యన్నపాత్రుడు శిష్యుడిగా ఎదిగిన వ్యక్తి అటువంటి కాశీనాయుడు గ్రామస్థాయి నుండి మండల పార్టీ అధ్యక్షుడిగా అనుభవం ఉంది.

## మీగడ సత్తిబాబును పరామర్శించిన డా. బంగారయ్య...

నక్కపల్లి, అక్టోబర్ 16, ప్రభాతవార్త

ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి ఇంటి వద్ద చికిత్స పొందుతున్న చిరంజీవి యూత్ నాయకులు మీగడ సత్యనారాయణమూర్తినీ వైఎస్ఆర్సిపి రాష్ట్ర నాయకులు, డాక్టర్ బంగారయ్య సోమవారం పరామర్శించారు. డాఎంబంగారయ్య నక్కపల్లిలో సత్తిబాబు స్వగృహానికి వెళ్లి, వైద్యం చేయించుకున్న స్కానింగ్ రక్త పరీక్షలు రిపోర్టులు పరిశీలించారు. దేవుని దయవల్ల పెద్ద ప్రమాదం తప్పిందని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## జనసేన పరిచయ వేదిక కార్యక్రమంలో అంగూరి



నక్కపల్లి, అక్టోబర్ 16, ప్రభాతవార్త

జనసేన పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు గెడ్డం బుజ్జి సూచన మేరకు జనసేన పరిచయ వేదిక కార్యక్రమంలో నక్కపల్లి మండలం సిహెచ్ బి అగ్రహారం గ్రామం నందు జనసేన నాయకురాలు, మాజీ ఎమ్మెల్సీ అంగూరి లక్ష్మీ శివకుమారి జన సైనికులు, వీర మహిళలతో కలిసి పలు కార్యక్రమాలు పాల్గొన్నారు. ప్రతి ఇంటి మీద జనసేన పార్టీ జెండా ఎగరాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మహిళలతో కలిసి జనసేన లక్ష్యాలు పార్టీ అభివృద్ధి విషయమై మాట్లాడారు ఆమెతోపాటు ఎంపిటిసి సభ్యులు ఆకేటి గోవిందరావు తదితరులు ఉన్నారు.

## బాల్య వివాహాల రహిత ఆంధ్రప్రదేశ్ కొరకు ప్రతిజ్ఞ కార్యక్రమం

గొలుగొండ, అక్టోబర్ 16, ప్రభాతవార్త

గ్రామీణ పేదరిక నిర్మూలనా సంస్థ ఆధ్వర్యంలో బాల్య వివాహాల రహిత ఆంధ్రప్రదేశ్ కొరకు స్వయం సహాయక సంఘాల సభ్యులతో సోమవారం పుత్తడిగైర్యం పేటలో ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. బాల్య వివాహం వలన జరిగే దుష్పరిణామాల పై వివరిస్తూ మానవహారం ఏర్పాటు చేశారు. కుటుంబంలో అమ్మాయికి 18సం.లు అబ్బాయికి 21సం.లు నిండా కూడా వివాహము చేయకూడదని నినాదాలు వినిపించారు. బాల్య వివాహంలో పాల్గొన్న, ప్రోత్సహించిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అమ్మాయిని, అబ్బాయిని సమాన భావంతో చూడాలని అన్నారు. బాల్య వివాహ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని సూచించారు. వివోలు, సంఘ సభ్యులు సచివాలయం వెల్ఫేర్ అసిస్టెంట్ మోహన్, వరహాలరావు తదితరులు పాల్గొన్నారోజోగుంపేట నుంచి సాలికమల్లవరం వెళ్లే రోడ్డుకు మరమ్మత్తులు చేపట్టండి

## ఐరన్ షాపులో అగ్ని ప్రమాదం



ఎస్.రాయవరం, అక్టోబర్ 16, ప్రభాతవార్త

వ్యాపార కేంద్రమైన అడ్డురోడ్డులోని ఐరన్ షాపులో అగ్ని ప్రమాదం సంభవించింది. షాపు యజమాని దొండపాటి గుప్తా ఇచ్చిన సమాచారం మేరకు ఆదివారం రాత్రి పది గంటల సమయంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా షాపులో మంటలు చెలరేగాయన్నారు. షాపులోని హార్డ్‌వేర్‌కి సంబంధించిన వస్తువులు, పెయింటింగ్‌కి సంబందించిన మెషినరీ, పెయింట్స్ అంటుకోవడంతో మంటలు ఒక్కసారిగా ఎగిసి పడ్డాయి. యస్ రాయవరం యస్ ఐ ప్రసాదరావు ఘటనాస్థలికి వచ్చి అగ్నిమాపక శాఖకు సమాచారమందించారు. నక్కపల్లి అగ్నిమాపకసిబ్బంది గ్రామస్థుల సహకారంతో మంటలు అదుపులోకి తీసుకువచ్చారు. ఎవరికీ ప్రాణాపాయం లేకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు. ఈ ప్రమాదంలో సుమారు పదిహేనూ లక్షల ఆస్థి నష్టం వాటిల్లినట్లు యజమాని గుప్తా తెలిపారు.

## బాల్య వివాహాలను ప్రోత్సహించ వద్దు..

### వేంపాడులో ర్యాలీ.. కొవ్వొత్తుల ప్రదర్శన...



నక్కపల్లి, అక్టోబర్ 16, ప్రభాతవార్త

బాల్యవాహాలను ప్రోత్సహించొద్దని వారికి రక్షణ కల్పిద్దామంటూ మండలంలోని వేంపాడు గ్రామ పంచాయితీ యందు చైల్డ్ మ్యారేజి ఫ్రీ ఇండియా కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు గ్రామంలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. సోమవారం రాత్రి గ్రామంలో మహిళలు కొవ్వొత్తులో వెలిగించి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షులు అయినంపూడి బంగార్రాజు, సర్పంచ్ ఏడిద నూకరత్నం, ఎంపిటిసి కుంచె మధు, ఉప సర్పంచ్ అయినంపూడి అప్పలరాజు, పంచాయతీ కార్యదర్శి మజ్జి శ్రీనివాసరావు, అంగనవాడీ సిబ్బంది, హెల్త్ వెలుగు సిఎ, వాలంటీర్లు సచివాలయం సిబ్బంది తోపాటు పలువురు మహిళలు పాల్గొన్నారు.

## దుర్గమ్మ వారిని దర్శించుకున్న వంగలపూడి అనిత



నక్కపల్లి, అక్టోబర్ 16, ప్రభాతవార్త

నక్కపల్లి మండలం చిన్నదొడ్డి గొల్లు గ్రామంలో దుర్గమ్మ తల్లి అమ్మవారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొని అమ్మవారిని టిడిపి రాష్ట్ర తెలుగు మహిళా అధ్యక్షురాలు, పొలిట్ బ్యూరో సభ్యురాలు, నియోజకవర్గ ఇంచార్జ్ వంగలపూడి అనిత దర్శించుకున్నారు. ఆమెతోపాటు టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ జిల్లా పార్టీ నాయకులు కురందాసు నూకరాజు, కొప్పిశెట్టి బుజ్జి, వెలగా శ్రీనివాసరావు, అమలకంటి అబద్ధం, అయినంపూడి అప్పలరాజు, పల్లా రాంబాబు, మండల టిడిపి శ్రేణులు దర్శించుకున్న వారిలో ఉన్నారు.

## టిడిపి రాష్ట్ర మహిళా నేత అనిత పరామర్శ



నక్కపల్లి, అక్టోబర్ 16, ప్రభాతవార్త

ఇటీవల ఆపరేషన్ చేయించుకున్న నక్కపల్లి మండలం, గొడిచర్ల కొత్తూరు గ్రామానికి చెందిన అప్పారావు మాస్టర్‌ని టీడీపీ రాష్ట్ర తెలుగు మహిళ అధ్యక్షరాలు, పొలిట్ బ్యూరో సభ్యురాలు, నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ వంగలపూడి అనిత సోమవారం పరామర్శించారు. ఆమెతోపాటు మండల టిడిపి అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్, జిల్లా నాయకులు కురుందాసు నూకరాజు, కొప్పిశెట్టి బుజ్జి, వైబోయిన వెంకటరమణతోపాటు మండల టిడిపి శ్రేణులు. ఉన్నారు.

## చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ కొవ్వొత్తుల ప్రదర్శన

### రాబోయే ఎన్నికల్లో జగన్ ప్రభుత్వం పతనం తప్పదు -తెలుగు యువత అధికార ప్రతినిధి రంజిత్ కుమార్

కూనవరం, అక్టోబర్16, ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అరెస్టును నిరసిస్తూ కూనవరం మండలం కూళ్లపాడు గ్రామంలో సోమవారం రాత్రి కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా బాబుతో నేను పోస్టర్లను చేతపట్టుకుని కొవ్వొత్తులతో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో అరకు పార్లమెంట్ తెలుగు యువత అధికార ప్రతినిధి గడేసుల రంజిత్ కుమార్ మాట్లాడుతూ విలీన మండలాల్లో గిరిజనుల అభివృద్ధి కోసం అనేక పథకాలు ఆనాడు ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టడం జరిగిందని గుర్తు చేశారు. చింతూరులో ఐటిడిఏ, గిరిజన రైతులకు జలసిరి పథకాలను ప్రవేశపెట్టిన విషయాన్ని గుర్తు చేశారు. గిరిజన ప్రాంతాల్లో విద్య కోసం అనేక కార్యక్రమాలను ఆనాటి ముఖ్యమంత్రిగా ఈ ప్రాంతంలో అభివృద్ధి పరిచారని ఆయన అన్నారు. మచ్చలేని చంద్రబాబు నాయుడు పై అక్రమంగా కేసులు పెట్టి అరెస్టు చేయించి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పైశాచిక ఆనందం పొందుతున్నారని విమర్శించారు. రాబోయే ఎన్నికల్లో ఈ ప్రభుత్వం పతనం కాక తప్పదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో నల్లగోర్ల రాజు, గిగా రామారావు, మేడిపండు, ప్రవీణ్ వినోద్, ప్రతాప్, యేసు, సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## 2014 యాసిడ్ దాడిలో ముద్దాయికి జీవిత ఖైదు



గొలుగొండ, అక్టోబర్ 16, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా గొలుగొండ మండలం పేట మాలపల్లి కి చెందిన తెరపల్లి అర్జున(60)కు జీవిత ఖైదు విధిస్తూ కోర్టు తీర్పు ఇచ్చిందని గొలుగొండ ఎస్సై నారాయణరావు తెలిపారు. 2014లో గొలుగొండ కాలనీకి చెందిన బుంగ లక్ష్మి (45)పై యాసిడ్ దాడికి పాల్పడి ఆమె మరణానికి కారణమైన తెరపల్లి అర్జున పై నమోదైన క్రైమ్ నెంబర్ 82/2014 కేసు నమోదు అయింది. ఈ కేసులో సాక్షులను తుది విచారణ చేసి అనంతరం కోర్టు అర్జునకు జీవిత ఖైదు విధిస్తూ తీర్పునిచ్చిందన్నారు. అప్పట్లో మహిళపై యాసిడ్ దాడి సంఘటనపై కుటుంబ సభ్యులు బుంగ లక్ష్మణ్ ఇచ్చిన ఫిర్యాదుపై అప్పటి ఎస్సై జోగారావు కేసు నమోదు చేశారని అన్నారు. మృతికి కారణమైన సంఘటన పాఠకులకు తెలిసినదే. ఈ కేసు సుదీర్ఘ విచారణ అనంతరం కోర్టు జీవిత ఖైదుతోపాటు రూ. 2వేలు జరిమానా విధిస్తూ తీర్పు వెలువడించిందని ఎస్ఐ అన్నారు. రూ. 2వేలు కోర్టుకు చెల్లించని ఎడల జీవిత ఖైదుతో పాటు, మరో రెండు నెలలు అదనంగా శిక్ష అనుభవించాల్సి ఉంటుందని ఎస్సై అన్నారు. ముద్దాయిని విశాఖ సెంట్రల్ జైలుకు తరలిస్తున్నామని తెలిపారు.

## పేదలకు వరంగా జగనన్న ఆరోగ్య సురక్ష

### మార్కెట్ కమిటీ చైర్మన్ భాస్కర్ నాయుడు



గొలుగొండ, అక్టోబర్ 16, ప్రభాతవార్త

రాష్ట్రంలో ప్రతి పేదవాడి ఆరోగ్య పరిరక్షణకే జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ద్వారా ప్రజల వద్దకే వైద్య సేవలు అందిస్తున్నారని మార్కెట్ కమిటీ చైర్మన్ చిటికెల భాస్కర్ నాయుడు అన్నారు. ఏఎల్ పురం సచివాలయం-1లో జగనన్న ఆరోగ్య సురక్ష ఎంపీపీ గజ్జలకు మణికుమారి, సర్పంచ్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షురాలు లోచల సుజాతతో కలిసి కార్యక్రమం సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంకు ముఖ్యఅతిథిగా హాజరై ప్రభుత్వం చేపట్టిన సంక్షేమంతో పాటు ఆరోగ్య పరిరక్షణ కూడా పాటుపడుతుందని ప్రతి పేదవాడికి ఇటువంటి వైద్యం అందించాలన్నదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిమని అన్నారు. వైద్య బృందం ప్రతి సచివాలయంలో ఒకరోజు మెడికల్ క్యాంపు నిర్వహించి సచివాలయం పరిధిలో ఉన్న గ్రామాలన్నిటికీ వైద్య సేవలు అందిస్తున్నారని అన్నారు. అన్ని రకాల వైద్య పరీక్షలు, వైద్య సేవలు అందిస్తున్నారని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వైద్యాధికారి డాక్టర్ గాయత్రి ఆధ్వర్యంలో వైద్య బృందం మెడికల్ క్యాంప్ నిర్వహించారు. పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించి అత్యవసరమైన రోగులకు ఈసీజీ కూడా ఏర్పాటు చేసి పరీక్షలు నిర్వహించారు. తగిన సూచనలు సలహాలతో పాటు మందులు కూడా అందజేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సుర్ల ఆదినారాయణ, ఈఓపిఆర్ డి రఘురాం, కార్యదర్శి శ్రీనివాస్, సచివాలయ కార్యదర్శి రాజేష్, సహాయ సిబ్బంది ప్రత్యేక వైద్య బృందం సభ్యులు, ఆరోగ్య శాఖ సిబ్బందితోపాటు అంగన్వాడి కేంద్రాల ఆధ్వర్యంలో ప్రత్యేక స్టాల్‌ను ఏర్పాటు చేసి పోషక విలువలు కలిగిన వంటకాలను స్టాల్ ద్వారా ప్రదర్శించారు. అంగన్వాడీ సిబ్బంది మంగతాయ, శ్రీదేవి తోపాటు స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

## అగ్ని బాధితులకు... నిత్యావసరాలు పంపిణీ



గొలుగొండ, అక్టోబర్ 16, ప్రభాతవార్త

అగ్ని ప్రమాదంలో ఇల్లు కాలిపోయి కట్టుబట్టలతో మిగిలిన అగ్ని బాధితులకు మానవతా సాయం అందించాల్సిన అవసరం ఉంది. గొలుగొండ మండలం గుండుపాల గ్రామానికి చెందిన రెండు కుటుంబాలకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వీరమాచినేని శ్రీనివాసరావు (కన్ను శ్రీను), సోమవారం ఆహార సామాగ్రిని, వస్త్రాలు, సహాయంగా అందజేశారు. మూడు రోజుల క్రితం సంబంధించిన అగ్నిప్రమాదంలో, గుండుపాలకు చెందిన పంపన బోయిన రాజబాబు, తాతాలు అనే ఇద్దరు వ్యక్తులకు చెందిన తాటాకు ఇళ్ళు పూర్తిగా దగ్ధమయ్యాయి. ఈ ప్రమాదంలో దుస్తులు, బంగారం, వెండి, నగదు, ఆహార సామాగ్రి కాలి పోయాయి. రెండు కుటుంబాలు సర్వస్వం కోల్పోయి వీధిన పడ్డాయి. విషయం తెలుసుకున్న నర్సీపట్నం కు చెందిన కన్ను శ్రీను, మానవతా దృక్పథంతో సహాయం చేయడానికి ముందుకు వచ్చారు. సోమవారం గ్రామానికి వెళ్లి, గ్రామ సర్పంచ్ జోగా రామకృష్ణ, గ్రామ పెద్దల సమక్షంలో, ఆహార సామాగ్రి, వస్త్రాలు, దుప్పట్లు, బాధిత కుటుంబాలకు సహాయంగా అందజేశారు.

17-10Pg7exHMNWJQE:Layout 1 1/1/02 7:58 AM Page 1



# కాంగ్రెస్ గ్యారెంటీలతో కెసిఆర్‌కు వణుకు

## ప్రవళిక ఆత్మహత్యపై కవిత మౌనం తగదు

### తెలంగాణ ఎన్నికల ప్రచార కమిటీ ఛైర్మన్ మధుయాష్కీ

**హైదరాబాద్, అక్టోబరు 16, ప్రభాతవార్త :** కాంగ్రెస్ గ్యారెంటీలతో కెసిఆర్‌కు వణుకు వచ్చింది. మా గ్యారెంటీ స్కీంలకు డబ్బులు ఎలా అని ప్రశ్నించిన కెటిఆర్ ఇపుడు మీ బడ్జెట్ గురించి ఎందుకు చెప్పడంలేదు.ప్రవళిక లాంటి వారు ఆత్మహత్యలకు పాల్పడుతుంటే మాకు బాధేస్తుంది. సూసైడ్‌లో ఎక్కడ కూడా ప్రేమవ్యవహారంలేదు. కెటిఆర్ విర్రవీగి మాట్లాడుతున్నారన్నారు.కెటిఆర్ సంస్కార హీనుడు. గ్యారెంటీలకు డబ్బులు ఎక్కడ నుంచి వస్తాయి అని ప్రశ్నించాడు కెటిఆర్ మీబడ్జెట్ లెక్కలు చెప్పండి .ప్రవళిక ఆత్మహత్యపై కవిత ఎందుకు మాట్లాడటంలేదు. ప్రవళిక విషయంలో కవిత మౌనం తగదు. ఒక ఆడబిడ్డపై అబాండాలు వేస్తున్నారని మధుయాష్కీ మండి పడ్డారు. కెసిఆర్ 2014,18లో ఇచ్చిన మేనిఫెస్టోను అమలు పరచలేదు ఇపుడు కొత్తగా మోసం చేయడమే అని ఎకసెక్కాలు ఆడారు. తెలంగాణ బిల్లు సమయంలో కాంగ్రెస్ ఎంపిలుగా అత్యంత కీలకమైన పాత్ర ఆచరించాం. మాకు రాజకీయ భవిష్యత్‌పై ఆలోచనలేదు. రాష్ట్రం ఏర్పడితే చాలు అనుకున్నాం. యువత ఆత్మహత్యలు బాధిస్తున్నాయి. టికెట్టు విషయంలో మాకు ఏలాంటి ఆందోళన లేదు.కొన్నిసార్లు టికెట్టు ఆశించినా రాకపోవచ్చు పార్టీ గెలుపుకోసం పనిచేయాలి ఫస్ట్‌లిస్ట్ సెకండ్ లిస్ట్ అనేది ఉండదు ఏలిస్టులో వచ్చినా అభ్యర్థి అని మధుయాష్కీ అన్నారు.



శ్రీధర్‌బాబుకు వినతిపత్రం ఇస్తున్న బాల్‌రాజ్‌గౌడ్, వెంకన్నగౌడ్, విజయ్ కుమార్‌గౌడ్ తదితరులు

# వైన్స్, బార్లలో గౌడ్‌లకు 50 శాతం ఇవ్వాలి

## కాంగ్రెస్ మేనిఫెస్టో కమిటీ ఛైర్మన్‌కు కల్లు గీత సంఘాల సమన్వయ కమిటీ వినతి

**హైదరాబాద్, అక్టోబరు 16,ప్రభాతవార్త:** వైన్సు, బార్లలో గౌడ్స్‌కు 50 శాతం కల్పించే విధంగా మానిఫెస్టోలో పెట్టాలని కాంగ్రెస్ మెనిఫెస్టో కమిటీ ఛైర్మన్ డి.శ్రీధర్‌బాబును తెలంగాణ గౌడ కల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ విన్నవించింది. ఈమేరకు ఛైర్మన్ బాలగౌని బాల్‌రాజ్‌గౌడ్, రాష్ట్ర కన్వీనర్ అయిలి వెంకన్నగౌడ్, వర్కింగ్ ఛైర్మన్ ఎలికట్టె విజయ్‌కుమార్‌ల ఆధ్వర్యంలోని ప్రతినిధి బృందం ఆయన్ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రోజురోజుకు కల్లుగీత వృత్తి కనుమరుగవుతున్న నేపథ్యంలో ఆయా కులాల్లోని యువత నిరుద్యోగంతో ఇబ్బందులకు గువుతు న్నారన్నారు. కల్లుగీత వృత్తిదారులకు కల్లుగీత సొసైటీలకు 50శాతం వైన్సు లు...బార్లు కేటాయించి సబ్సిడీతో కూడిన రిజర్వేషన్లు కల్పించాలన్నారు. ప్రస్తుతం తెలంగాణలో17లిక్కర్ కంపెనీలు ఆంధ్రవాళ్ల చేతిలో ఉన్నాయని తక్షణమే వారి అగ్రిమెంట్లను రద్దు చేసి గౌడ్స్‌కు ఇవ్వాలన్నారు. అంతేకాకుండా యాభైఏళ్లు పైబడిన వృత్తిదారులకు రూ.5వేల పెన్షన్, కల్లుగీత కార్పొరేషన్‌కు బడ్జెట్ , ప్రమాదం మరణించినా, తీవ్ర గాయాలపాలైనా గీత వృత్తిదారులకు రూ. 10 లక్షల ఎక్స్‌గ్రేషియా, ప్రమా దాల నివారణకు సేఫ్టీ పరికరాలు, జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్నపేరు, సూర్యపేట జిల్లాకు ధర్మభిక్షం పేరు పెట్టాలని వీటిని కాంగ్రెస్ మేనిఫెస్టోలో చేర్చాలని విజ్ఞప్తి చేశారు.

# మత్స్య అభివృద్ధికి రూ.1,000 కోట్ల రుణం

**హైదరాబాద్, అక్టోబరు 16,ప్రభాతవార్త:** తెలంగాణలో రెండో దశ కింద సమీకృత మత్స్య అభివృద్ధి పథకం అమలు చేసేందుకు రాష్ట్ర సర్కార్ సిద్ధమవుతోంది. ఇందుకు గాను తెలంగాణ రాష్ట్ర మత్స్యకార సమాఖ్య (టీఎస్ఎఫ్ఎఫ్)కు 1,000 కోట్ల రూపాయల మేర రుణాన్ని మంజూరు చేసేందుకు జాతీయ సహకార అభివృద్ధి సంస్థ (ఎన్‌సీడీసీ) సంసిద్ధత వ్యక్తం చేసింది. దీనికి సంబంధించి మత్స్యకార సమాఖ్య అధికారులు ఇటీవల ఢిల్లీలో జాతీయ సహకార అభివృద్ధి సంస్థ అధికారులతో చర్చలు జరిపారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సమీకృత మత్స్య అభివృద్ధి పథకం మొదటి దశ కింద దాదాపు 1.18 లక్షల మంది మత్స్యకారులు నేరుగా లబ్ది కూరినట్లు వివరించారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో రెండో దశ పథకం అమలు కోసం ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వం సమర్పించిన ప్రతిపాదనలు పెండింగ్‌లో ఉన్నాయని, వాటికి ఆమోదం తెలపాలని ఎన్‌సీడీసీ అధికారులను రాష్ట్ర అధికారులు కోరారు. దీనికి స్పందించిన ఎన్‌సిడిసి అధికారులు రెండో విడత పథకం అమలు నిమిత్తం 1,000 కోట్ల రూపాయల రుణాన్ని విడుద చేసేందుకు హామీ ఇచ్చింది. అయితే వీటికి సంబంధించిన పూర్తి ప్రతిపాదనలు సమర్పించాలని ఎన్‌సీడీసీ అధికారులు చూసించారు. కాగా తెలంగాణలో సమీకృత మత్స్య అభివృద్ధి పథకం మొదటి దశ అమలు చేసేందుకు ఎన్‌సీడీసీ ఇప్పటికే 600 కోట్ల రూపాయల మేర రుణాన్ని విడుదల చేసింది.

# దసరాకు ద.మ.రైల్వే ప్రత్యేక రైళ్లు

**హైదరాబాద్, అక్టోబరు 16, ప్రభాతవార్త :** దసరా పండుగకు సొంత ఊళ్లకు వెళ్లే ప్రయాణికుల సౌకర్యార్థం ప్రత్యేక రైళ్లను నడపనున్నట్లు ద.మ.రైల్వే ప్రకటించింది. ఇందులో భాగంగా నర్సాపూర్ వికారాబాద్ మధ్య రెండు, సికింద్రాబాద్ తిరుపతి మధ్య 2, గోరఖ్‌పూర్, మహబూబ్‌నగర్, గోరఖ్‌పూర్ వారాంతపు ప్రత్యేక రైళ్లు 12 సర్వీసులను నడుపనున్నట్లు పేర్కొంది. నర్సాపూర్ వికారాబాద్ ట్రైన్ పాలకొల్లు, భీమవరం జం., భీమవరం టౌన్, ఆకివీడు, కైకలూరు, గుడివాడ, విజయవాడ, గుంటూరు, సత్తెనపల్లి, పిడుగురాళ్ల, మిర్యాలగూడ, నల్గొండ, సికింద్రాబాద్ బేగంపేట, లింగంపల్లి స్టేషన్లలో హాల్టింగ్ ఉంటుంది. అలాగే, సికింద్రాబాద్, తిరుపతి రైలు కాచీగూడ, ఉమ్దానగర్, షాద్‌నగర్, జడ్చర్ల, మహబూబ్‌నగర్, వనపర్తి, గద్వాల, రాయచూర్, మంత్రాలయం రోడ్, ఆదోని, గుంతకల్, గూటీ, తాడిపత్రి, ఎర్రగండ్ల, కడప, రాజంపేట, రేణిగుండ స్టేషన్లలో ఆగుతుంది.అలాగే, గోరఖ్‌పూర్, మహబూబ్‌నగర్ వారంతాపు ప్రత్యేక రైలు ఖలీలాబాద్, బస్తి, గోండ, ఆశిష్‌బాగ్, కాన్పూర్ సెంట్రల్, ఒరాయ్, భోపాల్, ఇటార్సి, నాగపూర్, బల్లార్షా, సిర్పూర్ కాగజ్‌నగర్, బెల్లంపల్లి, రామగుండం, కాజీపేట, మల్కాజ్‌గిరి, షాద్‌నగర్, జడ్చర్ల స్టేషన్లలో రెండు వైపులా ప్రయాణించే సమయంలో ఆగుతుందని ఈ సందర్భంగా ద.మ.రైల్వే ముఖ్య ప్రజా సంబంధాల అధికారి రాకేశ్ వెల్లడించారు.

### నేటి నుంచి జన్మభూమి ఎక్స్‌ప్రెస్ ప్రారంభం

విశాఖపట్నం, లింగంపల్లి జన్మభూమి ఎక్స్‌ప్రెస్‌ను మళ్లీ ప్రారంభించాలని రైల్వే శాఖ నిర్ణయించింది. మంగళవారం నుంచి తిరిగి ప్రారంభం కానున్న ఈ రైలు ఎప్పటి మాదిరి గానే ఉదయం 6.15కు విశాఖలో బయల్దేరి సాయంత్రం 6.45కి సికింద్రాబాద్ చేరుకుంటుంది. తిరిగి అక్కడి నుంచి 6.55కి బయలుదేరి లింగంపల్లికి రాత్రి 7.40కి చేరుకుంటుంది. అదే విధంగా తిరుగు ప్రయాణంలో లింగంపల్లి విశాఖపట్టణం జన్మభూమి ఎక్స్‌ప్రెస్ బుధవారం ప్రారంభించబడుతుంది. లింగంపల్లిలో ఉదయం 6.15కు బయలుదేరి అదే రోజు రాత్రి 7.40కి విశాఖపట్టణం చేరుకుంటుందని రైల్వే అధికారులు వివరించారు.

# ప్రజలు బిఆర్ఎస్, కాంగ్రెస్‌ను నమ్మి మోసపోవద్దు

## ● బడంగ్‌పేట 'జనగర్జన' సభలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్

**హైదరాబాద్ (సరూర్‌నగర్), అక్టోబరు 16, ప్రభాతవార్త:** రాబోయే ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు బిఆర్ఎస్, కాంగ్రెస్‌లను నమ్మి మోసపోవద్దని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ పిలుపునిచ్చారు. ఆ రెండు పార్టీలు ప్రజలను మోసం చేయడానికి సిద్ధంగా ఉన్నాయని ఆయన అన్నారు. హైదరాబాద్ నగర శివార్లలోని మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్‌లోని సిరిపురం యాదయ్య స్మారక మైదానంలో బిజెపి ఆధ్వర్యంలో ఏర్పాటు నియోజకవర్గ బిజెపి జన గర్జన సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్, కాంగ్రెస్‌లు రెండూ తెలంగాణను దగా చేస్తున్నాయని అన్నారు.



మహేశ్వరం జనగర్జన సభలో ప్రసంగిస్తున్న కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్, చిత్రంలో కిషన్‌రెడ్డి, డాక్టర్ లక్ష్మణ్, ప్రకాశ్ జావ్డేకర్ తదితరులు

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఖ్యాతి ఏ ఒక్క పార్టీది కాదనీ అది ముమ్మాటికి తెలంగాణ యువతకే దక్కుతుందని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రానికి కెసిఆర్ సిఎం అయిన తర్వాత అవినీతి ఢిల్లీ వరకు పాకిందని ఆయన పరోక్షంగా కవితను ఉద్దేశించి అన్నారు. దేశంలోనే వెనుకబడిన రాష్ట్రాల్లో ఒకటిగా తెలంగాణ కావడానికి కెసిఆరే కారణమని రాజ్‌నాథ్‌సింగ్ ఆరోపించారు.

అధికారంలోకి వచ్చే ముందు ఇచ్చిన హామీలను కెసిఆర్ నెరవేర్చకుండా మళ్లీ అధికారం కోసం ప్రజలను మభ్యపెడుతున్నారనీ తెలంగాణలోని వనరులను దోచుకుంటూ ప్రైవేటు లిమిటెడ్ చేసిన కెసిఆర్, ఆయన కుటుంబ పెత్తనాన్ని నిలువరించాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు.

వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటుకానుంది అంటే అది బిజెపిదేనని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో బిజెపి కీలక పాత్ర వహించిందని ఆయన గుర్తు చేశారు. 1984లో బిజెపి రెండు పార్లమెంట్ స్థానాలు సాధిస్తే అందులో ఒకటి గుజరాత్‌లో మరొకటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని వరంగల్ అని ఆయన గుర్తు చేశారు. ఆ రోజు బిజెపి గెలుపుకు నాంది పలికిన గుజరాత్ సిఎంగా మోడీ పాలనలో మోడల్ స్టేట్‌గా తయారైందనీ తెలంగాణ మాత్రం నేటికీ వెనుకబడిన రాష్ట్రంగా ఉందని ఆయన అన్నారు.

కాంగ్రెస్‌కు, బిఆర్ఎస్‌కు అవకాశం ఇచ్చిన ప్రజలు ఈ సారి జరిగే ఎన్నికల్లో బిజెపికి అవకాశం ఇస్తే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ఆయన స్పష్టం చేశారు.

వచ్చే ఎన్నికల్లో ప్రజలు బిజెపిని గెలిపించాలని రాజ్‌నాథ్‌సింగ్ కోరారు. మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంఛార్జి అందెల శ్రీరాములు యాదవ్ ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షుడు బొక్క నర్సింహారెడ్డి అధ్యక్షతన జరిగిన భారీ బహిరంగ సభలో రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి, జాతీయ బిజెపి ఓబిసి మోర్చా అధ్యక్షుడు డాక్టర్ లక్ష్మణ్, రాష్ట్ర బిజెపి ఇంఛార్జి ప్రకాశ్ జవదేకర్, పార్టీ నాయకులు చంద్రశేఖర్, అరుణ్‌కుమార్, దేవేందర్‌రెడ్డి, కొలన్ శంకర్‌రెడ్డి, పాపయ్యగౌడ్, జంగయ్య యాదవ్, కొప్పు బాష, సామ సంజీవరెడ్డి, గుర్రం మల్లారెడ్డి, చెరుకుపల్లి వెంకట్‌రెడ్డి, పలువురు కార్పొరేటర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ విభాగాల శ్రేణులు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# మైనింగ్ సవాళ్లను మంచి అవకాశాలుగా మరల్చుకోండి

## ఇంజినీర్లకు ఎన్ఎండిసి సిఎండి అమిత్‌ముఖర్జీ

**హైదరాబాద్, అక్టోబరు 16, ప్రభాతవార్త:** దేశంలో నేడు మైనింగ్ రంగం ఎదుర్కొంటున్న సవాళ్లను మంచి అవకాశాలుగా మలచుకోవాలని నేషనల్ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎన్ఎండిసి) సిఎండి అమిత్‌ముఖర్జీ సూచించారు. తద్వారా దేశ జీడీపీ వృద్ధి రేటు ఎదిగేలా సహకరించాలన్నారు. మైనింగ్ రంగాన్ని మరింతగా అభివృద్ధి పరచాల్సిన బాధ్యత ఇంజనీర్లపై ఉందని చెప్పారు. హైదరాబాద్‌లోని ఎన్ఎండిసి సమావేశ మందిరంలో సోమవారం మైనింగ్ ఇంజనీర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (ఎంఇఎఐ) హైదరాబాద్ చాప్టర్ మహాజన సభ సమావేశం జరిగింది. ఇందులో పాల్గొన్న అమిత్ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా గుర్తించబడిన మైనింగ్ నిల్వలు 22 శాతం ఉండగా, వీటిలో సమగ్ర అన్వేషణ జరిగినవి కేవలం 6 శాతం మాత్రమే అని చెప్పారు. వీటిలో ప్రస్తుతం 2 శాతం మైనింగ్ మాత్రమే జరుగుతోందన్నారు. దేశం అభివృద్ధి దిశగా ముందుకు దూసుకెళుతున్న ప్రస్తుత తరుణంలో దీన్ని రెట్టింపు చేస్తే జీడీపీకి మైనింగ్ రంగం నుండి 4 శాతం వృద్ధి చేకూరుతుందని చెప్పారు. ప్రపంచ వ్యాప్తంగా మైనింగ్ పరిశ్రమను అధ్యయనం చేసిన ఫెజర్ ఇన్సిట్యూట్ అత్యుత్తమ 100 పరిశ్రమల జాబితాను రూపొందించగా, వాటిలో భారత్‌కు స్థానం లేకపోవడం ఆలోచించాల్సిన విషయమని తెలిపారు. నేటి పరిస్థితుల్లో పర్యావరణ హితంగా మైనింగ్ జరపాల్సిన అవసరముందన్నారు. ఇంకా ఈ సమావేశంలో అసోసియేషన్ జాతీయస్థాయి మాజీ అధ్యక్షులో ఎండి ఫషయుద్దీన్, విడి రాజగోపాల్, ఎంఇఎఐ సెక్రటరీ జనరల్ నరసయ్య, హైదరాబాద్ చాప్టర్ మాజీ అధ్యక్షులు సుశీల్‌కుమార్, ఎన్ఎండిసి డైరక్టర్ వినయ్‌కుమార్, విశ్వనాథ్‌సురేష్, దిలీప్‌కుమార్‌మహంతి తదితరులు పాల్గొన్నారు.

### హైదరాబాద్ చాప్టర్ కొత్త అధ్యక్షుడిగా వినియ్‌కుమార్

మైనింగ్ ఇంజినీర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా హైదరాబాద్ చాప్టర్ నూతన అధ్యక్షునిగా ఎన్ఎండిసి డైరక్టర్ వినయ్‌కుమార్ ఎంపికయ్యారు. జనరల్‌బాడీ సమావేశం అనంతరం హైదరాబాద్ చాప్టర్‌కు ఎన్నికలు జరిగాయి. ఉపాధ్యక్షులుగా డాక్టర్ ఎమ్మెస్ వెంకట్రామయ్య, కార్యదర్శిగా ఎల్ కృష్ణ, జాయింట్ సెక్రటరీగా వి బాలకోటిరెడ్డి, కోశాధికారిగా డాక్టర్ ఎస్‌కకే సింహం ఎంపియ్యారని ప్రస్తుత కమిటీ సెక్రటరీ బి మహేష్ తెలిపారు. వీరితో పాటు మరో 9 మంది కౌన్సిల్ సభ్యులను కూడా ఎన్నుకున్నారు.

# జెబిఎస్ నుంచి విజయవాడకు దసరా స్పెషల్ సర్వీసులు

## 18 నుంచి ప్రయాణికులకు అందుబాటులోకి..

**హైదరాబాద్, అక్టోబరు 16, ప్రభాతవార్త:** దసరా పండుగకు సొంతూళ్లకు వెళ్లే ప్రయాణికుల సౌకర్యార్థం జూబ్లీ బస్‌స్టేషన్ (జేబీఎస్) నుంచి విజయ వాడకు స్పెషల్ బస్సు సర్వీసులను నడపాలని టీఎస్ఆర్టీసీ నిర్ణయించింది. బీహెచ్‌ఈఎల్, మియాపూర్ నుంచి బయలుదేరే 24 సర్వీసులను ఎంజీబీఎస్ నుంచి కాకుండా జేబీఎస్ మీదుగా నడుపనుంది. ఆ సర్వీసులు కేపీహెచ్‌బీ కాలనీ, బాలానగర్, బోయిన్‌పల్లి, జేబీఎస్ సంగీత్, తార్నాక, హబ్సిగూడ, ఉప్పల్, ఎల్బీనగర్ మీదుగా నడుపనుంది. ఈనెల 18 నుంచి ఈ 24 సర్వీసులు ఆ మార్గంలో రాకపోకలు సాగిస్తాయి. జేబీఎస్ మీదుగా వెళ్లే ఈ బస్సుల టికెట్ ధరల్లో ఏమాత్రం మార్పు లేదు. ఎంజీబీఎస్ నుంచి నడిచే సర్వీసుల మాదిరిగానే చార్జీలుంటాయి. ఈ సర్వీసుల్లో ముందస్తు రిజర్వేషన్ కోసం టీఎస్ఆర్టీసీఆన్‌లైన్.ఇన్‌ను సంప్రదిం చాలి. ప్రస్తుతం బీహెచ్ ఈఎల్, మియాపూర్ నుంచి వచ్చే బస్సులు ఎంజీబీఎస్ మీదుగా విజయ వాడకు వెళుతున్నాయి. దీంతో జేబీఎస్, సికింద్రాబాద్ పరిసర ప్రాంతాల ప్రయాణికులు ఎంజీబీఎస్‌కు రావాల్సి వచ్చేది. ఈ విషయాన్ని కొందరు ప్రయాణికులు టీఎస్ఆర్టీసీ యాజమాన్యం దృష్టికి తీసుకొచ్చారు. దీంతో వారి విజ్ఞప్తి మేరకు టీఎస్ఆర్టీసీ ఈ నిర్ణయం తీసుకుంది. బోయిన్‌పల్లి, సికింద్రాబాద్, జేబీఎస్, తార్నాక, హబ్సిగూడ, ఉప్పల్ ప్రాంతాల ప్రయాణికులకు ఎంతో ఉపయోగకరమైన ఈ బస్సులను వినియోగించుకోవాలని టీఎస్ఆర్టీసీ కోరింది.

# శాసనసభ్యుడివా.. ఉత్సవ విగ్రహానివా!?

## ● సమస్యలను సిఎంకు వివరించని ఎమ్మెల్యేకు మళ్లీ పోటీచేసే అర్హత లేదు
## ● కరీంగనర్ మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్‌గౌడ్

**హుస్నాబాద్, అక్టోబరు 16, ప్రభాతవార్త:** హుస్నాబాద్ శాసనసభ్యుడు వొడితల సతీష్‌కుమార్ మీరు శాసనసభ్యులా లేక ఉత్సవ విగ్రహమా అని నియోజకవర్గ ప్రజలు అనుకుంటున్నారని కరీంనగర్ మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్ మండిపడ్డారు. సోమవారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ హుస్నాబాద్ శాసనసభ్యుడికి నియోజకవర్గ అభివృద్ధి విషయంలో పొరుగున ఉన్న ఎమ్మెల్యేలకు ఉన్నంత సోయి కూడా లేదన్నారు. ముఖ్యమంత్రి ఈ ప్రాంతానికి వస్తే ఈ ప్రాంత అభివృద్ధి గురించి ఒక్కమాట మాట్లాడకుండా ఉత్సవ విగ్రహంలా నిలుచున్న సతీష్‌కుమార్‌కు వచ్చే ఎన్నికల్లో పోటీచేసే అర్హతే లేదన్నారు. తనపై మాకు వ్యక్తిగతంగా ఏమి తగాదాలు, ద్వేషం లేదని, ముఖ్యమంత్రి కెసిఆర్ ఈ ప్రాంతానికి వస్తే ఆయన పక్కనే ఉన్నప్పటికీ ఇక్కడ సమస్యలు వివరించకుండా, అసలు ఇక్కడ సమస్యలే లేవనేలా వ్యవహరిస్తూ ఆహా కేసీఆర్...ఒహో కేసీఆర్ అన్నారు తప్పితే అయ్యో ఈ ప్రాంత ప్రజలకు ఏదైనా మంచి చేయాలనే ఆలోచన రాలేదా అని ప్రశ్నించారు. మీరు ఏదో చేస్తారని ఈ ప్రాంత ప్రజలు రెండుసార్లు తమరిని శాసనసభ్యుడుగా గెలిపిస్తే ప్రజల ఆకాంక్ష తమరికి గుర్తుకు రాలేదా అని ప్రశ్నించారు. ఓట్లేసి గెలిపించిన ప్రజల డిమాండ్లను అడగలేని మీకు మళ్లీ ఎమ్మెల్యే పదవి అవసరమా.. మీరే చెప్పాలన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ చెప్పినట్లు గంగిరెద్దులా తల ఊపేందుకేనా మీరు మరోమారు ఎమ్మె ల్యేగా గెలిచి హ్యాట్రిక్ కొట్టాలని కలలు కంటున్నారని ఎద్దేవా చేశారు. ఈ ప్రాంతానికి



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న పొన్నం ప్రభాకర్

ముఖ్యమంత్రి ఏదో చేస్తారని మభ్యపెట్టి, ప్రజలను ఇబ్బంది పెట్టి సభకు తరలించారని, మీ స్వార్థం కోసం ప్రజల ఆత్మగౌరవంతో ఆడుకుంటారా అని పొన్నం ప్రభాకర్ ప్రశ్నించారు.

# కురవ విజయ్ కుమార్, కలీమ్‌బాబా కాంగ్రెస్ నుంచి సస్పెన్షన్

**హైదరాబాద్, అక్టోబరు 16, ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ నాయకులు గద్వాల టికెట్ ఆశించిన కురవ విజయ్‌కుమార్‌ను, బహదూర్ పుర నియోజకవర్గం టికెట్టు ఆశించిన కలీమ్‌బాబాలను కాంగ్రెస్ నుంచి సస్పెండ్ చేస్తూ నిర్ణయం తీసుకొన్నది. క్రమశిక్షణ కమిటీచైర్మన్ చిన్నారెడ్డి అధ్యక్షతన గాంధీభవన్‌లో సమా వేశమైన కమిటి టికెట్ల కేటాయింపులో ఒక్కరి బాధ్యత ఉండదు. టికెట్లు విషయంలో పిసిసి అధ్యక్షులను ఒక్కడినే బాధ్యులుగా చేయడం తగదు అని చిన్నారెడ్డి నేతృత్వంలోని క్రమశిక్షణ కమిటి అభిప్రాయ పడ్డది. ఇది కేవలం వ్యక్తిగత కక్షతో రేవంత్‌రెడ్డిపై ఆరోపణలుగా కమిటి భావించింది.పార్టీటికెట్లు ఏఐసిసి నిబంధనల మేరకు జరుగుతుంది.సెంట్రల్ ఎన్నికల కమిటీ నిర్ణయా ధికారం ప్రకారంజరుగుతుంది. కురవ విజయ్ టికెట్టు రాలేదన్న ఆక్రో శంతో దిష్ఠిబొమ్మలు దగ్ధం చేయడం ఫ్లెక్సీలు చింపివేయడం సీరియస్‌గా తీసుకు న్నామని తెలిపారు.గాంధీభవన్‌లో ఎలాంటి నిరసనలుచేపట్టకూడదని అన్నారు.

# తక్షణం చక్కెర నిల్వల సమాచారం ఇవ్వాలి

## చట్టబద్ధ సంస్థలకు కేంద్రం ఆదేశాలు

**హైదరాబాద్, అక్టోబరు 16,ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో వర్షాభావ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో చెరుకు సాగు విస్తీర్ణం తగ్గింది. దీంతో రానున్న రోజుల్లో చక్కెర ధరలు పెరిగే అవకాశం ఉందని కేంద్రం అంచనా వేస్తోంది. ఈ నేపథ్యంలో ఎప్పటికప్పుడు చక్కెర నిల్వలను పర్యవేక్షిస్తూ ధరలను కట్టడి చేసే దిశగా చర్యలు చేట్టింది. ఇందుకుగాను చక్కెర వ్యాపారంలోని చట్టబద్ధ సంస్థలన్నీ ఈ నెల 17వ తేదీ నాటికి తమ వద్ద ఉన్న నిల్వల గురించిన సమాచారం ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశించింది. ఈ ఆదేశాలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించింది. ఈ మేరకు కేంద్ర ఆహార మంత్రిత్వ శాఖ అధికారులు వీటికి సంబంధించిన ఉత్తర్వులను జారీ చేశారు. రిటైల్ వ్యాపారులతో పాటు, అతి పెద్ద రిటైలర్లు, టోకు, ప్రాసెసిగ్ వ్యాపారులు కూడా తమ దగ్గర నున్న చక్కెర నిల్వల వివరాలను ప్రతీ వారం వెబ్ సైట్‌లో నమోదు చేయాలని స్పష్టం చేశారు. కొన్ని సంస్థలు పెద్ద మొత్తంలో వివరాలు ఇవ్వని చక్కెర నిల్వలు ఉన్నట్లు డైరక్టరేట్ ఆఫ్ షుగర్ అండ్ వెజిటేబుల్ ఆయిల్ గుర్తించిందని తెలిపారు. కాబట్టి నిల్వల వివరాలను ఆయా సంస్థలు వెంటనే వెబ్‌సైట్‌లో తేల్చిచెప్పింది. నిబంధనలు ఉల్లంఘించినట్లయితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించింది.

# నల్లగొండ వ్యవసాయ అధికారులపై సస్పెన్షన్ ఎత్తివేయాలి

## అగ్రికల్చర్ ఆఫీసర్స్ అసోసియేషన్ డిమాండ్

**హైదరాబాద్, అక్టోబరు 16,ప్రభాతవార్త:** ఎరువుల కొరత విషయంలో అన్యాయంగా వ్యవసాయ శాఖ అధికారులను సస్పెండ్ చేయడం పట్ల తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ ఆఫీసర్స్ అసోసియేషన్ తీవ్ర అభ్యంతరాన్ని వ్యక్తం చేసింది. ఈ మేరకు హైదరాబాద్‌లో అసోసియేషన్ రాష్ట్ర స్థాయి ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా అసోసియేషన్ ఛైర్మన్ బొమ్మిరెడ్డి కృపారెడ్డి మాట్లాడుతూ నల్లగొండ జిల్లాలో అకారణంగా సస్పెండ్ చేసిన వ్యవసాయ అధికారులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా వారిని సొంత జిల్లాలకు పంపించాలన్నారు. మండల వ్యవసాయ అధికారులు వానాకాలం సీజన్‌కు ముందే ఎరువుల ప్రణాళికను జిల్లా అధికారులకు సమర్పించినప్పటికీ వీటి సరఫరాలో జరిగిన జాప్యానికి బాధ్యులను చేయడం సరికాదని చెప్పారు. అలాగే వారికి ఎలాంటి వివరణ ఇచ్చే అవకాశం ఇవ్వకుండా ఏడుగురిని సస్పెండ్ చేయడం బాధాకరమని వ్యాఖ్యానించారు. కొంత మందిని ఇతర జిల్లాలకు బదిలీ చేయడం సరికాదన్నారు. ప్రభుత్వంలోని అన్ని విభాగాల్లో ప్రమోషన్లు జరుగుతున్నాయని తెలిపారు. అయితే వ్యవసాయ శాఖ లో మాత్రం ప్రమోషన్లను కల్పించకపోవడం శోచనీయమన్నారు. అర్హులకు వెంటనే పదోన్నతులు కల్పించాలని తమ అసోసియేషన్ డిమాండ్ చేస్తోందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో అసోసియేషన్ నేతలు శ్రీనివాస్‌గౌడ్, విజయనిర్మల, సంతోషి, మానస, రమ్యశ్రీ, గిరిప్రసాద్, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రాభివృద్ధిలో విద్యుత్ రంగానిదే కీలక పాత్ర

## ఐఎఎస్‌ల ఈర్ష్యతో ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నాం
## నిధులు సమకూరిస్తే మరింత ప్రగతి సాధిస్తాం:
## ట్రాన్స్‌కో, జెన్‌కో సిఎండి ప్రభాకర్‌రావు

**హైదరాబాద్, అక్టోబరు 16, ప్రభాతవార్త:** రాష్ట్ర అభిర్భావం తర్వాత విద్యుత్ రంగంలోని అన్ని విభాగాల్లో దేశంలోనే తెలంగాణ నెంబర్‌వన్ స్థాయిలో ఉందని తెలంగాణ ట్రాన్స్‌కో, జెన్‌కో సిఎండీ దేవులపల్లి ప్రభాకర్ రావు అన్నారు. సోమవారం మింట్‌కాంపౌండ్‌లో విద్యుత్ అకౌంట్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ నిర్మించిన (తెలంగాణ విద్యుత్ ప్రభ భవన్)ను ప్రారంభించిన సందర్భంగా అధికారులు, ఉద్యోగులను ఉద్దేశించి సిఎండీ మాట్లాడారు. తెలంగాణ విద్యుత్ పితామహుడు సిఎం కెసిఆరేనని తెలంగాణ విద్యుత్ రంగం సాధిస్తున్న ప్రగతిని చూసి కొంతమంది ఐఎఎస్ అధికారులకు ఈర్ష్యగా ఉందని ..విద్యుత్ సంస్థల అభివృద్ధికి సిఎం కెసిఆర్ ఆదేశాలు జారీ చేస్తున్నా ..నిధులను విడుదల చేయకుండా కొంతమంది ఐఎఎస్ అధికారులు అడ్డుకుంటున్నారని ఘాటుగా ఆరోపించారు. అసూయన అనేది పెద్దశత్రువుగా మారిందని ప్రధానంగా ఆర్థికశాఖ ఉన్నతాధికారులు జాప్యంతో ఇదంతా జరుగుతుందన్నారు. తమకు నిధులు సమకూరిస్తే మరింత ప్రగతిపథంలో విద్యుత్‌రంగాన్ని తీసుకెళ్తామన్న ఆయన ఈవిషయాన్ని ఫైనాన్స్ వింగ్ వారు ఆలోచించాలన్నారు. ఇది ఎవరిపైనా ఫిర్యాదు ,విమర్శ కాదని ఉన్నతాధికారులు సృష్టిస్తున్న ఆర్థిక సమస్యల వల్ల తాము పడుతున్న ఇబ్బందులతో విన్నపమేనన్నారు. ప్రస్తుతం దేశంలో కరెంట్ పరిస్థితి అధ్వానంగా ఉందని షెడ్యూల్ ప్రకారమైనా, సరఫరాలోనైనా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. కానీ తాము తెలంగాణలో కోతలు లేని విద్యుత్‌ను అందిస్తున్నామన్నారు. విద్యుత్ అకౌంట్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ తక్కువ సమయంలోనే మంచి భవనం నిర్మించుకున్నారని అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అంజయ్యను అభినందించారు. ఎస్‌పిడిసిఎల్ సిఎండీ రఘుమారెడ్డి మాట్లాడుతూ ఉద్యోగులు హక్కుల కోసం పోరాడుతూనే సంస్థ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని సంస్థ బాగుంటేనే సభ్యులు బాగుటారని ఉద్యోగులకు ఎప్పటికప్పుడు అప్‌డేట్ కావాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఎన్‌పిడిసిఎల్ సిఎండీ గోపాల్‌రావు, ట్రాన్స్‌కో జెండీ శ్రీనివాస్‌రావు, డైరెక్టర్లు, శ్రీఇవాస్‌రెడ్డి,శ్రీనివాస్, టిఈఈ అధ్యక్షులు శివాజీ, టిఎస్‌పిఈఏ అధ్యక్షులు రత్నాకర్‌రావు, బిసి ఉద్యోగుల సంఘం కుమారస్వామి, వెంకన్నగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



విద్యుత్ అకౌంట్స్ ఆఫీసర్ల భవన ప్రారంభోత్సవంలో సిఎండిలు ప్రభాకర్‌రావు, రఘుమారెడ్డి తదితరులు

17-10 Pg 9cheli :Layout 1 1/1/02 6:58 AM Page 1



# ఆ గూడేనికే వెలుతురు నువ్వమ్మా!



ఇరవై ఏళ్ల వరకూ మా ఇంట్లో బల్బు వెలగలేదు అంటుంది భాగ్యశ్రీ. మహారాష్ట్రలో నక్సల్ ప్రభావిత గడ్చిరోలి జిల్లాలోని తమ గూడేనికి చాలా కాలంల పాటు సర్పంచ్‌గా ఎవరూ నిల్చునే ధైర్యం చేయలేదు. సమస్యలు తీర్చేవారూ లేదరు. చివరకు నేనే సర్పంచ్ అఉదామని నిశ్చయించుకున్నా అంది భాగ్యశ్రీ. 24 ఏళ్ల ఈ గిరిజన నాయకురాలు తన వారి కోసం పని చేస్తున్న తీరు ప్రతి అణగారిని సమూహానికి చూపుతున్న మార్గం చాలానే ఉంది.

మహారాష్ట్రలో ముంబై, పూణె వంటి నగరాలది ఒక ప్రపంచమైతే గడ్చిరోలి వంటి నక్సల్ ప్రభావిత గిరిజన ప్రాంతాలది మరో ప్రపంచ. మహారాష్ట్రకు ఊపిరితిత్తి అని పిలిచే ఈ ప్రాంతమంతా దట్టమైన అడవి, గిరిజన ఆవాసాలతో ఉంటుంది. అయితే నక్సలైట్ల ప్రభావం వల్ల గిరిజనులనే నిర్లక్ష్యం వల్ల దారుణమైన వెనుకబాటుతనం ఇక్కడ ఉంటుంది. మా గూడెంలో నాకు ఇరవై ఏళ్లు వచ్చే వరకూ కరెంటు లేదు. మా ఇంట్లో బల్బు వెలగడం చూళ్లేదు అంటుంది 24 ఏళ్ల భాగ్యశ్రీ లక్ష్మి. గడ్చిబోలి అడవుల్లో అత్యధిక సంఖ్యలో ఉండే మడియా తెగకు చెందిన ఈ చదువుకున్న అమ్మాయి తన సొంతగూడెం 'కొటి' పంచాయితీ కింద ఉన్న 9 గ్రామలకు సర్పంచ్. ఈ ప్రాంత గిరిజనుల జీవితాలకు ఒక ఆశాదీపం.

**సర్పంచ్ లేని ఊరు....** భాగ్యశ్రీ లక్ష్మి పుట్టి పెరిగిన 'కొటి' గూడేనికి 2003 నుంచి సర్పంచ్ లేదు. ఎందుకంటే నక్సల్ ప్రభావం వల్ల ఏ సమస్యో అని ఎవరూ నిలబడలేదు. దాంతో ఆ ప్రాంతమంతా అనేక సమస్యలు పేరుకుపోయాయి. బాల్య వివాహాలు, చదువు మానేయడం, నక్సల్ అనే అనుమానంతో అమాయక గిరిజన యువకులను ఏళ్ల తరబడి జైళ్లల్లో పడేయడం.. ఇదీ అక్కడ జరుగుతున్నది. డాక్టర్లు పొరపాటున కూడా రారు. అదేమంటే రోడ్లు లేవటారు. రోడ్లు వేయమని అధికారుల దగ్గరకు వెళితే వారు మరేవో సమస్యలు చెప్పారు. ఇవన్నీ చూసి చూసి విని విని నేనే సర్పంచ్‌గా మారి ఏదో ఒకటి చేద్దామని బయలుదేరాను అంటుంది భాగ్యశ్రీ లక్ష్మి.

**నేనొచ్చాను..** భాగ్యశ్రీ లక్ష్మి తల్లి అంగన్‌వాడి టీచర్. తండ్రి ప్రభుత్వ టీచర్, అందుకే భాగ్యశ్రీని చదివించారు. చంద్రాపూర్‌లో బిఎ, ఫిజికల్ ఎడ్యుకేషన్ చదివాను. మంచి బాలీబాల్ ప్లేయర్‌ని నేను. టీచింగ్ రంగంలోకి వెళదామనుకున్నాను. కాని నా చదువు నాకు మాత్రమే ఉపయోగపడితే ఎలా? నా వారికి ఏదైనా చేయాలని సర్పంచ్ అయ్యాను. ఏకగ్రీవంగా నన్ను ఎన్నుకున్నారు అంది భాగ్యశ్రీ. అయితే ఆమెకు పదవి రావడాన్ని ఊహించని కొంతమంది మగవారు భాగ్యశ్రీ పదవీ స్వీకారం రోజు ఆమెతో దురుసుగా వ్యవహరించారు. మైక్ తీసుకొని మాట్లాడబోతే మాట్లాడనివ్వలేదు. అసభ్యంగా ప్రవర్తించారు. నేను ఇంటికొచ్చి చాలా ఏడ్చాను. అయితే మా అమ్మ నువ్వు ఇక మీదట మామూలు భాగ్యశ్రీగా ఉండకు. ఒక నాయకురాలు ఎలా ఉంటుందో అలా ఉండు అని ధైర్యం చెప్పింది. ఆ క్షణమే నేను గట్టాగా నిలబడాలనుకున్నాను అంటుంది భాగ్యశ్రీ.

**బైక్ మీద తిరుగుతూ...**ప్రతి ఉదయం టీ తాగి బైక్ మీద తిరుగుతూ తన అజమాయిషీలో ఉన్న గ్రామాల సమస్యలు పరిష్కరిస్తోంది భాగ్యశ్రీ. ఆమె సర్పంచ్ అయ్యాక గూడేల్లోని తల్లిదండ్రులతో పోట్లాడి మొదటగా చేసిన పని బాల్య వివాహాలు మాన్పించడం.. బాలికలను హాస్టల్లకు పంపి చదివించడం..స్కూళ్లలో తిరిగి చేరేలా చేయడం, టాయిలెట్లు నిర్మించడం.. ని కింద తొమ్మిది గ్రామాల్లో ఆరింటికి కరెంటు తెప్పించనాఉ అని తెలిపిందామె. అధికారులు ఏది అడిగినా నక్సల్స్ సమస్యను సాకుగా చూపుతారు. ప్రజల సమస్యలను నిజంగా పరిష్కరిస్తే నక్సల్స్ అడ్డుపడరు అంది. ❑

## కలాకండ్



**కావలసినవి :** పాలు-రెండు లీటర్లు, నిమ్మరసం-రెండు టీస్పూన్లు, పంచదార-తగినంత, యాలకులపొడి-ఒక టీస్పూన్, సీతాఫలం గుజ్జు-అర కప్పు, నెయ్యి-పావు కప్పు, పిస్తా-అరకప్పు, బాదం-నాలుగైదు పలుకులు.

**తయారీ విధానం :** రెండు పాత్రల్లో లీటరు చొప్పున పాలు తీసుకుని మరిగించాలి. ఒక పాత్రలో పాలు సగానికి తగ్గే వరకు మరిగించుకుని పక్కన పెట్టుకోవాలి. ఒక పాత్రలో మరుగుతున్న పాలల్లో నిమ్మరసం వేయాలి. దాంతో పాలు విరిగిపోతాయి. ఇప్పుడు స్టవ్‌పై నుంచి దింపి కాటన్ క్లాత్ సహాయంతో వడబోసి పనీర్‌వేరు చేసుకోవాలి. ఈ పనీర్‌ను సగానికి మరిగించి పెట్టుకున్న పాలల్లో కలుపుకోవాలి. మళ్లీ స్టవ్‌పై పెట్టి మరిగించాలి. పంచదార వేసి మరో రెండు నిమిషాలు ఉడికించాలి. యాలకుల పొడి వేయాలి. సీతాఫలం గుజ్జు వేసి కలపాలి. ఒక ప్లేట్‌కు నెయ్యిరాసి మిశ్రమాన్ని సమంగా పోయాలి. పిస్తా, బాదం పలుకులతో గార్నిష్ చేసుకోవాలి. చల్లారిన తరువాత ముక్కలుగా కట్‌చేసి సర్వ్ చేసుకోవాలి. ❑

## నేటి అలంకరణ

# అన్నపూర్ణాదేవిగా దుర్గమ్మ



"ఉర్వీ సర్వజయేశ్వరీ జయకరీ మాతాకృపాసాగరీ
నారీనీల సమానకుంతల ధరీ నిత్యాన్నదానేశ్వరీ
సాక్షాన్ మోక్షకరీ సదాశుభకరీ కాశీపురాధీశ్వరీ
భిక్షాందేహి కృపావలంబనకరీ మాతాన్నపూర్ణేశ్వరీ"

దసరా ఉత్సవాలలో 3వ రోజున అమ్మవారిని శ్రీ అన్నపూర్ణాదేవిగా అలంకరిస్తారు. సకల ప్రాణకోటికి జీవనాధారం అన్నం అందుకే అన్నం పరబ్రహ్మ స్వరూపం అంటారు. ఈ రూపంలో అమ్మ రసపాత్రను ధరించి దర్శనమిస్తుంది. ఆదిబిక్షువైన ఈశ్వరుడికి కూడా భిక్షపెట్టిన దేవత అన్నపూర్ణాదేవి. ఆ తల్లిని ధ్యానిస్తే మేధాశక్తి, వృద్ధి చెందుతుంది. మధుర భాషణం, సమయస్ఫూర్తి, వాక్‌సిద్ధి, శుద్ధి, భక్తి శ్రద్ధలు, ఐశ్వర్య సంపదలతో పాటు జ్ఞాన సంపదలు కలుగుతాయి. సకల సంపదలు అనుగ్రహించి మానవుణ్ణి సంపూర్ణుడిగా ఈ దేవి అనుగ్రహిస్తుంది.

**అలంకారం:** అమ్మవారిని గంధపు వర్ణంతో కూడిన పట్టుచీరతో అలంకరిస్తారు.

**మంత్రం:**"హ్రీం శ్రీం క్లీం ఓం నమో భగవత్యన్నపూర్ణేశి మమాభిలషిత మహిదేవ్యన్నం స్వాహా" అనే మంత్రాన్ని 108 సార్లు జపించాలి.

**నైవేద్యం:** అమ్మవారికి దద్దోజనం, కట్టెపొంగలి నివేదించి తెల్లని పుష్పాలతో అన్నపూర్ణ అష్టోత్తరం, స్తోత్రాలు పారాయణ చేస్తు అమ్మవారిని పూజించాలి.

-భట్టిప్రోలు నటరాజకుమార్, ప్రభాతవార్త, విజయవాడ

## నానబియ్యం బతుకమ్మ



బతుకమ్మ సంబురాల్లో నాలుగవ రోజు తంగేడు, గునుగు, బంతి, చెమంతి తదితర పూలను మూడు ఎత్తుల్లో పేర్చి, గౌరమ్మను వాటిపై పెడతారు.

**ఈ రోజు నైవేద్యం :** నానబియ్యంలో బెల్లం, పాలు కలుపుతారు

## పూజ గది సిద్ధమా?

పండుగ వేళ్లల్లో పూజగది, సామగ్రి ముందే శుభ్రం చేసుకొని ఉంటే మరుసటి రోజు ప్రశాంతంగా పూజ చేసుకోవచ్చు. అందుక సాయపడే చిట్కాలివీ.



- ఫొటో, వెండి, రాగి, ఇత్తడి వస్తువులు, ప్రతిమలూ పూజా మందిరంలో సాధారణంగా కనిపిస్తుంటాయి. ఇత్తడి వస్తువులను నిమ్మచెక్కతో రుద్ది చూడండి మరీ మొండివైతే నిమ్మరసంలో బేకింగ్ సోడా క లిపి వాటికి పట్టించి పదినిమిషాలాగి కడిగి, పొడి వస్త్రంతో తుడిస్తే మెరుస్తాయి.
- నిమ్మచెక్క మీద ఉప్పు చల్లి రాగి వస్తువులను రుద్ది, కడిగితే తేలిగ్గా శుభ్రమవుతాయి. ఉప్పు, వెనిగర్ సమాన మోతాదుల్లో తీసుకొని బ్రష్‌తో రుద్దినా సరే. మొండి మరకలైతే ఒక పాత్రలో వస్తువులు మునిగేలా నీరు పోసి దానిలో మూడేసి టేబుల్ స్పూన్ల చొప్పున వెనిగర్, ఉప్పు వేసి మరిగిస్తే చాలు.
- వెండి వాటికి సాధారణ తెల్లటి టూత్‌పేస్ట్ పట్టించి కొద్దిసేపు వదిలేసి, ఆపై కడిగేయొచ్చు. గాజు పాత్రలో నీళ్ల, అల్యూమిని యం ఫాయిల్, బేకింగ్‌సోడా వేసి మరుగుతున్న నీటిలో ఈ వస్తువుల్ని వేసినా కొత్త వాటిలా మారతాయి.
- పూజా మందిరా లన్నింటికీ దాదాపుగా చెక్కతో చేసిన తలుపులే ఉంటాయి. వాటికున్న చిన్న రంధ్రాల్లో దుమ్ము చేరిందా? ఆలివ్ నూనెకు నిమ్మరసం కలిపి స్ప్రే బాటిల్‌లో పోయండి. దాన్ని స్ప్రే చేసి వస్త్రంతో తుడిస్తే శుభ్రపడటమే కాదు.. మెరుస్తుంది కూడా.
- ఫొటోఫ్రేమ్‌లకు మసి, జిడ్డు రెండు సమస్యలుంటాయి. వీటిని గ్లాస్ స్ప్రేని చల్లి వస్త్రంతోనో, వెట్‌వైప్‌తోనో తుడిస్తే సరిపోతుంది. మందిరం చెక్కదైతే కప్పు నీటిలోపావు కప్పు వెనిగర్, టేబుల్ స్పూను చొప్పున ఉప్పు, బేకింగ్ సోడా కలిపి తుడిస్తే మసి, నూనె మరకలుపోతాయి. మార్బుల్ వాటికి వేడినీటిలో డిటర్జెంట్ కలిపి తుడిస్తే సరి. ❑

# ఎక్కువగా నిలుచోవడం మంచిది కాదు..

అదే పనిగా కూర్చోవడం శరీరానికి మంచిది కాదని మనం చాలాసార్లు వింటూఉంటాం. ఎక్కువ సమయం నిలుచోవడం మంచిది కాదని కూడా అంటున్నారు నిపుణులు. ప్రపంచంలోని సగం మందికి పైగా తమ పనిదినాలలో ఎక్కువ సేపు నిలుచునే పనిచేస్తున్నారని ఒక అంచనా. ఒకప్పుడు మహిళలు ఏదైనా వండాలంటే కింద కూర్చుని పొయ్యి మీద చేసేవారు. ఇప్పుడు కూరగాయలు తరగడం, చపాతీలు చేయడం, కూరలు వండటం అన్నీ నిలుచునే చేస్తున్నారు. దీనికి గ్యాస్ పొయ్యి, సిలిండర్ కంటే తక్కువ ఎత్తులో ఉంచకూడదనే రక్షణ చర్యలు, మాడ్యులర్ కిచెన్‌ల ఏర్పాటు వంటివెన్నో తోడవుతు న్నాయి. వంటింట్లోనే మహిళలు కనీసం గంటన్నర సమయం కేటాయిస్తారు. ఉద్యోగినులు బస్సులు, రైళ్లలో నిలుచునే ప్రయాణించాలి. దినచర్యలో భాగంగా కనీసం అయిదారు గంటలు గంటలైనా నిలుచోవాల్సిన పరిస్థితి. ఇలా ఎక్కువ సేపు నిలుచుని పనిచేయడం వల్ల మహిళల్లో డిహైడ్రేషన్, వెరికోజ్‌వెయిన్స్, కాళ్లవాపులు, నడుమునొప్పి.. లాంటివి ఎదురవుతాయి. వెన్ను, పాదాలు, మడమల నొప్పులు బాధిస్తాయి. అరగంటకన్నా ఎక్కువ సేపు నిలబడితే శరీర భారమంతా కాళ్లపై పడుతుంది. ముఖ్యంగా లావుగా ఉన్నవారికి కాళ్లవాపులు త్వరగా వస్తాయి. నిలబడి పనిచేయాల్సి వచ్చినపుడు ప్రతి అరగంటకోసారి భంగిమ మార్చుకోవడం మంచిది. నిటారుగా నిల్చోవాలి. నిలబడి పనిచేసేటప్పుడు రెండు కాళ్లను భుజాలకు సమాంతరంగా ఉంచాలి.



మోకాళ్ల నొప్పులు రావు. రోజులో ఎక్కువ సేపు కదలకంఉడా కూర్చోవడమూ మంచిదికాదు. అదేపనిగా కూర్చుంటే పలు శారీరక, మానసిక అనారోగ్యాలు ఎదువుతాయంటున్నారు వైద్యులు. ఉద్యోగినులు కనీసం ఏడు గంటలు కూర్చున్న చోట కదలకుండా పనిచేస్తారు. గృహిణులు టివిలకు అతుక్కుపోతారు. దీనివల్ల బరువు పెరగడం ఒకటే సమస్య అనుకుం టారు కానీ దాంతో అనేక అనారోగ్య సమస్యలు ఉన్నాయి. గుండె సంబంధ వ్యాధులు, అండాశయ, గర్భాశయ క్యాన్సర్లు వచ్చే ప్రమాదమూ లేకపోలేదు. శరీరంలో చెడు కొలెస్ట్రాల్ నిల్వలు పెరిగి రక్తపోటు అధికం కావచ్చు. ఎక్కువ గంటలు అదేపనిగా కూర్చుంటే భారమంతా వెన్నుపై పడుతుంది. మధు మేహం బారిన పడవచ్చు. మానసిక సమస్యలు చుట్టుముడతాయి. ఆఫీసులో ఎక్కువ గంటలు పనిచేసేవారు వెన్ను నిటారుగా ఉంచి కూర్చోవాలి. పాదాలు నేలకు తగిలేలా చూసుకోవాలి. ప్రతి గంట కోసారైనా లేచి కాసువు నడవడం తప్పనిసరి. సోఫాల్లో కూర్చుని గంటలు గంటలు ఫోన్లు, టివిలు చూసే అలవాటు మాను కోవాలి. శరీరాన్ని చురుగ్గా ఉంచుకోవాలి. రోజూ కనీసం ఒక గంటైనా వ్యాయామం చేయాలి. ❑

# ఈ సమస్యలకు జామ

**అన్ని కాలాల్లోనూ చవకగా దొరికే పోషకాల పండు జామ. నెలసరి సమస్యలకు, గర్భిణులకు జామ చేసే మేలెంతో.. మరిన్ని ప్రయోజనాలు తెలుసుకుందామా !**

- ఈ పండు, ఆకుల్లో... విటమిన్ సి, లైకోపిన్, యాంటీ ఆక్సిడెంట్లు విరివిగా లభిస్తాయి. ఇవి క్యాన్సర్ కణాల వృద్ధిని అడ్డుకుంటాయి. వ్యాధి నిరోధక శక్తి తక్కువగా ఉండేవారు రోజూ ఓ పండు తింటే ఎంతో మేలు.
- జామకు ఇన్సులిన్ రెసిస్టెన్స్ గుణం ఉంది. రక్తంలో చక్కెర స్థాయుల్నీ సమన్వయం చేసే శక్తి ఎక్కువ. అందుకే వీలైతే వీటి ఆకుల్నీ తినండి.
- నెలసరి సమయంలో చాలా మంది మహిళలు డిస్మెనోరి యాతో బాధ పడుతుంటారు. వీరు జామ ఆకులు, పండ్లను తరచూ తింటుంటే.. సమస్య దూరమవుతుంది. వీటిలోని మెగ్నీషియం ఇతర పోషకాలను శరీరం సరిగా స్వీకరించేలా సాయ పడు తుంది. పీచు జీర్ణ ప్రక్రియను మెరుగు పరుస్తుంది. సోడియం, పోటాషియం నిల్వలు.. రక్తపోటుని అదుపులో ఉంచుతాయి.
- జామ ఉండే విటమిన్ 'ఎ' కంటి చూపుని మెరుగుపరుస్తుంది. క్యాటరాక్ట్ సమస్య రాకుండా అదుపు చేస్తుంది. ఇందులో గర్భిణులకు మేలుచేసే ఫోలిక్ యాసిడ్ కూడా ఎక్కువే. ❑

## చెలి చిట్కా

ఫ్రిజ్‌లో పెట్టిన పనీర్ గట్టి పడితే.. వేడినీటిలో ఐదు నిమిషాలు ఉంచి తీస్తే సరి. .



# చర్మానికి రక్షణ కవచం..



చర్మంపై మచ్చలు ఉంటే .. టీ ట్రీ ఆయిల్ ట్రై చేస్తే సరి అంటున్నారు నిపుణులు. ఎందుకో తెలుసుకుందాం..

**టీ ట్రీ ఆయిల్** అనే పదాన్ని మనం టీవి యాడ్స్‌లో ఎక్కువగా వింటూ ఉంటాం. ఈ పేరు కాస్త భిన్నగా ఉంటుంది. నిజానికి దీనికీ.. టీ (తేయాకు)కీ సంబంధం లేదు. ఈ ఆయిల్‌ని మెలాల్యుకా అని కూడా అంటారు. ఎందుకంటే.. ఈ తైలాన్ని ఆస్ట్రేలి యాలోని మెలాల్యుకా అల్టెర్నోఫోలియా మొక్క నుంచి తీస్తారు. ఈ తైలాన్ని షాంపూలు, స్కిన్ కేర్ ప్రొడక్ట్స్, షేవింగ్ లోషన్లు, వెట్ వైప్స్, సోప్స్, క్రీమ్స్, యాంటీఫంగల్ లోషన్లలో వాడతారు. అందుకే ఈ ఆయిల్‌కి ప్రపంచవ్యాప్తంగా విపరీతమైన డిమాండ్ ఉంది. టీ ట్రీ ఆయిల్ చలవ చేస్తుంది. ఇంట్లో వేడిని తగ్గిస్తుంది. గాయాల్ని మాన్పుతుంది. యాంటీ సెప్టిక్‌లా పనిచేస్తుంది. చర్మంపై మచ్చలు పోగొడుతుంది. ఔచంద్రుకు చెక్ పెడుతుంది. గోళ్లకు వచ్చే రకరకాల అనారోగ్యాలు పోగొడుతుంది. ఈ టీ ట్రీ ఆయిల్ అనేది అన్ని రకాల చర్మాలకూ పనిచేస్తుందని నిపుణులు తెలిపారు. కాకపోతే.. వాడే ముందు ఓ సారి కొద్దిగా చర్మంపై రాసుకొని టెస్ట్ చేసుకుంటే మంచిదే అంటు న్నారు. టీ ట్రీ ఆయిల్ మంచిది కదా అని మరీ ఎక్కువగా స్కిన్‌పై రాసుకుంటే.. లేనిపోని దురదలు తెస్తుంది. అందుకే దీన్ని వాడేటప్పుడు.. డాక్టర్లు సూచనల్ని పాటంచాలి. దీనికి ఉన్న అమోఘమైన గుణాల కారణంగా.. డాకటర్ల సలహాలు తీసుకొని మరీదీన్ని వాడేవాళ్లప్రపంచమంతా ఉన్నారు. ❑

# వ్యర్థాలతో అందానికి అనర్థం..

కొంత మహిళలకు మొటిమలు మొదలయ్యాయి. చర్మమంతా పొడారింది. ఆకలి తగ్గింది. ఇవన్నీ జీవక్రియల వేగం తగ్గిందని చెప్పే సంకేతాలు అంటున్నారు నిపుణులు. ఈ సమస్య హార్మోన్ల అసమతుల్యతకూ కారణమవుతుందని, అనర్థాలుగా మారే శరీరంలోని ఈ వ్యర్థాలను ఎప్పటికప్పుడు బయటకు పంపితేనే అందం, ఆరోగ్యమని చెబుతున్నారు.

తరచూ అతిగా తినడం, వేపుళ్లకు ప్రాముఖ్యత నివ్వడంతోపాటు నీటిని తక్కువగా తీసుకోవడంవల్ల శరీరంలో వ్యర్థాలు పేరుకుపోతాయి. ఎక్కువసార్లు కాఫీ, టీ తాగడం, పగటిపూట నిద్రపోవడం, అతి చల్లని, ఉడికించని ఆహారాన్ని తీసుకోవడం వంటివి ఈ సమస్యను దరిచేస్తాయి. ఆహారాన్ని బాగా నమిలి తినకపోతే జీర్ణవ్యవస్థ సామర్థ్యం తగ్గుతుంది. దీంతో వ్యర్థాలు బయట కు వెళ్లకుండా శరీరంలో పేరుకు పోతాయి. ఇవి చర్మాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తాయి. అధికబరువుకు కారణమవుతాయి. ఇలా జరగకుండా ఉండాలంటే ముందుగా ప్రాసెస్ట్ ఫుడ్, నూనెపదార్థాలకు దూరంగా ఉండాలి. రోజుకి ఏడెనిమిది గ్లాసుల గోరువెచ్చని నీటిని తాగడం అలవరుచుకోవాలి. ఇది జీర్ణవ్యవస్థను మెరుగుపరచడమే కాకుండా, చర్మాన్ని తేమగా మారుస్తుంది.



**వంటలో...** మసాలా దినుసులను నువ్వులనూనెలో దోరగా వేయించిన తర్వాతే వంటల్లో వినియోగించాలి. కూరగాయలు, పప్పుదినుసులు లేదా ఆకుకూరలు బాగా ఉడికిన తర్వాతే మిగతా వంట దినుసులు వేయడం మంచిది. పసుపు, ధనియాలపొడి, అల్లం వంటివి వంటల్లో విరివిగా వాడటంవల్ల జీవక్రియల వేగం పెరుగుతుంది. ఉదయం, సాయంత్రం తాజా పండ్లకు ప్రాధాన్యతనివ్వాలి. అలాగే అతిచల్లని నీరు జీర్ణాశయంలో ఆమ్లాల ఉత్పత్తిని బలహీనం చేసి జీర్ణశక్తిని తగ్గిస్తుంది. అలాకాకుండా గోరువెచ్చని నీటికి, అప్పటికప్పుడు వండిన వేడి పదార్థాలకు ప్రాధాన్యతనిస్తే శరీరంలో వ్యర్థాలు పేరుకోకుండా ఉంటాయి. ప్రతిరోజు అరగంటసేపు చేసే నడక, వ్యాయామంతో శరీరంలోని వ్యర్థాలు చెమట రూపంలో పోతాయి. కంటినిండా నిద్ర జీవక్రియలను సక్రమంగా జరిగేలా చేస్తుంది. ఆహారవిధానాలతోపాటు జీవనశైలిలో ఈ తరహా మార్పులు చేసుకుంటే నిండైన ఆరోగ్యం సొంతమవుతుంది. ❑

# ఓట్స్ రోజూ తింటే..

**బరువు తగ్గాలనుకునేవారికి సూచించే వాటిలో ఓట్స్ ఒకటి. వీటిని రోజూతినడం వల్ల బరువు అదుపులో ఉండటమే కాదు. ఇంకా ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలున్నాయని తెలుసా?**

- వీటిలో ఫైబర్, కార్బోహైడ్రేట్స్ ఎక్కువ.ఇవి త్వరగా అరగవు. దీంతో ఎక్కువ సమయం ఆకలని పించదు. దీంతో త్వరగా బరువు తగ్గుతారు. ఫైబర్ చెడు కొలెస్ట్రాల్‌ని తగ్గించడమే కాదు. రక్తంలో చక్కెర స్థాయులను నిలకడగా ఉంచుతుంది. రక్త పోటునూ దరిచేరనివ్వదు.
- పిల్లలు పుట్టాక సహజంగానే మన ఎముకల్లో క్యాల్షియం తగ్గపోతుంది. దీనిలోని మినరల్స్ ఎముకల ఆరోగ్యానికి సాయపడతాయి. మెనోపాజ్ తర్వాత చాలామంది మహిళ్లో ఎదురయ్యే ఆస్టియోపోరోసిస్‌నూ అడ్డుకుంటుంది.
- అందరూ తిన్నాక తినడం, ఆలస్యంగా పడుకోవడ మనకలవాటే! దీనికితోడు మరుసటిరోజు చేయాల్సిన పనులతో బుర్రంతా నింపేసుకుంటాం. దీంతో గాఢనిద్ర త్వరగా దరిచేరదు. ఉదయానికి నీరసం. అందుకే ఉదయాన్నే ఓట్స్ తీసుకోండి. సత్తువనిస్తుంది. సాయంకాలం స్నాక్స్‌గా తీసుకుంటే. దీనిలోని అమైనోయాసిడ్‌లు, ఇతర న్యూట్రియంట్లు మెలటోనిన్‌ను విడుదలయ్యేఆలా చేస్తాయి. ఇది గాఢనిద్రను అందిస్తుంది. దీనిఒని మినరల్స్ విటమిన్ బి6 ఒత్తిడిని దూరంచేసి, సెరటోనిన్‌ను ప్రేరేపిస్తాయి. దీంతో మనసుకి తేలిక పడ్డ భావన కలుగుతుంది.
- నెలసరి సమయంలో ఉండే కడుపుబ్బరం మలబద్ధకం లాంటి సమస్యలనూ తగ్గిస్తుంది. మెనోపాజ్‌లో నీరసం, భావోద్వేగాల్లో మార్పులు మొదలైన ఎన్నో సమస్యలకూ చెక్ పెడుతుందట. దీన్ని బిస్కెట్, మీల్, వేఫర్.. ఇలా ఏ రూపంలోనైనా తీసుకోవచ్చు. తోడుగా పండ్లు, మల్టీగ్రెయిన్స్, తేనె, పాలు వంటివి జోడించు కుంటే ఆదనపు ప్రయోజనాల్నీ పొందొచ్చు.



శ్రీకాకుళం వార్త 25 Glorious years



# అమ్మవారి ఆభరణాలు... అందరూ కలిసి సమర్పించినవే

## అమ్మవారి కిరీటం ఊరేగింపులో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు

## -నియోజకవర్గంలో పలు పురాతన దేవాలయాల అభివృద్ధికి సభాపతి చర్యలు



**ఆముదాలవలస, అక్టోబర్ 16 ప్రభాతవార్త**

ఆమదాలవలస పట్టణ, పరిసర గ్రామాల ప్రజానీకం యొక్క ఇలవేల్పు దైవం పాలపోలమ్మ ఆలయ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కలిసి రావాలని ఏపీ శాసనసభాపతి సతీమణి మరియు తమ్మినేని శ్రీరామ్మూర్తి-ఇందుమతి చారిటబుల్ ట్రస్ట్ ప్రధాన నిర్వాహకురాలు తమ్మినేని వాణి సీతారాం పిలుపునిచ్చారు. అమ్మవారి ఆలయ అభివృద్ధికి నూతన కమిటీ సభ్యులు చిత్తశుద్ధితో కృషిచేయాలని ఆమె కోరారు. ఆదివారం అమ్మవారి కిరీటం ఊరేగింపులో భాగంగా భాగస్వాములు అయిన ప్రతి ఒక్కరికి ఆమె పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. సోమవారం ఆలయ ప్రాంగణంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆధ్యాత్మిక ప్రగతి ద్వారా అన్ని వర్గాలు ప్రజానీకం సుఖ సంతోషాలతో ఉంటాయన్నారు. పాలపోలమ్మ అమ్మవారికి, తాను ఒక్కరే పసిడి కిరీటం సమర్పించినట్లు మీడియాలో వచ్చిన వార్తల్లో వాస్తవం లేదన్నారు. పలువురు దాతలు అమ్మవారి కోసం మునుపటి కమిటీ, నూతన కమిటీలకు చిరు కానుకలు సమర్పించడం జరిగిందన్నారు. వాటితో పాటు తమ కుటుంబానికి తోచిన విధంగా సమర్పించిన పసిడితో మాత్రమే అమ్మవారికి నూతన ఆభరణాలు తయారీకి, ఆలయ నూతన కమిటీ సంకల్పించిందన్నారు. ముందుగా అమ్మవారికి కిరీటం తయారు చేయించడం జరిగిందన్నారు. ఈ విధంగా తయారు చేయించిన కిరీటాన్ని పట్టణంలో నిర్వహించిన ఊరేగింపు కార్యక్రమంలో తమను ప్రధాన భాగస్వాములు చేసేలా నూతన కమిటీ ముందుకొచ్చిందన్నారు. అంత మంత్రంగా కేవలం తాను మాత్రమే అమ్మవారికి పసిడి కిరీటం సమర్పించినట్లు వచ్చిన వార్త వాస్తవం కాదన్నారు. అందరూ తలో చేయి వేసి అమ్మవారి ఆలయాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసేందుకు కలిసి అడుగులు వేద్దామని పిలుపునిచ్చారు. 7.6 గ్రాములతో అమ్మవారి కిరీటాన్ని తయారు చేయించడం జరిగిందన్నారు. మరో 30 గ్రాములు దాతలు సమర్పించిన పసిడి ఆలయ నూతన కమిటీ వద్ద ఉందన్నారు. వీటితో అమ్మవారికి చెవి దిద్దులు చేయించేందుకు తీర్మానించడం జరిగిందన్నారు. అమ్మవారికి హారం తయారు చేసే క్రమంలో దాతలు ముందుకు రావాలని ఆమె కోరారు.

# ఇళ్ల నిర్మాణాలకు అనుమతులు ఇవ్వాలంటూ కలెక్టర్‌కు వినతి

**కొత్తూరు, అక్టోబర్ 16 ప్రభాతవార్త**



ఇళ్ల నిర్మాణాలకు అనుమతులు ఇవ్వాలంటూ కొత్తూరు మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితులు అంపిలి ప్రశాంత్‌కుమార్ జిల్లా కేంద్రమైన శ్రీకాకుళంలో సోమవారం జరిగిన స్పందనలో జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాట్కర్‌ను కోరారు. నవరత్నాలు అమలులో భాగంగా కొత్తూరు మండలం గూనభద్ర గ్రామంలో పేదలందరికీ ఇళ్లు మంజూరై పట్టాలు ఇచ్చిన విషయాన్ని ప్రత్యేక ఆహ్వానితులు అంపిలి ప్రశాంత్‌కుమార్ కలెక్టర్‌కు వివరించారు. ఇళ్లు మంజూరైనప్పటికీ వాటి సైజు సరిపోవడం లేదని హౌసింగ్ (గృహనిర్మాణశాఖ) అధికారులు ఇళ్లు మంజూరు చేయడం లేదని తెలియజేశారు. ఇంటి స్థలం సైజు తక్కువ వలన ఇళ్లు మంజూరు చేయకపోవడంతో లబ్ధిదారులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇళ్లు మంజూరు చేసినట్లయితే లబ్ధిదారులు ఆ స్థలంలో గృహనిర్మాణానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఇదే విషయమై పరిశీలన చేసి వెంటనే ఇల్లు మంజూరు చేయడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ స్పందనలో అర్జీని సమర్పించినట్లు మండల ప్రత్యేక ఆహ్వానితులు అంపిలి స్థానిక విలేకర్లకు ఒక ప్రకటనలో తెలియజేశారు.

# వీరఘట్టం ఏపిటిఎఫ్ కార్యవర్గం ఇదే

**వీరఘట్టం, అక్టోబర్ 16 ప్రభాతవార్త**

వీరఘట్టం మండల ఏపిటిఎఫ్ నూతన కార్యవర్గాన్ని సోమవారం ఎన్నుకున్నారు. ఇందులో గౌరవ అధ్యక్షులుగా దాసరి శ్రీనివాసరావు, వీరఘట్టం మండలం శాఖ అధ్యక్షులుగా ఎం.మురళి, ఉపాధ్యక్షులుగా బి.ఎం.గౌరీశ్వరరావు, బడే హరినారాయణ, వి.ముద్దులమ్మ, ప్రధాన కార్యదర్శిగా ఆర్.ధనుంజయనాయుడు, కార్యదర్శులుగా కిల్లారి గణేష్, లక్కోజి నాగరాజు, కలమట రమణనాయుడులను ఎన్నుకున్నారు. అలాగే జిల్లా కౌన్సిలర్లుగా బోశెట్టి రామారావు, బూరి వెంకటప్పలనాయుడు, కె.డి.కె.మోహన్‌లను ఎన్నుకున్నారు. నర్సిపురం స్కూల్ కాంప్లెక్స్ ప్రతినిధులుగా గంటా ప్రసాదరావు, కమరస శ్రీనివాసరావు, కంబరవలసకు బి.జితేందర్, ఎస్.చంద్రశేఖరం, వీరఘట్టంకు జి.మోహనరావు, మరడాన రవికుమార్, కత్తుల కవిటికు వి.శ్రీనివాసరావు, కె.ఉమామహేశ్వరరావు, బిటివాడకు ఎం.మాధవ్, ఎస్.హిమా, నీలానగరంకు తోలాపు వెంకటరమణ, కె.రాములను ఎన్నుకున్నారు.

# జగనన్న భూహక్కు కార్యక్రమంపై ర్యాలీ

**సంతబొమ్మాళి, అక్టోబర్ 16 ప్రభాతవార్త**



జగనన్న భూహక్కు భూరక్ష పథకంలో భాగంగా సంతబొమ్మాళి మండలంలోని గోవిందపురం, చిన్నతుంగాం గ్రామపంచాయతీలలో సోమవారం ర్యాలీ తీశారు. స్పంచ్ రెయ్యి రామిరెడ్డి, శిమ్మ గోవిందరావు ఆధ్వర్యంలో స్వామిత్వలో భాగంగా జగనన్న భూహక్కు మరియు భూరక్ష పథకంలో గ్రామకంఠం పరిధిలో ఉన్న గృహాలకు రికార్డ్స్ ఆఫ్ రైట్స్ (ఆర్.ఓ.ఆర్) క్రింద పూర్తి హక్కులు కల్పిస్తూ హక్కుపత్రాలు జారీ చేయుటకు గాను ప్రజలకు గ్రామాల్లో అవగాహన కల్పించడమైనది. ఈ కార్యక్రమంలో వైసీపీ ప్రతినిధి రెయ్యి ప్రసాదరావు, కార్యదర్శులు, సచివాలయం సిబ్బంది, గ్రామ వలంటీర్లు, మహిళా సంఘాల సభ్యులు, అంగన్వాడీ కార్యకర్తలు, వెలుగు సిఎఫ్‌లు తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న ఆరోగ్య సురక్ష పేద ప్రజలకు వరం : ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్

**సంతబొమ్మాళి, అక్టోబర్ 16 ప్రభాతవార్త**



గ్రామీణ ప్రాంతాల్లోని పేద ప్రజల ఆరోగ్య పరిరక్షణకు జగనన్న పెట్టిన సురక్ష కార్యక్రమం ఒక వరం వంటిదని ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ అన్నారు. ఆయన వడ్డితాండ్ర సచివాలయ పరిధి వడ్డితాండ్ర గ్రామంలో సోమవారం ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా రూపొందించిన జగనన్న ఆరోగ్య సురక్ష ప్రతి పేదవానికి ఆరోగ్య రక్షగా ఉపయోగపడుతుందని వివరించారు. గ్రామంలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలని ఆయన సుచించారు. ఆరోగ్య సమస్యలు వారు స్పెషలిస్ట్ డాక్టర్ల చేత పరీక్షలు చేయించుకుని వారి సూచనల ప్రకారం మందులు వాడుతూ ఆరోగ్యంగా ఉండాలని ఆయన తెలిపారు. రాష్ట్రంలో ప్రతివానికి మెరుగైన వైద్యం అందించే లక్ష్యంతో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని రూపొందించి ఇంటికి వైద్యులు వెళ్లి వారి ఆరోగ్య సమస్యలు తెలుసుకుని తగిన సూచనలు ఇస్తూ వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుని మెరుగైన చికిత్సలు, వైద్యం అందిస్తున్నారని ఆయన వివరించారు. అలాగే ఈ కార్యక్రమంలో టెక్కలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ దువ్వాడ వాణి పాల్గొని మాట్లాడుతూ ప్రజా ఆరోగ్యానికి జగన్మోహన్‌రెడ్డి పెద్దపీట వేస్తే గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి కుటుంబం దగ్గరకు వైద్యులను, ఆరోగ్య కార్యకర్తలను పంపించడం గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమంలో దండుగోపాలపురం సిహెచ్ వైద్యాధికారులు డాక్టర్ అజయ్‌కుమార్‌రెడ్డి, డాక్టర్ సుధీర్, మండలస్థాయి అధికారులు, జెడ్పీటీసీ పాల వసంతరెడ్డి, సర్పంచ్‌లు కోత ఇందిరా, అశోక్‌చక్రవర్తి, ఎంపీటీసీ శ్రీకన్య, సతీష్, ఉన్నతాధికారులు గ్రామ సచివాలయం సిబ్బంది, వైద్య సిబ్బంది, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.


# కిస్నా డైమాండ్ అండ్ గోల్డ్ జ్యువెలరీను తీసుకొచ్చిన స్వర్ణ ప్యాలెస్

**నరసన్నపేట, అక్టోబర్ 16 ప్రభాతవార్త**

హరికృష్ణ గ్రూప్‌చే తయారు చేయబడిన కిస్నా డైమాండ్ అండ్ గోల్డ్ జ్యువెలరీ తమ ఆభరణాల షోరూంలో అందుబాటులోకి తీసుకు వచ్చినట్లు స్వర్ణప్యాలెస్ అధినేత నానాజీ చెప్పారు. వీరి ఆఫరింగ్‌లలో విస్తృతమైన శ్రేణి ఉంగరాలు, చెవిపోగులు, పెండెంట్‌లు, మంగళసూత్రం, నెక్లెస్‌లు, బ్యాంగిల్స్, బ్రాస్‌లెట్స్ మరియు నాథ్ (నోస్ పిన్స్) ఉన్నాయన్నారు. అన్ని 14 క్యారెట్, 18 క్యారెట్ డైమాండ్, బంగారంతో నూరు శాతం సర్టిఫికేషన్, బీ ఐ ఎస్ హాల్‌మార్క్‌లతో రూపొందించబడ్డాయన్నారు. నాణ్యత, స్వచ్ఛత పట్ల కిస్నా యొక్క అచంచలమైన నిబద్ధత వారి పారదర్శక వినయోగదారులకు ఉపయోగమన్నారు.

# బాల్య వివాహాలపై కొవ్వొత్తుల ర్యాలీ

**పాతపట్నం, అక్టోబర్ 16 ప్రభాతవార్త**



బాల్య వివాహాలను నిర్మూలిద్దాం అంటూ పాతపట్నం ఐసిడిఎస్ సెక్టార్‌కు చెందిన అంగన్వాడీ టీచర్స్ సోమవారం రాత్రి కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. పాతపట్నం సిడిపిఓ విమలాకుమారి ఆధ్వర్యంలో పాతపట్నం ప్రధాన రహదారి గుండా బాలిక ఆరోగ్యాన్ని కాపాడుదాం బాల్య వివాహాలను నివారిద్దాం అంటూ ర్యాలీ సాగింది. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు జి.అనురాధ, కె.ప్రియంవదతో పాటు అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతు పక్షాన సాగునీరుకై పోరాటం

## స్పందనలో కలెక్టర్‌కు అభ్యర్థన -భారీగా హాజరైన శివారు భూముల రైతులు -రైతుపై నిర్లక్ష్యంగా ప్రభుత్వం -పూడికతో పేరుకుపోయిన కాలువలు -స్పందనలో గౌతు శిరీష



**శ్రీకాకుళం, అక్టోబర్ 16 ప్రభాతవార్త**

పలాస నియోజకవర్గంలో అధిక శాతం వ్యవసాయ ఆధారిత కుటుంబాలు ఎక్కువ పంట చేతికి వస్తే కానీ కుటుంబ పోషణ ముందుకు సాగదు. నియోజకవర్గంలో సుమారు 13 వేల ఎకరాలు వంశధార సాగునీటిపై ఆధారపడి ఉన్నాయి. కానీ ప్రభుత్వ నిర్లక్ష్యంతో గత నాలుగేళ్లుగా సాగునీరు అందక వ్యవసాయ రైతాంగం తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులకు గురై ఉన్నారు. వజ్రపుకొత్తూరు మండలంలోని 60 ఆర్ఎల్ కాలువ 20 కి.మీ. విస్తరించి ఉన్నది. అయినా కాలువ సరైన నిర్వహణ లేక ఇప్పటికీ కాలువలో ఒక చుక్క నీరు కానరాదు. శివారు ప్రాంతాల్లో ఉన్న వ్యవసాయానికి కాక నియోజకవర్గం ప్రారంభంలో పలాస మండలం, టెక్కలి పట్నం పంచాయతీ, మోదుగులపుట్టి గ్రామం వద్ద గల ఎడమ ప్రధాన కాలువలో సైతం సాగునీరు జాడ కానరాదు. ఈ తరహన చూస్తే వంశధార అధికారుల నిర్లక్ష్యం, రైతులపై ప్రభుత్వానికి ఉన్న శ్రద్ధ తేటతెల్లమైంది. ఇప్పటికే వర్షాలపై ఆధారపడి వ్యవసాయానికి దిగిన రైతులు ఇప్పటికీ వంశధార జాడ కనిపించకపోవడంతో రైతాంగం చుట్టుప్రక్కల వాగులు, చెరువుల్లో నీటిపై ఆధారపడుతున్నారు. ప్రస్తుతం వాటిలో నీటి ఎద్దడితో పంటలు ఎండిపోయిన పరిస్థితి నెలకొంది. ఈ విషయమై నియోజకవర్గ రైతాంగాం టీడీపీ పలాస ఇన్‌చార్జ్, రాష్ట్ర టీడీపీ ప్రధాన కార్యదర్శి గౌతు శిరీష దృష్టికి తీసుకు వెళ్లగా కలెక్టర్ స్పందన కార్యక్రమంలో రైతాంగాన్ని వెంటబెట్టుకుని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో టీడీపీ ప్రభుత్వంలో 2014 నుంచి 2018 వరకు నియోజకవర్గంలో శివారు భూములకు నీరు అందివ్వడం జరిగిందని ఈ ప్రభుత్వం వచ్చాక రైతులపై నిర్లక్ష్యం వహిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పుడు పొట్టదశలో ఉన్న పంటకు సాగునీరు చాలా అవసరం. ఈ విషయమై జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. అన్ని నియోజకవర్గ ప్రాంతాలకు సాగునీరు వచ్చి పలాస నియోజవర్త ప్రాంతానికి రాకపోవడం ఇక్కడ అధికార ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యంగానే భావిస్తున్నాం. ఈ దశలో నీరు పంటలకు అందకపోతే రైతు పెట్టుబడులు రాక ఆర్థిక ఇబ్బందులకు గురవుతారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతాంగంలో పార్టీ వుండవు అంతా రైతు వర్గమేనని స్పష్టం చేశారు. కలెక్టర్ సానుకూలంగా స్పందించి రైతులకు న్యాయం చేస్తామని, అవసరమైతే నష్టపరిహారం చెల్లిస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సూరాడ మోహనరావు, మాజీ మండల పరిషత్ అధ్యక్షులు వసంతస్వామి, పుచ్చ ఈశ్వరరావు, కర్ని రమణ, శివప్రసాద్, అవుగాన షన్ముఖరావు, చింత యోగి, బడ్డ నాగరాజు, సప్ప నవీన్, బాలక గిరి, అరసవల్లి ఉమామహేశ్వరరావు రైతులు పాల్గొన్నారు.

# విశాఖలో సిఎం జగనన్నను మర్యాదపూర్వకంగా కలిసిన రెడ్డి శాంతి

**కొత్తూరు, అక్టోబర్ 16 ప్రభాతవార్త**



పలు అభివృద్ధి పనులు, శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాల కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సోమవారం విశాఖపట్నం చేరుకున్న సందర్భంగా పాతపట్నం శాసనసభ్యురాలు రెడ్డి శాంతి సిఎం జగనన్నను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి నియోజకవర్గ పరిస్థితులను వివరించినట్లు తెలిసింది. సిఎం జగన్మోహన్‌రెడ్డిని కలిసిన వారిలో ఎమ్మెల్యే రెడ్డి శాంతితో సహా ఆమె సోదరుడు ఎమ్మెల్సీ మరియు శాసన మండలి విప్ పాలవలస విక్రాంత్ ఉన్నారు.

# బాల్య వివాహాలపై అవగాహన

**సోంపేట, అక్టోబర్ 16 ప్రభాతవార్త**



ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన బాల్యవివాహాల రహిత ఆంధ్రప్రదేశ్‌గా సోమవారం సోంపేట పట్టణంలో చేపట్టిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎంపీపీ నిమ్మన దాసు, ఎంపీడీఓ బెందాళం వెంకటరమణలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దాసు మాట్లాడుతూ ముందుగా స్వయం సహాయక సంఘాల మహిళలచే ప్రతిజ్ఞ చేయించి బాల్య వివాహం వలన దుష్పరిణామాలు కలగకుండా అమ్మాయికి 18, అబ్బాయికి 21 సంవత్సరాలు నిండకుండా వివాహం చేయకుండా ఉండాలని, అమ్మాయిని మరియు అబ్బాయిలను చదువు మాన్పించకుండా ఉండే విధంగా, బాల్య వివాహ రహిత ఆంధ్రప్రదేశ్‌గా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దాసు, ఎపిఎం రమణమ్మ, వెలుగు సిబ్బంది, ఆశ వర్కర్లు, స్వయం సహాయక సంఘాల మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పేద ప్రజల అభ్యున్నతే సిఎం ధ్యేయం

## ఇంటింటికి మంచినీటి పథకం ప్రారంభోత్సవం పాల్గొన్న ఏపీ స్పీకర్ తమ్మినేని సీతారాం

**ఆమదాలవలస, అక్టోబర్ 16 ప్రభాతవార్త**



పేద ప్రజల అభ్యున్నతే ధ్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పలు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజలకు అందిస్తున్నారని ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. ఆమదాలవలస మండలం పరిధిలోని తురకపేట గ్రామంలో సుమారు 37.30లక్షల నిధులతో జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికి మంచినీటి కొళాయి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అదే విధంగా కట్టాచార్యులపేట పంచాయతీ పరిధిలోని హనుమంతపురం గ్రామంలో సుమారు 43.37లక్షల నిధులతో జలజీవన్‌మిషన్ ద్వారా ఇంటింటికి మంచినీటి కొళాయి కార్యక్రమానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో డీఈ సూర్యనారాయణ, ఏఈ చంద్రమౌళి, స్థానిక సర్పంచ్ ఎన్ని రామచంద్రయ్య, మామిడి ఢిల్లీ, స్థానిక నాయకులు సత్యన్నారాయణ, వైఎస్సార్ పార్టీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న ఆరోగ్య సురక్షతో ప్రజలకు మేలు

**ఆమదాలవలస, అక్టోబర్ 16 ప్రభాతవార్త**



గ్రామాల్లో నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష వలన పేద ప్రజలకు మేలు జరుగుతుందని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవినాగ్ అన్నారు. మండలంలో చింతలపేట గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. గ్రామాల్లో నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్షతో ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయం అందుతుందని అన్నారు. ప్రజలందరూ ఆరోగ్యకరంగా ఉండాలనే భావనతో సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఈ కార్యక్రమాని ్న రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేస్తున్నారని తెలిపారు. గ్రామాల్లో నిర్వహిస్తున్న వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఎస్.వాసుదేవరావు, ఈఓపిఆర్‌డి గోవిందరావు, పంచాయతీ కార్యదర్శి బి.విజయరాజు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# విశ్వబ్రాహ్మణ రాష్ట్ర యూత్ కోకన్వీనర్‌గా హరికృష్ణ

**వీరఘట్టం, అక్టోబర్ 16 ప్రభాతవార్త**



విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర యూత్ కో కన్వీనర్‌గా మండల కేంద్రం వీరఘట్టంకు చెందిన మల్లవరపు హరికృష్ణను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు పాములూరు హనుమంతరావు సమాచారాన్ని అందించినట్లు హరికృష్ణ సోమవారం విలేకర్లకు తెలిపారు. హరికృష్ణ ఇంతవరకు పార్వతీపురం మన్యంజిల్లా యూత్ అధ్యక్షులుగా కొనసాగారు. అయితే ఈయన సంఘానికి చేసిన సేవలకు గాను మెచ్చి రాష్ట్ర యూత్ కార్యదర్శిగా నియామకం చేశారు. ఈ సందర్భంగా హరికృష్ణ సోమవారం విలేకర్లతో మాట్లాడుతూ తమ సంఘాన్ని పెద్దల సహాయ సహకారాలతో మరింత పటిష్టం చేస్తానని అందరినీ కలుపుకుని వెళ్లి సంఘం అభివృద్ధికి పాటు పడతానని అన్నారు. ముఖ్యంగా విశ్వబ్రాహ్మణులకు ప్రభుత్వం అధికారికంగా పండుగను నిర్వహించుకునే విధంగా ప్రకటన చేయడం ఎంతో అభినందనీయమని అన్నారు. అలాగే తమ సంఘం పలు డిమాండ్లతో ప్రభుత్వానికి ఇప్పటికే విన్నవించడం జరిగిందని ఆయన గుర్తు చేస్తూ ఇవన్నీ కూడా ప్రస్తుత ప్రభుత్వం అమలు చేస్తుందని తామంతా ఎంతో విశ్వాసంతో ఉన్నామని ఆయన అన్నారు. తనకు ఈ పదవిని కట్టబెట్టిన హనుమంతరావుకు మిగిలిన పెద్దలకు, రాష్ట్ర, జిల్లా, మండల నాయకులకు ఈ సందర్భంగా హరికృష్ణ కృతజ్ఞతలు తెలిపారు.

# వలంటీర్లుకు నియామకపత్రాలు



**ఇచ్ఛాపురం, అక్టోబర్ 16 ప్రభాతవార్త**

మండలంలోని కొత్తగా నియమితులైన గ్రామ వలంటీర్లుకు నియామకపత్రాలను జెడ్పీటీసీ ఉప్పాడ నారాయణమ్మ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఎం.ఈశ్వరరావు, రెడ్డిక కార్పోరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరెడ్డి, ఆశి పురుషోత్తంరెడ్డి, పి.రాజశేఖర్‌రెడ్డి, నీలాపు సారధి, దక్కత నూకయ్య, ఉప్పాడ రాజారెడ్డి, తిప్పన నాగరాజు, ఆర్.చిట్టిబాబు, బాకి లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాల నిషేదంపై అవగాహన

**పాతపట్నం, అక్టోబర్ 16 ప్రభాతవార్త**



బాల్య వివాహాలకు వ్యతిరేకంగా అన్ని ప్రభుత్వ శాఖలు, స్వచ్ఛంద సంస్థలు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. సోమవారం పాతపట్నం మండలం కొరసవాడలో బాల్య వివాహాల నిషేదం మరియు పర్యవేక్షణ కమిటీ సచివాలయంలో నిర్వహించడం జరిగింది. ఈ కమిటీలో 11 మంది ఉన్నారు. గ్రామ సర్పంచ్ చైర్మన్‌గా, మహిళ పోలీస్ కన్వీనర్‌గా, సెక్రటరీ, విఆర్వో, పాఠశాల హెచ్‌ఎం, గ్రామైఖ్య సంఘం అధ్యక్షులు, వార్డు మహిళా సభ్యులు, ఆరోగ్య కార్యకర్త, స్వచ్ఛంద సంస్థ నుంచి ఒకరు, యూత్ సభ్యులు మరియు అంగన్వాడీ కార్యకర్త ఒకరు 9 మంది కలిపి 11 మందితో కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కమిటీ బాల్య వివాహాలు నిషేదిత మరియు పర్యవేక్షణ కమిటీ బ్రెడ్స్ మరియు కైలాష్ సత్యర్థి చిల్డ్రన్ ఫౌండేషన్ వారి తరపున జి.జగన్నాథం ఈ కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా 2030 నాటికి సంపూర్ణ నిషేదం జరగాలని ధృడమైన సంకల్పంతో అవగాహన మరియు కమిటీలు ఏర్పాటు చేస్తున్నాము.

# రెండు కేజీల బంగారం ఏ అమ్మోరు మెడలో వేశారు?

## - టీడీపీ జిల్లా అధ్యక్షులు రవికుమార్ సూటి ప్రశ్న

**ఆముదాలవలస, అక్టోబర్ 16 ప్రభాతవార్త**



గ్రామదేవత పాలపోలమ్మ పేరు చెప్పి వసూలు చేసిన కానుకలను కనీసం రశీదు కూడా ఇవ్వకుండా వచ్చిన రెండు కేజీల బంగారాన్ని ఏ అమ్మవారి మెడలో వేశారు ప్రజల ముందు బహిర్గతం చేయాలని జిల్లా టీడీపీ అధ్యక్షులు కూన రవికుమార్ అధికార పార్టీ నాయకులను ప్రశ్నించారు. ఆదివారం అమ్మవారికి కేజీ బంగారం కిరీటం తమ్మినేని సీతారాం కుటుంబ సభ్యులు అందించినట్లు వచ్చిన వార్తలను ఖండించారు. సోమవారం టీడీపీ కార్యాలయంలో రవికుమార్ విలేకర్లతో మాట్లాడుతూ సిల్లా రంగ సత్యనారాయణ, కూన అప్పలనాయుడు, కుసుమంచి శ్యాంప్రసాద్ తదితర సభ్యులతో కూడిన ఆలయ అభివృద్ధి కమిటీ పాలపోలమ్మ గుడి అభివృద్ధికి అన్ని విధాలా సహకరించినా ఆకస్మికంగా వారిని తొలగించడం అధికారపార్టీకి ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. అమ్మవారి కానుకలను ఆలయంలోనే హుండీ ఏర్పాటు చేసి కాపలాదారులుగా ఉండి 530 గ్రాముల బంగారం, 7,90,000 నగదు అమ్మవారి ఆలయ అభివృద్ధికి కాపలా కాసిన వారిని ఎందుకు తొలగించారో ప్రజలకు తెలపాలన్నారు. ఇటీవల అమ్మవారి పేరు చెప్పి కాంట్రాక్టర్లను, అధికారులను, నాయకులకు ఫోనులు చేసి మరి వసూళ్లు చేసిన వాటికి లెక్కలు చెప్పకుండా వారింట్లో బంగారాన్ని ఇచ్చినట్టు తమ్మినేని దంపతులు చెప్పుకోవడం సిగ్గు చేటన్నారు. మీ భూదందా, ఇసుక దందాలతో ప్రజలు విసుగు చెందుతుంటే కిరీటం పేరు చెప్పి రెండు కేజీల బంగారం వసూలు చేసి మీరేదో సొంతంగా ఇచ్చినట్లు ప్రచారం చేసుకోవడం తగదన్నారు. అమ్మవారి హుండీలు, లాకర్లు పగులగొట్టి వారిని దొంగలు అని కాక ఏమంటారు తమ్మినేని తెలపాలన్నారు. ఆలీబాల 40 దొంగలు వలె సీతారాం అండ్ కో అమ్మవారి ఆలయం కానుకలను వారి సొంత ఖర్చులకు వినియోగించుకుంటున్నారని విమర్శించారు. దేవుని సొమ్ముతో చెడ్డి గ్యాంగ్ చేస్తున్న విన్యాసాలను ప్రజలు గమనిస్తున్నారన్నారు. అమ్మవారితో ఆటలాడుతున్నారని, ప్రజలు ఇచ్చిన అధికారంతో పెద్దల నుంచి వసూలు చేస్తున్నారని విమర్శించారు. సాంప్రదాయ ప్రకారం చేయాల్సిన వాటిని నీ ప్రచారం కోసం వినియోగించుకోవడం నీ కోతి విన్యాసాలకు అద్దం పడుతుందన్నారు. పాత కమిటీతో దిన దినం అభివృద్ధి చెందుతూ పవిత్రంగా ఉండే ఆలయం నీ పాదం మోపిన తర్వాత అపవిత్రమైందని దుయ్యబట్టారు. ప్రజలు అమాయకులు కాదని నీవు చేస్తున్న విన్యాసాలను గమనిస్తున్నారని వారిచ్చే కానుకలను అమ్మవారికి ప్రజలకు తెలుసని రవికుమార్ వివరించారు. ప్రజలు ఇచ్చిన కానుకలు దుర్వినియోగం చేస్తున్నారని వాటిని కాపాడుకోవల్సిన బాధ్యత ప్రజలపైనే ఉందని తెలిపారు. ఆయనతో పాటు ఆలయ కమిటీ పాత ప్రతినిధి కూన అప్పలనాయుడు ఉన్నారు.

# ముఖ్యమంత్రి దృష్టికి క్రిస్టియన్ మైనార్టీ సమస్యలు

**ఇచ్ఛాపురం, అక్టోబర్ 16 ప్రభాతవార్త**



ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి దృష్టికి క్రిస్టియన్ మైనార్టీ సమస్యలు తీసుకెళ్తానని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా క్రిస్టియన్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ప్రత్తి అన్వేష్ అన్నారు. పార్టీ కార్యాలయ ఆవరణలో జిల్లాలో ఉన్న ఏడు నియోజకవర్గాల పరిధిలో ఉన్న క్రైస్తవ ప్రతినిధులు సమావేశం ఏర్పాటు చేశారు. క్రిస్టియన్‌లకు స్మశాన వాటిక నిర్మాణం, మౌళిక సదుపాయం, ప్రహారీగోడ నిర్మాణం, తాగునీటి సౌకర్యం, కమ్యూనిటీ హాలు నిర్మాణం తదితర సమస్యలను పరిష్కరించాలని అన్నారు. రానున్న ఎన్నికల్లో 175 నియోజకవర్గాల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలని కోరారు. ముందు దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడి చిత్రపటం వద్ద నివాళులు అర్పించారు. జిల్లాలో 880 చర్చిలు ఉన్నాయని నియోజకవర్గస్థాయిలో సమావేశాలు ఏర్పాటు చేయాలని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జాన్ డేవిడ్, సంయుక్త కార్యదర్శి ఐజాక్ కుమార్ పాల్గొన్నారు. ఉపాధ్యక్షులుగా దాసరి చిన్నారావు, ప్రధాన కార్యదర్శిగా గంటా పిలోమోను, సంయుక్త కార్యదర్శిగా రౌతు దేవకిరణ్, కార్యదర్శిగా మారుబారి ప్రసాద్‌లను ఎన్నుకున్నారు.

# బ్రహ్మచారిణి రూపంలో అమ్మవారి దర్శనం

**ఇచ్ఛాపురం, అక్టోబర్ 16 ప్రభాతవార్త**



గ్రామదేవత స్వేచ్ఛావతి ఆలయంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 2వ రోజు బ్రహ్మచారిణి అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొని పూజలు నిర్వహించారు. సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. అన్నదాన కార్యక్రమంకు పెద్దఎత్తున హాజరయ్యారు. తులసిగాం గ్రామదేవత బోహిదేవి 2వ రోజు గాయత్రీదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు.

# లొద్దపుట్టిలో మేరా మట్టి - మేరా దేశ్



**ఇచ్ఛాపురం, అక్టోబర్ 16 ప్రభాతవార్త**

లొద్దపుట్టి గ్రామంలో భారతీయ జనతాపార్టీ ఆధ్వర్యంలో మేరామట్టి మేరా దేశ్ కార్యక్రమం నిర్వహించారు. మట్టి కలశాలను సేకరించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు బి.రామమూర్తి, ప్రధాన కార్యదర్శి జోగారావు, పార్టీ వలంటీర్లు పాల్గొన్నారు.

# హ్యాండ్‌వాష్ కార్యక్రమంపై మహిళలకు అవగాహన

**పాతపట్నం, అక్టోబర్ 16 ప్రభాతవార్త**



మండలం మెట్టుపేట, కొంచాడపేట గ్రామాల్లో హ్యాండ్‌వాష్ కార్యక్రమంపై మహిళలకు అవగాహన కల్పించడం జరిగింది. వెలుగు సిబ్బంది ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. మహిళలు ఈ కార్యక్రమంపై అవగాహన కలిగి ఉంటే చిన్న పిల్లలు హ్యాండ్‌వాష్ పద్ధతిని నేర్చుకోవడం జరుగుతుందని తద్వారా బాలబాలికల ఆరోగ్యం బాగుంటుందని సిసి ధర్మారావు మహిళలకు తెలియజేశారు. అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు, మహిళా సమాఖ్య సభ్యులు, వెలుగు సీసీలు, ఎస్‌హెచ్‌సి సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# బన్నువాడ పంచాయతీలో బాబుతో నేను కార్యక్రమం

**టెక్కలి, అక్టోబర్ 16 ప్రభాతవార్త**

టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబుపై అక్రమ కేసులు పెట్టి అరెస్ట్ చేసి నేటికి 36 రోజులు అవుతుంది. ప్రతి గ్రామంలో ప్రజలకు తెలిసే విధంగా ఈ సైకో ప్రభుత్వం చేస్తున్న తప్పులను తెలియజేస్తూ నారా చంద్రబాబునాయుడుకు మద్దతు తెలుపుతూ రాష్ట్ర తెదేపా అధ్యక్షులు, టెక్కలి నియోజకవర్గ శాసనసభ్యులు కింజరాపు అచ్చెన్నాయుడు ఆదేశానుసారం సోమవారం మండలం బన్నువాడ పంచాయతీలో వట్టికుల్ల ఢిల్లేశ్వరరావు ఆధ్వర్యంలో బాబుతో నేను కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టెక్కలి మండల అధ్యక్షులు బగాది శేషగిరిరావు, బన్నువాడ పంచాయతీ ముఖ్యనాయకులు, కార్యకర్తలు, టెక్కలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.







Contact us at
1800-200-[6392]
1800-102-[NEXA]
www.nexaexperience.com
NOW YOU CAN ALSO BOOK ONLINE

**VIZAG: NEXA DASAPALLA HILLS** (VARUN MOTORS PH: 04067263434), **NEXA VIP ROAD** (JAYABHERI AUTOMOTIVES PH: 04067263428), **VIZIANAGARAM: NEXA VIZIANAGARAM CENTRAL** (JAYABHERI AUTOMOTIVE PH: 04067263325), **RAJAHMUNDRY: NEXA RAJAHMUNDRY EAST** (SB MOTOR CORP PH: 04067263416), **KAKINADA: NEXA KAKINADA JAGANNADHAPURAM** (VARUN MOTORS PH: 04067263351), **SRIKAKULAM: NEXA SRIKAKULAM CENTRAL** (VARUN MOTORS PH: 09885294466).

Scan to book

Creative visualization. Accessories and features shown may not be part of standard equipment. Black glass on the vehicle is due to lighting effect. Trademarks used belong to respective Trademark Owners.
For details on functioning of safety features, including air bag, kindly refer to the Owner's Manual. Maruti Suzuki is the no. 1 makers of SUVs as per certificate issued by JATO dynamics limited on 12-September-2023 basis sales figures from April '2023 to August '2023.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.